# ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

---

(పన్నెండవ సమావేశము ముప్పయి తొమ్మిదవ రోజు)

---

శుక్రవారము, 15 సెప్టెంబరు, 1989

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము

శ్రీ పి. వెంకటపతి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల విషయం మీద సాయంత్రము అని ఎజెండాలో వచ్చింది. ఉదయమే తీసుకుంటాము అన్నారు కదా!

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— ఉదయం తీసుకుంటాము అన్నారు.

మిస్టర్ స్పీకర్ :— ఉదయమే తీసుకుంటాము. ఈ క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందాము.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి (గద్వాల్) :— నిన్న తాము రూలింగు ఇచ్చినప్పుడు పాయింట్ అఫ్ ఆర్డర్ రెయిజ్ చేస్తే తాము వినకుండా హౌస్‌ను ఎడ్జర్న్ చేసి వెళ్ళిపోయారు. ఈ రోజు పత్రికలలో చూస్తూ ఉంటే, ఎక్కడ చూసినా కూడా దేశానికి సంబంధించినటువంటి అత్యున్నత న్యాయస్థానాన్ని ఈ శాసన సభ ఒక కోటన్ మేనర్‌లో ట్రీట్ చేసినట్లుగా...

Mr. Speaker :— I do not allow you to use that word. It is absolutely irrelevent.

Sri D. K. Samarasimha Reddy ;— I would like to go on record.

Mr. Speaker :— I will not allow you to go on record. No' Sorry.

Sri D. K. Samarasimha Reddy :- Why sorry Sir ?

Mr. Speaker :- What is that word 'Callousness' You have used?

Sri D. K. Samarasimha Reddy :- You have used that word 'Callousness' in your Ruling,

---

* An asterisk before the name indicates conformation by the member

Mr. Speaker :-- I am entitled to use.

Sri D. K. Samarasimha Reddy :— I am entitled to say.

Mr. Speaker :— You are not entitled to say. You should not go on record. I will not allow you to say anything during the question hour.

Sri D. K. Samarasimha Reddy :– If you do not allow me to say then you are not entitled to say.

Mr. Speaker :— During question hour I will not allow anything.

Sri D. K. Samarasimha Reddy :— Why? You have to say that. You have given a historical ruling.

(శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి) శ్రీ సి. ఆనందరావు :— ఉద్దేశ పూర్వకంగా వారు మాట్లాడే పద్ధతి ఏమి సమంజసంగా లేదు. మర్యాదగా చెప్పవచ్చు అల్లరి ఎందుకు?

(ఇంటరప్షన్)

Mr. Speaker :— Let him say.

Sri V. Sriramulu (Wardhannapet) :— It was a correct ruling given by the Hon'ble Speaker.

(Interruption)

Mr. Speaker :— I know the intentions. I am not going to comment upon the intentions. I do not want to comment.

Sri D. K. Samarasimha Reddy :— why Double standards? In the case of Baggidi Gopal....

Mr. Speaker :— It was the Government stand. This is my stand. Government never said that you do this and that. Minister for Co-operation.

శ్రీ జి. సూర్యారావు :— ప్రకాశం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ రైతుల సహకార సమాఖ్య లిమిటెడ్‌లో......

మిస్టర్ స్పీకర్ :— వన్ సెకండ్.

(ఇంటరప్షన్)

I am not going to allow you to say anything during the question hour. I know how to deal with the situation.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి) :—స్పీకర్ గారి గురించి వారు విమర్శించారు. ఈ వేళ 'ఆంధ్రజ్యోతి'లో వచ్చింది. చాలా అసహ్యంగా, బాధాకరంగా విమర్శించడం జరిగింది.

Mr. Speaker :—I will take action against the Paper.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—వారే సుప్రీంకోర్టుకి వకాలత్ పుచ్చుకున్నట్టుగా ఉంది. సుప్రీం కోర్టు అంటే నాకూ ఎంతో గౌరవం ఉంది. ఎవరి పరిధిలో వారు ఉండాలని ముందే చెప్పడం జరిగింది. మీరు ఇచ్చిన రూలింగ్ చాలా హిస్టారిక్‌గా ఉంది, కాంట్రవర్సీస్‌లోకి పోవద్దని మొదటే చెప్పారు. విత్ డ్యూ రెస్పెక్ట్.........

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :—నిన్న తమరు.........

శ్రీ సి. ఆనందరావు :—క్వశ్చన్ అవర్ అవనీయండి.

Mr. Speaker :—That they must know it. Mr. Prabhakara Rao tell me exactly whether do you want me to spare you to disturb the question hour and raise certain subjects which are not on the agenda. Please tell me. Let us go step by step.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—స్పీకరుగారు సభలో పులి, ఎన్. టి. ఆర్. దగ్గర పిల్లి, అని విమర్శించడం జరిగింది. అంఫ్రిప్రాక్తితో వచ్చింది.

Mr. Speaker :—Nobody bothers about it.

శ్రీ కె. ప్రభాకరరావు :— విత్ డ్యూ రెస్పెక్ట్ టు ది చెయిర్ రొటీన్ ప్రొసీజర్ డిస్టర్బ్ చేయాలని కాదు. నిన్న తమరు రూలింగ్ ఇచ్చిన తరువాత మాకు అవకాశం ఇవ్వలేదు.

Mr. Speaker :—Under what provisions do you expect me to give a chance to and Member after I have given my rullings ? I can understand the position of rule of law. Do you expect me to allow somebody to disturb the House ?

Sri K. Prabhakara Rao :--Sir, let me say....

Mr. Speaker :—I am not going to allow anything to go on record. I must first know what is that you are going to speak. Then only I will allow you to go on record.

(Interruption)

I do not want to enter into any discussion unless the House is in order.

శ్రీ కె. ప్రభాకరరావు :—304 మీద తమరు రూలింగ్ ఎట్లా ఇచ్చారు ? రూలింగ్ ఇవ్వడానికి ఆస్కారం ఉందా ?

Mr. Speaker :—I know how to run the House. You need not say anything on this.

Sri K. Prabhakara Rao :—Yesterday, Mr. Samarasimha Reddy was on his legs to speak. But you adjourned the House.

Mr. Speaker :—Under what provisions ? I must know when you want to say something.

డాక్టర్ ఎమ్. వి. మైసూరా రెడ్డి (కమలాపురం) :—ప్రశ్న చల్లగా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—చల్లగానే ఉండాలి.

నీ మీద ఆధారపడి నేను ఇక్కడ లేను.

(ఇంటరప్షన్)

శ్రీ కె. ప్రభాకర రావు :—తమరు రూలింగ్ ప్రొనౌన్స్ చేసి అవకాశం ఇవ్వకుండా వెంటనే అడ్జర్న్ చేసి లోపలకు వెళ్ళిపోవడం జరిగింది. I do not want to question the privileges of the Hon'ble Speaker.

8-40 ఉ

Mr. Speaker :—For yorr own political ends do you expect me to follow that ?

Sri K. Prabhakara Rao :—Why different yardsticks should be followed ? రెండు డిఫరెంట్ యార్డ్ స్టిక్స్ లో ఎట్లా పని చేస్తారు ? బగ్గిడి గోపాల్ అనే శాసన సభ్యులు ఇదే సభలో స్ట్రింజెన్స్ వచ్చి కొట్టినప్పుడు, అప్పుడేమి చర్య తీసుకొన్నారు. యూత్ కాంగ్రెస్ వర్కర్స్ మీద అంత హార్ష్ యాక్షన్ తీసుకొనవలసిన నెసిసిటీ ఏం వచ్చింది? why two different yardsticks ? పొలిటికల్ పార్టీల యొక్క వ్యక్తిగత సమస్యలా ?

(ఇంటరప్షన్స్)

రామోజీ రావు కేసులో ఏం చేశారు ? టు డిఫరెంట్ యార్డ్ స్టిక్స్ ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ :—లా మినిస్టర్ గారూ, మీరు చెప్పండి.

(ఇంటరప్షన్స్).

శ్రీ కె. ప్రభాకర రావు :—ఇంత స్ట్రింజెంట్ పనిష్ మెంట్ దేశంలో ఎక్కడా లేదే?

Mr. Speaker :— You are also a party to that resolution.

శ్రీ కె. ప్రభాకర రావు :—మేము ఆ రోజు ఎసెంట్ ఇచ్చింది వారు తప్పు చేశారని కానీ, ఇంత స్ట్రింజెంట్ యాక్షన్ తీసుకోవడంలో మేము పార్టీ కాదు.

శ్రీ సి. ఆనంద రావు :—తెలియక మాట్లాడితే సమాధానం చెప్పవచ్చు. అల్లరి చేసి, శాసన సభ ప్రొసీడింగ్స్ ను డిస్టర్బ్ చేసే పద్ధతి ఏమిటి? వారన్నారు··

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. ప్రభాకర రావు :—దయచేసి "అల్లరి" అనే మాటను తీసేయాలి నేను అభ్యంతరం చెబుతున్నాను. చిన్న పిల్లలు కాదు. వీరు కూడా ప్రజల చేత ఎన్నుకొనబడిన సభ్యులే.

శ్రీ సి. ఆనంద రావు :—అర్టికల్ 212 క్రింద మనకుండే అధికారాలు మనకు వున్నాయి. ఆ నాడే చెప్పడం జరిగింది.

మిస్టర్ స్పీకర్ :—అధికారాలను గురించి చెప్పే అవసరం లేదు ఈ సభ జరగాలా లేదా ? దాని గురించి చెప్పండి.

శ్రీ సి. ఆనంద రావు :—అధ్యక్షా, క్వశ్చన్ అవర్ ఆపేసే వీలు లేదు. రూల్స్ ప్రకారం మొదటి ఒక గంట సమయం క్వశ్చన్ అవర్. ఆ తరువాత తమరి అనుమతితో వేరే విషయాలు మాట్లాడవచ్చు.

మిస్టర్ స్పీకర్ :—క్వశ్చన్ అవర్ జరగాలా, వద్దా ? స్పెసిఫిక్ అన్సర్ ఇవ్వండి.

శ్రీ కె ప్రభాకర రావు : —అది కాదు. మీరు రూలింగ్ ఇచ్చిన తరువాత మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకుండా వెళ్ళిపోయారు. The Member was on his legs. రూలింగ్ ఇచ్చారు. వెంటనే ఎడ్జర్న్ చేశారు.

(ఇంటరప్షన్)

Mr. Speaker :—After ruling there shall not be any opportunity.

మిస్టర్ స్పీకర్ :—రాఘవరెడ్డి గారూ, రాజేశ్వర రావుగారూ, విద్యాసాగర్ గారూ, ఓంకార్ గారూ మీరు చెప్పండి. క్వశ్చన్ అవర్ కావాలా, వద్దా ?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—కావాలి. క్వశ్చన్ అవర్ అయిన తరువాత ఏమయినా ఉంటే చెప్పమనండి. ముందు క్వశ్చన్ అవర్ కావాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—సబ్జెక్ట్ వేరే ఉంటే బాగుండేది. స్పీకర్ రూలింగ్ ఇచ్చిన తరువాత దాని మీద చర్చ జరపడం చాలా హాస్యాస్పదం. దాని కోసమే వారు ఇంటరప్ట్ చేస్తున్నట్లుంది. ఏదయినా సీరియస్ విషయం ఉంటే మేము కూడా చూస్తాము. ప్రెస్‌లో మాట్లాడం జరిగింది.

Mr. Speaker :—Absolutely I will not give them any opportunity. రూలింగ్ ఇచ్చిన తరువాత దానిని గౌరవించాలి. గౌరవించడంపోయి, ఏదో విధంగా ప్రెస్‌లో మాట్లాడడం మంచిది కాదు....

Sri Ch. Vidyasagar Rao :—It is an anamoly. It is not the dignity of the House.

శ్రీ సి. ఆనంద రావు : —మొదటి గంటలో, ఇప్పటికే 10 నిముషా లయింది క్వశ్చన్ అవర్ తీసుకోవాలి అవసరం లేదనుకుంటే వారి ఇష్టం. వేరే సభ్యులు అడుగుతున్నారు. వేరే విధంగా పోవడం సమంజసం కాదు.

(ఇంటరప్షన్)

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట) :—అధ్యక్షా, సంప్రదాయం ప్రకారం క్వశ్చన్ అవర్ ఉండాలి. ఇది పూర్తయిన తరువాత తమరి అనుమతితో ఏదైనా ప్రస్తావించవచ్చు. వారు ప్రొసీజర్ పట్టించుకోకుండా మారిస్తే చెప్పేది లేదు. అయితే ఒక కార్యక్రమం ప్రకారం నడవవలసిందే.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) :- అధ్యక్షా, రూల్-38 క్రింద క్వశ్చన్ అవర్ తప్పకుండా ఉండాలి. అదర్ వైజ్ మీరు డైరెక్ట్ చేస్తే తప్పు. అసలు వారు ఏ రూల్ ప్రకారం క్వశ్చన్ అవర్‌లో రెయిజ్ చేస్తున్నారు ? మీ అనుమతి లేకుండా క్వశ్చన్ అవర్ స్టాప్ చేసే అధికారం లేదు. దయచేసి క్వశ్చన్ అవర్ జరిపించాలి.

శ్రీ కె. ప్రభాకర రావు :—కాదనడం లేదు. We are not going to stop the question hour. We are not for it. We are not questioning the propriety of the Hon'ble Speaker.

Mr. Speaker :—Even after question hour you have to say anything only with my permission. Without that I will not allow you to say anything in the House when I sit in the Chair. I put a straight question. Whether you want me to suspend the question hour ?

శ్రీ నాయని నరసింహా రెడ్డి (ముషీరాబాద్) :— అధ్యక్షా, ......

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—మమ్మల్ని మాట్లాడనివ్వడానికి అవకాశం ఇవ్వరు. వారిని మాట్లాడనిస్తారా ?

మిస్టర్ స్పీకర్ :—మొనాపలీ మీది కాదు. Every Member has a right to say.

Sri K. Prbhakara Rao:—Yesterday because of your abrrupt adjournment.

Mr. Speaker :—Do you want to stall the proceedings ?

Sri K. Prabhakara Rao :—Sorry Sir. We are not at all for that.—కానీ ఒక్క అవకాశం ఇవ్వండి. మీరు హిస్టారికల్ రూలింగ్ అన్నారు. రూలింగ్ అయిన తర్వాత మాకు అవకాశం ఇవ్వలేదు. మెంబర్స్ చెప్పేది వినాలి కదా ? ఒక్క నిముషం ఇవ్వండి.

శ్రీ సి.హెచ్. రాజేశ్వర రావు (సిరిసిల్ల) :—గౌరవ సభ్యుల ఆందోళన అర్థమవుతోంది. సభాపతిగారి రూలింగ్ పైన భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు కనిపిస్తున్నది. పత్రికలలో చదివిన తరువాత అర్థమవుతోంది. ఆ సబ్జెక్టుకి పోను. క్వశ్చన్ అవర్ నిరభ్యంతరకరంగా కొనసాగాలి. ఆ తరువాత సభాపతి గారి రూలింగ్‌ను ప్రశ్నించడం ఎవరి ఉద్దేశంగానూ ఉండరాదు. కాకపోతే బయట, లేదా శాసన సభలో కానీ తమరు అనుమతి ఇస్తే అభిప్రాయాన్ని తెలుపవచ్చు. అంతేకానీ ప్రశ్నించే వీలు లేదు. క్వశ్చన్ అవర్ తరువాత తమరు ఆలోచించి అవకాశం ఇచ్చే విషయం నిర్ణయం చేసి అవకాశం ఇవ్వండి. క్వశ్చన్ అవర్‌కు అడ్డు ఉండరాదు. ఆపే వీలు లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకర రావు:—మీరు రూలింగ్ ఇచ్చి అడ్జర్న్ చేసి, వెళ్లిపోయారు. Already some Members were on their legs to express their views. దయచేసి క్లారిఫికేషన్‌కు అవకాశం ఇవ్వండి. హౌస్ ప్రొసీడింగ్స్ అనే ఉద్దేశం మాకు తెలుసు. ఇదే హౌస్‌లో బగ్గిడి గోపాల్ గారు, స్ట్రేంజర్స్ లోపలకు వచ్చి, మ్యాన్ హేండిల్ చేసినప్పుడు ఏం యాక్షన్ తీసుకున్నారు? రామోజీ రావు కేసులో ఏం చర్య తీసుకున్నారు? అదే హౌస్ లీడర్స్ ఈ హౌస్‌లో, రెండు విభిన్నమైన చర్యలా? 30 రోజుల శిక్ష అంటే భారతదేశంలో ఇంత సివియర్ పనిష్‌మెంట్ ఎక్కడా లేదు. ఆ రోజు ఎవరు నోటీస్ ఇచ్చారు, వారు తప్పు చేశారని. ఇంత సివియర్ పనిష్‌మెంట్ ఇవ్వడానికి కాదు. We are not a party to it Sir.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి:—మరల చేట్ల కాంగ్రెస్ మిత్రులు ఈ సెషన్‌లో ఏదో గొడవ చేసి అసెంబ్లీని నడవకుండా చేయాలని నిర్ణయించుకున్నట్లుగా ఉంది. దానిని దృష్టిలో పెట్టుకొని రోజూ ఒక ఇష్యూ తెచ్చి, ఇష్యూగా చేస్తున్నారు. అసెంబ్లీ జరగడం వారికిష్టం లేదా? లేకపోతే ఏమిటిది? ఇష్టం లేకపోతే వారి నేరయినా చేయమనండి. అసెంబ్లీలో ఎందుకు?

(ఇంటరప్షన్స్)

శ్రీ ప్రభాకర రావు:—ఈ విధానానికి ప్రొటెస్ట్ చేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ (ఐ) పార్టీకి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

(అధికార పక్షం నుంచి కొందరు సభ్యులు 'షేం-షేం' అన్నారు)

శ్రీ ఎస్. ఇంద్రసేనా రెడ్డి:—అధ్యక్షా, నేను ఇందాక చెప్పాను. వారు డిసైడ్ చేసుకొని వచ్చినట్లున్నారు, అసెంబ్లీలో ఏమిటి? ఏమయినా వుంటే చేయమనండి కానీ ఎందుకు టైం వేస్ట్ చేయడం అని నా ఉద్దేశం.

Mr. Speaker:—There are more serious intentions behond this. Personal interests are invo ved in the case of certain Members. నేను చెప్పదలచుకోలేదు.

శ్రీ నాయని నరసింహా రెడ్డి:—క్వశ్చన్ అవర్ అయిన తర్వాత నిన్న ఇచ్చిన రూలింగ్‌ను దయచేసి రీకన్సిడర్ చేయకుండా చూడాలి. తుది నిర్ణయాన్ని గౌరవిస్తాము. మెజారిటి సభ్యుల యొక్క పరిస్థితి అర్థం చేసుకోవాలని కోరుతున్నాము.

Mr. Speaker :—I do not allow anybody to say anything on my ruling. Nobody can question my ruling. Already they have one to the Press and made certain comments. If they are interested

in stalling the proceedings of the House I do not allow them. Unless we read and find that there is a specific complaint we cannot take cognizance of it. This House is not helpless. We are supreme. Elected Members are here. Every time they go to the Press and make comments.

20 ని. శ్రీ కె. హెచ్. రాజేశ్వర రావు:—నా సబ్మిషన్ ఏమంటే, మీ తుది నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం లేదు. అంటే మీ నిర్ణయం పైన విభిన్న పార్టీల వారు కామెంటు చేయడానికి తగినంత అనుమతిస్తే సూచించడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్:—నో ఇక్కడ కాదు. అది ప్రెస్‌లో. నేను మొదలే నిర్ణయానికి రాలేదు. I do not allow unless we go through it. We do not take congnizance of all those things. Wherever our rights are infringed we know how to deal with them. We are supreme here. Elected Members are here.

శ్రీ నాయని నరసింహా రెడ్డి:—నిన్న మీరు రూలింగ్ ఇచ్చారు. మరి మీ అభిప్రాయం ఏముంటుంది?

మిస్టర్ స్పీకర్:—అభిప్రాయం ఏమి ఉండదు అవసరం లేదు. Every time the go to the Press.

శ్రీ జి బుచ్చయ్య చౌదరి:—అపోజిషన్ వారు ఎందుకు వాకౌట్ చేసారో నాకు తెలుసు. ఆంధ్రజ్యోతి డెయిలీ పేపర్లో ఇవ్వాళ మీ మీద ఎంత అసభ్యకరంగా మాట్లాడినది చూసిన తరువాత ఇవ్వాళ జరగబోయే పరిణామాలు దృష్టిలో పెట్టుకొని ఉదయం నుంచీ ప్లాన్ వేసుకొని వాళ్లు వాకౌట్ చేసారు. ఇది శాసన సభా హక్కులను సంబంధించిన సమస్య, అధ్యక్షా.

Mr. Speaker:—You can also send that paper. Is anything written below the dignity of this House?

Sri G, Butchaiah Chowdary:—It is a very serious matter Sir.

(at that stage the Member submitted the paper to the Chair),

శ్రీ వి. శ్రీరాములు:—మీరు ఇచ్చిన రూలింగు మీద కాంగ్రెసు వారు అడుగుతున్నారు, హౌసును కించపరుస్తూ వాళ్ళు ఇచ్చిన స్టేట్‌మెంటు "ఇట్ అమౌంట్సు టు ప్రివిలేజ్ ఆఫ్ ది హౌస్". దీని మీద అధ్యక్షుల వారు సరయిన చర్య తీసుకోవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:—మొదలు క్వశ్చన్ అవర్ జరగనివ్వాలి, అదెందుకు?

## ప్రశ్నలు - వ్రాతపూర్వక సమాధానములు

### ఆం. ప్ర. పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్యలోని విభాగాల్లో నిధుల దుర్వినియోగం

61—

*10756—శ్రీ కె. అచ్చెన్న (సంతనూతలపాడు) :— సహకారశాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) ప్రకాశం జిల్లా ఎరువులు, క్రిమి సంహారకములు విక్రయించే ఆం. ప్ర. పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య విభాగాల్లో, లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేయబడిన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, దానికి బాధ్యులైన వారిపైన మరియు దుర్వినియోగం చేసిన మొత్తమును తిరిగి రాబట్టుటకు తీసికొన్న చర్యఏమి ?

సహకారశాఖ మంత్రి (శ్రీ జి. సూర్యారావు) :—

(అ) ప్రకాశం జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ పొగాకు రైతుల సహకార సమాఖ్య లిమిటెడ్‌లో ఈ క్రింది మొత్తాలు దుర్వినియోగం అయినట్లు కనుగొనడమైంది.

| | | రూ. పై. |
|---|---|---|
| 1. | ప్రధానకార్యాలయం | 71,077–00 |
| 2. | నాగులుప్పలపాడు బ్రాంచి | 4,11,375–15 |
| 3. | దొడ్డవరం బ్రాంచి | 1,31,964–38 |
| | మొత్తం | 6,14,416–53 |

(ఆ) దీనికి బాధ్యులని కనుగొన్న ఇద్దరు ఉద్యోగులను ఇదివరకే సర్వీసు నుండి విరమింప చేయడం జరిగింది. నలుగురు ఉద్యోగులను సస్పెన్షనులో ఉంచడమయింది.

ఇప్పటి వరకు ముగ్గురు ఉద్యోగులనుండి 3 లక్షలా 43 వేలా 250 రూపాయల మొత్తాన్ని రాబట్టడం జరిగింది. తదుపరి చర్య కొనసాగుతున్నది.

శ్రీ కె. అచ్చెన్న :— అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రు. 6 లక్షలు దుర్వినియోగం జరిగిందని చెప్పారు. అయితే ఈ దుర్వినియోగం ఏ విధంగా జరిగింది? గౌరవ ముఖ్యమంత్రిగారు ఆదేశించిన తరువాత మాత్రమే విచారణ జరిపి రు. 6 లక్షలలో కొంతవరకూ రాబట్టడం జరిగింది. 1½సంవత్సరాల నుంచి రాబట్టడం జరగలేదు. ఈ సంస్థకు ఎరువులూ, క్రిమి సంహారిక మందులు మ్మే దానికి కానీ, కొనేదానికి గానీ ప్రభుత్వం అధికారం ఇవ్వలేదు,

బ్యాంకుల వద్దనుంచి అప్పులూ, గవర్నమెంటు వద్ద ఉన్న గ్రాంట్సు తీసుకొని ఈ ఎరువులూ, పురుగుల మందులన్నీ రైతులకు కూడా ఇవ్వకుండా అమ్మేసి ఆ డబ్బును ఉద్యోగస్థులు తినేసారు. ఇది చాలా తీవ్రమయిన విషయం. ఇది ఏ విధంగా దుర్వినియోగం అయింది? ఈ సమాఖ్యలకు ఎరువులూ, క్రిమి సంహారక మందులు విక్రయించే అధికారం లేకుండా చేయమని కోరుతున్నాను. విచారణ త్వరగా పూర్తి చేసి మిగిలిన డబ్బుకూడా రాబట్టవలసిందిగా కోరుతున్నాను. సర్వీసునుంచి ఉద్యోగస్తులను సస్పెండు చేశామన్నారు. లక్షరూపాయలు ఒక ఉద్యోగి తినేసి వెళ్ళిపోయాడు. టెంపరరీ ఉద్యోగి. స్క్యూరిటీ కూడా లేదు. దాని మీద సమగ్రమయిన విచారణ జరపండి.

శ్రీ జి. సూర్యారావు :—జూన్ 1988లో మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారి యొక్క ఆదేశం మేరకు ఎంక్వయిరీ వేయడం జరిగింది. ఎంక్వయిరీలో రు. 6 లక్షలు దుర్వినియోగం అయినట్లు తెలిసింది. దానిలో రు. 3 లక్షలు రాబట్టడం జరిగింది. ఏమయితే డబ్బు దుర్వినియోగం జరిగిందో గానికి తగ్గ ఆస్తులు ఉండడం మూలంగా వాటిమీద జప్తు ఆర్డరు వేయడం జప్తు చేసేముందు కోర్టు నుంచి వారు స్టే తెచ్చుకోవడం, అది పెండింగులో ఉంచడం జరిగింది. త్వరలోనే స్టే ఆర్డర్సు వెకేట్ చేయించి వెంటనే ఆస్థులను జప్తు చేసి మిగతా రు. 3 లక్షలూ కూడా రాబట్టడానికి ప్రయత్నం జరుగుతుంది. ఈ సంస్థ ద్వారా ఇక ఎటువంటి వ్యాపారాలు జరగకుండా ఉండడానికి కూడా ఆదేశాలు ఇస్తాము.

శ్రీ ఏ. ధర్మారావు (దుగ్గిరాల) :—ఈ ఎరువులూ, క్రిమి సంహారక మందుల విషయంలో రు 6 లక్షలు దుర్వినియోగం జరిగిందని మంత్రిగారు ఒప్పుకొన్నారు. అసలు ఈ సంస్థకు ఈ వ్యాపారం చేసే అధికారం లేదు. ఆబ్జెక్ట్సులో కానీ బైలాస్ ఆఫ్ ది సొసైటీలో కానీ అటువంటివి లేవు. వారి అధికారాలకు తగని పని చేసారు. ఉద్యోగులు చేసింది ఏమీ లేదు. మేనేజింగ్ కమిటీ అటువంటి తీర్మానం చేసి నిర్ణయం తీసుకొంటే తప్ప ఇటువంటిది జరగదు. ఈ సంస్థ మేనేజింగ్ కమిటీ 5 సంవత్సరాల టర్మ్ అయిపోతే, ఎలక్షన్సు జరపకుండా మళ్లీ పర్సన్ ఇన్‌ఛార్జ్ అని చెప్పి అదే కమిటీని నామినేట్ చేసుకొన్నారు. శరభయ్య దానికి అధ్యక్షులు. అయన అధికారంలోనే ఉన్న డైరెక్టర్స్‌నే తిరిగి నామినేట్ చేసుకొన్నారు. ఎలక్షన్సు పెట్టకుండా అఫిషియల్ పర్సన్ ఇన్‌ఛార్జ్ వేయకుండా ఈ రకమయిన ఫ్రాడ్, మిస్ అప్రాప్రియేషన్ చేస్తుంటే వారినే ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? 5 సంవత్సరాల నుంచీ ప్రభుత్వం లాలూచీ పడుతోంది. వాళ్ళు ప్రభుత్వానికి అనుకూలమయిన మనుషులు కావడం వల్ల అడ్వాంటేజ్ కావడానికి కంటిన్యూ చేస్తున్నారు. క్రిమిసంహారక మందుల విషయంలోనే కాదు, పత్తి కొనుగోలు కూడా చేసి రైతులకు కోటి రూపాయలు ఎగగొట్టింది. అసలే రైతులు ఆత్మహత్యలు చేసుకొంటుంటే వాళ్ల సొమ్ము కాజేసిన మేనేజింగు కమిటీ ఇది ఇటువంటి మేనేజింగు కమిటీని వెంటనే తొలగించి వారి మీద యాక్షన్ తీసుకొంటారా లేదా? అనావశ్యక ఆఫీసర్లను స్కేప్ గోట్స్‌గా చేసి యాక్షన్ తీసుకొన్నామని చెప్పి మీరు దానిని కవర్

చేయకుండా కల్ప్రిట్స్ అయిన మేనేజింగు కమిటీ మీద యాక్షన్ తీసుకొంటారా? లేదా?

శ్రీ జి. సూర్యారావు :—రెండు సంవత్సరాల క్రితమే ఈ కమిటీ క్లైం అయిపోయింది. అక్కడున్నటువంటి గౌరవ అధ్యక్షులకు, ఈ దుర్వినియోగానికి ఏమాత్రం కూడా సంబంధం లేదు. ఆ కమిటీని ప్రభుత్వం కప్పి పుచ్చడం వాస్తవం కాదు. బై లాస్‌లో ఆ రకమయిన వ్యాపారం చేయడానికి ప్రొవిజన్ లేని మాట వాస్తవమే. 1985-86-87 సంవత్సరాలలో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో ఉన్న రైతుల పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని రాయితీలిచ్చి ఈ సంస్థ ద్వారానే ఇవ్వాలని ఆనాడు మేము పర్మిషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పుడు ఆ రకమయిన పర్మిషన్ ఇవ్వకుండా వాళ్ల యొక్క వ్యాపారాన్ని ఆపు చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఏ రకమయిన లాలూచీ లేదు. ప్రభుత్వం దోషులను కప్పి పుచ్చడానికి ప్రయత్నం చేయడం లేదు. యదార్థమయిన విధానం ద్వారా జరిగిన రూ. 6 లక్షల దుర్వినియోగాన్ని ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రూ. 3 లక్షలు రాబట్టడం జరిగింది.

శ్రీ ఏ. ధర్మారావు :—అధికారం లేని పని చేసిన ప్రెసిడెంటు మీద చర్య తీసుకొంటున్నారా? నష్టం తెచ్చి పెట్టి తాను చేయకూడని పని చేసినప్పుడు ఆయనను ఎందుకు కంటిన్యూ చేస్తున్నారు? నానఫిషియల్ పర్సన్ యిన్‌ఛార్జ్‌గా ఆయనను రిమూవ్ చేయకుండా కాపాడుతున్నారు. క్రిమినల్ ఛార్జ్, రికవరీ, ప్రాసిక్యూషన్ అట్టిపెట్టండి.

శ్రీ జి. సూర్యారావు :—మేనేజ్‌మెంటు యాజమాన్యం అధ్యక్షులుగా ఉన్న వ్యక్తి వల్ల ఏ రకమయిన అవినీతి గానీ, నష్టం కానీ ఈ సంస్థకు జరగలేదు. గత మూడు సంవత్సరాల నుంచీ ఉన్నతమయిన లాభాలతో నడుస్తున్నది. అక్కడున్న ప్రత్తి రైతులకు ఈ సంస్థ ఒక్క రూపాయి కూడా ఎగగొట్టిన పరిస్థితులు ప్రభుత్వ దృష్టికి రాలేదు. అది వాస్తవం కాదు. సంస్థ కూడా ఎంతో లాభదాయకమయిన విధానం ద్వారా నడుస్తున్నది.

శ్రీ పి. వెంకటపతి :—అధ్యక్షా, బై లాస్‌లో ఈ వ్యాపారం చేయాలనేటువంటి అంశం లేనప్పుడు అధికారులు మాత్రమే వ్యాపారం చేయడానికి అవకాశం ఉందా? మేనేజింగ్ కమిటీ పర్మిషన్ లేకుండా అన్నది ఒకటి. టెక్నికల్‌గా అయినా సరే ఆ రకమయిన పొరపాటు చేసినందుకు గాను ప్రభుత్వం ఏమి ఆలోచించింది? విచారణకు ఆదేశించిన మాట నిజమే. విచారణ జరిగింది. ప్రభుత్వం వారు ఆదేశించిన మీదట విచారణ జరిగినట్లుగా తెలుస్తున్నది. అది మంచిదే. కానీ నిబంధనలు లేకుండా బై లాస్ లేకుండా వ్యాపారం చేయడానికి మేనేజింగ్ కమిటీ పర్మిషన్ ఇస్తే జరుగుతుందా లేకపోతే అధికారులు మాత్రమే చేయగలుగుతారా? మొత్తం ఎంత వ్యాపారం చేస్తే ఈ ఫ్రాడ్ జరిగింది? చేసిన మొత్తం వ్యాపారం ఎంత? ప్రత్తికి గానీ పొగాకుకు గానీ రైతుకు బకాయిలు ఏమీ లేవా? కొంతయినా ఉన్నదా? చాలా కాలం బకాయిలు ఎగగొట్టారా? ఇటువంటి ఆర్థిక పరిస్థితులున్నప్పుడు మరొక వ్యాపారం ఎందుకు చేపట్టవలసి

వచ్చింది? ఇవన్నీ కూడా విచారణ అంశాలలో ఉన్నాయా? దీనిని గురించి కమిటీ ఏర్పాటు చేస్తారా?

శ్రీ జి. సూర్యారావు :—ఈ సంస్థ ఒక కోటి 50 లక్షల టర్నోవర్ వ్యాపారం చేస్తూ వచ్చింది. 1984–85 లో రూ. 1.48 కోట్లు, 1985–86 లో రూ. 5.78 కోట్లు 1986–87 లో రూ. 2.82 కోట్లు టర్నోవర్ చేయడం జరిగింది. అనాడు ఉన్నటువంటి రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మెన్యూర్స్ పురుగు మందులూ ఇవన్నీ ప్రభుత్వం నుంచీ రాయితీలు ఇవ్వమంటే ఇస్తున్నాము. దానిని కూడా ఈ సంస్థను చేపట్టమని అడగడం జరిగింది. మేనేజింగ్ కమిటీ ఆదేశాలకు గానీ నిర్ణయాలకు గానీ విరుద్ధంగా అందులో పని చేస్తున్న ఉద్యోగస్థులు అవినీతికి పాల్పడి ఆ డబ్బును తిన్న ఉద్యోగస్థులను మాత్రమే తొలగించడం జరిగింది. ఆ డబ్బును రాబట్టడం కూడా జరిగింది. తతిమ్మా డబ్బు కూడా జప్తు చేసే సందర్భంలో వాళ్లు కోర్టుకి వెళ్లి స్టే తెచ్చుకొన్న మూలంగా పెండింగులో ఉందని మనవి చేస్తున్నాను.

9–00 ఉ. శ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు–I):—పొగాకు రైతులను ఆదుకోవడం కోసం 4,5 సంవత్సరాల క్రితం సహకార సంస్థ స్థాపించబడింది. 1983–84వ సంవత్సరంలో పొగాకు రైతుల దగ్గర విపరీతంగా పొగాకు నిల్వలు వుంటే ఆ నిల్వలను ఈ సంస్థ ద్వారా కొనుగోలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దీనికి అనేక రాయితీలు కల్పించడం జరిగింది. నాకు తెలిసినంతవరకు ముఖ్యమంత్రి గారు కూడా ఈ సహకార సంస్థకు కోటి రూపాయలు అనుకుంటాను ఇచ్చి తద్వారా ఆ కార్యక్రమాన్ని తీసుకొని రైతులను ఆదుకోమని చెప్పడం జరిగింది. దురదృష్టవశాత్తు ఈ సంస్థ రైతుల దగ్గర కోట్లాది రూపాయల పొగాకు కొని, అమ్మి లాభాలు సంపాదించి రైతులకుమాత్రం బకాయిలు పెట్టడం అనేది జరిగింది. ఈ బకాయి వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? రెండవది ప్రభుత్వానికి యివ్వవలసిన డబ్బు తిరిగి ఇచ్చిందా? మొత్తం ఈ సంస్థ ఎన్ని కోట్ల రూపాయలకు పొగాకు కొన్నది? ఎన్ని కోట్ల రూపాయలకు అమ్మింది అనేది లెక్కలు ఇవ్వగలుగుతారా? ఎందుకంటే ఫ్రాడ్ అనేది ఇక్కడ వున్నది. ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం కోసం ఈ ప్రశ్న వేయడం జరిగింది. దయచేసి వివరాలు యిస్తే కల్‌ప్రిట్ ఎవరనేది బయటకు వస్తుంది. పొగాకు ఉత్పత్తిదారులకు ఈ సంస్థలో స్థానం కల్పించడానికి ప్రభుత్వం ఎన్నికలు జరిపిస్తుందా?

శ్రీ జి. సూర్యారావు:— ఎన్నికలు జరిపించడానికి త్వరలోనే నిర్ణయం తీసుకోవడం జరుగుతోంది. ఎన్నికలు జరిపిస్తాము. గత మూడు సంవత్సరాలలో ఈ సంస్థ జరిపిన టర్నోవర్‌ను సభకు తెలియజేయడం జరిగింది. రైతులకు ఈ సంస్థ బకాయి వున్న విషయం మాత్రం ఇంతవరకు ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఇంకా ఏదయినా వివరాలు కావాలంటే తప్పకుండా తెలియజేస్తాను.

శ్రీ మహమ్మద్ జానీ:— ఎంత పొగాకు కొనుగోలు చేశారు?

శ్రీ జి. సూర్యారావు:— 1984–85వ సంవత్సరంలో రు. 1 కోటి 48 లక్షలు, 1985–86వ సంవత్సరంలో రు. 5 కోట్ల 78 లక్షలు, అలాగే 1986–87వ

సంవత్సరంలో రు. 2 కోట్ల 82 లక్షలు విలువచేసే పొగాకును కొనుగోలు చేయడం జరిగింది. లాభం వైపే ఈ సంస్థ పయనిస్తున్నది. రైతులకు ఏ మాత్రం బకాయిలు పెట్టడం జరగలేదు.

శ్రీ మహమ్మద్ జానీ:— పొగాకు కొనుక్కోవడం కోసం ఈ సంస్థకు ప్రభుత్వం అప్పు ఇచ్చినారా? ఈ సంస్థ రైతుల దగ్గర నుంచి ఎంత పొగాకు కొన్నది? ఎంత అమ్మినది? విచారణ జరిపిస్తే లాభం ఎంత వచ్చింది, మోసం జరిగిందా, లేదా అనేది తెలుస్తుంది. ప్రభుత్వం అప్పు ఇచ్చిన మాట వాస్తవం కాదా? గతసంవత్సరం నుంచి ముఖ్యమంత్రిగారు స్వయాన ప్రకటన ఇచ్చారు. నేను చదివాను. నిజంగా ఈ సంస్థ రైతులకు బకాయి పడిందని అనుకొన్నాను.

శ్రీ జి. మాణిక్యరావు:— జానీగారు లేవదీసిన విషయంలో నేను వారికి ప్రత్యేకంగా వివరాలతో నోటు సమర్పిస్తాను. ప్రస్తుతం నా దగ్గర ఆ వివరాలు లేవు.

మిస్టర్ స్పీకర్:— రేపు వివరాలన్నీ ఇస్తారు.

శ్రీ ఎన్. రఘువరెడ్డి:— ఇందులో మిస్ అప్రోప్రియేషన్ జరిగిందని ముఖ్యమంత్రిగారు విచారణకు ఆర్డర్ చేశారు. ముఖ్యమంత్రిగారికి తెలిసే వరకు అలాగే వున్నది, మేనేజ్‌మెంటుకు తెలియకుండానే ఆఫీసర్స్ వ్యాపారం చేసినారని అనుకోవాలి. దానితోపాటు అక్కడ అధికారులకు తెలియదు. మంత్రిగారికి తెలియదు. ముఖ్యమంత్రికి తెలిసి విచారణ అయ్యేంతవరకు ఇది బయట పెట్టలేదనేది కనబడుతున్నదంటే దీని అర్థం ఏమిటి? ఈ లోపల అంతా కూడా కప్పబడ్డదనేది ఒకటి. రెండవది రైతులకు బకాయి పెట్టినారనేది వాస్తవం దయచేసి దీని మీద సభా కమిటీని వేసి మొత్తం విచారిస్తే దీని సంగతి బయటపడుతుంది. అసలు వాస్తవానికి ఇందులో ఎవరి బాధ్యత వున్నది? లైసెన్స్ లేకుండా వారు ఎందుకు వ్యాపారం చేశారు? ఎందుకు మోసం చేసి తిన్నారు? ఇదంతా బయటకు రావలసిన అవసరం వున్నది. ఎందుకంటే రైతుల ప్రయోజనార్థం ఏర్పడిన సంస్థ వారిని ఉద్ధరించకపోగా తానే మేయడం, లాభం వస్తుందని చెప్పడం ఎంతవరకు సమంజసం? లాభం వస్తుందనేది బోగస్సా? అసలు వాస్తవ, అవాస్తవాలు ఏమిటి? రైతులకు బకాయిపడ్డ మాట ఏమిటి? ఇవి తెలుసుకోడానికి సభా సంఘం వేస్తే ఎక్కువ ప్రయోజనం వుంటుంది.

శ్రీ జి. మాణిక్యరావు:— సభా సంఘాన్ని వేయవలసిన అవసరం లేదు. పొగాకు, ప్రత్తి పండించే రైతులు ఎంతో స్వచ్ఛందంగా వచ్చి ఈ సంస్థను నడిపించుకొంటున్నారు. అక్కడ యాజమాన్యంలో పని చేస్తున్న గుమస్తాలవల్ల జరుగుతున్న అవకతవకలు ఆ యాజమాన్యం అధ్యక్షుడి దృష్టికి తీసుకరావడం, అధ్యక్షుడు ముఖ్యమంత్రికి తెలియజేయడం, వెంటనే దాని మీద విచారణ జరిపించడం జరిగింది. ఆరుగురు ఉద్యోగస్థులను వెంటనే తొలగించడం, ఇద్దరిని డిస్‌మిస్ చేయడం జరిగింది. సుమారు రు. 6 లక్షలలో రు. 8 లక్షలు అప్పుడే మేము రాబట్టడం జరిగింది. మిగతా రు. 8 లక్షల విషయంలో వారి ఆస్తులను

జప్తు చేసే సమయంలో వారు కోర్టు నుంచి స్టే ఆర్డరు తెచ్చిన మూలంగా అది ఆగడం జరిగింది. తప్పకుండా ఇందులో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఈ రైతుల సంక్షేమం పట్ల ప్రభుత్వం ఆలోచిస్తుందని హౌస్ కమిటీని వేయవలసిన అవసరం లేదని మనవిచేస్తున్నాను.

శ్రీ టి. పెంచలయ్య (కోవూరు):—రూ. 6 లక్షలు మిస్ అప్రోప్రియేషన్ అంటే ఇంత డబ్బు మేనేజింగ్ కమిటీకి తెలియకుండా ఉద్యోగస్థులే డ్రా చేయడం కాని, రెమిట్ చేయడం కానీ జరగడం అనే విషయాన్ని శాసన సభలో చెప్పడం హాస్యాస్పదంగా వున్నది. ఈ విషయంలో అధ్యక్షుల వారే జోక్యం చేసుకోవాలి.

శ్రీ జి. సూర్యారావు:—మేనేజింగ్ కమిటీకి తెలియలేదు అని అనడం లేదు. మేనేజింగ్ కమిటీకి తెలిసిన తరువాతనే రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్న దాని మీద ఎంక్వయిరీ వేయించమని గౌరవ సంస్థ అధ్యక్షుడు ముఖ్యమంత్రిగారి దగ్గరకు వచ్చి అడిగిన వెంటనే ముఖ్యమంత్రిగారు తనంతటతానే దీని మీద విచారణ జరపమని ఆర్డరు వేయడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—రూ. 5 లక్షలు మేనేజింగ్ కమిటీకి తెలియకుండా ఎలా తాజేశారు ?

శ్రీ జి. సూర్యారావు:—అక్కడ వున్న మేనేజింగ్ కమిటీ అనుమతి లేకుండా ఈ పురుగు మందులను రైతులకు సబ్సిడీ మీద సరఫరా చేస్తూ — రైతుల దగ్గర ఫెర్టిలైజర్ ఆర్డర్ ఒకటి వుంటుంది. దానిని తీసుకొని బ్యాంకులో ఇస్తేనే కానీ ఈ పురుగు మందులు యివ్వడానికి వీలు లేదు. అక్కడ ఆరుగురు గుమస్తాలు ఈ మూడు బ్రాంచీలలో డైరెక్టుగా ఈ మెన్యూర్స్, పెస్టిసైడ్స్ ఇచ్చి తదారా వాళ్ళ దగ్గర నుంచి ఎం.ఒ.సి. లు తీసికొని బ్యాంక్ నుంచి వాళ్ళే డైరెక్టుగా డ్రా చేసుకొనే పరిస్థితులు కొంత మంది రైతులకు తటస్థించింది. సొసైటీ అధ్యక్షుడి దృష్టికి రావడం, అధ్యక్షుడు ప్రభుత్వ దృష్టికి తీసుకరావడం, ప్రభుత్వం ఎంక్వయిరీని వేయడం జరిగింది. చాలా స్వచ్ఛందంగా, పటిష్టంగా ఈ సంస్థ పని చేయాలనే ఉద్దేశ్యంతో తొందరలో దీని మీద యాక్షన్ తీసుకోవడం జరిగింది.

9—10 ఉ. శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, మంత్రిగారేమో పదేపదే, ఆరు లక్షల రూపాయలు దుర్వినియోగం జరుగుతే, అందులో మూడు లక్షల రూపాయలు కలెక్టు చేశామని, మరో మూడు లక్షల రూపాయల కొరకు ఆస్తులను జప్తు చేసే విషయం కోర్టులో ఉందని అన్నారు. వాస్తవంగా ఈ సమాఖ్య కొరకు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు యిచ్చిన డబ్బు ఎంత? ప్రభుత్వం ఇంతవరకు ఎంత డబ్బు రికవర్ చేసింది? రూ. 6 లక్షలు దుర్వినియోగం జరిగినట్లుగా మంత్రిగారు చెబుతున్నారు. అది తప్పు అధ్యక్షా. మాకు అందిన సమాచారం ప్రకారం సుమారు రూ. 60 లక్షల దుర్వినియోగం జరిగినట్లు తెలిసింది. అందువల్ల ఒక సభా కమిటీని వేసి విచారణ చేయించవలసిందిగా కోరుతున్నాను. ఈ నాలుగు సంవత్సరాల్లో రూ. 4 కోట్ల టర్నోవర్ జరిగింది. ఇందులో రూ. 60 లక్షల

కుంభకోణం వుంది. అధికారులు రూ. 6 లక్షల దుర్వినియోగం జరిగినట్లుగా చెబుతున్నారు. అది తప్పని మీ ద్వారా మనవి చేస్తున్నాను. రూ. 3 లక్షల రికవరీ కొరకు వెడితే, కోర్టులో స్టే తీసుకురావడం జరిగిందని అంటున్నారు. లక్షల, కోట్ల రూపాయల దుర్వినియోగం చేసిన వారు కోర్టులకు వెళ్ళి స్టే తెచ్చుకుంటే అగుతున్నారు. మా వరంగల్ జిల్లాలో రూ. 6 వేల కొరకు కోఆపరేటివ్ సొసైటీవారు స్టే తెచ్చుకుంటే, బలవంతంగా కోర్టు ఆర్డర్సుకు వ్యతిరేకంగా వర్ధన్నపేట్ కాన్‌స్టిట్యూయెన్సీలో 'ఇదోలు' గ్రామంలో వేలాలు చేయడం జరిగింది, ఈ డ్యూయల్ పాలసీ ఏమిటి?

శ్రీ జి. సూర్యారావు:—అధ్యక్షా, వారు ఈ విషయమే మా దృష్టికి తీసుకువచ్చారు. వారు చెప్పిన సొసైటి విషయంలో జి. యం. గారితో మాట్లాడి కాపాడడానికి చర్యలు తీసుకుంటామని మీ ద్వారా హామీ యిస్తున్నాను.

శ్రీ కె. వి. సుబ్బారెడ్డి (నెల్లూరు):—అధ్యక్షా, సమస్య తీవ్రంగా వుంది. రూ. 6 లక్షలు, లేదా రూ. 60 లక్షలు దుర్వినియోగం అనే విషయం అలా వుంచుతే, అక్కడ వున్న రైతులు సహకార సంఘం ప్రెసిడెంట్ పైన బకాయిలు వున్నాయి. అక్కడ వున్న రైతులు ప్రెసిడెంట్ అన్యథా వ్యాపారం చేస్తూ తమను అన్యాయం చేస్తున్నట్లుగా ఫిర్యాదు యివ్వడం జరిగింది. తన నేరం కప్పిపుచ్చుకోవడానికి గాను చైర్మన్ శరభయ్య ముఖ్యమంత్రి శరణు జొచ్చి ఎంక్వయిరీ వేయించిన మాట వాస్తవమా? కేవలం యిందులో రాజకీయం వుంది. రూ. 6 లక్షలు కాదు రూ. 60 లక్షల ఫ్రాడ్ వుంది. రైతాంగానికి సంబంధించిన విషయం కనుక ఒక సభా సంఘం వేసి ఎక్కడయితే లోసుగులు వున్నాయో, ఎక్కడయితే అవినీతి జరిగిందో వారిని శిక్షించి వెంటనే ఎన్నికలు జరుపవలసిందిగా కోరుతున్నాను. ఒక సభా సంఘం వేస్తే రైతుల ఆందోళన తగ్గుతుంది. రూ. 6 లక్షలకుగాను రూ. 3 లక్షలు వెలికి తీసినట్లు చెప్పారు. కోర్టులో స్టే వుందే. ముందు కోర్టులో హేబియస్ పిటిషన్ వేయలేదు. వారికి అవకాశం యిస్తున్నారు. అందుచేత ఎక్కడయితే అవినీతి జరుగుతుందో, అటువంటి సందర్భాలలో ముందుగానే కోర్టుకు వెళ్ళడం, సంవత్సరాల పర్యంతం జరపడం జరుగుతున్న మాట వాస్తవం. సభా కమిటీని వేసి యిందులోని నిజానిజాలను వెలికి తీసి, రైతాంగానికి మేలు చేకూర్చవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా చైర్మన్ పదవికి ఎన్నికలు జరపకుండా వుండడంలో కూడా రాజకీయం వుంది.

శ్రీ జి. సూర్యారావు:— అధ్యక్షా, విషయం ఏమంటే, ప్రకాశంజిల్లాలో వున్న పత్తి, పొగాకు రైతులయొక్క అభివృద్ధిని దృష్టిలో వుంచుకొని ఈ సంస్థను యిక్కడ ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాటివరకు రైతులనుండి, ఈ రకమైనటువంటి యిబ్బందులు, అన్యాయాలు జరిగినట్లు సంస్థ తమకు అప్పులు వున్నట్లు ప్రతిపాదనలు కానీ, ఫిర్యాదులు కాని యింతవరకు మా ప్రభుత్వానికి రాలేదు. ఇంతవరకు ఈ సంస్థ లాభాలలోనే నడుస్తోందని తమ ద్వారా ముందుగానే మనవి చేశాను. గౌరవసభ్యులు చెప్పినట్లుగా యిందులో రాజకీయాల ప్రమేయం ఏమి లేదు. ఇంచుమించుగా ఈ రాష్ట్రంలోని అన్నిసొసైటీలకు కాల

పరిమితి అయిపోయిన తరువాత కూడా వున్న అధ్యక్షులకు ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఈ అధ్యక్షునికి కూడా ఎక్స్‌టెన్షన్ యివ్వడం జరిగింది. అంతేతప్ప రాజకీయాలతో ప్రమేయం లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తూ హౌస్ కమిటీని వేయనవసరం లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె.వి. సుబ్బారెడ్డి:—అధ్యక్షునికే అనుమతో తెలియజేసాం అంటే, వ్యాపారం ఎట్లా చేశారో తెలుస్తుంది. కమిటీ వున్నప్పుడు, అధికారాలు యిన్ని లక్షల రూపాయల వ్యాపారం చేయగలరా? చైర్మన్‌కు తెలియకుండా ఎలా చేసారు? చైర్మన్‌కు తెలియకుండా అంతా చేసారు. అవినీతి జరిగి నప్పుడు అతనికి ఎందుకు కాలపరిమితి పొడిగించారు. అతనిని పదవినుండి తీసివేశారు. అతనిని ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావటం లేదు. సభా కమిటీని వేసినట్లయితే వాస్తవాలు వెలికి వస్తాయి, రైతులకు న్యాయం చేకూరుతుంది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (కూచిప):— అధ్యక్షా, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్యకు, విదేశాలనుండి కీలకమైనటువంటి విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జించి పెట్టే పొగాకు రైతుల అధ్వాన్న పరిస్థితిని గమనించి, దయతో ముఖ్య మంత్రిగారు ఈ సమాఖ్యకు కోటి రూపాయలు పైచిలుకు యిచ్చారు. అటువంటి కీలకమైన ఈ సంఘంలో మంత్రిగారు చెప్పినట్లు మేనేజ్‌మెంట్ పాత్ర లేకుండా కొంత దుర్వినియోగం జరిగింది. నేను తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏమిటంటే, చిన్న సొసైటీలలో సామాన్యమైనటువంటి ఫ్రాడ్ జరిగిందంటేనే కమిటీలు వేసి విచారించిన చరిత్ర ఈ శాసనసభకు వుంది. అత్యంత కీలకమైన ఈ సంస్థలో దుర్వినియోగం జరిగిందని అంగీకరిస్తూనే మీరు సభా కమిటీ వేయ డానికి ఒప్పుకోవడం లేదు. ఇందులో మేనేజ్‌మెంట్ పాత్ర లేకపోవచ్చు. మేము కాదనడం లేదు. అనుమాన నివారణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. పొగాకు కొనుగోలు సంస్థ వంటి ప్రభుత్వ సహాయం పొందిన కీలక సంస్థలో దుర్వినియోగం ఎవరివైపు నుండి జరిగినా ప్రభుత్వం విచారించాలి. దీన్ని ప్రభుత్వం ప్రక్కదారి పట్టిస్తున్నదని మేము అనడంలేదు. తగు విచారణ చేసి ప్రజల అనుమానాలను నివారణ చేయవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. ప్రభుత్వ నిష్పక్షపాత వైఖరి కూడా తెలుస్తుంది. వాస్తవాలు వెలికి రావడం ద్వారా. దుర్వియోగం ఏ విధంగా జరిగింది? వీటన్నింటినీ వెలికి తీయడానికి సభా కమిటీని వేయవలసిందిగా కోరుతున్నాను.

ముఖ్యమంత్రి (శ్రీ యన్. టి. రామారావు):— అధ్యక్షా, అప్పుడు కేవలం వ్యాపారస్థులు అందరుకూడా రైతులను దగా చేయాలని, వారు కొనుగోలు చేయకపోతే, వారు సహాయం అడిగుతే ప్రభుత్వం యిచ్చినమాట, ఆ పరిస్థితుల్లో కరెక్టే. ఆ తరువాత సరి త్తి ఉత్పత్తిదారులు వచ్చి మా కుకూడా మీరు సహాయం చేయాలన్నప్పుడు, మీలో మీరు సర్దుకోండని, పరిస్థితి వంటకు కూడా ప్రత్యేకంగా పెట్టడం ప్రభుత్వానికి వీలు కాదన్నప్పుడు వారు సర్దుకున్నారు. తరువాత మిస్ అప్రాప్రియేషన్ జరిగిన దాని మీద విచారణకు ఏర్పాటుచేయడం జరిగింది. ఇది వున్నట్లు తెలింది. పైగా బిల్లు కూడా రాబోతున్నది. నిన్న

బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. To-morrow, the Bill is coming for the acceptance of the House. కాబట్టి దానిని ఏ యం. లో ప్రత్యేకంగా ఇప్పుడు హౌస్ కమిటీ వేయనవసరంలేదు. ఎంక్వయిరీ చేయడం కూడా జరిగింది. I assure the Members, that the Bill is going to come before you to-morrow, Sir.

శ్రీ మహమ్మద్ జాని:— 60 లక్షల రూపాయల ఫ్రాడ్ వుంది. హౌస్ కమిటీ వేయడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడుతుంది?

శ్రీ యన్. టి. రామారావు:—రూ. 60 లక్షలు కావచ్చు. 60 కోట్లు కావచ్చు. If ther is any misappropriation it shall be taken care of.

మిస్టర్ స్పీకర్:—(ప్రశ్న నం. 11167)(62) పోస్ట్‌పోన్ చేస్తున్నాను.

ఏకమొత్తం వేతనంపై పని చేయుచున్న ఆర్. ఎం. పి. లు

63—

*8061— సర్వశ్రీ ఎస్. వెంకటరెడ్డి (నలమడ) వి. వీరభద్ర రావు (కడియం), బి. సి. గోవిందప్ప(కల్యాణదుర్గం):— పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయము తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ఎంత మంది అయుర్వేద (ఆర్. ఎం. పి.) వైద్యులు ఏకమొత్తం వేతనంపై పనిచేయుచున్నారు;

(ఆ) వారి ఉద్యోగములను క్రమబద్ధీకరణ చేయుటకు మరియు వారికి తగిన వేతనములను ఏర్పాటు చేయుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ పి. చంద్రశేఖర్): —

(అ) 623 మంది అయుర్వేద (ఆర్. ఎం. పి.) వైద్యులు నెలకు రూ. 500/–ల ఏక మొత్తం వేతనం పై పని చేస్తున్నారు.

(ఆ) లేదండి.

శ్రీ వి. వీరభద్రరావు:— రాష్ట్రంలో పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొని అయుర్వేద (అర్. ఎం. పి.) డాక్టర్లను పెంచడానికి ఏమైనా ఆలోచన ఉందా? అలాగే వారి వేతనాలను పెంచే ఆలోచన కూడా ఏమైనా ఉందా? 9-20 గం. ఉదయం.

శ్రీ పి. చంద్రశేఖర్:— లేదండి.

శ్రీ డి. శ్రీపాదరావు (మంథని):— అయుర్వేద డాక్టర్లను రెగ్యులరైజు చేస్తున్నారా, లేదా? వారికి ఏమైనా జీతాలు పెంచుతున్నారా?

శ్రీ పి. చంద్రశేఖర్:— వారికి నెలకు 500 రూపాయలు ఇస్తున్నాము.

శ్రీ డి. శ్రీపాద రావు:— వారికి జీతాలు రావడం లేదని డిపార్టుమెంటుకు 10 సార్లు కంప్లయింట్సు పంపించడం జరిగింది. అందుచేత వారికి జీతాలు ఇస్తున్నారా లేదా అనేది మంత్రిగారు వెరిఫై చేసుకుంటే మంచిది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— కంప్లయింట్సు వస్తే నేను చూస్తాను.

మిస్టర్ స్పీకర్ :— జీతాలు ఇస్తున్నారా లేదా అనే ఇన్ఫర్మేషను లేక పోతే ఎలాగ?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఇస్తున్నారు. గౌరవసభ్యులు ఇప్పుడు చెబుతున్నారు. స్పెసిఫిక్ కేసు ఉంటే మేము పరిశీలించి ఇప్పిస్తాము.

శ్రీ డి. శ్రీపాదరావు :— పరిశీలించి ఇస్తామంటే జీతాలు రానట్లేకదా?

ఒక గౌరవసభ్యుడు:— పంచాయతీ రాజ్‌లో మొదటినుంచీ ఆర్.ఎమ్.పి. డాక్టర్సుకు ఉద్యోగ భద్రత లేదు. ఇంతవరకు వారు రెగ్యులరైజ్ కాలేదు. వారికి ఆ కన్‌సాలిడేటెడ్ పే కూడా ప్రభుత్వం నుంచి సరిగా అందడం లేదు. మండలాలలో వారికి జీతాలు ఇవ్వడానికి డబ్బులేదు. అందువల్ల ప్రభుత్వం త్వరలో వారి సర్వీసెస్‌ను క్రమబద్ధంచేసి వారికి జీతాలు సక్రమంగా ఇవ్వడానికి ఆలోచన చేస్తుందా

శ్రీ పి. చంద్రశేఖర్ :— వారి సర్వీసెస్ క్రమబద్ధీకరణ చేసే ఆలోచన లేదు. ఇప్పుడు వారిని డైరక్టుగా జిల్లా పరిషత్ కంట్రోలులో పెట్టి వారికి రెగ్యులర్‌గా శాలరీస్ వచ్చే ఏర్పాటు చేస్తాము. వారికి శాలరీస్ అందుతున్నాయి.

శ్రీ పి. వెంకటపతి :— అధ్యక్షా, సమితి అధ్యక్షునిగా నాకు అనుభవం ఉంది. వీరి వేతనాలు ఏనాడు సక్రమంగా చెల్లించబడడం లేదు. సక్రమంగా ఒక టైములో డబ్బురాదు. ఇప్పుడు కూడా మంత్రిగారిని ఆలోచించి జవాబు చెప్పమనండి అధ్యక్షా. ఈరోజువరకు వారికి చెల్లించవలసిన జీతాలన్నీ వారికి చెల్లించడం జరిగిందా? కొన్ని మాసాలనుంచి చెల్లించకుండా ఆగిపోయిన కేసులు లేవా? అట్లాగ స్పష్టంగా చెబితే మాకు ప్రివిలేజి మోషను మువ్ చేయడానికి అవకాశం దొరుకుతుంది. అనేకమందికి బకాయి ఉంది. 4 మాసాలు, 6 మాసాలు, 8 మాసాలు నుంచి జీతాలు రావలసినవారు ఉన్నారు. కాని మంత్రిగారు ఇక్కడ తమాషాగా జవాబు చెబుతున్నారు. వారికి అప్ టు డేట్ జీతాలు ఇచ్చారా? ఈ రాష్ట్రంలో 6 మాసాలకు ఇవ్వవలసినవారు ఉన్నారా లేదా? లేదంటే రేపు ఆధారాలతో ప్రివిలేజి మోషను మువ్ చేస్తాము. వారు చాలా రోజులనుంచి ఉద్యోగం చేస్తున్నా వారికి ఉద్యోగం ఉంటుందో, లేదో అనే విషయం తేల్చకుండా ఉండడంవల్ల వారు దశాబ్దాల తరబడి చావు బ్రతుకులలో ఉంటున్నారు. 4, 6 మాసాలకు లేక సంవత్సరానికో - ఎప్పుడో ఒకసారి మండలాధ్యక్షులకు దయ వచ్చినప్పుడు వారి జనరల్ ఫండ్సునుంచి ఇస్తే తరువాత గవర్నమెంటు రీఎంబర్సు చేయడం జరుగుతున్నది తప్ప వారికి సక్రమంగా అందడం లేదు. అందువల్ల ఈ సర్వీసెస్ తీసివేయడం అయినా జరగాలి లేకపోతే రెగ్యులరైజు అయినా చేయాలి. చేసి ఫోర్తు క్లాసు వారికి ఇచ్చే మేరకు అయినా శాలరీస్ ఇచ్చి అజమాయిషీ ఉండేట్లు చేస్తే గ్రామీణ ప్రజలకు సహకారం అందడానికి ఉపయోగపడుతుంది. ప్రభుత్వం ఆ విధంగా చేస్తుందా?

శ్రీ పి. చంద్ర శేఖర్ :— రూరల్ ఏరియాలో 3 రకాల డిస్పెన్సరీస్ ఉన్నాయి. 1. రెగ్యులర్ ఎల్. ఎఫ్. డిస్పెన్సరీస్, 2. సబ్సిడైజ్డు రూరల్ డిస్పెన్సరీస్, 3. నాన్-సబ్సిడైజ్డు రూరల్ డిస్పెన్సరీస్ — ఈ రెగ్యులర్ ఎల్. ఎఫ్. డిస్పెన్సరీస్ 156 ఉంటే వాటిలో 151 ఆయుర్వేద డిస్పెన్సరీస్, 5 హోమియోపతి డిస్పెన్సరీస్. వాటిని మెడికల్ అండ్ హెల్తు డిపార్టు మెంటుకు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. సబ్సిడైజ్డు రూరల్ డిస్పెన్సరీస్ 623 ఉన్నాయి. వారికి జీతాలు ఇవ్వడం జరుగుతున్నది. నాన్‌సబ్సిడైజ్డు రూరల్ డిస్పెన్సరీస్ 159 ఉన్నాయి. వారికి డబ్బు లేదు. ఇప్పుడు ఎవరికీ జీతాలు అందలేదని గౌరవసభ్యులు చెప్పారు. స్పెసిఫిక్ కేసులు ఏమైనా గౌరవసభ్యుల దగ్గర ఉండి నాకు తెలియజేస్తే వారికి తప్పకుండా ఇచ్చే ఏర్పాటు చేస్తాము.

శ్రీ పి. వెంకటపతి:—ఎవరికీ ఇవ్వలేదని నాకు ఇన్ఫర్మేషను ఉంది. మంత్రి గారిదగ్గర జీతాలు ఇచ్చిందీ లేనిదీ ఇన్ఫర్మేషను లేదట. ఇచ్చామని ఇంతకు ముందు చెప్పారు.

శ్రీ పి. చంద్రశేఖర్ :—జీతాలు అందలేదని మాకు కంప్లయింట్సు రాలేదు. జీతాలు ఇచ్చినట్లు మా దగ్గర ఇన్ఫర్మేషను ఉంది.

మిస్టర్ స్పీకర్ ;—మీరు జీతాలు ఇస్తున్నారా లేదా?

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఏ జిల్లాల్లో జీతాలు ఇవ్వలేదో చెప్పమనండి, దానిమీద యాక్షను తీసుకుంటాము.

Mr. Speaker :—No, no, that is not the answer. Please bear in mind that the answer should be specific and very clear. It should not be ambiguous. Why is the Assembly then? Your answer should satisfy the Members. జీతాలు ఇవ్వడం జరిగిందా లేదా అనేది ఖచ్చితంగా చెప్పాలి. జీతాలు ఇచ్చారా లేదా అని సభ్యులు అడుగుతున్నారు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— జీతాలు ఇచ్చారా లేదా అనే కరెక్టు ఇన్ఫర్మేషను నేను రేపు ఇస్తాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఈ స్కీము కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది. కేంద్ర ప్రభుత్వంనుంచి తమకు డబ్బు రావడం లేదని, ఆ కారణం వల్ల వారికి జీతాలు చెల్లించబడడం లేదని మాకు తెలిసింది. దీని విషయంలో మంత్రిగారి సమాధానం ఏమిటి?

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, మొత్తం వివరాలన్నీ రేపు చెబుతాను, దీనిని పోస్ట్‌పోన్ చేయండి.

Mr. Speaker :—I am postponing this question.

శ్రీ పి. నర్సిరెడ్డి (మక్తల్) :—623 మంది వైద్యులను కన్‌సాలిడేటెడ్ పే మీద పెట్టామని అంటున్నారు. వీరికి క్రమబద్ధం చేసే ఆలోచన ఉందా అని అడిగితే లేదని చెబుతున్నారు. వారు ఇలాగే రిటైర్ కావలసి వస్తుందా?

అటువంటప్పుడు ఈ 628 మందిని ఎందుకు పెట్టారు. డెయిలీ వేజెస్ పైన ఒక డాక్టరు పని చేయాలని అంటే అది ఎంతవరకు సమంజసమైన విషయం. నో అని చెబితే ఎలాగ? దానికి సమాధానం చెప్పాలి. జీతాల విషయానికి వస్తే గవర్నమెంటుకు రికార్డు ఉండాలి. జీతాలు ఇచ్చింది, ఇవ్వనిదీ ప్రభుత్వం దగ్గర ఇన్ఫర్మేషను ఉండాలి. మమ్ములను చెప్పమని అనడం మంచిది కాదు. మంత్రిగారికి తెలియకపోతే తెలియదని చెప్పాలి. సగం తెలిసి, సగం తెలియనట్లు చెబితే సభను అగౌరవపరచినట్లు అవుతుంది. అది మంచి పద్ధతి కాదు మంత్రిగారి దగ్గర ఇన్ఫర్మేషను లేకపోతే లేదని చెప్పండి. అది చాలా బాగుంటుంది.

Mr. Speaker :—Government should have the record. The question is simple. Whether you are going to regularise their services; If so, whether you have paid their salaries. He is going to say to-morrow.

శ్రీ సి. నర్సిరెడ్డి :—గవర్నమెంటు దగ్గర రికార్డు ఉండాలి. మమ్ములను తీసుకొని రమ్మని అంటే ఎక్కడినుంచి వస్తుంది?

శ్రీ పి. చంద్రశేఖర్ :—వారిని రెగ్యులరైజు చేసే ఆలోచన లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—నేను అడిగినదానికి జవాబు రాలేదు అధ్యక్షా. వారిని రెగ్యులరైజు చేసే ఆలోచన లేదని అంటున్నారు. లేదని అంటే జీవితాంతం పనిచేసి ఉద్యోగం వదులుకోవాలా? ఇదే ప్రభుత్వ లక్ష్యమా? ఇదే పద్ధతా? ఇలాగ ఎక్కడా జరుగదు. 628 మందిని మీరు ఈ విధంగా అపాయింటు చేసుకున్నప్పుడు వారి భవిష్యత్తు గురించి ఆలోచించవలసిన బాధ్యత ప్రభుత్వంమీద లేదా అని అడుగుతున్నాను.

9-30 గం. ఉదయం

శ్రీ పి. చంద్రశేఖర్ :—ప్రస్తుతానికి ఆలోచన లేదని చెప్పాను.

మిస్టర్ స్పీకర్ :—ప్రస్తుతానికి రెగ్యులరైజ్ చేసేందుకు ఆలోచన లేదు అంటున్నారు.

శ్రీ సి. నర్సిరెడ్డి:—ప్రభుత్వ విధానం ఏమిటో తెలుసుకోవాలి. It must be made known to me and also the public.

మిస్టర్ స్పీకర్ :—ప్రస్తుతానికి ప్రభుత్వ విధానం రెగ్యులరైజ్ చేసేది లేదు.

శ్రీ సి. నర్సిరెడ్డి :—పెద్ద సంఖ్యలో 628 మందిని నియామకం చేసినారు. వారు జీవితాంతం అలాగే కన్సాలిడేటెడ్ జీతంతో పనిచేయాలా?

Mr. Speaker :—He said there is no policy with the Government to regularise those services.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి :—మంత్రి రేపు చెపుతాను అంటున్నారు. నాలుగైదు సంవత్సరాలుగా ఆ డాక్టర్లు బాధ వ్యక్తం చేస్తున్నారు ఇలా కన్సాలిడేటెడ్ సేలరీతో ఎన్నాళ్ళు పని చేయాలని. అయుర్వేదానికి,

ప్రోత్సాహం ఇచ్చే విధంగా వారిని పి.హెచ్.సి.లలోను, సబ్ సెంటర్స్‌లోను ఒక బ్రాంచిగా పెడితే బాగుంటుంది. ఆయుర్వేద మందులు వారికి అందుబాటులో ఉన్నాయా, లేదా ? వారికి ఆ మందులు సరిగ్గా సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తారా ? ఈ విషయాలన్నీ రేపు జవాబులో చెపితే బాగుంటుంది.

(డా. డి. వెంకటేశ్వరరావు) ఆరోగ్య వైద్య శాఖమంత్రి :—ఇది ఇండియన్ మెడిసిన్‌కు సంబంధించిన విషయం కనుక తమ అనుమతితో కొంత క్లారిఫయ్ చేస్తాను. ఆర్.ఎమ్.పి. వైద్యుడు అని చెప్పడం వల్ల ఈ స్కీము క్రింద వీరికి ఎలాంటి స్పెసిఫిక్ డిస్పెన్సరీ గానీ, మందులు గానీ ఇచ్చే విధానం లేకుండా కేవలం రూ. 500 గౌరవ వేతనం లోకల్ సమితి నుంచి ఇచ్చే విధానంలో ఏర్పరచుకొన్నారు. కనుక వారిని క్రమబద్ధం చేసే విధానం లేదు. వారు ప్రయివేట్ ప్రాక్టీసు చేసుకోవచ్చు. కేవలం ఆ ప్రాంతంలో ఒక వైద్యుడు దొరుకుతాడు అనే పద్ధతిలో స్థానిక సంసలు ఏర్పాటు చేసుకొన్న పద్ధతి ఇది. ఈ 623 మందికి ఇస్తున్నది గౌరవ వేతనం అని. ఆయుర్వేద, హోమియోపతి విధానం విషయంలో ఇంతకు ముందు ఉన్న 150 డిస్పెన్సరీస్ కాక ఇప్పుడు 400 పైచిలుకు ఆయుర్వేదం, యునాని, హోమియోపతి డిస్పెన్సరీస్ తాత్కాలికంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఆ డాక్టర్సును క్రమబద్ధం చేసే విషయం ప్రభుత్వ ఆలోచనలో ఉంది. సర్వీసు నిబంధనలు మార్చుకొని ఎలా క్రమబద్ధం చేయాలో ప్రొసీజర్ ఏర్పాటు చేసుకొన్న తరువాత ఆ కార్యక్రమం తీసుకోబడుతుంది.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందుల) :— ఎక్కడైనా బాండెడ్ లేబర్ అనేది రాష్ట్ర ప్రభుత్వం ఎంకరేజ్ చేయకూడదు. స్పెషల్ టీచర్స్ 300 రూపాయలు కన్సాలిడేటెడ్ జీతం తీసుకొంటున్నారు—వారిని మూడు, నాలుగు సంవత్సరాల తరువాత రెగ్యులరైజ్ చేస్తున్నారు. ఈ ఆయుర్వేద డాక్టర్సు రూ. 500 కన్సాలిడేటెడ్ జీతంతో వారు రిటైర్ అయ్యే వరకు అలాగే ఉండాలా ? ప్రభుత్వం వారిని బాండెడ్ లేబర్‌గా పరిగణిస్తున్నది.

డా. డి. వెంకటేశ్వరరావు :—ఇది ఇప్పుడు ఇస్తున్నది కాదు చాలా సంవత్సరాల నుంచి ఉంది. అక్కడ సమితులలో డాక్టర్సు లేక వీరిని రూ. 500 గౌరవ వేతనం ఇచ్చి పెట్టుకున్నారు. వారికి మందులు, డిస్పెన్సరీ ఏమీ ఉండదు. గ్రామాలలో ఒక డాక్టరు ఉన్నాడు అనడానికి వారిని పెట్టుకొన్నారు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—వారికి సర్వీసు రికార్డు లేదంటున్నారు, సర్వీసు రికార్డు లేకుండా జీతాలు ఇస్తున్నారా ? వారికి సర్వీసు రికార్డు లేకుండా ఎందుకు ఇస్తున్నారు ?

డా. డి. వెంకటేశ్వరరావు :—ఆర్. ఎమ్. పి. అనే విధానం మాత్రం అలాంటిదే.

మిస్టర్ స్పీకర్ :—వారు దానిని ఏక్సెప్ట్ చేస్తున్నారు.

డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి :—దీనికి జవాబు చెప్పాల్సింది ఎవరు ? ఆరోగ్య మంత్రి కదా. వారికి తెలియదు. వీరికి తెలియదు కనుక ముఖ్యమంత్రి చెప్పాలి.

శ్రీ పి. చంద్రశేఖర్ :—1924 లో అప్పుడు ఉన్న అవిభక్త మద్రాసు రాష్ట్రంలో చేసిన విధానం ఇది. అందులో మూడు రకాలు ఉన్నాయని చెప్పాను. గత ప్రభుత్వం నెలకు రూ. 200 లు పైన వారిని కొనసాగించింది. ఈ ప్రభుత్వం రూ. 500 చేసిన ఘనత మాకు ఉంది. వారు కూడా అప్పుడు మంత్రిగా చేశారు—వారికి తెలుసు. రెగ్యులర్ ఆర్. ఎమ్. పి.లు 150 మందిని మెడికల్ డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేశాము—వారికి రెగ్యులర్ జీతాలు వస్తాయి. ఈ 623 మందికి వారు ఆ ఊరిలో ఉన్నందుకు సబ్సిడీగా రు. 500 ఇస్తున్నాము. వీరికి నియమాకంగానీ; ఉద్యోగ పరిస్థితి గానీ ఉండదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :— అసలు ప్రశ్న ఎక్కడ నుంచి ప్రారంభమయింది తెలుకోమంటున్నాను-The number of Ayurvedic doctors working in the State on the consolidated Salary. ఈ మంత్రులకు జవాబు చెప్పే ఓపిక లేదా ?

శ్రీ పి. చంద్రశేఖర్ :—మీకు ఓపిక లేదు వినడానికి—పంచాయతీ సమితుల నుంచి సబ్సిడీగా ఇస్తున్నారు......

Mr. Speaker :—I will postpone the question.

డా, వై.ఎస్. రాజశేఖరరెడ్డి :—ఇంతకు ముందు కాంగ్రెసు ప్రభుత్వం ఉన్నప్పుడు చాలా రెగ్యులరైజ్ చేసిన ఘనత మాకు ఉంది. పంచాయతీ రాజ్ డిపార్టుమెంటులో, గానీ మెడికల్ డిపార్టుమెంటులో గానీ రెగ్యులరైజ్ చేసిన ఘనత కాంగ్రెసు ప్రభుత్వానికి ఉంది, లివింగ్ ఇండెక్స్ ప్రకారం జీతాలు పెంచడం జరిగింది. వారిని ప్రొవిన్షియలైజ్ చేస్తారా లేదా ? లేక కన్సాలిడేటెడ్ సేలరీ ఇస్తూ అలాగే బాండెడ్ లేబర్‌గా ఉంచుతారా ?

Mr. Speaker :—Dr. Reddy, they have said that they are going to regularise the services.

Sri J.C. Diwakar Reddy (Tadipathri) :—Let him say that.

డా. డి. వెంకటేశ్వరరావు :—అది వేరే అర్థంజా,

శ్రీ వి. శ్రీరాములు :—ఆ 625 మందిలో తెలంగాణా, రాయలసీమ, ఆంధ్రాలలో ఎంతెంత మంది ఉన్నారో చెప్పమనండి.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :—రెగ్యులరైజ్ చేసే విషయం ఉంటా లేదా ?

శ్రీ పి. చంద్రశేఖర్ :—ప్రస్తుతానికి లేదని చెప్పాను.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :—ఈ ప్రభుత్వం ఉన్నంత కాలం రెగ్యులరైజేషను జరగదు—మేము అధికారంలోకి వస్తే చేస్తాము.

శ్రీ వి. శ్రీరాములు :—క్రితం సారి కూడా అడిగినాము. 2, 3 సంవత్సరముల నుంచి 700 మంది మగవాళ్ళు, 350 ఆడవాళ్ళు డాక్టరు పోస్టులు ఖాళీలు ఉన్నాయి. పోయిన సంవత్సరం డా. వెంకటేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు ఇంటర్వ్యూ చేసి 1000 మందికి లిస్ట్ పంపిస్తే 300, 400 మంది మాత్రమే చేరినారు. గ్రామాలలో వైద్యులు లేరు కనుక యీ వ్యవస్థను యింప్రూవ్ చేసేదానికి ఆల్టర్ నేటివ్‌గా ఆ డాక్టర్లను గ్రామీణ ప్రాంతాలలోకి పంపించే ఆలోచన చేస్తారా ? దీనిని కూడా ఆ యిద్దరు మంత్రులు కలిసి ఆలోచించి మాకు చెబుతారా ? 9–40 గం. ఉ.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు డా. వెంకటేశ్వరరావుగారికి గ్రామీణ ప్రాంతాల వైద్యుల సంగతి తెలుసు...

శ్రీ వి. శ్రీరాములు.—డా. వెంకటేశ్వరరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు యింటర్వ్యూ చేసి 1000 మంది డాక్టర్ల లిస్ట్ పంపిస్తే 300, 400 మంది మాత్రమే చేరినారు. ఆల్టర్ నేటివ్‌గా యీ ఆర్.ఎమ్.పి.లను గ్రామాలలో వేసేటట్లు చేయండి.

మిస్టర్ స్పీకర్ :—ఏదో అవసరం ఉంది అనుకుని మెడికల్ ప్రాక్టిషన్‌ను డీవేల్యూ చేసి అసమర్థులను పెట్టుకుంటే దాని పరిణామము యేమిటో ఆలోచించాలి ?

శ్రీ వి. శ్రీరాములు :—ఆ అసమర్థులు కూడా దొరికే పరిస్థితి లేదు. ఆ గ్రామము నుంచి వరంగల్లుకు పోయేటప్పటికి చికిత్స లేక వారు చచ్చిపోతు న్నారు. అక్కడ ప్రయిమరీ వైద్యం చేసే నాథుడు లేడు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను అడుగుతున్నదేమిటంటే ఆ సమర్థులనే డెయిలీవేజెస్ మీద పెట్టినారు. నియామకం చేస్తున్నామని చాలా రోజులు నుంచి చెబుతున్నారు. నియామకం చేయరు. ప్రయిమరీ హెల్త్ సెంటర్‌లో వేయరు. ఈ భారతీయ వైద్యం పేరు మీద కొంతమందిని డెయిలీవేజెస్ మీద నియమించినారు. ఇప్పుడు ఎలోపతికి వైద్యం మీద కొంతమందిని డెయిలీవేజెస్ మీద నియమించినారు. ఇప్పుడు యీ అప్పాయింట్ మెంటు చేసేది వారిని అప్పాయింటు చేస్తున్నారా లేదా ? ఎప్పుడు అప్పాయింట్ చేస్తారు ? ఎంత కాలానికి నియమిస్తారో మంత్రిగారిని చెప్పమనండి.

డా. డి. వెంకటేశ్వరరావు :— ఇక్కడ ప్రశ్నకు సంబంధించింది యిది కాదు. ఆర్.ఎం.పి. అని స్పష్టంగా ఉంది. దీనిని పంచాయితీరాజ్ శాఖా మాత్యులకు పోస్ట్ చేయడం జరిగింది అని భావిస్తున్నాను. కాని గౌరవ సభ్యులు యీ డాక్టర్ల నియామకం గురించి అడిగిన దానికి సంబంధించి గత జనవరిలో పత్రికల ద్వారా యీ వైద్య ఉద్యోగాలు భర్తీ చేయడానికి ప్రకటన చేసిన తర్వాత దాదాపు 4000 మందిలో 3,500 మందిని యింటర్వ్యూ చేయడం జరిగింది. దీనికి సంబంధించి 1000 మందిని సెలెక్ట్ చేయడం జరిగింది. వారికి

ఉన్న ఖాళీలు భర్తీ చేయడానికి రెండు రోజులలో ఆర్డర్సు యివ్వడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు డెప్యుటేషన్ వారిని రెగ్యులరైజ్ చేస్తున్నారు. కనీసం ఆ డాక్టర్లు ప్రైవేట్ డాక్టర్లు వారిని రెగ్యులరైజ్ చేయవచ్చును కదా ?

డా. డి. వెంకటేశ్వరరావు :— మనకు ఉన్న నిబంధనలలో వారిని రెగ్యులరైజ్ చేయడానికి అవకాశం లేదు. వారు హైకోర్టుకు, తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్ళడం జరిగింది. సుప్రీం కోర్టులో కూడా నిబంధనల మేరకు అపాయింటుమెంటు చేయాలి కాని ఆ విధంగా చేయడం వల్ల కాదని చెప్పడం జరిగింది. ఈ డెయిలీ వేజెస్ గా వున్న వారిని అందరినీ ఎకామడేట్ చేసే విధంగా పధకం ప్రకారం చేయడం జరిగింది. దీనిలో పీరెసంతవరకు వారినందరినీ ఎకామడేట్ చేసే పద్ధతిలోనే యీ యింటర్వ్యూ కండక్టు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన నియామకాలు రెండు రోజులలో పూర్తి చేస్తామని మనవి చేస్తున్నాను.

## లాటరీలను నిర్వహించుటకై స్వచ్ఛంద సంస్థలకు అనుమతి

64—

*11148—శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— ఆర్థిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) లాటరీలను నిర్వహించుటకై స్వచ్ఛంద సంస్థలను ప్రభుత్వం అనుమతించిన విషయం వాస్తవమేనా ;

(ఆ) ఆ స్వచ్ఛంద సంస్థలు సదరు పనిని ప్రైవేటు ఏజన్సీలకు అప్పగించగా వారు రాష్ట్ర ఖజానాను దోపిడీ చేయుచూ, నష్టం కల్గించుచున్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఇ) లాటరీలను నిర్వహించుటకు అనుమతి యిచ్చుటలో రాష్ట్ర ప్రభుత్వపు ప్రస్తుత విధానమేది ?

హోం మరియు చలనచిత్ర పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):-

(అ) అవునండీ.

(ఆ) కాదండీ.

(ఇ) సాధారణంగా సంఘ శ్రేయస్సు కోసం లాటరీల నిధుల నుండి ఖర్చు చేస్తున్న అసాధారణ కేసులు మినహా, లాటరీలను నిర్వహించడానికి, ప్రయివేటు ఏజన్సీలను ఒక విధాన నిర్ణయానుసారంగా ప్రభుత్వం అనుమతించుట లేదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—లాస్టు సెషన్ లో కూడా రూల్ 304 క్రింద ప్రయత్నం చేస్తే యీ సమావేశంలో ఎస్. ఎన్. క్యు. క్రింద అడ్మిట్

అయి దీనికి ఒక సప్లిమెంటరీ ఎలా చేయడం దురదృష్టకరం. I humbly request you Sir, to postpone it-for tomorrow.

Mr. Speaker:—You ask for supplementary. If you think it, necessary we will postpone for tomrrow. Tomorrow there are a number of other postponed questions. You will have to add to that. You ask supplementary and if you want a detailed report I will ask the Government to give the detailed report.

శ్రీ పి. రాంభూపాల్ చౌదరి:— ఒక సప్లిమెంటరీతో జవాబు రాదు. It is a very important question Sir.

Mr. Seaker:—Otherwise I will ask the Minister to give you all the necessary information.

శ్రీ ఎ. మాధవరెడ్డి:—ఏ యిన్‌ఫర్మేషన్ కావాలంటే అది యిస్తాను.

Mr. Speaker:—All the information will be accessible to you.

మిస్టర్ స్పీకర్:— బాల్‌రెడ్డిగారు, రాంభూపాల్ చౌదరిగారే కాదు, కుంభకోణాలు తెలిసికుంటే మీరు కూడా యివ్వండి. I will ask the Hon'ble Minister to enquire it.

(యింటరప్షన్స్)

Those details and whatever information you want I will see that it is given by the Minister.

డా. ఎం. వి. మైసూరారెడ్డి:— మా నోటీసుకు వచ్చింది చెప్పాలి. రామారావుగారు స్వాతంత్ర్యలక్ష్మి అని ఒక లాటరీ పెట్టించినారు. దానికో లేంబోర్గియర్ కారును పెట్టించి, దానిని అమ్మి, ఆ డబ్బును అంతా అనంతపురం జిల్లాకు ఖర్చు పెట్టిస్తామని ఆ దినం కూడా చెప్పినారు. ఆ లాటరీ విషయం యింతవరకు ఏమి అయిందో తెలియదు. ఇటువంటి సమస్యలు ఉన్నాయి. ఈ లాటరీని పెట్టి 3 సంవత్సరములు అయినది. ఈ లాటరీలో ఎన్నో కుంభకోణాలు ఉన్నాయి.

Mr. Speaker:—Tomorrow many postponed questions are coming. Tomorrow already a number of postponed questions are here. Tomorrow is the last day as per the B. A. C.

Sri D. K. Samarasimha Reddy:—If we go by a single supplementary to the question, we will not be able to do justice to the question.

Mr. Speaker:—Let him put the question. I do not want to become an instrument for stopping the Member from knowing the details. He will get all details.

Sri. V. Rambhoopal Chowdary:—Let the Minister give the reply.

Mr. Speaker:—All the details will be provided to you. Tomorrow it is impossible.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—ఈ రాష్ట్ర ప్రభుత్వం యే యే సొసైటీస్‌కు పర్మిషన్ యిచ్చింది? అంతేకాకుండా యీ రాష్ట్ర ప్రభుత్వం ఆ సొసైటీస్ ద్వారా యెంత రాయల్టీ రాబడుతుంది? It is a talk at Delhi and everywhere రూ. 10 లక్షలు యిస్తే బ్రహ్మాండంగా ప్రైజ్ వస్తుందని చాలామందికి ఒక అపోహ ఉంది. వీటన్నింటిని క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేయించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక సి. బి. సి. ఐ. డి.ని వేస్తుందా? అంతేకాకుండా ఆ సొసైటీ పేర్లు, ఎంత టర్నోవరు ఈ సొసైటీస్ ద్వారా కండక్ట్ చేయబడుతున్నది. ఆ సొసైటీస్ ఏ ఆర్గనైజేషన్స్‌కు యివ్వడం జరిగింది. వాటి పేర్లు, ఎడ్రస్, వాటి వల్ల రూ. 9 కోట్లు నష్టం అనేది యీ ప్రభుత్వం గుర్తించిందా ?

Sri A. Madhava Reddy :—President, Andhra Mahilasabha Committee consisting of Collector, Chittoor District, Secretary General, Celebration Committee, Diamond Jubilee Celebration Committee, Osmania Hospital.....

Mr. Speaker :—He will Provide you the list. I understand your anxiety.

9-50 గం ఉ. శ్రీ జె.సి. దివాకర రెడ్డి :— గవర్నమెంటు కాకపోవచ్చు. స్వచ్ఛంద సంస్థలు అయి ఉండవచ్చు. అనంతపురం జిల్లా గురించి కరువు నిమిత్తం ఒక లాటరీ ముఖ్యమంత్రి గారు నిర్వహిస్తున్నట్లు కారు ఒకటి పెట్టారు. అది ఏమైనది? యిప్పుడు ఆ కారు తుప్పు పట్టిపోయింది. ముఖ్యమంత్రి గారి మనుమలు తప్ప ఎవరు తిరగడం లేదు. లాటరీ జరుగుతుందా? లేదా? రేపు సప్లిమెంటరీ అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— అటువంటి ప్రపోజలు లేదు. 14 సంస్థలకు యివ్వడం జరిగింది. అందులో 9 క్లోజు చేసినాము. 5 నడుస్తున్నాయి. ప్రభుత్వమునకు ఏమీ రాయిల్టీ రావడం లేదు. ఏమైనా అవకతవకలు జరిగినట్లయితే సి.బి.సి.ఐ.డి. కి ఎంక్వయిరీ కోరినట్లయితే, ఎంక్వయిరీ చేసి అవకతవకలు జరిగినట్లయితే యాక్షను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— అనంతపురం కరువు లాటరీ గురించి మీ దగ్గర లేదా ?

మిస్టర్ స్పీకర్:— అటువంటి ప్రపోజలు లేదు అని అంటున్నారు.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— ముఖ్యమంత్రి గారికి సంబంధం లేదండి.

శ్రీ జె.సి. దివాకర రెడ్డి:— కరువు గురించి లాటరీ నిర్వహిస్తున్నట్లు, కారు పెట్టి ఎడ్వర్టయిజ్‌మెంటు కూడా పత్రికలలో వేశారు కూడా....

శ్రీ ఎ. మాధవ రెడ్డి :— ముఖ్యమంత్రి గారికి ఏమీ సంబంధం లేదండి. కృష్ణా జిల్లా కలెక్టరు ఆధ్వర్యంలో జరుగుతున్నది. 10-20 గం ఉదయం

శ్రీ జె.సి. దివాకర రెడ్డి :— అనంతపురం కరువు నిర్వహణ గురించి 2000 మోడల్ కారు ఎడ్వర్టయిజ్‌మెంటు చేశారు....

శ్రీ ఎ. మాధవరెడ్డి :—అటువంటి ప్రపోజలు ఏమీ లేదు.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— కారులో ఎవరు తిరుగుతున్నారు ? ఎవరు ఉపయోగించుచున్నారు?

డా. యం. వి. మైసూరా రెడ్డి :— వివరాలు లేవు అంటున్నారు. పోస్టుపోను చేయండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— వివరాలు అన్నీ ఉన్నాయి. ప్రపోజలు లేదు.

Sri J. C. Divakara Reddy :—What is this Sir ?

Mr. Speaker :—I will go through the records. I will get the records and I will go through them. When once he says that there is no proposal....

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :—యిది వస్తే మా అనంతపురం జిల్లా కరువు తీరుతుంది. దయచేసి ఈ ప్రశ్నను పోస్టుపోను చేయండి. ఈ లాటరీ వలన మా అనంతపురం కరువు తీరుతుంది. రేపటికి ఈ ప్రశ్న పోస్టుపోను చేయించండి. నమస్కారము చేస్తాను. ఆ మాత్రం సహాయం చేయండి.

(Interruptions)

Mr. Speaker :—I am not running away from the question. I am postponing the question to the extent of the supplementaries, put. I will not permit any otherthing.

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :—అధ్యక్షా, లక్షలాది రూపాయలు పెట్టి పత్రికలలో ముఖ్యమంత్రిగారు ఒకవైపు కారు నడుపుతూ ఎడ్వర్టయిజ్‌మెంటు యిచ్చారు. దీనికి ప్రభుత్వమే ఎడ్వర్టయిజ్‌మెంటు యిచ్చిందా ?

శ్రీ ఎ. మాధవరెడ్డి :—అటువంటి ప్రపోజలు లేదు.

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి :—యిటు ముఖ్యమంత్రిగారి బొమ్మ, అటు కారు బొమ్మ వేసి ఎడ్వర్టయిజ్‌మెంటు యిచ్చారు. మీరు లేవంటే ఎట్లాగు ?

Mr. Speaker :—When once he says that there is no proposal..

శ్రీ జె. సి. దివాకర రెడ్డి :— నిన్న మొన్నటి కారు కాదు. కారును ముఖ్యమంత్రిగారు డ్రైవ్ చేస్తూ....ఏక్సిడెంట్ అయినది.

మిస్టర్ స్పీకర్ :—నీ పాయింటు నేను రిసీవ్ చేసుకున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:—సి.బి. సి. ఐ. డి. ఎంక్వయిరీ గురించి. . .

శ్రీ ఎ. మాధవరెడ్డి :—ఎన్ని అగ్రైజేషన్సుకు యిచ్చామో చెప్పాను. 9 క్లోజు అయినవి. 5 నడుస్తున్నాయి. తమరికి అవసరం అనుకుంటే, అవకతవకలు జరిగాయని అనుకుంటే సి. బి. సి. ఐ. డి. కి యిస్తాము.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— సి. బి. సి. ఐ. డి. కి యివ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :—అట్లాగే I am giving it to the C. B. CID.

Mr. Speaker :—Then, I will not postpone it.

## కాప్రా పురపాలక సంఘ పరిధిలో అనధికార నిర్మాణాల తొలగింపు

65—

*11129—సర్వశ్రీ ఎస్. వేణుగోపాలాచారి (నిర్మల్), కె. సత్యనారాయణ (ఇబ్రహీంపట్నం), సిహెచ్. రామచంద్రరావు (తాళ్ళరేవు), ఎస్. సత్యనారాయణ (సికింద్రాబాదు), కె. హరీశ్వర్ రెడ్డి (పర్గి), కె. నూకరాజు (పాయకరావుపేట), కె. చిట్టినాయుడు (పాడేరు), శ్రీమతి జి. రుద్రమ దేవి (నల్గొండ), శ్రీమతి ఎ. భానుమతి (విశాఖపట్నం-I) :— పురపాలక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) కాప్రా పురపాలక సంఘ పరిధి లోని అమ్ముగూడ, చెర్లపల్లి, నాచారం, మీర్ పేట, మల్లాపూర్, కుషాయిగూడ గ్రామాలలో అనధికారంగా నిర్మించిన పది వేల ఇండ్లను తొలగించుటకై పురపాలక సంఘ అధికార్లు తగిన చర్యను తీసుకోని విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, ఈ అనధికార నిర్మాణాల విషయంలో చర్య తీసుకోవలసిందిగా కాప్రా పురపాలక సంఘానికి ప్రభుత్వం ఆదేశాలను జారీ చేస్తారా ?

పురపాలక శాఖామాత్యులు (శ్రీ వడ్డే రంగారావు) :—

(అ) కాదండి.

(ఆ) 31-7-89 కి ముందున్న అన్ని అక్రమ నిర్మాణాల జాబితాలను తయారు చేయవలసిందిగాను, జాబితాలను తయారు చేసే పనిని ఒక నెల లోపల పూర్తి చేయవలసిందిగాను అన్ని మునిసిపాలిటీలు, కార్పోరేషనులకు 28-8-1989 న తేదీన ఆదేశాలను ఇదివరకే జారీ చేయడం జరిగింది.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి:—కాప్రా మునిసిపాలిటీలలో ప్రభుత్వ భూములలో మునిసిపల్ చైర్మన్, అతని తమ్ముడు 10 వేల యిండ్లు నిర్మాణము గురించి డబ్బులు వసూలు చేసి ఇల్లీగల్ గా పర్మిషను తీసుకోకుండా దగ్గర ఉండి కట్టిస్తున్నాడు. దీని మీద ప్రభుత్వము ఏదైనా ఆదేశాలు యిచ్చిందా ? గ్రామాలలో మొత్తం అన్ని కూడా ప్రభుత్వ భూములన్ని తీసుకుని అందులో

అక్రమంగా మునిసిపలు చైర్మను దగ్గర ఉండి యిండ్ల నిర్మాణము చేయిస్తున్నాడు. ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకున్నది ?

శ్రీ వి. రంగారావు :— కాప్రా మునిసిపాలిటీ ఆరు గ్రామాలు కలిపి మునిసిపాలిటీ చేశారు. అవి పంచాయతీలుగా ఉన్నప్పుడు అక్రమ కట్టడాలు జరిగినవి. ఎంక్వైరీలో 221 అక్రమ కట్టడాలు ఉన్నట్లు తేలింది. వారికి నోటీసులు యివ్వడం జరిగింది. 5 కట్టడాలు కూలగొట్టడం జరిగింది. మిగిలిన వాటి మీద కేసులు నడుస్తున్నాయి. గవర్నమెంటు పాలసీగా తీసుకుని 31-7-1989వ తేదీ నాటికి ఈ విధంగా ఎన్ని అక్రమ కట్టడాలు ఉన్నాయో తెలియచేయ వలసిందిగా నోటీసులు జారీ చేశాము. క్రమబద్ధమైన విధానం అనుసరించ వలసిందిగా జీ. ఓ. అంపచేశాము. మా లెక్కల ప్రకారం 221 కట్టడాలు అని తేలింది. అందులో 5 కూలకొట్టడం జరిగింది. కొన్నింటి మీద కేసులు నడుస్తున్నాయి. మిగిలిన వాటి మీద నోటీసులు జారీ చేయడం జరిగింది.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి :— యిప్పటికి మునిసిపలు చైర్మను దగ్గర ఉండి కట్టిస్తున్నాడు. దాదాపు 10 వేల యిండ్లు యిప్పటికే కట్టబడినవి.

మిస్టర్ స్పీకర్ :— 10 వేల యిండ్లో, 20 వేల యిండ్లో.... నేను ఒక సప్లిమెంటరీకే అనుమతి యివ్వడం జరిగింది.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి :— మునిసిపలు చైర్మను దగ్గర ఉండి కట్టిస్తున్నాడు.

మిస్టర్ స్పీకర్ :— ఎంక్వయిరీ చేయమని అడగండి.

శ్రీ కె. హరీశ్వర రెడ్డి :— ఎంక్వైయిరీ చేసి ఎప్పుడు చెబుతారు....

మిస్టర్ స్పీకర్ :— ఎంక్వైయిరీ చేయించండి.

శ్రీ వి. రంగారావు :— నోటీసులు జారీ చేశాము....

## అబ్కారీ కంట్రాక్టరులచే సంచుల తయారీ యంత్రాల వాడుక

66—

*11065-(ఎల్)-సర్వశ్రీ సి హెచ్. విద్యాసాగరరావు, వి. శ్రీరాములు, బి. బాల్ రెడ్డి (కారవాన్), వి. జయపాల్ (పర్కాల) :— అబ్కారీ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో సంచుల తయారీ నిమిత్తం సంచుల తయారీ యంత్రాల వాడుకను, పెద్ద అబ్కారీ కంట్రాక్టరులను అనుమతించిన విషయం వాస్తవమేనా:

(ఆ) అయినచో, అందుకు కారణాలేవి;

(ఇ) చిన్న అబ్కారీ దుకాణాల లైసెన్సుదారులు హెచ్చు నష్టాలను పొందుచున్న మరియు చిన్న దుకాణాలు తరచూ తిరిగి వేలమునకు వచ్చుచున్న విషయం కూడ వాస్తవమేనా?

అబ్కారి శాఖామాత్యులు (శ్రీ ఆర్. యస్. డి. పి. అప్పల నరసింహ రాజు) :— (అ) అవునండి.

(ఆ) చిత్తూరు జిల్లాలో కరంటు కోతవలన బాట్లింగ్ యూనిట్ కావలసి నంతవరకు అరకు ప్యాకింగు చేయలేకపోయినది. కావున యం. జి. క్యూ. సప్లయిచేయు నిమిత్తం 1. తిరుపతి, 2. చిత్తూరు, 3. సత్యవీడు 4. శ్రీకాళహస్తి, పట్టణాలలో ప్రవేటు సాచెట్ల మిషన్‌లకు పర్మిషన్ ఇవ్వడమైనది. వీనిలో తిరుపతి, సత్యవీడు ప్రదేశములలో 10 రోజులు మాత్రమే పనిచేసినవి. ఈ మిషనులు ఎక్సైజు శాఖ పర్యవేక్షణలోనే పనిచేసినవి. అదే సమయములో చిత్తూరు బాట్లింగు యూనిట్‌లో యుద్ధ ప్రాతిపదికపై జనరేటరును అమర్చుటకు చర్య తీసికొనబడినది. ప్రయివేటు మిషనులకు పర్మిషన్ రద్దు చేయబడినది.

(ఇ) 1988—89 సంవత్సరములో 736 షాపులు రీ అక్షన్ చేయబడినవి. దానివలన ఈ షాపుల వలన ఆశించిన ఆదాయం నుండి షుమారు 15 కోట్లు రూపాయలు తగ్గినది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :— సాచెట్ మెషినరీ ప్రయివేటు కాంట్రాక్టర్సుకు యివ్వడం వలన దొంగవ్యాపారానికి వాటిని ఉపయోగించి కోట్ల రూపాయలు నష్టపరుస్తున్నారన్న మాట వాస్తవమేనా? సాచెట్ పాకెట్స్ కంటె ముందు బాట్లింగు విధానం గురించి ఆలోచించారు. బాట్లింగ్ తయారు చేయడానికి 20 నుంచి 30 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి బాట్లింగు కంపెనీలు స్టేట్‌లో పెట్టినారు. డీఫంక్టు అయినది. యిందువలన ప్రభుత్వము నష్టపడకుండా వీటిని వేరే దానికి ఉపయోగించుకునే అవకాశం ఉందా? పరిశీలిస్తారా?

శ్రీ ఆర్. ఎస్. డి. పి. అప్పల నరసింహ రాజు :—విద్యుచ్ఛక్తి కోతవల్ల
10-00 గం. ఉదయం పది రోజులు ఆ రకంగా చేయడం జరిగింది. వెంటనే సాచెట్ మెషిన్స్ కొంటున్నాము దానికోసము. జనరేటర్‌ను కూడా తీసుకొంటున్నాము విద్యుత్ కట్ అవరోధము లేకుండా వుండడం కోసము. ఈ బాటలింగ్ వేరేవాటికి ఉపయోగించే విషయం పరిశీలన చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—30 కోట్ల రూపాయలు విలువచేసే బాటలింగ్ యూనిట్స్ మన స్టేట్‌లో వున్నాయి. ఈ బాటల్స్‌ను వేరే విధంగా ఎట్లా యూజ్ చేస్తారు? ఎంత కొనుగోలు చేశారు? నష్టము ఎంత వచ్చింది? ఇవన్నీ తెలపండి?

శ్రీ ఆర్. ఎస్. డి. పి. అప్పల నరసింహ రాజు :—మసాలాసారాయి చేసే దాని క్రింద బాటలింగ్ యూజ్ చేస్తున్నాము. మిగతా వాటికి కూడా ఉపయోగించే విషయం పరిశీలన చేస్తాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—నా ప్రశ్నకు సమాధానము రాలేదు.

మిస్టర్ స్పీకర్ :—ఐ కాంట్ హెల్ప్.

## నోటు పుస్తకములపై అసభ్యకర ఛాయా చిత్రములను ముద్రించుట

67—

*10773—సర్వశ్రీ జి. ఎస్. ఎస్. శివాజీ (సోంపేట), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :—విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) విద్యార్థులు ఉపయోగించే నోటు పుస్తకములపై సినిమానటుల అసభ్యకరమైన ఛాయాచిత్రములు ముద్రించుచున్న విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, దానిని అరికట్టుటకు తీసికొన్న చర్యలేవి ?

విద్యా శాఖ మంత్రి (శ్రీమతి వై. సీతాదేవి) :—

(అ) నోటు పుస్తకాల తయారీని, విక్రయాన్ని జాతీయం చేయలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ తయారు చేసే లేపాక్షి నోటు పుస్తకాలకు సంబంధించినంతవరకు సినిమా ఆర్టిస్టుల ఫోటోలను ముద్రించటంలేదు. ఇతరులు ముద్రించే నోటు పుస్తకాల గురించిన సమాచారం ఏమి లేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:— ఇపుడు ప్రభుత్వము వారు ముద్రిస్తున్న లేపాక్షి నోటు పుస్తకాలు నల్లబజారులోకి ఏవిధంగా వస్తున్నాయో తెలియదు కాని, శ్రీకాకుళం జిల్లా ప్రణాళికా అభివృద్ధి మండలి సమావేశంలో ప్రభుత్వ ముద్రణాలయంలో ప్రింట్ అయిన లేపాక్షినోటు పుస్తకాల మీద కొద్దిగా అశ్లీలతగల సినిమా పోస్టర్స్‌ను అతికించి అమ్మడంవల్ల చిన్న చిన్న పిల్లలు చెడుగా తయారయ్యే పరిస్థితులు వున్నాయని జిల్లా కలెక్టరు గారి దృష్టికి తెచ్చాము. అలా జరగకుండా వుండాలనే ఉద్దేశముతో ఇపుడు శాసన సభాదృష్టికి కూడా తెస్తున్నాను. మచ్చుకు ఆ పుస్తకాన్ని తేవాలని అనుకున్నాను కాని మరచి వచ్చాను. ఆ పుస్తకాన్ని చూచి వుంచే మీరు వెంటనే డైరక్షన్ ఇచ్చి వుండే వారు. బజారులో ఎక్కువగా అమ్ముడు పోవాలనే ఉద్దేశముతో నోటు పుస్తకాల అట్టలపైన అశ్లీల బొమ్మలు వేస్తున్నారు, పిల్లలు చెడిపోయే అవకాశాలున్నాయి కాబట్టి, ఆ విధంగా అట్టలపై ప్రింట్ చేసి అమ్మకుండాచేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:— తప్పకుండా చర్యలు తీసుకొంటాను.

### పాఠ్యపుస్తకముల ముద్రణలో నిధుల అపహరణ

68—

*11109—శ్రీ మహమ్మద్ జానీ:— విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) కల్పితమైన ఉత్తర్వుల ద్వారా పాఠ్యపుస్తకముల ముద్రణలో ప్రభుత్వసొమ్ము అపహరించబడిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి ?

శ్రీమతి వై. సీతాదేవి:—

(అ) అట్టి సమాచారంగాని, ఫిర్యాదులుగాని ప్రభుత్వానికి అందలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ మహమ్మద్ జానీ :— నీతి బోధక పుస్తకాలను పాఠశాలలకు ఎలిమెంటరీ పిల్లల కోసము సరఫరా చేస్తామని గుంటూరుకు చెందిన ఒక వ్యాపారస్థుడు సోషల్ వెల్ ఫేర్ డిపార్టుమెంటుకు అర్జీ పెట్టుకున్న విషయం వాస్తవమేనా?

శ్రీమతి వై. సీతాదేవి :—వారు వేసిన ప్రశ్నలకు, ఈ సప్లిమెంటరీ ప్రశ్నకు సంబంధము లేదు.

శ్రీ మహమ్మద్ జానీ :—గుంటూరు జిల్లాకు చెందిన-మంత్రి గారి పేషీ నుండి ఉత్తర్వులు జారీ చేసి, నాలుగు లక్షల రూపాయలు వర్త్ గల పుస్తకాలను ప్రింట్ చేయడానికి ఒక వ్యాపారస్థునికి ఇచ్చేట్లు ఆర్డర్సు జారీ చేసిన విషయం వాస్తవమేనా? ఆ తరువాత ఈ విషయం పేపరులో వచ్చిన విషయం వాస్తవమేనా? ప్రభుత్వము ఆ విషయాన్ని సి.బి.సి.ఐ.డి. చేత విచారణ జరిపి, ఆ తరువాత గుంటూరు జిల్లా అమరావతికి చెందిన తెలుగు దేశం పార్టీ మండల ప్రెసిడెంటును పార్టీ నుండి సస్పెండ్ చేసిన మాట వాస్తవమేనా?

శ్రీమతి వై. సీతాదేవి :— ఈ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. ఏదయినా స్పెసిఫిక్ ఎలిగేషన్ వ్రాతమూలకంగా ఇస్తే పరిశీలన చేయిస్తాను.

శ్రీ మహమ్మద్ జానీ :—నేను దొంగ వుత్తరువులకు సంబంధించిన ప్రశ్న వేశాను. రాలేదంటే ఎట్లా? సి.బి.సి.ఐ.డి. చేత ప్రభుత్వము విచారణ చేయించింది. వుత్తరువు మంత్రి గారి పేషీ నుండి అంటే ఇది 1988 సంవత్సరంలో జరిగిన సంగతి, 1989 లో కాదు. తెలుగు దేశం పార్టీకి సంబంధించిన మండల అధ్యక్షుడు అమరావతికి చెందిన అతన్ని నేరస్తుడని నిర్ధారణ చేసి, ఆయనను ముఖ్యమంత్రి గారు పార్టీ నుండి సస్పెండ్ చేసిన మాట వాస్తవమేనా?

మిష్టర్ స్పీకర్ :—ఆ ఇన్ఫర్మేషన్ వుందా?

శ్రీమతి వై. సీతాదేవి :— ఈ ప్రశ్నకు, వారు అడుగుతున్న ప్రశ్నకు సంబంధము లేదు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి రాలేదు. అటువంటి ఎలిగేషన్ వుంటే ఎంక్వయిరీ చేయిస్తాను.....

(ఇంటరప్షన్)

మిష్టర్ స్పీకర్ :—స్పెసిఫిక్ ఇన్ఫర్మేషన్ వుందా?

శ్రీమతి వై. సీతాదేవి :—అటువంటిది మా దృష్టికి రాలేదు. అటువంటిది వుంటే ఐ విల్ గెట్ ఇట్ ఎగ్జామిన్డ్.

మిస్టర్ స్పీకర్ :—సి.బి.సి.ఐ.డి. చేత విచారణ చేయించిన మాట వాస్తవమేనా అని అంటున్నారు. అది నిజమేనా? లేకపోతే ఇన్ఫర్మేషన్ తెప్పించి చెప్పండి.

శ్రీమతి వై. సీతాదేవి :—స్పెసిఫిక్ ఎలిగేషన్ ఇస్తే, I will find out and let him know.

Sri N. Indrasena Reddy:—We want the information. There should be further probe.

(Interruption)

మిస్టర్ స్పీకర్ :—ఇన్ఫర్మేషన్ తెప్పించి ఇస్తారు. Further probe is not necessary.

శ్రీ మహమ్మద్ జానీ :—సి. బి. సి. ఐ. డి. చేత విచారణ చేయించిన రిపోర్టును టేబుల్ మీద పెడతారా ?

Mr. Speaker :—Suppose, if there is already a direction for C. B. C. I. D. Enquiry and if the C. B. C. I. D. had filed anything, you please place it on the Table of the House. టేబుల్ మీద పెట్టండి; లేదు.

శ్రీమతి వై. సీతాదేవి : —Yes, Sir.

శ్రీ మహమ్మద్ జానీ :—థాంక్యూ.

## ప్రతి పది మండలాలకు ఒక రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటు చేయుట

69—

*11199—సర్వశ్రీ జె. వెంకయ్య (ఆట్లూరు), యం. రామక్రిష్ణారావు (ఖమ్మం). ఎన్. రాఘవరెడ్డి, బి. వెంకటేశ్వరరావు :—రెవెన్యూ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రతి పది మండలాలకొకటి చొప్పున రెవెన్యూ డివిజనులను ఏర్పాటు చేయు ప్రతిపాదన ఏదెని కలదా;

(ఆ) అయినచో, అదనంగా ఏర్పాటు చేయదలచిన డివిజనులెన్ని?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ డి. వీరయ్య చౌదరి) :–(అ) (ఆ) "రాష్ట్రంలో అదనంగా రెవిన్యూ డివిజన్లను ఏర్పాటు చేయాలని భూమి శిస్తు కమీషనరు చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించింది అయితే ప్రస్తుతానికి అదనపు రెవిన్యూ డివిజన్ల ఏర్పాటును వాయిదా వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది."

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:—ఒక్కొక్క ఆర్. డి. ఓ.కు 22 మండలాల నుండి 25 మండలాలదాకా వున్నాయి. ప్రతి మండలానికి ఫుడ్ అడ్వయిజరీ కమిటీ

సమావేశాలు ఏర్పాటు అవడం, మిగతా పనులు చూచుకోవడానికి నెలరోజులు సరిపోదు. అందువల్ల ఇదివరకు గజిటెడ్‌గావున్న తాలూకా తహశీల్‌దార్లు మండలాధికార్లుగా వున్నారు. వారికి అధికారాలిచ్చి, 3-4 మండలాలను ఎటాచ్ చేసి, ఒక సబ్‌డివిజన్‌గా ఏర్పాటు చేసినట్లయితే మండలాలలో వున్న సమస్యలు పూర్తిగా పరిష్కారము కావు. ఎందుకనగా ఆచరణలో జరుగుచున్న ఇబ్బందులు మీకు అర్థము కాకుండా వున్నాయి. ఇపుడు మండలాలను ప్రకటించి, ప్రభుత్వ పరిపాలనను పేదవాడి గుడిసె ముందుకు తీసుకొని పోవాలని ప్రభుత్వము నిర్ణయం చేసింది. అందువల్ల 3-4 మండలాలతో ఒక సబ్‌డివిజన్‌ను ఏర్పాటు చేస్తే సౌలభ్యంగా వుంటుంది. ఎందుకంటే ఇప్పుడు ఒకచోట సమావేశము జరిగితే యింకో మండలం వుండే పరిస్థితి వచ్చింది. కనుక నేను చేసిన సూచనను ప్రభుత్వము ఆలోచిస్తుందా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—మండల వ్యవస్థను ఏర్పాటు చేసిన తరువాత ఎఫెక్టివ్ సూపర్‌విజన్ వుండాలని చెప్పి, పరిపాలనా సౌలభ్యము కోసము 10 నుండి 12 మండలాలలోపల కొత్తగా రెవిన్యూ డివిజన్ కోసము ఏర్పాటు చేయాలని రెవిన్యూ కమీషనర్ జిల్లా కలెక్టర్లకు ప్రతిపాదనలు పంపమని కోరడం జరిగింది. కోరిన తరువాత అయా జిల్లాలనుండి 32, రాష్ట్ర వ్యాప్తంగా కొత్తగా రెవిన్యూ డివిజన్స్ కావలెనని కలెక్టర్ల నుండి ప్రపోజల్స్ యిచ్చాయి. ఇపుడు ప్రస్తుతమున్న పరిస్థితులలో, రాష్ట్రములో ఒక్కొక్క రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటే 10 లక్షల రూపాయలు ఖర్చు అయ్యే పరిస్థితి వుంది రెవిన్యూ డివిజన్స్ ఏర్పాటు చేసిన తరువాత, మిగతా శాఖలకు సంబంధించి

10-30 ఆఫీసులను ఏర్పాటు చేయవలసి వుంటుంది. కనుక, ప్రభుత్వము ఆర్థిక పరిస్థితులవల్ల, ఈ కార్యక్రమాన్ని ప్రస్తుతం నిలుపుదల చేశాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒక పైసా ఖర్చులేని సూచనను నేను చేశాను మంత్రిగారికి అది అర్థమయినట్లు లేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇదివరకు తాలూకాల్లో వున్న గజిటెడ్ తహశీల్‌దార్లకు అధికారాలు ఇస్తారా అన్నారు. అది పరిశీలన చేస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు ఉన్న మండలాలలో కొంతమంది ఎం.ఆర్.ఓ లు, డెప్యూటి తహశీల్‌దార్లు, నేను చెప్పిన విధంగా చేస్తే మీకు ఖర్చు ఉండదు కదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఆ విషయాన్ని పరిశీలన చేస్తాను.

## గోగుంటవద్ద రెండు జిల్లాల మధ్య వంతెన నిర్మాణం

70—

*11091—సర్వశ్రీ ఎం. బాలకృష్ణా రావు (గన్నవరం) సాంబశివరావు (దెందులూరు) :—రోడ్లు, భవనముల శాఖమంత్రి దయచే

ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పశ్చిమగోదావరి మరియు కృష్ణా జిల్లాలకు చెందిన గోగుంట మరియు రామన్నగూడెం గ్రామాలలో, రెండు జిల్లాలమధ్య వంతెనను నిర్మించుటకు ఏదేని ప్రతిపాదన ఉన్నదా ;

(ఆ) 1989—90 వార్షిక ప్రణాళికలో సదరు వంతెన చేర్చబడినదా ;

(ఇ) అయినచో, దాని అంచనా వ్యయమెంత ; పని ఎప్పటికి ప్రారంభించే అవకాశం గలదు ?

రోడ్లు, భవనాలశాఖమంత్రి (శ్రీ ఎ. రామనారాయణరెడ్డి):—(అ) అవునండి.

(ఆ) అవునండి.

(ఇ) అంచనావ్యయం రూ. 37.00 లక్షలు. నిధుల కొరత మూలంగా 1989-90 సంవత్సరంలో ఈ పని చేపట్టడానికి వీలుపడదు.

శ్రీ ఎం. బాలకృష్ణారావు :—ఈ రెండు గ్రామాలలో గోగుంట పశ్చిమ గోదావరి జిల్లాకి రామన్న గూడెం కృష్ణా జిల్లాకి సంబంధించినవి. నేను సంవత్సరం క్రితమే ఈ ప్రశ్న అడిగాను. అప్పుడు త్వరలో పరిశీలిస్తామన్నారు. పరిశీలించడం జరగలేదు. ఈ మధ్యన వచ్చిన వరదల వల్ల దాని ఇంఫెక్టు ఎక్కువగా కనబడు తోంది. ఈ బ్రిడ్జి వుంటే తిరువూరు, మచిలీపట్టణం వెళ్ళడానికి ఎంతో ఉపయోగ పడుతుంది. గ్రామ వాసులకు కూడ ఎంతగానో ఉపయోగపడుతుంది. సాధ్యమైనంత తొందరలో ఏదో రకముగా నిధులను ప్రోగు చేసి పని చేపడతారా?

శ్రీ ఎ. రామనారాయణరెడ్డి :—గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ రహదారి రెండు భాగాలుగా విభజించబడింది. ఈ రెంటిని కలుపుతూ బ్రిడ్జి కావాలి. డిటెయిల్డు ఎస్టిమేట్ చేయడం జరిగింది. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని త్వరలోనే ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది.

12—9—1989 వ తేదీ నుండి వాయిదా వేయబడిన ప్రశ్న

## సెలైన్ సీసాలలో అన్య పదార్థాలు

45—

*11154—శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—ఆరోగ్య, వైద్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) సికిందరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో ఉపయోగించుచున్న సెలైన్ సీసాలలో అన్య పదార్థాలున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఐనచో, నాసిరకపు సెలైన్ సీసాలను సరఫరా చేయటానికి బాధ్యులైన వారిపై తీసుకున్న చర్యయేమి;

(ఇ) రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులలో నాసిరకపు సెలైన్ సీసాలను కనుగొనుటకై ఏదైనా విచారణ నిర్వహించబడిందా;

(ఈ) రాష్ట్రంలోని ఆసుపత్రులకు మేలురకపు మందులను సరఫరా చేయుటకు తీసుకున్న చర్య యేమి?

వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి (డా.డి. వెంకటేశ్వరరావు) :— (అ) సికిందరాబాదు గాంధీ ఆసుపత్రిలో ఐ.వి. ఫ్లుయిడ్ సీసాలలో కొన్ని అన్య పదార్థాలు వున్నట్లు కనుగొన్న విషయం వాస్తవమైనప్పటికీ, వాటిని రోగుల చికిత్స నిమిత్తం వినియోగించలేదు.

(ఆ) లోపాలు వున్న మందులను సరఫరా చేస్తున్న అన్ని సంస్థలకు వెంటనే ఉత్పత్తిని నిలిపి వేయవలసిందిగా ఉత్తరువులను జారీ చేయడమైనది. లోపాలు వున్న మందుల బ్యాచ్‌లను ఆపివేయడం జరిగింది. లోపభూయిష్టంగా వున్నాయన్న మందులను తయారు చేసిన రాష్ట్రంలోని తొమ్మిది సంస్థల లైసెన్సులను రద్దు చేయడం జరిగింది. రాష్ట్రం వెలుపల గల మూడు సంస్థల విషయంలో చర్య తీసుకోవలసిందిగా ఆయా రాష్ట్రాల డ్రగ్ కంట్రోలర్లను కోరడం జరిగింది.

(ఇ) అవునండీ, రాష్ట్రంలోని అన్ని పెద్ద ఆసుపత్రులలో సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలను నిర్వహించవలసిందిగా ఎ.సి.బి., డ్రగ్ కంట్రోలు శాఖలను కోరడం జరిగింది.

(ఈ) గడువు తీరిన మందులను, తక్కువ ప్రమాణం గల మందులను నిల్వ వుంచినందుకు ఇతర అక్రమాలకు 11 మంది వ్యక్తులు బాధ్యులని కనుగొన్నందున వారిని సస్పెన్షన్‌లో వుంచడం జరిగింది. డైరెక్టు డిమాండింగ్ అధికారుల అందరి కొనుగోలు అధికారాలను ప్రభుత్వం ఉపసంహరించి శాఖాధిపతులకు మాత్రమే కొనే అధికారాన్ని ఇచ్చింది. కొనుగోలు దశలో లోపాలు జరగడానికి అవకాశం లేకుండా ప్రారంభ స్థాయిలోనే అట్టి భద్రతా చర్యలను పటిష్టం చేసే ఉద్దేశంతో ప్రభుత్వం రేటు కాంట్రాక్టు విధానాన్ని సమీక్షిస్తున్నది. లోపభూయిష్టంగా వున్న మందులను సరఫరా చేసిన సంస్థలకు ఆర్డర్లను ఇవ్వవద్దని అందరు కొనుగోలు అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ప్రభుత్వాసుపత్రులకు అనుబంధంగా వున్న అన్ని మెడికల్ స్టోర్స్‌లను తనిఖీ చేసి నాసికరం మందులను వేరు చేసి వాటిని త్రోసి పుచ్చడం జరిగింది. నియతకాలికంగా స్టాకులను పరిశీలించవలసిందిగా ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేయడం జరిగింది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, (అ) ప్రశ్నకు సమాధానము చెబుతూ ఈ సెలైన్ బాటిల్సులో ఫారిన్ మెటీరియల్ ఉన్న మాట వాస్తవం అన్నారు. మాకు ఇచ్చిన సమాధానంలో వారు ఇంకా ముందుకు పోయి అవి పేషెంట్లకు ఉపయోగించడానికి కాదు అని అన్నారు. అంటే ఆస్పత్రులలో పేషెంట్సుకి కాక గాడిదలకు, కుక్కలకు ఉపయోగిస్తారా? అటువంటి డ్రగ్సు సప్లయి చేస్తున్న కంపెనీల పేర్లు చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

ఈ రోజు చాల అస్పత్రులలో మందులు తక్కువగాఉన్న విషయం రాష్ట్రప్రభుత్వం గుర్తించిందా? గుర్తిస్తే మరి ఈ రేటు కాంట్రాక్టు సిస్టమ్‌ను ఎందుకు రెవ్యూ చేయడం లేదు? ఏయే ఫరమ్సు సబ్ స్టాండర్డు మెడిసన్సు సప్లయి చేస్తున్నారో వాటి పేర్లను ఇస్తారా?

డా. డి. వెంకటేశ్వరరావు :— ఈ విషయంలో ప్రభుత్వపరంగా తీసుకున్నటు వంటి విధానం వల్ల ఇంతకు పూర్వానికి ఇప్పటికి ఉన్నటువంటి వ్యూహాన్ని ఒకసారి పరిశీలించినట్లయితే 1988 వ సంవత్సరములో మొదటి ఆరు నెలలకు సంబంధించి శాంపిల్సు తీసుకున్నటువంటి 799 శాంపిల్సులో 164 సబ్ స్టాండర్డు అని చెప్పి తేలినటువంటిమాటవాస్తవం. అదేవిధంగా కరస్పాండింగుగా 1989లో దాదాపు 1943 శాంపిల్సు తీసుకున్నప్పుడు 295 సబ్ స్టాండర్డ్సు అని చెప్పి నిర్ణయంచేసినమాట వాస్తవం? దీనిలో లైసెన్సులు కాన్సిల్ చేయబడినవి. 1989లో 3 అయినప్పటికి 1989లో లైసెన్సులు కేన్సిల్ చేయబడినవి 11. 1988లో సస్పెన్షన్సు సంఖ్యానిల్ కాగా 1989లో వాటి సంఖ్య 78. 1988లో ప్రాసిక్యూషన్స్ సంఖ్య నిల్ కాగా 1989లో 15 ప్రాసిక్యూషన్సు జరిగాయి. ఈ విధంగా తీసుకున్నటువంటి విధానంవల్లచర్యలు అధికంచేయటం వల్ల వీటిని కంట్రోలుచేసుకోడానికికార్యక్రమం చేసుకోవడం జరిగింది. రేటు కాంట్రాక్టు విషయంలో ప్రభుత్వము పునఃపరిశీలించి నాణ్యత గలిగిన మందులకు మాత్రమే అనుమతి ఇచ్చే విధానం పరిశీలిస్తున్నాము. గుడ్ మాన్యుఫ్యాక్చరింగు ప్రాక్టీసెస్ ఉండే కంపెనీలకే ప్రభుత్వంఅనుమతి ఇవ్వాలి అనేది పరిశీలనలో ఉన్న విషయం అని మనవి చేస్తున్నాను. ఇది ప్రభుత్వపరంగా తీసుకున్న చర్య.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— ఆ సంస్థల పేర్లు అడిగాను ఆ పేర్లు ఇవ్వాలి. అంతేకాకుండా ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో అస్పత్రులలో మందుల కొరత ఉన్న విషయం ప్రభుత్వం గుర్తించిందా? దానిని నివారించే దానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, యీ సెలైన్ బాటిల్స్ 77 సాంపుల్స్‌లో 24 సాంపుల్స్ సబ్ స్టాండర్డుగా ఉన్నాయని కనుక్కున్న తరువాత దీనికి సంబంధించి 12కంపెనీలను అయిడెంటిఫై చేయడం జరిగింది. అవి రాష్ట్రంలో 9 కంపెనీలు బయట ఉన్నవి 3 కంపెనీలు. రాష్ట్రంలో ఉన్న కంపెనీల పేర్లు ఏమిటంటే శ్రీరామ్ ఫార్మా, విజయవాడ, ట్రాన్సు సెన్ లాబొరెటరీస్ ఒంగోలు మాధవి ఇన్‌ఫ్యూజన్స్, మిరియాలగూడ, ఇంటర్నేషనల్ ట్రాన్స్‌ఫ్యూజన్సు, ప్రొద్దుటూరు, డాన్ ఫార్మాస్యూటికల్స్, విజయనగరం, విండో సెన్ ప్రోడక్ట్సు, హైదరాబాదు, ట్రాన్స్‌ఫార్మా లేబరేటొరీస్, ఒంగోలు, సెట్టి ఫార్మాస్యూటికల్స్, హైదరాబాదు ఇది 9 కంపెనీలు మన రాష్ట్రంలో ఉన్నవి. బయట రాష్ట్రంలో ఉన్న మూడు కంపెనీల పేర్లు మే అండ్ బేకర్, హరియానా, బయలాజికల్స్ బేయర్ అనే కంపెనీలు.

Sri V. Rambhupal Chowdary :— Most of the General Hospitals and District Headquarters Hospitals in the State do not have adequate medicines.

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— ఇది సికింద్రాబాదు హాస్పిటల్‌కు సంబంధించిన ప్రశ్న. కానీ సమాధానం ఇవ్వడం జరిగింది. జనరల్ ప్రశ్నలు వేస్తే తరువాత వారికి ఇన్‌ఫర్మేషన్ పంపిస్తాను.

Sri V. Rambhupal Chowdary :— Under (d) the question is: "the measures taken to provide standard medicines to the hospitals in the State?" I would like to know from the Minist r what measure the Government have taken to provide medicines?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— సబ్ స్టాండర్డు ప్రశ్నకు సంబంధించి ఏ విధంగా చర్యలు తీసుకున్నామో ఆన్సర్ చేయడం జరిగింది.

(శ్రీ కె. ఎర్రన్నాయుడు అధ్యక్షస్థానములో వున్నారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—మంత్రిగారు రెండు సంవత్సరాలలో ఆరు మాసాలకొకసారి సాంపుల్స్ తీసుకున్నామన్నారు, 1988 సంవత్సరంలో 6 నెలలో 799 శాంపుల్స్ తీసుకుంటే అందులో 164 సబ్ స్టాండర్డ్‌గా వచ్చాయన్నారు. అదే 1989 సంవత్సరంలో 1943 శాంపుల్స్ తీసుకుంటే 294 కు ఇంక్రీజ్ అయి సబ్ స్టాండర్డ్‌గా వచ్చాయన్నారు. ఈ విధంగా సబ్ స్టాండర్డ్ డ్రగ్స్ సప్లయి చేస్తున్నప్పుడు కంపెనీలమీద మెడికల్ అండ్ డ్రగ్స్ కంట్రోలు యాక్ట్ క్రింద ప్రాసిక్యూషన్ లాంచ్ చేసారా? ఈ గాంధీ హాస్పిటల్‌లో సెలైన్ బాటిల్స్‌లో ఫారిన్ మెటీరియల్స్ ఉన్నాయని జూనియర్ డాక్టర్స్ బహిర్గతం చేసిన మాట వాస్తవమా? ఆ జూనియర్ డాక్టర్స్‌పై యీ ప్రభుత్వం చర్య తీసుకున్న మాట కూడా వాస్తవమా? దానిని దూరదర్శన్‌వారు కవరు చేస్తే వారిమీద పోలీసు కేసు పెట్టించి దూరదర్శన్ వారిని పోలీసు స్టేషన్‌లో పెట్టించిన మాట వాస్తవమా? అంతేకాకుండా గాంధీ హాస్పిటల్‌లోని సూపరింటెండెటును ట్రాన్స్‌ఫర్ చేసిన విషయం వాస్తవమా?

డాక్టర్. డి. వెంకటేశ్వరరావు :—మొదటి ప్రశ్నకు సమాధానంలో 205 సాంపుల్స్ తీసుకుంటే అందులో 78 మందిని సస్పెండు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. ప్రాసిక్యూషన్స్ 16 మంది మీద లాంచ్ చేసామని చెప్పడం జరిగింది. ఇది ప్రభుత్వ పరంగా తీసుకున్న చర్య. తరువాత సికింద్రాబాదు గాంధీ హాస్పిటల్‌కు సంబంధించి జూనియర్ డాక్టర్స్ తెలియపరిచారన్న విషయం దూరదర్శన్ ద్వారా ప్రచారం జరిగింది. దానిలో దాయవలసినది ఏమీ లేదు. అక్కడ ఉన్న ఆర్.ఎం.ఓ.ను ఫార్మాసిస్టును, సెక్రటరిని సస్పెండు చేయడం జరిగింది. అక్కడ స్టాఫ్ నర్సుని, సూపరింటెంటును ట్రాన్స్‌ఫర్ చేసాము. ఫరదర్‌గా ఎంక్వయిరీ జరుగుతున్నది. తరువాత పోలీసులకు కేసు యివ్వడం విషయంలో నాకు ఏమీ సమాచారంలేదు. ఏమైనా విషయాలు ఉంటే వాటిని తెలుసుకొని తరువాత సభ్యులకు తెలియపరుస్తాను.

శ్రీ ఎన్. గాది లింగప్ప (గుత్తి) :— మన రాష్ట్రంలోని హాస్పిటల్స్‌లో సెలైన్ యూనిట్స్ ఎన్ని పనిచేస్తున్నాయి. ఈ యూనిట్స్‌లో తయారుచేసిన సెలైన్ బాటిల్స్‌కు 2 రూపాయలు ధరపడితే బయట మార్కెటులో వాటి ధర

7–50 పైసల చొప్పున కొనడంవల్ల ప్రభుత్వానికి అధిక ఖర్చు అవుతున్నమాట వాస్తవమా?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— రాష్ట్రంలో ఉన్న హాస్పిటల్స్‌లో సెలైన్ యూనిట్స్ విషయం ప్రశ్నలో లేదు. కాబట్టి హాస్పిటల్స్‌లో ఉన్న పరిస్థితి ఏమిటో తెలుసుకొని సభ్యులకు తెలియజేస్తాము.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— ఈ సెలైన్స్ సబ్ స్టాండర్డు డ్రగ్ యీ మందుల కంపెనీలవారు సప్లయి చేస్తున్నారు. దానికి కారణం ఈ కంపెనీలకు ఆర్డర్సు యిచ్చేటపుడు ఆశ్రిత పక్షపాతము, బంధుప్రీతి జరుగుతున్నమాట వాస్తవమా? నన్నపనేని చౌదరి అనే ఆయన నాటో లేబరటరీస్‌ను ఏ.పి.ఐ. డి.సి. తో కలిసి యీ మందులు ఉత్పత్తి చేయడానికి జాయింటు వెంచర్ క్రింద లైసెన్సు ఇచ్చారు. ఏదైనా ఒక కంపెనీ మూడు సంవత్సరాలు మార్కెట్‌లో ఉన్న తరువాత గవర్నమెంటుకు మందులు సప్లయి చేసే వీలు ఉంది, కాని మూడు సంవత్సరాలు కాకుండానే నెటో లేబరేటరీ వారు తయారుచేసిన మందులను గవర్నమెంటు హాస్పిటల్స్‌వారు కొంటున్నారు, అది నిజమా? నన్నపనేని చౌదరిగారి నెటో సంస్థ జాయింటు వెంచర్ కాబట్టి ప్రభుత్వం వారు వారి మందులనే కొనాలని అడిగిన మాట వాస్తవమా? వారు తయారుచేసే అన్ని ప్రొడక్ట్సుకు కూడా ప్రభుత్వ ఆస్పత్రులవారు కొనాలని అప్లికేషన్ పెట్టుకున్నారా? రాయలసీమలో పేపరు మిల్లు ప్రభుత్వరంగంలో ఉన్నప్పటికి ఆ పేపరును ప్రభుత్వం కొనడంలేదు. అటువంటప్పుడు నన్నపనేని చౌదరి గారి జాయింటు వెంచర్ నుంచి ఏ కారణంతో మందులు కొంటున్నారు? తరువాత దూరదర్శన్ వారిమీద వారు సెలైన్ బాటిల్స్ సబ్ స్టాండర్డు విషయం ప్రసారం చేసారని కేసు పెట్టారని అంటున్నారు. ఏ సెక్షను ప్రకారం వారిమీద కేసు పెట్టారు?

డాక్టర్ డి. వెంకటేశ్వరరావు :— సికింద్రాబాదు ఈ హాస్పిటల్‌కు సంబంధించిన వివరాలు అందచేసాను. సభ్యులు అడిగిన మిగతా వివరాలు నా దగ్గర లేదు. తరువాత దూరదర్శన్ వారిమీద ఏ సెక్షను క్రింద చర్య తీసుకున్నదీ వాస్తవాలు నాకు తెలియవు కాబట్టి నేను తెలియచెప్పలేదు.

ఛైర్మన్:—నేమ్స్ చెప్పారు కదా?....

డా ఎం.వి. మైసూరారెడ్డి:—నేమ్స్ కాదు. ప్రభుత్వం ఆశ్రితపక్షపాతం, బంధుప్రీతివల్ల యీ పరిస్థితి ఉత్పన్నం అయిందని, అది గాంధి హాస్పిటల్‌లో ఉత్పన్నం అయిన మాటవాస్తవమా అని అడిగాను. అటువంటి సంస్థకు యీ విధంగా యివ్వడం వల్ల జరుగుతున్నది. దీని విషయంలో విచారణ చేస్తామన్నారు. ఏమి విచారించారు. యీ సమస్య ఏమిటి అని అడుగుతున్నాను? టి.వి. వారిని పోలీసు స్టేషన్‌కు పిలిపించవలసిన అవసరం ఏమిటి? అవినీతి, కుంభకోణాన్ని టి.వి. లో చూపించడం తప్పా? అది అలా కాకుండా దీనికి అనుబంధ ప్రశ్న అంటే ఎలా? అడిగిన ప్రశ్నకు సమాధానం లేకపోవచ్చు.

ముఖ్యమంత్రి అల్లుడు కావచ్చుగాని ఇది లేదని చెప్పడానికి . . . . ఇది తప్ప కుండా అనుబంధ ప్రశ్న అవుతుంది? తప్పకుండా సమాధానంచెప్పాలి?

Please see—

(c) Whether any enquiry was conducted in all the Hospitals in the State about the supply of sub-standard saline?

ఇది ఇంతకు ముందు శాసనసభలో కుడా వచ్చింది. అనుబంధ ప్రశ్న కాకుండా ఎట్లా పోతుందండి? . . . .

చైర్మన్:—చెప్పారు కదా? . . . .

డా. ఎం.వి. మైసూరా రెడ్డి:—నేను మంత్రిగారిని అడుగుతున్నాను. ఆశ్రిత పక్షపాతం, బంధుప్రీతి వల్ల యీ మెడికల్ సంస్థలు కొన్ని నష్టయి చేయడం వల్ల ఇది ఉత్పన్నం అయింది. ఇది అనుబంధ సంస్థ అవుతుంది. కాకుండా ఎట్లా పోతుంది? మంత్రిగారు సమాధానం లేకుంటే లేదని చెప్పండి? . . . .

డా. డి. వెంకటేశ్వరరావు: —గౌరవసభ్యులు అడిగిన ప్రశ్నకు ఇక్కడ సమాధానంలేదు. ఇక్కడ ఉత్పన్నం కాదు.

చైర్మన్:—సెపరేట్ క్వశ్చన్ అడగండి?

Dr. Vizarat Rasool Khan:—Sir, recently a persou was injured in an accident and was rushed to Gandhi Hospital. I went there and contacted the RMO with a request to provide necessary drugs, The RMO said, "We have no money: no drugs and no cash to purchase locally. Please tell to your Minister and acquaint him with the latest position.'

This was the reply given by a responsible Doctor Incharge of Casualties. There are no drugs, no saline, and no funds to make local purchases! and whatever saline is supplied is all spuriuos. Will the Hon'ble Minister look into these hard facts and take immediate necessary action?

శ్రీ వి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, ఇవాళ, హైదరాబాదులో ఉన్నటువంటి ఉస్మానియా, గాంధీ హాస్పిటల్స్‌లో ఎంత అధ్వాన్న పరిస్థితి ఏర్పడింది అంటే, కేవలం, సెలైన్ విషయంలోనే కాదు, సిరంజీగాని, బాండేజీగాని లేకపోవడం, టాబ్లెట్లు గానీ లేవు. ఏవీ కూడా రోగులకు ఇవ్వడంలేదు. ఏది అడిగినా కూడా మా దగ్గర డబ్బు లేదు, మేము కొనే పరిస్థితి లేదు, మాకు పర్మిషన్ లేదంటున్నారు. అయితే ప్రభుత్వం కమీషన్-రేటు విషయం ఆలోచిస్తుందా? రేటు కాంట్రాక్టర్ల విషయంలో ఆలోచిస్తుందా? హాస్పిటల్లో సూపరింటెండెంటుకు మందులు సరఫరా చేసేటటువంటి అధికారాలు ఉన్నాయా? లేవా? ఏ మందులు కూడా అక్కడ దొరకడం లేదు. వచ్చిన రోగులు చనిపోవడానికి కారకులు అవుతున్నారు. ఉస్మానియా ఆసుపత్రిలో బాధితులు, రోగులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఒక ప్రజా ప్రతినిధి చెప్పినా ఇప్పటికి

కూడా నిస్సహాయతను దీని విషయంలో ప్రకటిస్తున్నారు. ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటున్నది? కమీషన్, రేటు కాంట్రాక్టును రద్దు చేసి సంబంధిత సూపరింటెండెంటుగారికి కొన్నే అధికారం వారికి ఇస్తారా, లేదా? ఈ సెలైన్ విషయంలో ఉస్మానియా ఆసుపత్రిలో ఒక యూనిట్ ఉన్నది. అది పని చేయడానికి ఏమైనా ప్రయత్నం చేస్తారా?

డా. డి. వెంకటేశ్వరరావు :— అధ్యక్షా, గౌరవసభ్యులకు ముందే తెలియ చేశాను శ్రీ విజారత్ రసూల్ ఖాన్‌గారు ఈ విషయాన్ని ఇప్పుడే మా దృష్టికి తీసుకు వచ్చారు. తప్పకుండా దాని మీద, అక్కడున్న పరిస్థితిని తెలుసుకుని తగిన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. మందులకు సంబంధించి ఇంతకుపూర్వమే ఇక్కడ హౌసు కమిటీని వేయడం జరిగింది. ఆ హౌసు కమిటీ వీటిని పరిశీలిస్తున్నదని గౌరవసభ్యులకు తెలుసు. కమీషన్-రేటు రద్దు చేయాలని ఉస్మానియా ఆసుపత్రి అని చెప్పుతున్నారు. ఉస్మానియా ఆసుపత్రికి, కమీషన్-రేటుకు ఎటువంటి సంబంధం లేదని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. ప్రభాకరరావు :— తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇప్పుడు ప్రశ్న అడిగేవారు ఒక డాక్టరు, సమాధానం చెప్పేవ్యక్తి కూడా ఒక డాక్టరే. అడిగినటువంటి ప్రశ్న కూడా సమంజసమైనదే. మోస్టు రిలవెంటు క్వశ్చన్ ఆయన అడిగారు. సలైన్ బాటిల్స్‌ను సప్లయి, ఉత్పత్తి చేసే కంపెనీస్ గురించి, సబ్‌స్టాండర్డు గురించి స్పెసిఫిక్‌గా డా. మైసూరారెడ్డిగారు అడిగారు. దాన్ని గురించి ఉత్పన్నం కాదు. వేరే ప్రశ్న వేయండి అంటున్నారు. అసలు, అసెంబ్లీ రేపటితో ఆఖరు అవుతుంది, మళ్లీ సభలో అడగడానికి అవకాశం ఎప్పుడు వుంటుంది? మినిస్టరుగారు కామాఫ్లేజ్ చేస్తున్నారు. అయితే అవును, లేదు అని చెప్పండి? హైడ్ చేయాల్సిన అవసరం ఏమి ఉంది?

డా. డి. వెంకటేశ్వరరావు :— ఇక్కడ గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. హైడ్ చేయవలసిన అవసరం ప్రభుత్వానికి లేదు. ఇక్కడ, స్పెసిఫిక్‌గా ఏ ఏ కంపెనీస్ సప్లయి చేశాయి, ఏ ఏ కంపెనీలలో అక్రమాలు అంటే, డ్రగ్స్ సరిగా లేవని రిపోర్టు వచ్చింది. ఆ కంపెనీస్ తెలియచేయడం జరిగింది. కాని కంపెనీస్ పేర్లు ఎట్లా చెప్పడం?

శ్రీ సిహెచ్. జయరాంబాబు (గుంటూరు-II):— అధ్యక్షా, మంత్రిగారు 10-40 గం.
మాట్లాడుతూ సబ్ స్టాండర్డ్ డ్రగ్స్ సప్లయ్ చేసే కంపెనీల లైసెన్సులను రద్దు ఉదయం.
చేయడం జరుగుతుందని అన్నారు. ఓనర్స్ మరొక లైసెన్సును తీసుకొని అవే మందులను సరఫరా చేయడానికి అవకాశం వుంటుంది. సబ్ స్టాండర్డు డ్రగ్స్ యిచ్చినవారి దగ్గర డబ్బు రికవర్ చేసే ప్రపోజల్స్ ఏవయినా వున్నాయా? డ్రగ్స్ యిన్‌స్పెక్టర్సు ఇటువంటివి కనుక్కోకుండా చిన్నచిన్న షాప్స్ దగ్గర లంచాలు అడిగి వేధిస్తున్న విషయం మీ దృష్టికి వచ్చిందా? గత వారం రోజుల క్రితం ఖమ్మంలో, గిరిజనులకు సప్లయ్ చేయవలసిన క్లోరోస్టెప్ క్యాప్‌సూల్స్‌లో సున్నిపిండ

వున్న మాట వాస్తవమా? మీ దృష్టికి వచ్చిందా? ఈ విషయం పేపర్‌లో కూడా వచ్చింది.

డాక్టర్ డి. వెంకటేశ్వర రావు:— అధ్యక్షా, చట్టపరంగా వారిమీద తీసుకో వలసిన చర్యలను తీసుకుంటాము.

## స్వల్పవ్యవధి ప్రశ్న — వ్రాతపూర్వక సమాధానములు

### వ్యవసాయ విశ్వవిద్యాలయం, జె. ఎన్. టి. విశ్వవిద్యాలయం మున్నగునటువంటి రాష్ట్రవ్యాప్త సంస్థలలో సీట్ల కేటాయింపు

70—A

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 11228-ఇ— సర్వశ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూరు), పి. రామచంద్రారెడ్డి (ఆదిలాబాదు), ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి), ఇ. చిత్తరంజన్‌దాస్ (కల్వకుర్తి), శివరావ్ షేట్‌కర్ (నారాయణఖేడ్), డి. కె. సమరసింహారెడ్డి:— గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) వ్యవసాయ విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం మొదలయినటువంటి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వృత్తి విద్యా కోర్సులు గల సంస్థలలో ఆరు సూత్రాల ప్రాతిపదికపై ఆంధ్ర, ఉస్మానియా, వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల మధ్య 1971 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకొని ప్రభుత్వ విద్యాశాఖ 42:36:22 దామాషాలలో సీట్లను కేటాయిస్తున్న విషయం నిజమేనా;

(ఆ) ఈ విషయంలో గత 5 సంవత్సరాల నుండి శాసనసభలో అనేక పార్లు హామీ ఇచ్చినప్పటికి 1981 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకొని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 36 నుండి 38 శాతానికి సీట్ల దామాషాను పెంచకపోవడానికి గల కారణాలేమిటి?

విద్యాశాఖామంత్రి (శ్రీమతి వై. సీతాదేవి):—(అ) అవునండీ.

(ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ కె. వెంకటేశ్వర రావు:—అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 6 పాయింట్ ఫార్ములాను అనుసరించి, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ 1974 కు అనుగుణంగా స్టేట్ వైడ్ ఎడ్యుకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్ గురించి అమలులో వున్న పద్ధతుల్లో నిష్పత్తి వివరాలను స్పష్టంగా పొందుపరచడం జరిగింది. 1974 లో వచ్చిన ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం 1971 లో వున్న సెన్సస్‌ను దృష్టిలో వుంచుకొని నిష్పత్తిని నిర్ణయించడం జరిగింది. 1981 సెన్సస్ ఫిగర్స్‌ను బట్టి ఈ నిష్పత్తిలో మార్పు రావలసిన అవసరం ఎంతయినా వుంది, ఆ నిష్పత్తి మార్పు 42: 36: 22

ఒరిజినల్‌గా వున్నది. పాపులేషన్ ఫిగర్స్‌లో మార్పు వచ్చిన తరువాత 1961 సెన్సస్ ప్రకారం స్టేట్ పాపులేషన్ 636 లక్షలు కాగా, అందులో తెలంగాణా పాపులేషన్ 202 లక్షలు. ఈ జనాభా ప్రాతిపదిక మీద నిష్పత్తి వివరాలను మనం లెక్క వేసుకుంటే 36 శాతం బదులు 38 శాతం తెలంగాణా ప్రాంతానికి నిష్పత్తిని పెంచవలసిన అవసరం వుంది. రెండు శాతం సీట్లు అడిషనల్‌గా స్టేట్ వైడ్ ఎడ్యుకేషనల్ యన్‌స్టిట్యూషన్స్‌లో కేటాయించవలసిన అవసరం వున్నది తగిన డైరెక్షన్స్‌ను స్టేట్ గవర్నమెంట్ నుండి ఈ నాటికి కూడా యివ్వకపోవడానికి కారణం ఏమిటో మాకు అర్థం కావడం లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే వారు ఈ నాటికి కూడా మార్పులు ఎందుకు తీసుకురాలేదు ?

శ్రీమతి వై. సీతాదేవి :- అధ్యక్షా, ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ప్రకారం గవర్నమెంట్ అఫ్ ఇండియా మాడిఫై చేయవలసిన అవసరం వున్నది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీద డెసిషన్ అధారపడి వున్నది.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :-మాడిఫికేషన్ కొరకు మీరు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించారా? ఇంతకుముందే ఈ ఫ్లోర్‌లో ఈ గవర్నమెంట్ ఎస్యూరెన్సు కూడా యిచ్చింది.

శ్రీమతి వై. సీతాదేవి :-అధ్యక్షా, ఇది పరిశీలనలో వుంది. They are compiling the data.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :-అధ్యక్షా, మిత్రులు చెప్పినట్లుగా 36 శాతం నుండి 38 శాతానానికి పెంచే యిస్యూ ఎదయితే వుందో, దీన్ని గురించి ప్రతిసారి సభలో చెబుతూనే వున్నాము. ప్రతిసారి మంత్రులు ఎస్యూరెన్సు యిస్తూనే వున్నారు, 38 శాతానికి పెంచుతాము అని కావాలంటే రికార్డు తెప్పించిచూడండి. కాంట్రరీ టు దట్ ఎస్యూరెన్స్, మరలా సభలో, పరిశీలన చేస్తాము అనడం, యిదెక్కడి పద్ధతి? దానికి తోడు మంత్రిగారు పరిశీలన పరిశీలన, పరిశీలన అంటున్నారు. పరిశీలన అనే పదం వదలిపెడితే మంచిది. సత్వరమే సంబంధిత అధికారులకు ఉత్తర్వులు యిస్తాము అని చెబితే బాగుంటుంది: ఈనాడు స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్, నాన్ స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్ అంటూ రెండు రకాల యిన్‌స్టిట్యూషన్స్ వున్న విషయం వాస్తవం కాదా? హైదరాబాదు సిటీలో వున్న వాటిని, యిక్కడ ఎన్ని అయితే వున్నాయో వాటన్నింటిని స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్ అని పెట్టి యిక్కడి వారికి అన్యాయం చేస్తున్నారు. అక్కడేమో, వేరే ప్రాంతాలలో నాన్ స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్ అని పెట్టి, వేరే వారికి 85 శాతం సీట్స్ యిస్తూ, ఇక్కడా తెలంగాణా వారికి 85 శాతం సీట్లు రాకుండా పోతే, తెలంగాణా ప్రాంతంలోని విద్యార్థుల పరిస్థితి ఏమి కావాలి? ప్రతి విషయంలో కూడా ఎందుకు ఈ విచక్షత చూపడం జరుగుతోంది? ఈ మధ్య కాలేజ్ ఆఫ్ నర్సింగ్ యిన్‌స్టిట్యూషన్స్‌ను ఒకటి కర్నూలులో, ఒకటి విశాఖపట్నంలో తెరిచారు. ఈ రెండు యిన్‌స్టిట్యూషన్స్ కూడా నాన్ స్టేట్ వైడ్ అని చెప్పడం జరిగింది. ఇక్కడి వారికి అక్కడ సీటురాదు.

అదే పద్ధతిలో కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అని వెస్ట్ గోదావరిలో, కడపలో తెరిచారు. తెలంగాణాలో కూడా మీరు అదే పద్ధతిలో విద్యాకేషనల్ యిన్‌స్టిట్యూషన్స్‌ను ఎందుకు తెరవడం లేదు అనేది మా ప్రశ్న. మీరు కండక్ట్ చేస్తున్న కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ సెంటర్స్ వివరాలను నేను ఫిగర్స్. యిస్తాను. 1988లో 29,600 మంది క్యాండిడేట్స్ ఆంధ్రా ఏరియాలో అపియర్ అయినారు, తెలంగాణా ఏరియా నుండి 26, 907 మంది అపియర్ అయినారు. ఆంధ్రా ఏరియాలో 29 వేల మందికి 10 సెంటర్స్‌ను మీరు ఓపెన్ చేశారు. 26 వేల మందికి గాను తెలంగాణా ఏరియాలో 3 సెంటర్స్ మాత్రమే మీరు ఓపెన్ చేశారు. 1989లో 27 వేల మంది ఆంధ్ర ప్రాంతం నుండి ఎపియర్ అయితే 10 సెంటర్స్‌ను పెట్టారు. తెలంగాణా ప్రాంతం నుండి 25,300 మంది ఎపియర్ అయితే 3 సెంటర్స్ మాత్రమే పెట్టారు. ఎందుకు ఈ వివక్షత? ఈ ప్రాంతంలో ఎక్కువ సెంటర్స్‌ను ఓపెన్ చేయడానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకుంటుందా? స్టేట్ వైడ్, నాన్ స్టేట్ వైడ్ అనే వ్యత్యాసం వల్ల జరుగుతున్న అన్యాయం నుండి రక్షణ కల్గించడానికి ఏమి చర్యలను తీసుకుంటారు?

శ్రీమతి వై. సీతాదేవి :—ఎక్కడా కూడా వివక్షత అంటూ ఏమీ లేదు. అట్లాంటి ధోరణి మంచిదికాదు. ప్రభుత్వపరంగా మేము అందరికీ సమానమైన న్యాయం చేకూరుస్తామని మనవి చేస్తున్నాను. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డెసిషన్ ప్రకారం మేము నడుస్తాము. ఈ 6 పాయింట్ ఫార్ములాలో డీవియేషన్ ఏమీ వుండదు. ఇంజనీరింగ్ కాలేజెస్ విషయంలో, ఆంధ్రా యూనివర్సిటీ, ఉస్మానియా యూనివర్సిటీ, ఎస్. వి. యూనివర్శిటీతోపాటు మిగతా అన్ని స్టేట్ వైడ్ ఇన్‌స్టిట్యూషన్‌తో 6 పాయింట్ ఫార్ములా ప్రకారం ఫాలో అవుతున్నాయి. ఈ విషయం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :—అధ్యక్షా, నాకు జవాబు రాలేదు. నేను క్లియర్‌గా చెప్పాను. హైదరాబాదు సిటీలో వున్న కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, డెంటల్ డిపార్ట్‌మెంట్ ఇన్ ఉస్మానియా మెడికల్ కాలేజ్, నిజాం టిబి కాలేజ్ వీటన్నింటిని మీరు స్టేట్ వైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ క్రింద డిక్లేర్ చేసి, తెలంగాణా ప్రాంతానికి సంబంధించినవారికి 85 శాతం రాకుండా చేశారు. నాన్ స్టేట్‌వైడ్‌గా వుండడంలో ఏదయితే హక్కు ఉందో దాన్ని దెబ్బ తీస్తూ, స్టేట్ వైడ్ చేయడం వల్ల, వారికి వున్న హక్కును పోగొట్టిన మాట వాస్తవం కాదా? దీనితోపాటు, మీరు వీటితోపాటు యితర ప్రాంతాలలో నాన్‌స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్ అని ఓపెన్ చేస్తారు. వారికి యివ్వడంలో నాకు అభ్యంతరం లేదు. అదే పద్ధతిలో యిక్కడ కూడా నాన్‌స్టేట్ వైడ్ యిన్‌స్టిట్యూషన్స్‌ను ఎక్కువగా ఓపెన్ చేసి యిక్కడి విద్యార్థులకు సీట్లు యిప్పించడానికి ఏమి చర్యలను తీసుకుంటున్నారు? చర్యలను తీసుకోనట్లయితే వివక్షత అనకుండా ఏమనాలి? ఏ భాషలో చెప్పాలి? ఇంకా ఏదయినా పరిభాష వున్నదేమో చెప్పండి. నేను నంబర్ ఆఫ్ స్టూడెంట్స్,

నంబర్ ఆఫ్ సెంటర్స్ వివరాలు యిచ్చినవి, కాదని మినిష్టర్ గారు చెప్పగలరా? ఒక్క సంఖ్య కూడా తగ్గదని నేను ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి :—సెంటర్స్ విషయంలో, వచ్చే సంవత్సరం తప్పకుండా రెక్టిఫై చేస్తాము. దానిలో వివక్షత లేదు. డోంట్ వర్రీ ఎబౌట్ యిట్. రెండవది, 6 పాయింట్ ఫార్ములా ద్వారా ఆంధ్రా యూనివర్శిటీ, ఉస్మానియా యూనివర్శిటీ, యస్. వి. యూనివర్శిటీతో బాటు మిగతా ఇంజనీరింగ్ కాలేజెస్ అన్నీ స్టేట్ వైడ్ కాబట్టి దానిలో మేము ఏమి వివక్షత చూపించడంలేదనీ, పర్సెంటేజ్ ప్రకారమే మేము నడుసున్నామనీ, మాత్రం డీవియేషన్ లేదనీ, తమ ద్వారా సభవారికి మనవి చేస్తున్నాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, ఇదివరకు పరిపాలన చేసిన వారు ఈ వ్యత్యాసాలు చూపించి ఈ విధంగా ఈ రాష్ట్రానికి, ఈ రాష్ట్ర సమైక్యతకు నిప్పు పెట్టారు. దయచేసి, అటువంటి అవకాశం కలుగకుండా చూడవలసిన బాధ్యత మీపైన వుంది. ఇది కేవలం టూ టెక్నికల్ సమాధానం. ఏదయినా వుంటే, దాన్ని పరిశీలించి వెంటనే తగు చర్యలు తీసుకొని అటువంటివి జరుగకుండా, నిష్పత్తి ప్రకారం చర్యలు తీసుకోవడానికి మంత్రిగారు పూనుకుంటారా? ఎందుకంటే ఏ చిన్న వ్యత్యాసం వున్నా రాజుకొని అదే పెద్దది అవుతుంది. ప్రాంతీయ వివాదాలు పెద్దవయ్యే పరిస్థితి సృష్టించడం ప్రభుత్వానికి మంచిది కాదు. ఇదివరకు చేసిన పాపం మూలంగా ఒక నాడు పాలకవర్గం మునిగే పరిస్థితి వచ్చింది. మరలా అదే పరిస్థితిని సృష్టించడానికి మీరు ఏమాత్రం అవకాశం యివ్వకుండా వుండాలని మనవి చేసున్నాను. నిష్పత్తిలో వున్న తేడాను సవరించడానికి వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. కేంద్ర ప్రభుత్వం ఆర్డర్ వచ్చేవరకు ఎదురు చూడవలసిన అవసరంలేదు. ఆ విధంగా చర్య తీసుకుంటారా?

శ్రీమతి వై. సీతాదేవి :—రాఘవరెడ్డిగారి సూచనను తప్పకుండా పాటిస్తాము. మేము రాష్ట్ర సమైక్యతకు కట్టుబడి వుంటాము. ఇంబ్యాలెన్సెస్ ఏవయినా వుంటే తప్పకుండా రిడ్రెస్ చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు సమరసింహారెడ్డిగారు అడిగిన డెంటల్ కాలేజ్ వి. యం మాకు సంబంధించింది కాదు. మెడికల్ అండ్ హెల్త్ డిపార్టుమెంట్ వారిది. College of Physical Education is affiliated to Osmania University. 85% seats are reserved for VI and VII zone which come under Telangana Region.

శ్రీ సి. వర్సిరెడ్డి :—అధ్యక్షా, ఈ విషయం చాలా సున్నితమైనది ఈ తెలంగాణా ప్రాంతానికి అన్యాయం జరగడం లేదు అనే విశ్వాసం ప్రజల్లో కలిగించవలసిన బాధ్యత ప్రభుత్వం పైన వుంది. జవాబు చెప్పేటప్పుడు ఆ విషయం దృష్టిలో వుంచుకుంటె బాగుంటుందని సలహా చెబుతూ, నేను మనవి చేసేది ఏమిటంటే, ఈ విషయంలో గత 5 సంవత్సరాలుగా అసెంబ్లీలో హామీ యిచ్చినప్పటికీ 1981 జనాభా లెక్కలను ఆధారంగా చేసుకొని ఉస్మానియా

విశ్వ విద్యాలయంలో సీట్లు ద్వారాపాను 86 శాతం నుండి 88 శాతానికి పెంచక పోవడానికి గల కారణాలను అడిగితే ఈ విషయం పరిశీలనలో వుంది అని జవాబు చెప్పారు. ఏమైనా అర్థం ఉందా ? కారణాలు అడిగితే పరిశీలనలో ఉంది అంటున్నారు. అంటే కారణాలు చెప్పడానికి పరిశీలిస్తున్నారా ? దాని ఉద్దేశం ఇదా ? ఇది అనుమానానికి దారితీయదా ? దీనిని బట్టి ఉత్పన్నమయ్యే క్వశ్చన్ ఏమిటంటే ఇంకా ఎంతకాలం ఈ సమస్యలను పరిశీలనలో ఉంచుతారు ?

10-50 గం. ఉదయం

1981 వ సంవత్సరములో జరిగిన జనాభా లెక్కలను ఆధారం చేసుకొని సీట్ల కేటాయింపు ఇదివరకే చేయవలసింది. 8 సంవత్సరాలు గడచిపోయాయి. ఇప్పటికీ పరిశీలన అంటున్నారు. దీని అర్థం ఏమిటి ? ఇంకా ముందుకుపోతే ఇంకో ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేస్తున్నారా, లేదా ? దయచేసి మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీమతి వై. సీతాదేవి :—నర్సిరెడ్డిగారు చెప్పినట్లు ఇది ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది. All aspects have to be examined. నిష్పక్షపాతముగా వ్యవహరిస్తున్నాము. ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ అనేది ఏమిలేదు. అందరూ యునైటెడ్ అని పదే పదే చెపుతున్నాము. మాకు ఎవరి మీద పక్షపాతం లేదు. ఇందాక సముసింహారెడ్డిగారు చెప్పినట్టుగా ఏమైనా అన్యాయం జరిగితే తప్పకుండా రెక్టిఫై చేస్తామని మీ ద్వారా వారికి మనవి చేస్తున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :—జనాభా లెక్కలు జరిగి 8 సంవత్సరాలు అయింది. ఇంకా పరిశీలనలో ఉంచవలసిన అవసరం ఏమిటి ? ఎంత కాలం పరిశీలనలో ఉంచుతారు. సెంట్రల్ గవర్నమెంట్ నుంచి రావాలంటారు. 8 సంవత్సరాల నుంచి సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాయకుండా ఎందుకు పెట్టుకున్నారు ? దీని ఉద్దేశం ఏమిటి ? సరయిన సమాధానం చెప్పించండి.

శ్రీమతి వై. సీతాదేవి :— మళ్లీ ఒకసారి మీ ద్వారా మనవి చేస్తున్నాను. Osmania University is concerned with only 85% seats which are reserved only for Telangana people. కాబట్టి మీ ద్వారా మనవి చేసేది— ఇందులో నిష్పక్షపాతముగా వ్యవహరిస్తున్నాము, ఏమాత్రం తేడాలేదు. ఏవైనా ఎక్కడయినా క్రొత్తగా కాలేజీలు, ఇనిస్టిట్యూషన్ ఓపెన్ చేయాలంటే వారి రిక్వెస్ట్‌కి తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ సి. నర్సిరెడ్డి :—8 సంవత్సరాల నుంచి పెండింగులో ఉంది, ఎందుకు 8 సంవత్సరాల నుంచి పెండింగులో ఉండవలసి వచ్చింది?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—చెప్పమనండి సమాధానం. సమాధానం లేకుంటే ఎవరు అడిగి ఏమి లాభం?

ఛైర్మన్ :—స్పష్టంగా ప్రభుత్వ పరిశీలనలో ఉందని చెపుతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఏమి పరిశీలనలో ఉంది?

Smt. Y. Seeta Devi ;—All aspects are under consideration of the Government. గవర్నమెంట్ నుంచి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పోతుంది. తప్పకుండా కేంద్రం ఏవిధంగా నిర్ణయిస్తే ఆ విధంగా పాటిస్తామని తెలుపుతున్నాను

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—వారు ఏమైనా అవకతవకలు జరిగితే రెక్టిఫై చేస్తాము అన్నారు. ఉన్నట్లుగానే మాకు కనిపిస్తున్నాయి. ఈ రెక్టిఫికేషన్, ఈ తప్పులు అనేటటువంటివి ఈ వెనుకబడిన ఏరియాలోనే జరిగాయని చెప్పడానికి ఇక్కడ వారు సందేహిస్తున్నారు. ధైర్యంగా చెప్పడం లేదు. తప్పులు లేవని హవుస్ కమిటీ ద్వారా చెప్పించి కనీసం అట్లా ప్రూవ్ చేసుకుంటారా? హవుస్ కమిటీ వేస్తే సరిపోతుంది. తరువాత 5, 6, 7 జోన్స్ ఇష్యూ ఎక్కడ వస్తుంది? ఎడ్యుకేషన్‌కు సంబంధించినంతవరకు మూడు జోన్స్ ఉన్నాయి. వెంకటేశ్వర యూనివర్శిటీ ఏరియా, ఆంధ్ర యూనివర్శిటీ ఏరియా, ఉస్మానియా యూనివర్శిటీ ఏరియా అని ఉన్నాయి. దానిలో జోన్స్‌తో సంబంధము లేదు. Zones are meant for employment purpose, but not for educational purposes. కాని ఇక్కడ మిస్‌చ్యువస్‌గా, మిస్‌లీడ్ చేసే దానికి ఇక్కడ ఉన్నటువంటి ఇనిస్టిట్యూషన్స్‌ను కొన్ని స్టేట్‌వైడ్ ఇనిస్టిట్యూషన్స్ గాను, కొన్ని ఏరియా ఇనిస్టిట్యూషన్స్ అని చెప్పి ఇక్కడ ఉన్నటువంటి వారికి అన్యాయం చేయడం జరుగుతోంది. దీనిని మీరు కాదంటారా? దానిని రెక్టిఫై చేస్తాము అంటున్నారు. అన్యాయం జరుగుతోందని అంటూనే, అన్యాయం జరిగితే చేస్తాము అంటే జరక్కముందు ఏమి చేశారు? అసలు కాలేజీలు ఎక్కడ ఉన్నాయి? తెలంగాణా ఏరియాలో ఉన్నాయా, ఆంధ్ర ఏరియాలో ఉన్నాయా? ఏమి ఎక్కడ ఉన్నాయో చెప్పమనండి.

చైర్మన్ :—సీట్స్ గురించి ఈ ప్రశ్న వచ్చింది.

శ్రీమతి వై. సీతాదేవి :—కాలేజీల విషయం సెపరేట్ ప్రశ్న వేస్తే చెపుతాను. కాని ఇక్కడ డెంటల్ కాలేజీ గురించి అడిగారు, డెంటల్ కాలేజీ స్టేట్‌వైడ్‌గా ఒకటే ఇన్‌స్టిట్యూషన్ ఉంది. దానిలో 12:36:22 మీద ఇవ్వడం జరుగుతోంది అట్లాగే బి.ఎస్.సి., నర్సింగ్ కాలేజ్ స్టేట్‌కి ఒక్కటే ఉంది. అక్కడ కూడా 42:36:22 మీదే ఇవ్వడం జరుగుతోంది పోతే 85% meant for local candidates-15% for non-local అనేది. కాబట్టి ఈ సమస్య రానేరాదు. దీనిలో ఉత్పన్నము కాదు. అందరిని సమానముగా చూడడం జరుగుతోంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—నేను అడిగిన ప్రశ్నకు జవాబు రాలేదు.

చైర్మన్ :—ఇప్పుడు చెప్పారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:—ఇక్కడ ఎడ్యుకేషన్‌కి సంబంధించినంతవరకు మూడు జోన్స్ ఉన్నాయి. వెంకటేశ్వరా యూనివర్శిటీ ఏరియా, ఆంధ్ర యూనివర్శిటీ ఏరియా, ఉస్మానియా యూనివర్శిటీ ఏరియా. ఉస్మానియా యూనివర్శిటీ ఏరియాలో హైదరాబాదు సిటీ కూడా ఇన్‌క్లూడ్ అయి ఉంది. కాని హైదరాబాదు సిటీలో ఏవయితే ఇనిస్టిట్యూషన్స్ ఉన్నాయో వాటిని

అన్నిటిని కేవలం దుష్ట బుద్ధితో స్టేట్ వైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ అని చెప్పి వాటిల్లో ఉన్నటువంటి సీట్స్‌ను వేరే ఏరియాలకు ఇస్తున్నటువంటి విషయం వాస్తవం కాదా? అలాగే రంగారెడ్డి, పర్మనెంట్‌గా సిటీకి సెంట్రల్ గవర్నమెంట్ కి సంబంధించామని చెప్పి పెర్మనెంట్‌గా మోసం చేస్తున్నటువంటి విషయం వాస్తవం కాదా? ఈరోజు మెడికల్ కాలేజీ అన్నప్పుడు మెడికల్ యూనివర్సిటీ అని చెప్పి వేరే ఏరియాలకు ఇవ్వడం విషయం వాస్తవం కాదా? దీనిని ఎప్పుడు రెక్టిఫై చేస్తారు? మొత్తం అయిపోయిన తరువాతనా! ఎక్యూమ్యులేట్ అయిపోయిన తరువాత ఈ ఏరియాకు 100 శాతం ఇస్తారా? ఆ ఏరియాలకు ఇస్తారా? ఈ జోన్స్ అనేటటువంటిది ఎంప్లాయిమెంట్ పర్పస్‌లో కాని ఎడ్యుకేషన్ పర్పస్‌లో కాదు. దీని విషయములో స్పష్టమైన అన్సర్ కావాలి.

శ్రీమతి వై. సీతాదేవి :—మీ ద్వారా వారికి మనవి చేసేది ఏమిటంటే As far as the Universities are concerned–as far as the local candidates are concerned the definitions are clearly given. ఇంతదాక మీకు చెప్పాను. పోతే ఇంద్రసేనా రెడ్డిగారు కాలేజీల విషయం అడిగారు. సిటీకి సంబంధించిన వాటి గురించి అడిగారు. నా దగ్గర సమాచారం లేదు. తరువాత పెట్టడం జరుగుతుంది.

11-00 గం. ఉదయం శ్రీ వి. శ్రీరాములు :—తెలంగాణాకు అన్యాయం జరుగుతోంది. దీనిలో కూడా పక్షపాతమేనా ?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి (సంగారెడ్డి):—అధ్యక్షా, మీ ద్వారా గౌరవ సభ్యులందరికి దయచేసి నా సూచన వినవలసిందిగా కోరుతున్నాను. రాఘవ రెడ్డిగారు, వెంకటేశ్వరరావుగారు, నరసింహారెడ్డిగారు మిగతా కొందరు సభ్యులు కొన్ని సూచనలు ఇచ్చారు. నా సూచన ఏమంటే విద్యాశాఖ మంత్రిగారు ఈ రోజే ఒక సమావేశం ప్రతిపక్షనాయకులందరితో ఏర్పాటు చేస్తే బాగుంటుంది. 6 పాయింట్ ఫార్ములాను ఫార్ములేట్ చేసిన సభ్యులలో నేను కూడా ఉన్నాను. విద్యామంత్రిగారు సెక్రెటరీస్, ఆల్ పార్టీ లీడర్స్ లేదా వారి రిప్రజెంటేటివ్స్‌తో కూర్చొని సుదీర్ఘంగా దర్యాప్తు చేసి, లోపం అంటే సరిచేసుకోవాలి. లేకపోతే చర్చలకు దిగితే ఎమోషన్ వస్తుంది. వారు లేదంటారు మేము ఉందంటాము. మా దగ్గర భోగట్టా ఉంది. ఇన్‌కరెక్ట్ అనే దానికి ఆధారాలున్నాయి. కనుక ఈ రోజే ఎడ్యుకేషను మినిష్టరుగారు, వీలయితే ముఖ్యమంత్రిగారు. ఆల్ పార్టీస్ రిప్రజెంటేటివ్స్, అధికారులతో కలసి కూర్చొని, జి.ఓ.లు పరిశీలించి, తప్పయితే సరిచేసుకోవాలి. లేదా కన్విన్స్ కావాలి. పోస్ట్‌పోను చేస్తే ప్రమాదం. రాష్ట్ర సమైక్యత, ఈక్వల్ అపర్చ్యూనిటీస్ మీద ఆధారపడి ఉంటాయి. 6 పాయింట్ ఫార్ములాను డీవియేట్ చేయరాదు. ఈ రోజే అన్ని పార్టీల రిప్రజెంటేటివ్స్‌ను పిలిచి, చర్చించి, ఆ తరువాత అవసరముంటే చర్చ జరుపుకోవచ్చు. దీనిని ఇంతటితో ఆపి, ఆ రకంగా చేస్తే, సమస్య తీరిపోతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—నేను హౌస్ కమిటీ అడిగాను. దానిని గురించి కూడా చెప్పమనండి.

శ్రీమతి వై. సీతాదేవి :— ఆల్‌రెడీ గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది. హౌస్ కమిటీ అవసరం లేదు. రామచంద్రారెడ్డిగారి సూచనను ముఖ్యమంత్రి గారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—అధ్యక్షా, వారు చేసిన మోసాలు బయట పడతాయని హౌస్ కమిటీ అవసరం లేదంటున్నారా? ఇది న్యాయం కాదా? వెనుకబడిన ప్రాంతాలలో కావాలని మిస్‌లీడ్ చేస్తూ, హౌస్ కమిటీ అవసరం లేదంటూరా? రెక్టిఫై చేస్తామన్నారు. సంతోషమే. కానీ అందుకు అవకాశం ఉండాలి కదా? అవకతవకలు బయట పెట్టాలి. తెలంగాణాలో వెనుకబడిన ప్రాంతాలకు అన్యాయం జరిగిందని అప్పుడు అవకాశం ఉన్నవారు యాజిటేషను చేసి లబ్ది పొందడానికి ప్రయత్నం చేశారు మళ్ళీ గవర్నమెంట్ దానికి అవకాశం ఇవ్వకుండా చేయాలంటే వెంటనే తప్పులు సరిచేయాలి. దానికి హౌస్ కమిటీ వేసి తప్పులు బయట పెట్టాలి. లేదా ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చెప్పుకోవాలంటే తప్పు లేదని చెప్పమనండి.

చైర్మన్ :—(మంత్రిగారితో) ఫ్లోర్ లీడర్స్ సమావేశం ఏర్పాటు చేసి, డవుట్స్ ఉంటే క్లారిఫై చేయండి.

శ్రీమతి వై. సీతాదేవి :— అలాగే.

(ఇంటరప్షన్స్)

(ఈ దశలో శ్రీ పాదరావుగారు, వి. శ్రీరాములుగారు, తదితర గౌరవ సభ్యులు లేచి మాట్లాడే ప్రయత్నం చేశారు)

చైర్మను :—ఇంట్రెస్ట్ ఉంటే ఆ సమావేశంలో మీరు కూడా పార్టిసిపేట్ చేయవచ్చు ప్లీజ్ రెస్యూమ్ యువర్ సీట్స్. రామచంద్రారెడ్డిగారు సూచన చేశారు. ఆ విధంగా నేను డైరెక్ట్ చేశాను.

శ్రీ వి. శ్రీరాములు :—అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో గల మూడు రీజియన్స్‌లో సమైక్యం, సంఘీభావ, సమగ్రాభివృద్ధి కావాలని ఆకాంక్షించే వారిలో మా బి.జె.పి. పార్టీ కూడా ఉంది. ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి గత 30, 40 సంవత్సరాల నుంచి మేము అడుగుతున్నాము కాని 30, 40 సంవత్సరాలు అధికారంలో గల పార్టీ ఏ మాత్రం తొలగించలేదు, ప్రాంతీయ అసమానతల మీద పబ్బం గడుపుకోడానికి 390 మందిని చంపించి ఆ విధంగా వారు రాజ్యం ఏలారు. ఈ రోజు నాన్ కాంగ్రెస్ గవర్నమెంటుగా 1983 నుంచి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం అసమానతలను తొలగిస్తుందని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కానీ ఇప్పటికీ కూడా కాలేదు. 1981 సెన్సెస్ ప్రకారం 88 శాతం ఇన్వెస్ట్‌మెంటు చెయ్యాలంది చెయ్యడం లేదు. కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నర్సింగ్, హైదరాబాదు, డెంటల్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఉస్మానియా మెడికల్ కాలేజీ, నిజాం టి.బి. కాలేజీలను నాలుగు స్టేట్ వైడ్‌గా డిక్లేర్ చేశారు. 1974 తరువాత కర్నూలు, విశాఖపట్నంలో రెండు నర్సింగ్

కాలేజీలను ప్రారంభించారు. 1974 తరువాత పశ్చిమ గోదావరి, కడప జిల్లాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్స్ రెండు ప్రారంభించారు. మళ్లీ దానిని స్టేట్ వైడ్ ఎందుకు పెట్టారు ? డిలీట్ చేస్తారా లేదా ?

చైర్మన్ :—సభ్యుల ఆందోళన దృష్టిలో పెట్టుకొనే రామచంద్రా రెడ్డిగారు ఇచ్చిన సూచన ఆమోదించడం జరిగింది. ఇంట్రెస్ట్ ఉంటే దానిలో పార్టిసిపేట్ చేయండి.

శ్రీ వి. శ్రీరాములు :— పార్టిసిపేట్ అని కాదు. ప్రాంతాలు పోయాయి.. వారు చేసినట్లు పిరివి చెయ్యవద్దనండి. 390 మంది ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని నేతృత్వంలో చనిపోయారు. కాంగ్రెసేతర ప్రభుత్వంగా తీర్చిదిద్దుతారని తెలంగాణా ప్రజలనుకున్నారు. అసమానతలను తొలగించాలి స్టేట్ వైడ్ తొలగించి. అసమానతలను తొలగించాలి....

చైర్మన్:-- ఏదయినా అంటే ఆ సమావేశంలో చెప్పండి. నా అనుమతి లేకుండా ఏం మాట్లాడినా రికార్డులోకి పోదు.

(ఇంటరప్షన్)

శ్రీ పాదరావుగారు మీకు కూడా ఇంటెరెస్ట్ ఉంటె పార్టిసిపేట్ చేయండి. చెంచురెడ్డిగారూ, 304 మీద మాట్లాడండి.

(ఇంటరప్షన్)

శ్రీ డి. శ్రీపాద రావు:— అధ్యక్షా, చర్చ కాదు. 6 పాయింట్ ఫార్ములా క్రింద ఆ కమిటీకి ఉపయోగపడేది చెబుతాను. ఆంధ్రా, ఉస్మానియా, వెంకటేశ్వరా యూనివర్సిటీలలో 1974వ సంవత్సరంలో రూల్‌లో క్లాజు 6 క్రింద స్టేట్ వైడ్ అన్నారు. కనుక ఉన్నవి నోట్ చేసుకొని కమిటీలో పెట్టమని కోరుతున్నాను. లేకపోతే రావు. ఫిజికల్ ఎడ్యుకేషన్, డెంటల్ కాలేజ్ ఆఫ్ఉస్మానియా మెడికల్ కాలేజి, నిజాం టిబ్బి కాలేజీ, నర్సింగ్ కాలేజీలను 1974లో స్టేట్ వైడ్‌గా డిక్లేర్ చేశారు. ఇన్‌స్టిట్యూషన్స్ లేవని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్రికల్చర్ యూనివర్సిటీ, జవహర్‌లాల్ టెక్నాలాజికల్ యూనివర్సిటీలను కూడా 1974లో స్టేట్ వైడ్ చేశారు. వారు నోట్ చేసుకోకపోతే ఎట్లా ? హావుస్ కమిటీ వెయ్యము అంటారు, బయటకు రానీయరు, మేము చెప్పేది వింటే ఏమవుతుంది ? తెలంగాణాకు అన్యాయం చేస్తున్నారు.

శ్రీ సి. ఆనందరావు:— 1979 సెన్సెస్ ప్రకారంగా తెలంగాణాలో 36 శాతం పాపులేషన్ ఉంటే 36 శాతం సీట్స్ అన్నారు. 1981 సెన్సెస్ ప్రకారం 38 శాతం పాప్యులేషన్ ఉంటే 38 శాతం సీట్స్ ఎలాట్ చేయాలని ఉంది. సెంట్రల్ గవర్నమెంటుకు వ్రాసినప్పుడు ఎలాట్ చేసారు. మరలా సెంట్రల్ గవర్నమెంటుకు 30 శాతం పాప్యులేషన్ అయిందికనుక 30 శాతం అలాట్ చేయాలని వ్రాయడం జరుగుతుంది. వచ్చిన తరువాత అలాగే అలాట్ చేయడం

జరుగుతుంది. వాళ్ళేదో 40, 50 సంవత్సరాల నుంచి ఏమీ చేయకుండా ఇప్పుడు అన్యాయం చేస్తున్నారని గొడవ చేయడం సమంజసం కాదు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, రామచంద్రా రెడ్డి గారు చెప్పింది మంత్రి గారు ఒప్పుకొన్నారు. వాళ్ళ లీడర్ కాకపోతే వాళ్ళను రమ్మనండి.

(శ్రీయం. వి. మైసూరా రెడ్డి గారు శ్రీ పాదరావు గారు యస్ విజయ రామరాజు గారు తదితరులు లేచి నిలబడినారు)

చైర్మన్:— మీకు అవకాశం ఇచ్చాను. మీరుకూడా పార్టిసిపేట్ చేయండి. మినిస్టరుగారి ఛాంబరుకి వెళ్లి మాట్లాడండి. అంతే కానీ ఈ విధంగా పట్టుపట్టడం మంచిది కాదు.

స్వల్పవ్యవధి ప్రశ్న వా/సూ/ప సమాధానములుముగిసినవి.

## సభా కార్యక్రమము

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి:— సర్ ఐ యామ్ ఆన్ ఏ పాయింట్ ఆఫ్ ఆర్డర్, అండర్ రూల్ 67

(శ్రీ ఎస్. విజయరామ రాజు గారు స్పీకర్ గారి వెల్ వద్దకు వెళ్లి నాకు నిన్నటి నుంచి అవకాశం ఇవ్వడం లేదు. నేను అడిగినా కూడా పర్మిషన్ ఇవ్వడం లేదు ఏమిటీ మేము వెనుక ఉన్నాము. మా వైపే చూడడం లేదు. ఛాన్స్ ఇవ్వమంటే ఎందుకు ఇవ్వరు? అనిప్రశ్నించారు.)

చైర్మన్:—మీరు మీ సీట్లో కూర్చోండి. ఇలా రావడం మంచి పద్ధతి కాదు

శ్రీ ఎస్. విజయరామ రాజు గారు తమ సీటుకు వెళ్ళారు.)

శ్రీ డాక్టర్ ఎం.వి. మైసూరా రెడ్డి:—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్: రూల్ 67 ప్రకారం ఈ రాష్ట్ర శాసన సభ సమావేశాలు అత్యంత తక్కువ కాలం ఈ ప్రభుత్వ హయాములో జరిగాయని దానిని గురించి చర్చించవలసి ఉందనీ అడ్జర్న్ మెంటు మోషన్ ఇచ్చాను. ఏ శాసన సభలో కంటే కూడా ఈ శాసన సభలో మనం కూర్చున్న సిటింగ్స్ చాలా తక్కువ. మద్రాసు 1971-72 నుంచీ కూడా 320 రోజులూ, కేరళలో 320 రోజులు, కర్నాటకలో 426 రోజులూ....

చైర్మన్:— మీ అడ్జర్న్ మెంటు మోషన్ రిజక్టు చేయడం జరిగింది. ఇంకా ఏమయినా ఉంటే చెప్పండి.

డాక్టర్ ఎం, వి. మైసూరా రెడ్డి:— అండర్ రూలు 67 ప్రొవిజో ప్రకారం మీరు ఏదయినా కానీ ఈ శాసనసభలో సమస్యలు ప్రతిబింబించాలీ అంటే కొంత కాలంజరిగితేనే కానీ మనం ప్రతిబింబించే దానికి వీలు ఉంటుంది. ఈ రోజు..

శ్రీ సి. ఆనందరావు :— పాయింట్ ఆఫ్ ఆర్డర్. రూలు 67(2) క్రింద మీరు అడ్జర్న్ మెంటు మోషన్ రిజెక్టు చేసారు....

శ్రీ ఎం. వి. మైసూరారెడ్డి:— నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ లో మంత్రిగారి పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటి?

శ్రీ సి. ఆనందరావు :— ఒకసారి రిజెక్టు చేసిన తరువాత దానిని గురించి డిస్కషన్ చేయవలసిన అవసరం లేదు. 67(2) ప్రొవిజో చూడండి. డిస్కషన్ అక్కరలేదు. పాయింట్ ఆఫ్ ఆర్డరు దేనికి వర్తిస్తుంది? బిజినెస్ జరుగుతున్నప్పుడు రూల్ కు వ్యతిరేకంగా జరిగితే అప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీసి రూల్ కి వ్యతిరేకంగా జరుగుతోందని చెప్పాలి కానీ, అడ్జర్న్ మెంటు మోషన్ రిజెక్టు చేసిన తరువాత డిస్కషన్ అవసరం లేనప్పుడు డిస్కషన్ చేసి, పాయింట్ ఆఫ్ ఆర్డర్ అన్నంత మాత్రాన అది పాయింట్ ఆఫ్ ఆర్డర్ కాదు. దానికి కొన్ని పరిమితులున్నాయి. దానికి లోబడి ఉండాలి.

చైర్మన్ :— మీరిచ్చిన అడ్జర్న్ మెంటు మోషన్ డిజలౌ అయింది.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:— అడ్జర్న్ మెంటు మోషన్ డిసలౌ చేసినట్లు నాకు కాపీ రాలేదు. సబ్జెక్టు నేను రెయిజ్ చేసాను. మీరు రిజెక్టు చేసామన్నారు. రిజెక్టు చేసే ముందు మీరు నన్ను వినండి. మీరు దానికి రూలింగ్ ఇవ్వాలి కానీ మంత్రిగారు కాదు రూలింగు ఇచ్చేది. నాకు రిజెక్టడ్ అని రాలేదు. సమయం లేనందునసే అత్యంత తక్కువ కాలం కూర్చున్నందువల్లనే ప్రజాసమస్యలను ప్రతిబింబించ లేకపోతున్నామని నేను అడ్జర్న్ మెంటు మోషన్ ఇచ్చాను. మనం ఈ శాసనసభలో చేసే బిల్స్ మీద చర్చించడానికి కూడా అవకాశం లేకుండా ఇన్నిన్ని బిల్స్ పెడితే ఎట్లా? ద్రవ్య విధానం బిల్ వాళ్ళే పెడతారు కాబట్టి మేము మాట్లాడలేము. గ్రీవెన్సెస్ గురించి చెప్పుకోవడానికి ప్రతి శాసనసభలోనూ, పార్లమెంటులోనూ ఎక్కడా కూడా సమయం కేటాయిస్తారు. ఆ గ్రీవెన్స్ నుబట్టి ప్రభుత్వం సరుచుకోనేటట్లు, విధాన నిర్ణయాలు చేయడానికి అవకాశం ఉంటుంది. కాని మీరు సమయం కేటాయించడం లేదు. రూల్ 304 క్రింద కానీ, కాల్ కాల్ అటెన్షన్స్ కాని షార్టు నోటీసు క్వశ్చన్ కానీ ఎక్కువ సమయం కేటాయించడం లేదు. శాసనసభకి కూడా అత్యంత తక్కువకాలంలో నోటీసులు ఇచ్చి పిలిపిస్తున్నారు కాబట్టి నోటీసులు ఇవ్వడానికి కూడా వీలులేని పరిస్థితి . . . .

చైర్మన్ :— బి. ఎ. సి.లో అన్నీ డిస్కస్ చేస్తారు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— మనం కూర్చున్నంత తక్కువ కాలం ఇంకెవరూ ఏ ప్రభుత్వమూ కూడా జరపలేదు. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని అంటున్న ముఖ్యమంత్రిగారు, శాసన సభ సమావేశాలను అత్యంత తక్కువకాలం జరపడం వల్ల ప్రజాసమస్యలు ఉత్పన్నం కాలేదని నేను అడ్జర్న్ మెంటు మోషన్ ఇచ్చాను.

చైర్మన్ :— మీరు 7-50 నిమిషాలకు అడ్జర్న్ మెంటు మోషన్ ఇచ్చారు.

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి :— నేను నిన్న ఉదయం 7-00 గంటలకు ఇచ్చాను. నేను శాసనసభకువచ్చి అడ్జర్న్ మెంటు మోషన్ ఇచ్చేదానికి ప్రయత్నం చేసాను. 7 గంటలకు స్టాఫ్ ఎవరూ రాలేదు. 7-50 నిమిషాలకు వచ్చి సైం

7-50 అని వేసారు. నేను 7 గంటలకే వచ్చాను అంతే ఎవరూ లేరు 7 గంటలు వేయమని అంటే 7-50 అని వ్రాసి తీసుకొన్నారు. 7 గంటలకు ఎవరో ఒకరు ఉండాలి కదా? ఉండకపోవడం మా తప్పా అని అడిగాను.

ఛైర్మన్ :— మీరు ఇచ్చిన అడ్జర్న్‌మెంటు మోషన్ డిస్‌అలౌ చేయడం జరిగింది. దీని గురించి బి. ఏ. సి. ఉంది. There is Constitution and there are Rules.

డాక్టర్ ఎం. వి. మైసూరా రెడ్డి :— బి. ఏ. సి. అంటున్నారు. బి. ఏ. సి. శిరోధార్యం కాదు. ఐ యామ్ కోటింగ్ కౌల్ అండ్ షక్దర్ ... బి. ఏ. సి. అంటే కేవలం ప్రొసీజర్ ప్రకారం సభను నడుపుకోవడానికి కాని రూల్స్ పెట్టి సభ్యుల నోరు నొక్కటానికి కాదు. "The Need to have a Committee of the House entrusted with the task of allocating time to various Government legislative and other business was considered essential by the Speaker Sri Mavlanker in his letter of 28th March, 1951 to the Leader of the House. He observed that in that in the absence of any procedure regarding the allocation of time in respect of various items of business, excepting financial matters, the Speaker was always placed in a delicate position in regard to the curtailment of debate. He did not approve of the British procedure of allocation of time to a motion as it might prove cumpersome and much time will be spent over the motion itself. The Speaker would prefer to entrust the duties connected with the allocation of time". ఇది ఎలోకేషన్ ఆఫ్ టైం కోసం, ప్రొసీజర్ కోసం మనం పద్ధతి ప్రకారం ఉండడానికి బి.ఏ.సి. పెట్టారు. కానీ కేవలం బిల్లులు మాత్రమే పెట్టుకుని ప్రజా సమస్యలను ప్రతిబింబించడానికి అవకాశం లేకుండా చేసింది ఈ ప్రభుత్వం.

Chairman:—"It is the prerogative of the Government to convene the meeting of the Assembly at any time and transact business in a manner convenient to it. However, this matter was raised on the opening day of the Assembly and the Hon. Speaker ruled that the Assembly was convened according to the requirement of the Constitution and the Rules of Procedure. Hence. this may be disallowed and the Member may be informed accordingly."

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా, మొదటిది తక్కువ కాలం కేటాయించి మాకు నోటీసు ఇచ్చారు. రెండవది రాజ్యాంగ ప్రకారం శాసన సభను ఎంత కాలం నడపాలనే ప్రభుత్వ విధానాన్ని నేను కాదనడం లేదు. ఆరు మాసాలకు ఒకసారి శాసన సభ సమావేశాలు జరపాలి. అత్యంత తక్కువకాలం సమావేశాలు జరిపినందు వల్ల ప్రజాసమస్యలు ఉత్పన్నం అవడానికి ఆస్కారం లేకుండా పోయింది. ప్రజాస్వామ్యాన్ని గురించి ఎక్కువగా మాట్లాడుతున్న ప్రభుత్వం కాబట్టి శాసన సభను తక్కువ కాలం జరిపించే అథారిటేరియన్ గవర్నమెంటుగా లేకుండా, ఎక్కువ కాలం జరిపించే డెమాక్రటిక్ గవర్న మెంట్‌గా వుండాలని మనవి చేస్తున్నాను. 11-20 a.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశాను. బహుశా మైసూరా రెడ్డిగారి ఉద్దేశం ప్రకారం తమరు తిరస్కరించినా కూడా చర్చ సాగించాలని, అటు ప్రెస్‌లోనూ మరో రకంగా వెళ్లాలని వున్నట్లు కనబడుతోంది. అంతే కానీ తమరు చెప్పేది వినిపించుకొనే స్థితిలో లేరు. తమరు అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను తిరస్కరించారు. తిరస్కరించిన తరువాత కారణం తెలుసుకొని తిరిగి డిస్కస్ చేయవలసిన అవసరం లేదు. తమరు డిస్కషన్ అవకాశం ఇవ్వనపుడు, వారు మాట్లాడినదంతా దయచేసి రికార్డులోకి వెళ్ళకుండా చూడాలి. ఎందుకంటే, కాంగ్రెసు పార్టీ అధికారంలో వున్నప్పుడు ఎన్ని రోజులు శాసనసభను నడిపారో, గత 5 సంవత్సరాల రికార్డు చూసిన తరువాత మాట్లాడాలి. అనవసరంగా ఈ ప్రభుత్వం మీద దుమ్మెత్తి పోయడం కోసం విలువైన సమయాన్ని ఉపయోగించుకొంటున్నారు. వారు చేసే గల్లంతుల వల్ల ప్రొసీడింగ్సు జరగకుండా మొత్తం విలువైన సమయం వృథా అవుతున్నది.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— అధ్యక్షా, తమరు డిసకషన్‌కు ఎలవ్ చేసే ముందు నా నోటీసు చదివి వినిపించాలి. రూల్ 67 క్రింద సెకెండ్ ప్రొవిజన్ ప్రకారం డిస్‌అలవు అయినట్లు మాకు నోటీసు రాలేదు. నేను ఇది రైజ్ చేసిన తర్వాతే తమరు డిస్‌అలవు చేసినట్లు చెప్పారు. కాబట్టి రూల్ 67 క్రింద సెకెండ్ ప్రొవిజో ప్రకారం తమరు చదివి వినిపించాలి.

ఛైర్మన్ :— మైసూరా రెడ్డి గారూ, ఈ సభలో ఎన్ని సార్లు స్పీకరుగారు రిజెక్టు చేసినా కూడా చదివి వినిపించడం అనే సాంప్రదాయం లేదు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— ముందు నోటీసు ఇస్తే, రెఫ్యూజల్‌లో రీజన్స్ చదువుతారు కానీ నోటీసు చదవలేదు. తమరు నోటీసు చదవాలి. నేను పాయింట్ ఆఫ్ ఆర్డర్ మీదున్నాను.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— అధ్యక్షా, 67 ప్రొవిజన్ క్రింద రీజన్స్ ఫర్ రెఫ్యూజింగ్ కన్‌సెంట్ చదివారు. కానీ తమరు ఆ నోటీసు ఎందుకు రిజెక్టు చేస్తున్నారో ముందు నోటీసు చదవి, తదుపరి రీజన్స్ ఫర్ రెఫ్యూజింగ్ చదవాలి.

ఛైర్మన్ :— డిస్‌అలవు చేయడమైందని మీకు క్లియర్‌గా చెప్పాను.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— నేను రూల్ ప్రకారం పాయింటు ఆఫ్ ఆర్డర్ రైజ్ చేశాను. దానికి తమరు రూల్ 67 ప్రకారం నా అడ్జర్న్‌మెంట్ మోషన్ చదవి, రీజన్స్ చెప్పి డిస్‌అలవు చేయండి. మీ అధికారాన్ని నేను కాదనడం లేదు.

ఛైర్మన్ :— నేను రూలింగ్ ఇచ్చాను. రూలింగ్ ఇచ్చిన తరువాత దాని మీద మళ్ళీ మీరు క్వశ్చన్ చేయడానికి అధికారం లేదు.

డా. ఎం. వి. మైసూరా రెడ్డి :— తమరి రూల్స్‌ని నేను వ్యతిరేకించడం లేదు. నేను రైజ్ చేసిన తరువాత మీరు చెబుతున్నారు కాబట్టి చదివి వినిపించాలి.

మీరు ముందు నాకు డిస్‌అలవు చేసినట్లు నోటీసు ఇచ్చి వుంటే నేను అడిగి ఉండను. మీరు నాకు నోటీసు ఇవ్వలేదు. నేను రిజన్స్ రైజ్ చేసిన తరువాత డిస్‌అలవు చేసినట్లు చెప్పారు. కాబట్టి డిస్‌అలవు చేసే ముందు రూల్ ప్రకారం నా నోటీసు చదవాలి, రీజన్స్ చెప్పి డిస్‌అలవు చేయాలి. రెండు నిముషాలలో చదివి వినిపించండి.

చైర్మన్ :— ఇంతకు ముందు చదివి వినిపించాను కదా? బిజినెసు ట్రాన్స్‌యాక్టు చేయడం అనేది ప్రిరోగేటివు రైట్ ....

శ్రీ సి. ఆనంద రావు :— డిస్‌అలవు చేసిన తరువాత రీజన్స్ చెప్పవలసిన అవసరం లేదు. చదివే పని లేదు. 67 ప్రొవిజన్‌లోనే వుంది. అది మీరు కన్‌సెంట్ రెఫ్యూజ్ చేసిన అడ్జర్న్‌మెంట్ మోషను రూల్ 63 క్రింద రెఫ్యూజ్ చేసిన తరువాత మరల చదివి వినిపించాలనే సమస్య రాదు. రూల్ 67 లోనే వుంది. సమయం వృథా కావడం తప్ప ఫలితం లేదు. అవసరమయిన విషయాలు మాట్లాడుకొంటే బాగుంటుంది. వారెదో ప్రాపగండ కోసం మాట్లాడుతుంటే మీరెందుకు సమర్థిస్తారు?

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— ఏ ప్రొవిజను క్రిందయితే మీరు రీజన్సు చదువుతున్నారో ఆ రీజన్సు చదివడానికి ముందు ప్రొవిజను 67 క్రింద చదవకుండా....

శ్రీ బి. బాల్ రెడ్డి :— మైసూరా రెడ్డి గారు, సమరసింహారెడ్డిగారూ కాలాన్ని తక్కువ కేటాయించారని ఒకవైపు చెప్పుకుంటూనే వున్న కాలాన్ని సద్వినియోగం కానివ్వడం లేదు. ఇది చాలా అన్యాయం. వున్న కాలంలో మిగతా వారికి అవకాశం లేకుండా ఏదో విధంగా అడ్డుపడుతూ, అసెంబ్లీ కార్యక్రమాలను నడవకుండా చేస్తున్నారు. ఇది చాలా సీరియస్ విషయం.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:—మాది డిస్‌ఎలవ్ చేస్తారా, ఎలవ్ చేస్తారా ? రెండు నిమిషాలలో నోటీస్ చదివే దానికి ఇంత సమయం వృథా చేసి మమ్ములను అంటే ఎలా? తమరికి రెండు నిమిషాలు నోటీస్ చదివే దానికి ఓపిక లేకపోతే ఎలా ?

చైర్మన్:—మొదటగా నా రూలింగ్ నేను చదివాను. అడ్జర్న్‌మెంట్ మోషన్‌ను రిజక్టు చేయడం అయింది. ఇక నేను అలవ్ చేయను. నా పర్మిషన్ లేకుండా ఎవరు మాట్లాడిన రికార్డులోకి వెళ్ళదు.

శ్రీ పి. వెంకటపతి:—అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లా రంగాపురం గ్రామంలో బీద రైతులను, భూమి లేని పేద ప్రజలను, వారు సాగుచేసుకొంటున్న భూముల నుంచి వెళ్ళగొట్టి భూస్వాములు, పోలీసులు తీవ్రమైన దౌర్జన్య చర్యలకు పూనుకొన్నారు. 10 మంది గాయపడ్డారు. ఒక వ్యక్తిని తీవ్రంగా గాయపరిచారు. అతనిని భూమి నుంచి తొలగించారు. ఈ సమస్య అత్యంత ముఖ్యమైనది. హోమ్ మినిష్టర్ గారి చేత స్టేట్‌మెంట్ ఇప్పించాలి.

మరొక ముఖ్యమైన అంశం, గౌరవ శాసన సభ్యులందరూ 1985 వ సంవత్సరం శాసన సభ టర్మ్ ప్రారంభంలో మన ఆస్తుల వివరాలు స్పీకర్ గారి చేతికి ఇచ్చాము. అవి తేలాలని అంటే ఇప్పుడు మన ఆస్తుల ఎంతెంత వున్నాయనేది తిరిగి తీసుకోవలసిన అవసరం వున్నది. అలా కాకపోయినట్లయితే ఆ కవర్ల ఉపయోగం ఏమీ వుండదు. అందువల్ల ఈ నాడు మంత్రుల ఆస్తులు ఎంత, శాసన సభ్యుల ఆస్తులు ఎంత అనేది ప్రతి ఒక్కరి దగ్గర తీసుకొని రెండు కంపేర్ చేసి ప్రకటించాలని మనవిచేస్తున్నాను. దీనికి ఏర్పాట్లు ఏమయినా చేస్తారా ? లేకపోతే కవర్లు ఎందుకు ? దాచుకోడానికా ? ఇది చాలా ముఖ్యమైనది. అనవసరంగా కవర్లు అక్కడ పెట్టి నాటకాలు ఆడుతున్నామని ప్రజలు అనుకొంటారు.

శ్రీ సి. ఆనందరావు:—1985 లో అసెంబ్లీ మొదలైనప్పుడు స్పీకరుగారికి మనమందరము మన ఆస్తులు ఏమి వున్నవో డిక్లేర్ చేసి పంపించాము. మళ్ళీ ఇప్పుడు సభ అంతం కాబోతుంది చేయాలని మీ కోరిక. అందరము మళ్ళీ యిద్దాము. ప్రభుత్వానికి ఏమీ అభ్యంతరం లేదు. అందరము మళ్ళీ మన ఆస్తుల వివరాలను స్పీకరు గారికి ఇద్దాము. మళ్ళీ స్పీకరు గారికి కావాలంటే యిస్తాము.

శ్రీ పి. వెంకటపతి:—అట్లా యివ్వడం వల్ల వుపయోగం ఏమి వుండదు. ఆ వివరాలు పబ్లిష్ చేస్తే ఎవరెవరు ఏమి సంపాదించారనేది ప్రజలకు తెలుస్తుంది.

11-30 గం. ఉ. శ్రీ సి. ఆనందరావు:—అది స్పీకరు గారి యిష్టము. మనము యిదివరకు యిచ్చాము. అప్పుడు కూడ పబ్లిష్ చేయలేదు. మళ్ళీ యిస్తాము. అవసరం వుంటే వారు పబ్లిష్ చేసుకుంటారు.

డాక్టరు ఆర్. రవీంద్రనాథ రెడ్డి (అలంపూర్):—అధ్యక్షా, మాకు ఛాన్సు యివ్వడములో కూడ వివక్షత కనబడుతున్నది. మీకు సంతృప్తి వుండవచ్చు, కాని మాకు అసంతృప్తిగా వుంది. మేము యిచ్చిన ప్రశ్నలే కొన్ని. వాటికి కూడ ఛాన్సు యివ్వడం లేదు. నేను సిగ్నెటరీగా వుంటే కూడ సిగ్నెటరీ కాని వారందరికి అవకాశం యిచ్చారు. ఏదైతే ఇంపార్టెంటు ఇస్యూ అనుకున్నామో, ఆ యింపార్టెంటు ఇస్యూను మీరు డిస్కషనుకు రాకుండా చేశారు. ఎప్పుడైనా యీ శాసనసభలో తెలంగాణ విషయం వచ్చినప్పుడల్లా పక్క దారులు పట్టించడం, సైడ్ ట్రాక్ చేయడం జరుగుతుంది. రామచంద్రారెడ్డిగారు చెప్పడం జరిగింది మీటింగు కన్వీన్ చేయాలి. కాని ఆ మీటింగు కన్వీన్ అవుతుందనే నమ్మకం నాకు లేదు.

ఛైర్మన్:—నేను డైరక్షను యిచ్చాను, మీటింగు కన్వీన్ అవుతుంది. మీరు కూడ పార్టిసిపేట్ చేయండి.

డాక్టరు ఆర్. రవీంద్రనాథ రెడ్డి:—1981 నుండి యిప్పటి వరకు అంటే 9 సంవత్సరాలుగా ఇంకా ఆలోచన చేస్తున్నామన్నారు, ఆలోచన చేస్తున్నామంటున్నారు. ఇంతలోపల 18 పర్సెంటు తెలంగాణ విద్యార్థులు నష్టపోయారు. దానికి ఎవరు

బాధ్యులు, విద్యా మంత్రిగారా? పరిపాలనలో వున్న అధికారులా ? ఎవరో చెప్పండి. ఇంకొకటి, ఆర్.డి.ఎస్. కెనాల్ విషయములో నేను 304 ఇచ్చాను. ఇప్పటికీ తుంగభద్ర డామ్‌లో ఫుల్ వాటరు వుంది. తుంగభద్ర నదిలో నీరు ఫుల్‌గా ప్రవహిస్తున్నది. కాని ఆర్.డి.ఎస్. కెనాల్‌కు ఒక చుక్క నీరు రావడం లేదు. దాని సిల్టు తీయడానికి ప్రతి సంవత్సరము 50 లక్షలు యివ్వాలని యీ ప్రభుత్వం ఒప్పుకున్నది. కాని గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క రూపాయ కూడా రిలీజు కావడం లేదు. సిల్టును రిమూవ్ చేయడం లేదు, కాలవలు మూతపడి వున్నవి. రైతులు ఎంతో బాధపడుతున్నారు. ఇరిగేషను మినిష్టరు గారు వున్నారు. వారిని చెప్పుమనండి. ఆర్. డి. ఎస్. కెనాల్‌లో నీరు రాక నారుమళ్ళు అన్ని ఎండిపోతున్నవి.

ఛైర్మన్ :— అది పరిశీలన చేస్తారు.

డాక్టరు ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి :— మంత్రి గారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, ఒక సభ్యుడు ప్రశ్న వేసినప్పుడు రిప్లయి యిప్పించాలి. కాని మీరే పరిశీలిస్తారంటున్నారు.

ఛైర్మన్ :— ఎవరయితే సంబంధిత మినిష్టర్సు వున్నారో, వారు నోటు చేసుకొని యాక్షను తీసుకుంటారు. లేని వారికి నేను యిన్‌ఫార్మ్ చేసి యాక్షను తీసుకోవాలని చెబుతాను.

శ్రీ మహమ్మద్ జాని :— అధ్యక్షా, గుంటూరులోని ఆంధ్ర క్రైస్తవ కళాశాల గత రెండు వారాలుగా మూసివేయబడి వుంది. వేలాది మంది విద్యార్థులు రోడ్ల మీద ఉన్నారు. ఆందోళన చేస్తున్నారు, స్పెషల్ ఆఫీసరును నియమించింది యీ ప్రభుత్వం, ఎందుకు నియమించిందో తెలియదు. కళాశాలను తెరవడానికి ఏమి కార్యక్రమము తీసుకున్నారని నేను 304 నిబంధనల క్రింద నోటీసు యివ్వడం జరిగింది. అది అడ్మిట్ చేసి యివాళ పోస్ట్ చేశామని చెప్పారు. దురదృష్టం రాలేదు, కనీసం రేపు అయినా వచ్చేట్లు చూడాలని కోరుతున్నాను. అలాగే 86–87 ఆర్థిక సంవత్సరానికి గాను కాగ్ (సి.ఎ.జి.) రిపోర్టు మీద రూలు 60 క్రింద చర్చించడానికి పది మందిమి కలిసి నోటీసు యివ్వడం జరిగింది. అది చర్చకు ఎప్పుడు వస్తుందో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి :— అధ్యక్షా, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలకు సంబంధించిన డెయిరీ యూనిట్సు గురించి ఆ జిల్లాల శాసనసభ్యుల సమావేశము పెట్టి వాటి సమస్యలను పరిష్కారం చేస్తామని గత సమావేశములో అప్పటి మంత్రి గారు ఎస్యూరెన్సు ఇచ్చారు. దానిని యిప్పటివరకు అమలు చేయలేదు. ఇప్పటికే 50 లక్షల నష్టములో వుంది. జీతభత్యాలు యివ్వడం లేదు, పాల వారికి కూడ డబ్బులు యివ్వడం లేదు. ఎనిమల్ హజ్బెండ్రీ మినిష్టరు గారు ఎస్యూరెన్సు యిచ్చారు—రంగారెడ్డి, నల్లగొండ జిల్లాల శాసనసభ్యుల సమావేశము ఏర్పాటు చేసి దానిని పరిష్కారం చేస్తామని— యిప్పటికి ఒక సంవత్సరము అయింది.

చైర్మన్ :— సంబంధిత మంత్రిగారు యీ హౌస్‌లో ఎష్యూరెన్సు యిచ్చి వుంటే తప్పకుండా వెంటనే అమలు చేయడానికి నేను చర్య తీసుకుంటాను.

శ్రీ కె. హరీశ్వర్ రెడ్డి :— ఇప్పుడు ఆ మంత్రి గారు వెళ్ళిపోయినారు.

చైర్మన్ :— ఎస్యూరెన్సు యిచ్చి వుంటే రికార్డ్సు వెరిఫై చేసి వెంటనే నాలుగయిదు రోజుల్లో మీటింగు పెట్టి యాక్షను తీసుకునేట్లు చూస్తాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి :— అధ్యక్షా, దుబాయ్ నుండి షేక్సు వచ్చి హైదరాబాదు పట్టణంలోని చిన్న పిల్లలను పట్టుకుని పోయే పరిస్థితి వుంది. పోలీసులు ఏ మాత్రం చర్య తీసుకోవడం లేదు. 304 క్రింద నోటీసు యిచ్చి వారం రోజులు అయింది. మంత్రిగారు వివరాలు చెప్పడం లేదు. అందుకని మంత్రిగారు దాని గురించి వివరణ యిస్తారా అని అడుగుతున్నాను. ఆ షేక్స్‌ను నిర్బంధించడానికి చట్టం ఏదయినా తీసుకు వస్తారా? లేకపోతే దానికి బాధ్యులయిన వారిని అరెస్టు చేస్తారా లేదా? రెండవది, హైదరాబాదు నగర ప్లానింగు బోర్డు విషయంలో ముఖ్యమంత్రి గారు పదే పదే చెబుతున్నారు. దాని హైదరాబాదులో వున్న రోడ్సు దుస్థితి, డ్రైనేజీ, మురికి కాలువలు పొంగే పరిస్థితిని ఎవరు పట్టించుకోవడం లేదు — ఒక వైపు కార్పొరేషన్, మరొక వైపు ప్రభుత్వం......

11-40 గం. ఉదయం శ్రీ సి. ఆనందరావు :— అధ్యక్షా, టీ బ్రేక్ యివ్వండి, యీ రోజు నాన్ అఫిషియల్ బిజినెస్ వుంది, 11-30 గంటలు అయిపోయింది. దయచేసి ఇప్పటికైనా టీ బ్రేక్ యివ్వండి. ఇట్లా పోతూ వుంటే ఎంత టైము అయినా సరిపోదు.

శ్రీ ఎస్. విజయరామరాజు (నాగూరు) :— అధ్యక్షా, ఒరిస్సాలోని మంత్రులు తమ ఆస్తుల వివరాలు ప్రకటించాలని అచ్చటి ప్రతిపక్ష సభ్యులు స్పీకరుగారి ఎదుట ధర్నా చేసారని నిన్న న్యూస్‌లో వచ్చింది, పేపర్లలో వచ్చింది. మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావుగారు తమాషా చేయడంలో పేరు పొందారు. సీల్డు కవర్సు అన్నారు—బహిర్గతం చేయకుండా, రామకృష్ణ-35, రామకృష్ణ—70 ఎమ్. ఎమ్. థియేటర్లు నేను సీల్డు కవర్‌లో క్లెయిమ్ చేస్తాను, మీరు ఇవ్వగలుగుతారా? వాటిని శ్రీ ఎన్.టి. రామారావుగారు క్లెయిమ్ చేయలేదు. ఉన్న ఆస్తులు చూపించకుండా ఆయన చెలాయించుకొంటున్నారు.

(ఇంటరప్షన్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు :— సహకార సంఘాల రుణాలలో రాష్ట్రప్రభుత్వం ఇచ్చినటువంటి రాయితీని నిషేధిస్తూ నాబార్డు ఆంక్షలు పెట్టింది. దానిమీద ప్రశ్న అడిగిన సందర్భంలో మరునాడు అరగంట చర్చకు తీసుకుంటామని అన్నారు. దానిమీద చర్చకు అవకాశం ఇస్తారా లేదా? అది సహకార శాఖామాత్యులతో చెప్పించండి. అది కీలకమైన సమస్య.

చైర్మన్ :—స్పీకరుగారు ఎలా చేస్తామని చెప్పారని మీరు అంటున్నారు కదా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు :—దానిమీద రూలింగు ఇవ్వండి. రేపు చర్చకు అవకాశం కలిగించాలి.

చైర్మన్ :—నేను వెరిఫై చేస్తాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—మిత్రులు శ్రీ రవీంద్రనాథ్ రెడ్డిగారు ఆర్.డి.ఎస్. కాలువ విషయం, తుంగభద్ర లో లెవెల్ కెనాల్ విషయం చెప్పారు. డబ్బు ఇవ్వకపోవడంవల్ల మొత్తం కాలువలు పూడిపోతున్నాయి. దీని విషయంలో మేమునోటీసు ఇచ్చాము,ఎటువంటి యాక్షను లేదు. వీటితోపాటు మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, కడప జిల్లాలో గత రెండు మాసాలుగా డ్రై స్పెల్ రావడంతో—వర్షాలు లేక డ్రయి కాండిషన్స్‌వల్లేక తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. దీని విషయంలో కూడా మేము నోటీసు ఇచ్చాము. దానిని గురించి కూడా ఎటువంటి వివరణ ఇంతవరకు రాలేదు. పరిస్థితులు రోజురోజుకు చేజారిపోతున్నాయి. ఒకేసారి అధిక వర్షాలు వచ్చి కట్టలు కొట్టుకొనిపోయాయి. అప్పటి నుంచి గత రెండు మాసాలుగా డ్రయి స్పెల్ తో మొత్తంగా పోయాయి. దీనిని గురించి నోటీసు ఇచ్చాము. అది ఏమైనదీ తెలియదు. నిన్ననే ప్రివిలేజెస్ కమిటీ ఒక ఎమ్. ఆర్. ఒ., ఒక ఆర్.డి.ఒ. లకు సంబంధించి రిపోర్టు సబ్‌మిట్ చేస్తే అది హౌసు ఎడాప్ట్ చేశాము. శాసన సభ్యులు శ్రీ మధుసూదనరెడ్డిగారు ఎమ్. ఆర్. ఒ. పైన బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి మోషను తీసుకొని వస్తే, దానిపైన ప్రివిలేజి కమిటీ రిపోర్టు సబ్‌మిట్ చేస్తే దానిని హౌసులో ఎడాప్టు చేశాము. సంగారెడ్డి ఆర్.డి.ఒ.గారి మీద శ్రీ పి. రామచంద్రా రెడ్డిగారు ప్రివిలేజి మోషను తీసుకొని రాగా ప్రివిలేజి కమిటీ రెండు రోజుల కన్విక్షను ఇవ్వాలనిచెబితే అది మనం ఎడాప్టు చేశాము. ఈ రెండు కన్విక్షన్సులోపల ఏమి చర్య తీసుకొంటున్నారు? వాళ్ళను నిన్ననే అరెస్టు చేసారా లేదా? ఈ రోజున అయినా వారిని అరెస్టు చేస్తున్నారా లేదా? దానిని గురించి శాసన సభా వ్యవహారాల మంత్రిగారు సభకు చెప్పవలసిన అవసరం ఉంది. రేపటితో సభ పూర్తి అయిపోతున్నది.

శ్రీ సి. ఆనందరావు :—అది పోలీసు కమీషనరుకు పంపించడం జరిగింది. వారంట్లు పంపించి అరెస్టు చేయాలని పోలీసు కమీషనరుకు పంపించడం జరిగింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—నిన్న ప్రివిలేజి కమిటీ రికమెండేషన్సును హౌసు ఎడాప్టు చేసింది. ఆ ఆర్. డి. ఒ. హైదరాబాదులో ఈస్టులో ఉంటాడు. హౌసు వాటిని అడాప్టు చేసిన తరువాత ఏమి జరిగిందో మాకు తెలియదు. వారి కన్విక్షను విషయం ప్రెస్‌లో కూడా పెద్దగా రాలేదు, చాలా మందికి తెలియదు. న్యాయంగా చూస్తే వారెంట్లు ఇష్యూచేసి స్పీకరు ముందు కాని హౌసు ముందు కాని నిన్ననే ప్రొడ్యూస్ చేయవలసి ఉంది. అది నెమ్మదిగా చేసే పని కాదు. ఆ విధంగా నెమ్మదిగా చేస్తే ఈ హౌసు గౌరవం కూడా ఉండదు. కనుక మీరు

ఈ రోజు హౌసు ఎడ్జర్న్ కాకముందు వారిద్దరినీ స్పీకరుముందు ప్రొడ్యూస్ చేసి జైలుకు పంపించాలని కోరుతున్నాను.

చైర్మన్ :— వెంటనే చర్యలు తీసుకున్నామని మంత్రిగారు చెబుతున్నారు కదా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఆర్. డి. ఒ. ప్రభుత్వానికి దొరకడా? ఒక ఆర్. డి. ఒ. ను పట్టుకొని రావడానికి ఇంత ఆలస్యం ఎందుకు? రాయలసీమ పేపరుమిల్లు విషయంలో ఈ వేళ స్పీకరుగారు ఒక ప్రకటన చేయిస్తామని అన్నారు. ముఖ్యమంత్రిగారు కూడా ఈ వేళ ప్రకటన చేస్తామని బి.ఎ.సి.లో చెప్పారు. కాని ఇంతవరకు అది జరగలేదు. ఇప్పుడు ఇంజనీర్సు ఒక వైపున ఊరేగింపు చేస్తున్నారు. రెండవ వైపున జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలోజికల్ యూనివర్శిటీ ఫైన్ ఆర్ట్స్ కాలేజీ స్టూడెంట్సు ఊరేగింపు చేస్తున్నారు. వీరి సమస్యలు పట్టించుకునే వారు ఉన్నారా, లేదా? వారి మస్యలను ప్రభుత్వం పట్టించుకోవలసిన అవసరం లేదా?

శ్రీ సి. ఆనందరావు :—అధ్యక్షా, ఫ్రయిడే 11-30 నిముషములనుంచి నాన్‌అఫిషియల్ బిజినెస్ తీసుకోవాలి కనుక వెంటనే దానిని టేకప్ చేయండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :—కర్నూలు జిల్లాలో ఉన్నటువంటి తుంగభద్ర లోలెవెల్ కెనాల్ గత 10 రోజులలో రెండు సార్లు బ్రీచ్ అయింది. అక్కడ వేలాదిమంది రైతులు నష్టపోతున్నారు. దీనిమీద ప్రభుత్వం ఒక ప్రకటన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. యూత్ కాంగ్రెస్-ఐ కార్యకర్తలకు తిరిగి రెండు రోజుల శిక్ష వేసారు. నేను రిక్వెస్టు చేస్తునాను. వారిని ఎక్స్‌క్యూజ్ చేసి తిరిగి రెండు రోజుల శిక్ష విధించకుండా వదలిపెట్టాలని కోరుతున్నాను.

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి) :—అధ్యక్షా, మా జిల్లాలో సోషల్ వెల్ఫేరు ఇన్‌చార్జి డి.డి. హాస్టల్ విద్యార్థుల నోళ్ళు కొట్టి 6 లక్షల రూపాయలు కాజేసాడు, ఆయనమీద చర్య తీసుకోవాలని నేను షార్టు నోటీసు క్వశ్చను ఇచ్చాను. అది ఇంతవరకు రాలేదు. హుజూరాబాద్‌లో డిగ్రీ కళాశాల కావాలని 42 రోజులుగా స్ట్రయికు జరుగుతున్నది. ఈ విషయం గురించి ప్రభుత్వం ఏమి చర్య తీసుకొంటున్నదీ ప్రకటన చేయాలి.

చైర్మన్ :—టీ బ్రేక్ కోసం ఈ సభను 15 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(సభ ఉదయం 11-47 నిముషములకు వాయిదా పడినది)

(సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గం. లకు సమావేశమైనది.)

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— నాన్ అఫీషియల్ బిజినెస్ ఉంది, అధ్యక్షా.

శ్రీ యు. సాంబయ్య:—అధ్యక్షా, మీరు 15వ తేదీన మంత్రిగారిని స్టేట్ మెంట్ ఇవ్వమని ఆదేశించారు-టాడా క్రింద వరంగల్, ఖమ్మం జిల్లాలలో వేధిస్తున్నారు అన్న విషయం మీద ....

మిస్టర్ స్పీకర్ :—ఈ రోజు స్టేట్ మెంట్ ఇస్తారు he has to comply. చెంచురెడ్డిగారూ, మీరు 304 మీద మాట్లాడండి.

రూలు—304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము :

శ్రీకాళహస్తి పట్టణంలో పేద హరిజనులకు, గిరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళ స్థలాలు, పట్టాలు కేటాయించుటను గూర్చి.

శ్రీ టి. చెంచురెడ్డి (శ్రీకాళహస్తి):—అధ్యక్షా, శ్రీకాళహస్తి పట్టణంలో బలహీన వర్గాలకి చెందిన ఎంక్రోచర్స్‌కు పట్టాలు ఇవ్వాలని పోరాడుతున్నాము: 24-3-88, 28-8-88, 16-3-89, మూడు దఫాలు అసెంబ్లీలో చర్చకు వచ్చింది. అప్పటికి కూడా పరిష్కారం కానందున 1-4-89న నేను శ్రీకాళహస్తి పట్టణంలో గాంధేయ మార్గంలో సత్యాగ్రహం చేయడం జరిగింది. అప్పుడు జి.ఓ. 361 జారీ చేశారు-ఇలాంటి అనాథరైజుడు ఎంక్రోచ్ మెంట్స్‌ను రెగ్యులరైజ్ చేయడానికి జి.ఓ. ఇచ్చారు. ఆ జి.ఓ. ఇచ్చిన తరువాత కూడా ఇంతవరకు పట్టాలు మంజూరు కాలేదు. దాదాపు మూడు వేల మందికి పట్టాలు రావలసి ఉంటే, ఈ జి.ఓ. వచ్చాక 300 మందికి మాత్రం ఇచ్చారు. మూడు వేల మంది లిస్టు ఎమ్.ఆర్.ఓ. ఇచ్చారు కానీ 300 మందికి మాత్రం ఇచ్చారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో పరిష్కరించే ఉద్దేశంతో లేదు. దీనిలో మునిసిపల్ భూములు, దేవస్థానం భూములు, కాలేజి భూములు కొన్ని జిల్లా పరిషత్తు భూములు ఉన్నాయి. ఈ భూములలో ఉండే ఎంక్రోచ్ మెంట్స్‌ను రెగ్యులరైజ్ చేయడానికి నో అబ్జక్షన్ అని రిజల్యూషన్ పాస్ చేశారు కూడా, త్వరలో పట్టాలు ఇవ్వకపోవడంవల్ల ఇంకొక మార్గం లేక ఇప్పుడు అసెంబ్లీలో ప్రస్తావించవలసి వచ్చింది. మూడు వేల మంది 50 సంవత్సరాలుగా పట్టాలు లేక ఉన్నారు. జి.ఓ. ఇచ్చాక కూడా పట్టాలు ఇవ్వకపోతే నేను సత్యాగ్రహం చేశాను. ఇంక ఏమి చేస్తే పట్టాలు వస్తాయో తెలియడం లేదు. మీరు ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చి, ఏ తేదీ లోగా పట్టాలు ఇస్తారో మంత్రిగారి చేత చెప్పించాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, చిత్తూరుజిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో హరిజనులు, గిరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన వారు ఆక్రమించుకొని ఇండ్లు నిర్మించుకొన్న భూములలో ప్రభుత్వ భూములు, మునిసిపలు

శ్రీ కాళహస్తి పట్టణములో పేద హరిజనులకు, గిరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ల స్థలాలు, పట్టాలు కేటాయించుటను గూర్చి.

భూములు, జిల్లా పరిషత్తు భూములు దేవాలయ భూములు, కళాశాల భూములు ఉన్నాయి.

2. 15-4-1989 తేదీగల రెవిన్యూ (ఎల్) శాఖ ఎం. ఎస్. నెం. 361 జి. ఓ. లో నిర్దిష్టపరచిన మార్గదర్శక సూత్రాల ప్రకారం, ప్రభుత్వ భూములు, మునిసిపలు భూములకు సంబంధించి జరిగిన భూఆక్రమణలను క్రమబద్ధీకరించే పనిని చేపట్టి, అర్హులైన వ్యక్తులకు పట్టాలు జారీచేయవలసిందిగా చిత్తూరు జిల్లా కలెక్టరుకు 18-4-1989 తేదీనాటి ప్రభుత్వ మెమో నెం. 20400/అసైన్మెంటు-4/2/88-14 లో ఆదేశాలు జారీ చేయడమయింది.

3. ఆక్షేపణీయంకాని ప్రభుత్వ, మునిసిపలు, జిల్లా పరిషత్తు భూములలో 326 మంది అర్హులైన ఆక్రమణదార్లు, 106 మంది అనర్హులైన ఆక్రమణదార్లు ఉన్నారని చిత్తూరు జిల్లా కలెక్టరు తెలియచేశారు. 15-4-1989 తేదీగల రెవిన్యూ శాఖ ఎం. ఎస్. నెం. 361 జి. ఓ. లో జారీ అయిన మార్గదర్శక సూత్రాల ప్రకారం 326 మంది అర్హులైన ఆక్రమణదార్లకు పట్టాలు జారీ చేయడమయింది. చెరువులు, రోడ్డు మార్జిను, కళాశాల భూములు వంటి ఆక్షేపణీయమైన ప్రభుత్వ భూములలో 990 మంది అర్హులైన, 59 మంది అనర్హులైన ఆక్రమణదార్లు ఉన్నారని కూడా ఆయన తెలియచేశారు. చెరువులు, పోరంబోకులు, రోడ్డు మార్జిన్లు వంటి ఆక్షేపణీయమైన ప్రభుత్వ భూములలోని అర్హులైన ఆక్రమణదార్లకు సంబంధించి, వారికి పునరావాసం కల్పించడానికి చర్య తీసుకోవడం జరుగుతున్నది. వీరికి అదనంగా, దేవాదాయ (దేవాలయ) భూములలో 720 మంది అర్హులైన ఆక్రమణదార్లు ఉన్నారు. ఆక్షేపణీయమైన ప్రభుత్వ భూములు, దేవాలయ భూములలోని ఆక్రమణలను ఇంకా క్రమబద్ధీకరించ లేదు. కళాశాల భూములలోని ఆక్రమణలను గురించి కలెక్టరు, 16-4-1989 తేదీ నాటి తమ లేఖ నెం. ఆర్. ఓ. సి. బి. 1/8466/88లో విద్యా శాఖ కార్యదర్శికి లేఖ వ్రాశారు, వారి నుంచి సమాధానం అందవలసి ఉంది. అదేమాదిరిగా, దేవాలయ భూములలో ఆక్రమణల గురించి శ్రీకాళహస్తి దేవాలయ అధికారులకు కూడా కలెక్టరు లేఖ వ్రాశారు. మార్కెటు విలువ చెల్లింపుపై దేవాలయ భూములను యిచ్చివేయాలని దేవాలయ కమిటీ నిర్ణయించిందని దేవాలయ అధికారులు కలెక్టరుకు తెలియచేశారు. దేవాదాయ శాఖ అనుమతికి లోబడి దేవాలయ భూములు, కళాశాల భూములలోని ఆక్రమణలను కూడ క్రమబద్ధీకరించడానికి కలెక్టరు చర్య తీసుకుంటున్నారు.

12-20 గం. మధ్యాహ్నం

శ్రీ టి.చెంచురెడ్డి :- కరెక్ట్‌గా యిన్ని నెలల లోపల అమలుపరుస్తామని హామీ యివ్వకపోతే నేను యిక్కడనే సత్యాగ్రహం చేయాలని నిర్ణయించుకున్నాను. దయచేసి ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకుని దీనిని అమలుపరచాలి.

శ్రీ కాళహస్తి పట్టణములో పేద హరిజనులకు, గిరిజనులకు, ఇతర వెనుకబడిన జాతుల వారికి ఇళ్ల స్థలాలు, పట్టాలు కేటాయించుటను గూర్చి.

మిస్టర్ స్పీకర్ :—మాకు యిక్కడ ఆ సమస్య యెందుకు కల్పిస్తారు?

శ్రీ టి. చెంచురెడ్డి :—ఇది లాస్ట్ అసెంబ్లీ కనుక ప్రభుత్వం ఖచ్చితమైన హామీ యిచ్చేవరకు యిక్కడనే సత్యాగ్రహం చేస్తాను.

మిస్టర్ స్పీకర్ :—ఆ రిజల్ట్ యేమిటో కాని, అక్కడనే కూర్చోండి. అక్కడనే కూర్చుని సత్యాగ్రహం చేయవచ్చును, ఇంతదూరం రావలసిన అవసరం లేదు. మీ నియోజకవర్గంలో సత్యాగ్రహం చేస్తే హైలైట్ అవుతుంది తప్ప యిక్కడ అసెంబ్లీలో కూర్చుని సత్యాగ్రహం చేస్తే యేమి అవుతుంది?

(యింటరప్షన్స్)

I have all respect for him Not that I do not have sympathies. Unless the Membes takes interest in his constituency and works hard, no results will come. No doubt, I will not come in his way. In fact I encourage him and every Member is expected to work for his constituency. వారు యీ రోజు వస్తారు అనుకుంటే, యీ రోజు కూడా రాలేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—దేవాలయ భూములకు సంబంధించి దేవాదాయ శాఖ నుంచి అనుమతి వచ్చింది. తర్వాత యీ మధ్యన ప్రభుత్వం పాలసీ డిసైడ్ చేసింది ఈ మధ్యనే దేవాలయభూములకు సంబంధించి పేదవారికి నివేశన స్థలాలు యివ్వాలంటే 10 వాయిదాల మీద ఎమౌంట్ పే చేయడానికి ప్రభుత్వం కూడా అనుమతి యివ్వడం జరిగింది. అది ప్రాసెస్ అయి అనుమతి వచ్చిన తర్వాత యిప్పించేదానికి చర్యలు తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్ :—అది ఒక నెలలోనా, రెండు నెలల్లోనా చెప్పండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—గవర్నమెంట్ కన్సిడరేషన్‌లో ఉంది. టైము అంటే దీనిలో చట్ట నిబంధనలు తమకు తెలిసిన విషయమే. శాసన సభలో టైము చెప్పిన తర్వాత చేయకపోతే బ్లేమ్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్ :—బ్లేమ్ విషయం కాదు. మీకు ఉన్న డిఫికల్టీస్ చెప్పండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—దీనిలో కళాశాల భూములు, దేవాదాయ భూములు ఉన్నాయి. ఈ రెండింటిని రెగ్యులరైజ్ చేయడానికి ఆ శాఖలు అనుమతి తీసుకొని చేయడానికి అవకాశం ఉంది.

శ్రీ టి. చెంచురెడ్డి :—వారు అనుమతి యిచ్చినారా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—వారు అనుమతి యిస్తే ఎట్లా? ఆ శాఖకు సంబంధించి గవర్నమెంటు అప్రూవల్ కావాలి కదా. అదేవిధంగా రోడ్లు

మార్జిన్‌లో, టాంక్ పోరంబోకులలో రోడ్లు ప్రక్కన ఉన్నవారు ఉన్నారు. వారిని యింకొక చోటకు షిఫ్ట్ చేయడం లేదు. లాండ్ ఏవైలబుల్‌గా ఉన్నప్పుడు వారికి పట్టాలు యివ్వడానికి ఆస్కారం ఉంటుంది. దేవాదాయ భూములకు సంబంధించి, కాలేజీ భూములకు సంబంధించిన వాటిని ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది తప్ప రోడ్లు మార్జిన్‌లో ఉన్నవారికి యీ నాడు ఆస్కారం లేదు.

శ్రీ టి. చెంచురెడ్డి :— మీ లాండ్స్ ఉన్నాయి కదా.

మిస్టర్ స్పీకర్ :—అబ్జెక్షన్ లేని చోట లాండ్ ఎలాట్ చేయడానికి అభ్యంతరం ఉందా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఆల్ రెడీ జీ.ఓ. లో ఉంది. అభ్యంతరం లేని స్థలాలు 320 కు పట్టాలు యిచ్చినాము.

శ్రీ టి. చెంచురెడ్డి :—లేదు. ఇంకా యివ్వలేదు. అది కరెక్ట్ యిన్ఫర్మేషను కాదు. అబ్జెక్షనబుల్ యేరియాస్‌లో ఉండే ఎలిజిబుల్ ఎంక్రోచర్స్‌కు యెంత టైము లోపల లేక ఎన్ని రోజులలో యిస్తారు ?

(జవాబు లేదు)

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ప్రభుత్వ భూములను వేరే పట్టాదారుకు ఎక్వైర్ చేయడం అవసరం ఉంది. అభ్యంతరం లేదు. దేవాదాయ ధర్మాదాయ కౌలు రైతులుగా ఉన్న ప్రాంతాన్ని కూడా నివేశన సలాల కొరకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం బేదఖలు చేసిన సంఘటనలు చాలా ఉన్నాయి. వారికి వ్యవసాయం ప్రధానమా ? నివేశన స్థలాలు ప్రధానమా? వారు కూడా బ్రతకాలి కదా. దానిని దృష్టిలో పెట్టుకోకుండా మీ అసిస్టెంటు కమీషనరు వారికి నోటీసులు యిచ్చి నివేశన స్థలాల పేరిట ఆక్రమణలో ఉన్నటువంటి సన్నకారు, చిన్నకారు భూములులేని కౌలు రైతులను బేదఖలు చేస్తున్నారు. దానిని మీరు ముట్టుకోకుండా యెక్కడయితే దేవాదాయ ధర్మాదాయ భూములు వారి పరిమితికి మించి ఉన్నాయో వాటిని ఆక్రమణ చేసుకోండి. కాని సన్నకారు, చిన్నకారు రైతులకు వ్యవసాయం నష్ట పెట్టి వీరి భూములను తీసుకోవడం న్యాయం కాదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మీరు యిదివరకు సన్నకారు, చిన్నకారు రైతులను ఎట్టి పరిస్థితిలో కూడా బేదఖలు చేయము అని అస్యూరెన్స్ ఇచ్చినారు. అటువంటిది జరగకుండా చూడడానికి యిప్పుడు కూడా అస్యూరెన్స్ యిస్తారా? లేదా?

శ్రీ కాళహస్తి పట్టణములో పేద హరిజనులకు, గిరిజనులకు, ఇతర వెనుకబడిన తరగతులవారికి ఇళ్ల స్థలాలు, పట్టాలు కేటాయించుటను గూర్చి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— దేవాదాయ భూములలో యిళ్లు వేసుకుని నివాసం ఉన్నవారికి యిది ఎప్లైడ్ చేసేది. అంతేకాని వ్యవసాయం చేసుకుంటూ వేరే వారికి యిళ్ల స్థలాలకు పట్టా యిచ్చే అంశం కాదు.

శ్రీ టి. చెంచురెడ్డి :— 3,000 మందికి పట్టాలు యివ్వవలసి ఉంది. దీనిలో 300 మందికి ......

మిస్టర్ స్పీకర్ :—వారు స్పష్టంగా అడుగుతున్నదేమిటంటే కొన్ని లాండ్స్ అబ్జెక్షన్ లేకుండా రెడీలీ ఎవైలబుల్‌గా ఉన్న వాటిని యివ్వడానికి మీకేమైనా అభ్యంతరం ఉందా? లేకపోతే వాటిని యివ్వడానికి ఎంత టైము పడుతుంది అని అడుగుతున్నారు. దీనికి చెప్పండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—మీరు చెప్పింది కళాశాలకు సంబంధించిన భూములు. దేవాదాయ శాఖకు సంబంధించిన భూములలో ఉన్నవారికి 3 మాసాలలో పట్టాలు యిచ్చేదానికి కృషి చేస్తాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— మంత్రిగారు 3 మాసాలలో పట్టాలు యిప్పించే దానికి కృషి చేస్తామన్నారు. రెవెన్యూ లాండ్స్ అబ్జెక్షన్ లేనివి ఉన్నాయి: వెంటనే వాటికి పట్టాలు యిచ్చేదానికి టైము పొందు చెప్పండి.

Mr. Speaker :—Anyway, that goes without saying.

Srf D.K. Samarasimha Reddy :—Let him give a specific assurance.

Mr. Speaker :—That goes without saying. I have also understood the mood of the house.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అబ్జెక్షన్ లేని రెవెన్యూ లాండ్స్‌కు పట్టాలు యివ్వడం జరిగింది. యిప్పుడు అభ్యంతరం ఉన్న వాటికే ఆపినాము. వాటికి ఆల్టర్‌నేటివ్ లాండ్స్ వచ్చిన తర్వాత యిస్తాము.

శ్రీ టి. చెంచురెడ్డి :—అభ్యంతరం లేనివి పెండింగులో వున్నాయి. వాటి విషయం అడుగుతున్నాను. అబ్జెక్షన్ లేని వాటికి వెంటనే పట్టాలు యిమ్మని కలక్టర్స్‌కు యినస్ట్రక్షన్స్ యిమ్మనండి.

Mr. Speaker :—I have shown enough of indulgence.

శ్రీ ఆర్. సి. దివాకరరెడ్డి :—నేను కదిరి విషయం కూడా గత అసెంబ్లీలో కూడా రెయిజ్ చేసినాను. ఆనాడు ఉన్న రెవెన్యూ శాఖా మాత్యులు అక్కడ హౌస్ సైట్స్ యిస్తామని అన్నారు. అది పెండింగులో ఉంది. దానిని నెల రోజులలో యిప్పించే యేర్పాటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— కన్సిడర్ చేస్తాము.

సభా సమక్షములో వుంచిన పత్రములు

Mr. Speaker :—All the papers that are to be laid are deemed to have been laid on the Table of the House.

The following papers were laid on the Table......

* * * G. O. Ms. No. 298, Education, dt. 28-7-1988.

1. Copy of the amendents issued in G. O. Ms. No. 57, Education, dated 8-2-1989 to the Andhra Pradesh Educational Institutoins (Admission of students into the Colleges of Physical Education) Rules, 1986 issued in G. O. Ms. No. 563, Education, dated 17-11-1986 as amended in G. O. Ms. No. 298, Education, dated 28–7–1988, as required under Sub-Section (2) of section 15 of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admissions and Prohibition of Capitation Fee) Act, 1983.

G. O. Ms. No. 74, Education, dt. 27-2-1989.

2. Copy of the Rules relating to prescribing of competent authority under section 24 of the Andera Pradesh Education Act, 1982 issued in G O. Ms. No. 74 Education, dated 27-2-1989, as requireed under Sub-Section (3) of section 99 of the Andhra Pradesh Education Act, 1982.

G. O. Ms. No. 45 & 207, Education, dt. 3-2/4-6-1989.

3. Copy of the Andhra Pradesh State Council of School Education, (Constitution, Administration and Functions) Rules, 1989 issued in G. O. Ms. No. 45, Education, dated 3-2-1989 and G. O. Ms. No. 207, Education, dt. 14-6-1989 as required under sub-section (3) of section 99 of the Andhra Pradesh Education Act, 1982.

G. O. Ms. No. 526, Education, dt. 21–12–1988

4. Copy of the Rules relating to the Establishment, Recognition and Regulation of the Minority Educational Institutions made under section 99 of the Andhra Pradesh Educational Act, 1982 issued in G. O. Ms. No. 526, Education, dated 21–12–1988 as required under Sub-section (3) of section 99 of the Andhra Pradesh Education Act, 1982.

సభా సమక్షమునందు పెట్టిన పత్రములు:

(1) గీత కార్మికుల సంక్షేమ పథకాలు.

Mr. Speaker:—All the papers that are to be placed are deemed to have been placed on the Table of the House.

## Welfare Measues to Toddy Tappers

A statement containing the information regarding Toddy policy, welfare measures undertaken by the Government for Toddy Tappers and the salient features of the draft scheme of Toddy Tappers Welfare Fund prepared by the Commissioner of Excise in pursuance of an assurance given while answering the L. A. Q. No. 11055 (Starred) on 7-9-1989.

## గీత కార్మికుల సంక్షేమ పథకాలు

ప్రస్తుత ఆబ్కారి పాలసీ ప్రకారము, రాష్ట్రింలో యున్న 18,254 కల్లు దుకాణములలో 9,855 కల్లు దుకాణములు గీత కార్మిక సహకార సంఘముల వారికి మరియు గీచేవానికే చెట్టు పథకం క్రింద గీత కార్మికులకు నామమాత్రపు అద్దె చెల్లింపు పద్ధతిపై కేటాయించబడుచుండెను. కేవలం 3,399 కల్లు దుకాణములను వేలం పద్ధతి ద్వారా విక్రయించగా ప్రభుత్వానికి రూ. 1856.74 లక్షలు ఆదాయము రాగా, గీత కార్మిక సహకార సంఘములకు మరియు గీచేవానికే చెట్టు పథకం క్రింద మంజూరు చేయబడిన 9,855 కల్లు దుకాణములపై ప్రభుత్వానికి రూ. 898.30 లక్షలు ఆదాయము మాత్రమే వచ్చుచున్నది. రాష్ట్రింలోని మొత్తం కల్లు దుకాణములలో 75 పైగా గీత కార్మికులకు నామమాత్రపు అద్దె చెల్లింపులపై కేటాయించబడుచున్నవి.

రాష్ట్రింలోని గీత కార్మికుల సంక్షేమార్థమై ఈ క్రింది పథకాలను ప్రభుత్వం అమలు చేయుచున్నవి :—

1. ప్రభుత్వ భూములపై నున్న గీత చెట్లకు యజమాని రుసుం (ట్రీ ఓనర్స్ రెంట్)ను గీత కార్మికుల నుండి వసూలు చేయడం లేదు. అనగా ప్రభుత్వ భూములలో యున్న గీత చెట్లను ఉచితంగా గీత కార్మికులకు కేటాయించడం జరుగుతున్నది.

2. గీత కార్మిక సహకార సంఘాలకు. గీచే వానికే చెట్టు పథకముక్రింద కేటాయించబడిన తాడి చెట్టుకు సంబంధించి మొదటి సంవత్సరము గీచిన దానిపై చెట్టు పన్ను వసూలు చేయడం లేదు.

3. గ్రామాలలో యున్న గీత కార్మిక సంఘములకు మరియు గీచే వానికే చెట్టు పథకం లైసెన్సు దారులకు రెంటల్స్‌లో ఎటువంటి పెరుగుదల లేకుండా లైసెన్సులు మంజూరు చేయడం జరుగుచున్నది.

4. గీత కార్మిక సహకార సంఘాలలో బోగస్ సభ్యత్వము అరికట్టుటకు గీత కార్మికులతో గీత పని వచ్చిన వారు తప్పనిసరిగా 95 శాతము వుంచవలెననియు మిగిలిన 5 శాతములో వికలాంగులైన గీత పనివారలు మరియు 65 సంవత్సరముల పైబడిన వృద్ధులైన గీతపనివారలు మరియు గీత గీస్తు చెట్టుపై నుండి పడిపోయి మరణించిన గీత కార్మికుల కుటుంబ సభ్యులుకు పరిమితం చేయడమైనది.

5. గీచే వానికే చెట్టు పథకము క్రింద లైసెన్సు పొందిన గీత కార్మికుడు ఏటువంటి సౌకర్యమూ లేకుండా గానే తన భార్య చేత గీచిన కల్లు అమ్ము కొనేందుకై అవకాశము కల్పించడమైనది.

6. గీత కార్మిక సహకార సంఘముల వారికి మరియు గీచే వానికే చెట్టు పథకము క్రింద లైసెన్సు పొందిన గీత కార్మికులకు కోరిన వెంటనే, నిర్ణయించిన చెట్లు కేటాయింపు కంటే, అదనపు చెట్లు కేటాయించినపుడు కిస్తీ (రెంటల్స్) తీసు కొనడము లేదు.

7. గీత పనివారలకు నిరంతరము పని కల్పించే ఉద్దేశముతో గీత కార్మిక సహకార సంఘములకు మరియు గీచే వానికే చెట్టు పథకము క్రింద మంజూరు చేయబడే లైసెన్సుల కాలపరిమితిని ఒక సంవత్సరము నుండి ఐదు సంవత్సరములకు పెంచడము జరిగినది.

8. గీత పనిలో వుండి ప్రమాదవశాత్తు గీత చెట్టుపై నుండి క్రిందపడి చని పోయిన లేదా శాశ్వతముగా అంగవికలుడైన గీత కార్మికునకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపును రూ. 10,000 లకు తాత్కాలికంగా అంగవికలుడైన గీత కార్మికులకు రూ. 2,000/- చెల్లించుట జరుగుచున్నది. 1987-88 సంవత్స రములో 424 కేసులలో మొత్తము రూ. 21.82 లక్షలు ఎక్స్‌గ్రేషియా క్రింద గీత కార్మికులకు చెల్లించడం జరిగినది.

9. ఖాదీ మరియు గ్రామీణ పరిశ్రమ బోర్డు వారు గీత కార్మికులకు తమ తమ పనిముట్లు కొనుగోలు చేసుకొనేందులకే వివిధ పథకాల క్రింద ఆర్థిక సహాయము చేయుచున్నారు.

10. గీత చెట్లను నరికి వేయుటను నిరోధించుటకు గాను అనుమతి లేకుండా చెట్లను నరికి వేయు వారిని కఠినముగా శిక్షించుటకుగాను అబ్కారీ చట్టాలను సవరించడం జరిగినది.

11. గీత కార్మికులకు కనీస వేతనాల చెల్లింపులను ఖచ్చితముగా అమలు చేయుటకుగాను కనీసవేతనాల చట్టములోని అధికారములను అబ్కారి ఇన్‌స్పెక్టర్లకు మరియు అబ్కారి సబ్ ఇన్‌స్పెక్టర్లకు దత్తత చేయడం జరిగినది.

12. స్థానికంగా వుండే గీత కార్మికులకు ఉపాధి కల్పించే ఉద్దేశ్యములో 1989-90 అబ్కారి సంవత్సరపు పాలనలో కల్లు దుకాణములను బహిరంగ వేలంలో కొన్న కాంట్రాక్టర్లు తప్పనిసరిగా స్థానిక గీత కార్మికులను కనీసవేతనాల చెల్లింపుతో కల్లు గీత పనికి తప్పనిసరిగా నియమించుకోవలసిన షరతును విధించడం జరిగినది.

13. గీత కార్మికులను దళారుల నుండి మరియు సహకారసంఘాల కార్య నిర్వాహక వర్గం దయాదాక్షిణ్యాలు నుండి కాపాడు ఉద్దేశ్యముతో గీత కార్మిక సహకార సంఘములోని సభ్యులకు కార్యనిర్వాహక వర్గం తప్పనిసరిగా నిర్ధారించే బడిన రీతిలో పాసు పుస్తకములను ఇవ్వవలసినదిగా ఆదేశించడమైనది.

14. గీత కార్మిక సహకార సంఘముల వారి నుండి రెంటల్స్‌ను 9 మాసాలకు సరిపడే సమాన సులభ వాయిదాలలో సంవత్సరపు రెంటల్స్‌ను వసూలు చేయడం జరుగుచున్నవి.

15. కాంట్రాక్టర్ల వద్ద నుండి 3 నెలలకు సరిపడే అద్దెను డిపాజిట్టు సేకరించగా గీత కార్మికుల నుండి 15 రోజులకు సరిపడే అద్దెను మాత్రమే డిపాజిట్టుగా సేకరించబడు చుండెను.

16. గీత చెట్ల వనములను పెంపకమును ప్రోత్సహించుటకుగానూ, ప్రభుత్వ బంజరు భూములను 5 ఎకరముల చొప్పున కేటాయించవలసినదిగా ఆదేశించడమైనది.

పై తెలిపిన సంక్షేమ పథకాలకు తోడు గీత కార్మికులకు భద్రత కల్పించే ఉద్దేశ్యముతో అబ్కారి కమిషనరుగారు ఒక ముసాయిదా గీత కార్మికుల సంక్షేమ నిధి పథకమును రూపొందించి కార్మిక శాఖ కమీషనరు గారి అభిప్రాయముల కొరకై పంపియున్నారు.

<u>అబ్కారి కమీషనరు గారు ప్రతిపాదించిన ముసాయిదా గీత కార్మికుల</u>

<u>సక్షేమనిధి పథకములోని కొన్ని ముఖ్యాంశములు.</u>

1. ఈ పథకములో గుర్తింపు కార్డు పొందిన ప్రతి గీత కార్మికుడు సభ్యునిగా చేరుటకు అర్హుడు. అయితే అతను కనీస 3 నెలల గీతపనిలో కాంట్రాక్టరు వద్ద గాని లేదా సహకార సంఘములో గాని గీచేవానికే చెట్టు పథకము క్రిందగాని పనిచేసి యుండి తీరాలి.

2. కనీసం వేతనంలో కొంతభాగం (నిర్ణయించవలసియున్నది) కాంట్రాక్టరు తమవద్ద పనిచేయుచున్న గీత కార్మికుని వాటా క్రింద, అదేవిధముగా టి.సి.యస్. కార్యనిర్వాహక వర్గం తమ సభ్యులు వాటా క్రింద మరియు గీచేవానికే చెట్టు పథకం క్రింద గీత కార్మికుడు సంక్షేమ నిధికి జమచేయవలసియున్నది.

3. కార్మిక శాఖ కమీషనరు చైర్మన్‌గా, అబ్కారీ, ఆర్థిక, రెవిన్యూ మరియు సంక్షేమాధికారులు, కల్లు దుకాణముల కాంట్రాక్టర్ల ప్రతినిధులు, గీతకార్మిక సంఘాల ప్రతినిధులతో కూడిన బోర్డు ఈ సంక్షేమ నిధి అమలును పర్యవేక్షించును.

4. ఈ సంక్షేమ నిధినుండి గీత కార్మికులకు ఈ క్రింది అవసరాలకు అడ్వాన్సు చెల్లింపులు చేయడం జరుగును.

ఎ. గీత కార్మికునకు పని లేని రోజులలో అడ్వాన్సు చేయుట.

బి. గీత కార్మికుడు అనారోగ్యానికి గురైనపుడు వైద్య ఖర్చుల కోసం తిరిగి చెల్లించనవసరం లేని అడ్వాన్సు.

సి. ఇండ్ల నిర్మాణము కొరకు.

డి. పిల్లల చదువు నిమిత్తము.

5. గీత కార్మికునికి 58 సంవత్సరములు నిండిన పిదప అతని ఖాతాలో యున్న మొత్తాన్ని తీసుకొనవచ్చును.

6. అదే విధముగా గీత కార్మికుడు శాశ్వత అంగవికలుడైనచో తన ఖాతాలో యున్న మొత్తాన్ని తీసుకొన వచ్చును.

7. ఈ నిధి నుండి గీత కార్మికుడు భీమా పాలసి ప్రీమియం చెల్లించుటకు తన ఖాతా నుండి ప్రీమియం మొత్తాన్ని తీసుకొన వచ్చును.

## (2) రాష్ట్రంలో గంజాయి అక్రమసాగు స్వాధీనం క్రింద నమోదు చేసిన కేసులు, యితర వివరాలు :

Copy of the statement containing additional information about the District/Enforcement Zonewise details of the cases booked under illegal cultivation/possession of Ganja in the State with the details of disposal of cases for the Excise year 1988-89 in pursuance of an assurance given while answering L. A. Q. No. 11064.U (starred) on 8-9-1989.

List of the District wise/Enforcement zonal wise cases booked under illegal cultivation/possessions of Ganja in the State with details of disposal of cases for the Excise year 1988–89 (upto 31–7–89)

| Sl. No. | Name of the district/Enforcement zone. | No. of cases booked by Regular Excise Staff. | No. of cases compounded departmentally. | Balance of cases. | Section of Law. | Bailable non-bailable. | No. of cases pending. under investigation. | No. of cases pending. under trial | Disposal convicted | Disposal Acquitted. | If convicted nature of punishment. | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
| DISTRICTS : | | | | | | | | | | | | |
| 1. | Adilabad | — | — | — | — | — | — | — | — | — | — | |
| 2. | Ananthapur | 2 | — | 2 | Sec. 34 of A.P. Excise Act, 1968 | bailable. | 2 | — | — | — | — | |
| 3. | Chittoor | 22 | — | 22 | -do- | -do- | 20 | 2 | — | — | — | |
| 4. | Cuddapah | 80 | — | 80 | -do- | -do- | 80 | — | — | — | — | |
| 5. | East Godavari | 9 | — | 9 | -do- | -do- | 6 | 2 | — | 1 | — | |
| 6. | Guntur | 10 | — | 10 | -do- | -do- | 6 | 3 | 1 | — | Convicted on 5-5-89 with a fine of Rs. 100/—. | |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 7. Hyderabad | | — | — | — | — | -do- | 21 | — | — | — | — | |
| 8. Karimnagar | | 21 | — | 21 | -do- | -do- | 122 | 4 | — | — | — | |
| 9. Khammam | | 126 | — | 126 | -do- | -do- | 1 | — | — | — | — | |
| 10. Krishna | | 1 | — | 1 | -do- | -do- | 26 | — | — | — | — | |
| 11. Kurnool | | 26 | — | 26 | -do- | — | — | — | — | — | — | |
| 12. Mahaboobnagar | | — | — | — | — | -do- | 11 | — | — | — | — | |
| 13. Medak | | 11 | — | 11 | -do- | -do- | 14 | — | — | — | — | |
| 14. Nelgonda | | 14 | — | 14 | -do- | — | — | — | — | — | — | |
| 15. Nellore | | — | — | — | — | -do- | 7 | — | — | — | — | |
| 16. Nizamabad | | 11 | 4 | 7 | -do- | -do- | 4 | 7 | — | — | — | |
| 17. Prakasham | | 11 | — | 11 | -do- | | | | | | | |
| 18. Rangareddy | | — | — | — | — | — | — | — | — | — | — | |
| 19. Srikakulam | | 1 | — | 1 | -do- | -do- | — | 1 | — | | | |
| 20. Visakhapatnam | | 66 | — | 66 | -do- | -do- | 61 | 4 | 1 | — | Fined Rs. 500/- and released the accused on the reason for good behaviour. | |
| 21. Vijayanagaram | | 2 | — | 2 | -do- | -do- | 2 | — | — | — | — | |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 22. | Warangal | 167 | — | 167 | -do- | -do- | 167 | — | — | — | — | |
| 23. | West Godavari | — | — | — | — | — | — | — | — | — | — | |
| | TOTAL : | 580 | 4 | 576 | — | — | 550 | 23 | 2 | 1 | — | |
| | ENFORCEMENT ZONE : | Enft. Staff | | | | | | | | | | |
| 1. | Cuddapah | 74 | — | 74 | -do- | -do- | 74 | — | — | — | — | |
| 2. | Kurnool | 10 | — | 10 | -do- | -do- | 7 | 3 | — | — | — | |
| 3. | Mahaboobnagar | — | — | — | — | — | — | — | — | — | — | |
| 4. | Nellore | 11 | — | 11 | -do- | -do- | 11 | — | — | — | — | |
| 5. | Nizamabad | 6 | — | 6 | -do- | -do- | 6 | — | — | — | — | |
| 6. | Twin Cities | 4 | — | 3 | -do- | -do- | 2 | 1 | — | — | — | |
| 7. | Vijayawada | — | — | — | — | — | — | — | — | — | — | |
| 8. | Visakhapatnam | 4 | — | 4 | -do- | -do- | 3 | 1 | — | — | — | |
| 9. | Warangal | 120 | — | 120 | -do- | -do- | 65 | 55 | — | — | — | |

| (1) | (2) | (3) | (4) | (5) | (6) | (7) | (8) | (9) | (10) | (11) | (12) | (13) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 10. | Srikakulam. | Newly formed Zones started functioning form July, 1989. | | | | | | | | | | |
| 11. | Kakinada. | | | | | | | | | | | |
| 12. | Karimnagar. | | | | | | | | | | | |
| 13. | Rangareddy | | | | | | | | | | | |
| | TOTAL : | 229 | 1 | 228 | | | 168 | 60 | — | — | — | |
| | GRAND TOTAL : | 809 | 5 | 804 | — | — | 718 | 83 | 2 | 1 | — | |

NOTE :— To charge the cases of Ganja under Central Act (N.D.P.S. Act) a mandatory notification under section 8 of N.D.P.S. Act, is to by issued by Govt. of India. The Narcotic Control Bureau informed there is no possibility of issuing notification till November, 1989 and to make use of the local Acts where the State Government have already prohibited non-medicinal use of Gunja. Hence, the Ganja cases are booked under 34 (a) & (b) of A.P. Excise Act in the State pending issue of the said notification by the Government of India.

## సమర్పింపబడిన సమితుల నివేదికలు :

Mr. Speaker :—All the Reports that are to be presented are deemed to have been presented.

(1) ప్రభుత్వ లెక్కల సమితి నివేదికలు.

*1. Fifteenth Report on excesses requiring regularisation (1979–80) and (1980–81) and Budget Control; and Appropriation Accounts for 1979–80 and 1980-81.

2. Sixteenth Report on Finance Accounts, Appropriation Account and Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 1984–85 pertaining to Food and Agriculture, Panchayathiraj and Rural Development Departments.

* (2) గుంటూరు ఎ. సి. కళాశాలపై సభాసమితి నివేదిక.

# హోం శాఖా మంత్రి ప్రకటన

## సమ్మె జరిపిన సింగరేణి కార్మికులపై నమోదైన కేసుల గురించి.

శ్రీ ఎ. మాధవరెడ్డి :— 1987లో జూలై, ఆగస్టు నెలల్లో సింగరేణి కార్మికులు సమ్మె జరిపిన సందర్భంగా వివిధ నేరాలకు పాల్పడిన కార్మికులపై నర్సాపూర్, తాండూర్ పోలీసు స్టేషన్స్‌లో కేసులు నమోదు చేయడం జరిగింది. గతంలో కూడా గౌరవ సభ్యులు ముఖ్యమంత్రిగారిని వాటిని విరమించవలసినది అని కోరిన సందర్భంలో యీ కేసులు అన్నిటిని ఉపసంహరించుకునేందుకు ప్రభుత్వం త్వరలోనే ఉత్తర్వులు యివ్వడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Mr. Speaker :— Immediately they are going to issue orders.

శ్రీ నాయని నర్సింహారెడ్డి :—ఆ కేసులు ఉపసంహరించుకుంటున్నందుకు చాలా సంతోషం.

శ్రీ బి.బాల్‌రెడ్డి:— ఇక్కడ బ్రోకర్స్ పిల్లలను ఎత్తుకునిపోయి షేక్స్‌కు అప్పగిస్తున్నారని దానిని నిషేధించే ఉత్తర్వులు జారీ చేయాలని చెప్పినాము. ఇంతవరకు అర్డర్స్ లేవు. ఆ విషయం కూడా చెప్పాలి.

* Three cyclostyled copies of each Report placed on Secretary's Table.

మిస్టర్ స్పీకర్ :— ఈ రోజు స్టేటుమెంటు యిస్తారు.

శ్రీ బి. బాల్ రెడ్డి:—టాడా గురించి స్టేటుమెంటు యెప్పుడు యిస్తారు.

Mr. Speaker:—To-day he is going to give statement on that Tada.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :—ధరల గురించి డిస్కషన్ యేమి అయింది.

Mr. Speaker:—ధరల పైన I will ask the Government to get prepared for giving statement for discussion. అది అయిన తర్వాత డిస్కషన్‌కు టైము యిస్తాము.

## విశేషాధికారాల సమితి నివేదిక

Sri Ch. Vidyasagar Rao:—Sir, I beg to move :

"That the Thirteenth Report of the Committee of Privileges presented to the House on 14th September, 1989 be adopted".

12.30 గ.మ.

Mr. Speaker :—Motion moved.

The question is :

"That the Thirteenth Report of the Committee of Privileges presented to the House on 14th September, 1989 be adopted".

(Pause)

The motion was carried and the Report was adopted.

## ప్రభుత్వ బిల్లులు

### (1) 1989, ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మానిటరింగ్ బిల్లు :

Sri Basheeruddin Babu Khan :—Sir, on behalf of the Chief Minister I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Monitoring of Industries Bill, 1989".

Mr. Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Monitoring of Industries Bill. 1989".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

1989, ఆంధ్ర ప్రదేశ్ భూ సంస్కరణల
వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి
(సవరణ) బిల్లు.
(ప్రవేశపెట్టబడినది).

(2) 1989, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు :

Sri Vadde Ranga Rao :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1989."

Mr. Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 1989"

(Pause)

The motion was adopted and the Bill was introduced

(3) 1989 సం. ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్టపరిమితి—సవరణ) బిల్లు

Sri D. Veeraiah Chowdary :—Sir, I beg to move :

"That leave be granted to introduce the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendmant) Bill, 1989".

Mr. Speaker :—Motion moved.

The question is :

"That leave be granted to introduce the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 1989"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఇంట్రొడక్షనుకు అబ్జక్షను లేదు. రేపు తీసుకోరని ఎస్యూరెన్సు యిస్తే......It is deemed to have been introduced.

Mr. Speaker:—It is only an introduction and not for disussion.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—ఈవాళ ప్రవేశపెడితే రేపు ఈ బిల్లు చర్చకు వస్తుందా.........

మిస్టర్ స్పీకర్ :—ఈవాళ పెడితే రేపు రాదు.........బి.ఏ.సి.లో ఈ ఇస్యూ లేదు.

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు :—ఆ బిల్లును మీరు రేపు ప్రవేశపెడితే దాని మీద చర్చ జరిపి అంగీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నాము.

మిస్టర్ స్పీకర్ :—ఇవాళ ఇంట్రడ్యూస్ చేసిన బిల్లు రేపు రాదండి.

శ్రీ యస్. రాఘవరెడ్డి :—ఎన్నాళ్ళు నుంచో పోరగా పోరగా ఈ బిల్లు యిప్పుడు ఇంట్రడ్యూస్ చేస్తున్నారు. ఈ బిల్లులో చాలా అవలక్షణాలు ఉన్నాయి. అయిదు సంవత్సరాలు దీని గురించి పీకులాట జరిగింది. ప్రతి రోజూ మీటింగులో ఈ ప్రస్తావన వస్తూనే ఉంటుంది.

శ్రీ డి. కె. సమసింహారెడ్డి :—ఈ బిల్లుకు మా మద్దతు యిస్తున్నాము. ప్రవేశ పెట్టండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—మా పార్టీ అధికారంలో ఉండగా చిత్తశుద్ధితో భూసంస్కరణలు అమలు జరపాలని ఈ బిల్లును అప్పట్లో ప్రవేశ పెట్టాము. కోర్టు జడ్జిమెంటులో చాలా అంశాలు ఉన్నాయి. యిప్పుడు దీనిని ప్రవేశ పెడుతున్నారు. దీనికి ప్రయారిటీ యిచ్చి రేపు ఈ బిల్లును చర్చకు తీసుకుని ఈ బిల్లు పాసు అయ్యేటట్లు చూడండి. దీని మీద డిస్కషన్ అవసరం.

మిస్టర్ స్పీకర్ :—ఈ బిల్లు మీద గవర్నమెంటు రెడీ కావాలి కదా ? How can I give assurance now ?

అనధికార బిల్లు :

1988, ఆంధ్రప్రదేశ్ ఉద్యోగహామీ బిల్లు: (1988సం. పు 28 నెం.ఎల్.ఎ. బిల్లు)

Sri Ch. Vidyasagar Rao:—Sir, I beg to move :

"That leave be granted for continuance of the Andhra Pradesh Employment Guarantee Bill, 1988".

Mr. Speaker:—Motion moved.

The question is :

"That leave be granted for continuance of the Andhra Pradesh Employment Guarantee Bill, 1988."

(Pause)

The motion was adopted and the Bill was continued.

అనధికార తీర్మానము :

"పొడగించిన తేదీన గానీ, ఆలోగాగానీ రుణపు అసలు మొత్తాన్ని చెల్లించేవారికి, జమ అయిన వడ్డీ చెల్లింపు నుండి మినహాయించడం జరుగుతుందని నిబంధిస్తూ, రైతులు రుణాలను తిరిగి చెల్లించవలసిన గడువును పొడిగించవలసినదిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— అధ్యక్షా, ఈ నాన్ అఫిషియల్ రిజల్యూషను గత సమావేశములో మొదటి శుక్రవారము. ఈ సమావేశములో చివరి శుక్రవారము చర్చకు తీసుకుంటున్నాము. మన ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయంలో ఎంతో ప్రాధాన్యత వహిస్తున్నదని నేను వేరే చెప్పనవసరం లేదు. ఆంధ్ర ప్రదేశ్‌ని అన్నపూర్ణ అని చెప్పుకుంటాము. ముఖ్యమంత్రిగారు రైతన్న గురించి కంట తడిపెట్టుకుంటూ— రైతు రుణ భారముతో బాధపడు తున్నాడు. వారిని విముక్తి చేయాలని-ఎన్నో పత్రికా ప్రకటనల ద్వారా, ప్రసంగాల ద్వారా వారు చెప్పడం జరుగుతూ ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక ప్రాంతము వరదలకు గురి అయ్యి, ఒక ప్రాంతము డ్రౌట్‌తో ఎఫెక్ట్ అయి రైతాంగం అంతా గత రెండు మూడు సంవత్సరాలుగా ఉంటూ ఉంటే వారి పరిస్థితులు మెరుగు పరచలేదు. ఈనాడు రైతు ఉన్న పరిస్థితిలో ఎప్పుడో నాబార్డు పర్మిషను యివ్వలేదనో లేక రిజర్వు బ్యాంకు వారమ్మును అనుకూలంగా లేదనో సాకు చెప్పకుండా గవర్నమెంటు యిప్పుడు ముందుకు వచ్చి కో-ఆపరేటివ్ సెంట్రలు బ్యాంకుకు గవర్నమెంటు ఫైనాన్స్ చేసి రైతులకు బ్యాంక్సు ద్వారా యిప్పించి వారు కట్టవలసిన బాకీ 1990 మార్చి, 31 వరకు పొడిగించవలసిన ఆవశ్యకత ప్రభుత్వానికి ఎంతైనా ఉందని యీ సందర్భములో మనవి చేస్తున్నాను.

(శ్రీ కె. సుబ్బారెడ్డి, అధ్యక్షస్థానములో ఉన్నారు)

గౌరవనీయులైన మంత్రిగారిని నేను కోరింది ఏమిటంటే- రైతులకు ఆర్గనైజ్డ్ యూనియన్లు లేవు. ఉద్యోగ సంఘాలు, కార్మిక సంఘాలు అన్నీ ఉన్నాయి. కాని రైతులకు సంబంధించి ఆర్గనైజ్డ్ యూనియన్స్ లేవు. రైతులలో సంఘటితం లేదు. కాబట్టి వారి సమస్యలను అర్థము చేసుకొని ఆదుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ ప్రభుత్వ ముఖ్యమంత్రి గారు ప్రకటించిన రాయితీని 1990 మార్చి 31 వరకు ఎక్స్‌టెండ్ చేయాలని విజ్ఞప్తి చేస్తూ ఈ విషయంలో యిదివరలో సభ్యులు చెప్పారు కాబట్టి గౌరవనీయులైన మంత్రిగారు ఈ సమస్యకు పరిష్కార మార్గము కనుగొని దానికి నిర్ణయము తీసుకోవడం చాలా అవసరం అని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. వెంకటేశ్వరరావు :— గతములో ప్రభుత్వము మొదటిసారి వరదలు, అనావృష్టి ఏర్పడినప్పుడు అప్పులు గడువు పొడిగింపు ఈ సంవత్సరము మార్చి వరకు చేశారు. దురదృష్టవశాత్తూ యీ సంవత్సరము కూడా వరదలురావడం

జరిగింది. అందువల్ల, ఇప్పుడు, రామభూపాల్ చౌదరి గారు ఏదయితే తీర్మానము చేశారో దాన్ని నేను మా పార్టీ వైపు నుండి బలపరుస్తున్నాను. ఈ సంవత్సరము
12.40గ.మ. రైతాంగం పరిస్థితులు చాలా అధ్వాన్నంగా వున్నాయి. వారు చెప్పినటువంటి వాటిల్లో రెండు మూడు విషయాలపై నేను విభేదించక తప్పదు. ఈ ప్రభుత్వము ఉదారంగా ఆర్థికంగా అవకాశాలిచ్చిన పరిస్థితులలో, రిజర్వు బ్యాంకు గాని నాబార్డు గాని రైతాంగాన్ని ఉద్ధరిస్తాయని అనుకొనడం జరిగింది. అయితే, కేంద్ర ప్రభుత్వ అధీనంలో వున్న నాబార్డు గాని, రిజర్వు బ్యాంకు గాని ఈ విధంగా తిరస్కారము చెప్పడం చాలా దురదృష్టకరం. నిన్న చర్చలలో మంత్రిగారు చెబుతూ, 'సుభాంకరి' అనే పథకం ద్వారా, ఇస్తామని చెప్పారు. తెలుగు పేర్లని ఇంతకన్నా సరళంగా వాడుక భాషలో వున్న పదాలను తీసుకొన్నా అభ్యంతరం లేదు. ఈ 'సుభాంకరి' అంటే ఎవరికీ అర్థం కాదు. ఈ సంవత్సరం దుర్భర పరిస్థితుల్లో వున్న రైతాంగం చెల్లించవలసిన అప్పులకు సంబంధించి, ప్రిన్సిపల్ చెల్లిస్తే, వడ్డీని రద్దు చేయవలసిన అవసరాన్ని 1990, మార్చి వరకు పొడిగించాలని మీద్వారా ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తున్నాను. సమయం తక్కువగా వుంది. గతంలో చర్చ జరిగింది. మొన్న నాబార్డు సమస్య మీద చర్చ జరిగింది. గతంలో ప్రభుత్వము వాగ్దానం చేసింది ఆ వాగ్దానాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రిన్సిపల్ చెల్లించే నిమిత్తం. వారికి వడ్డీ రద్దు అనేది 1990, మార్చి వరకు పొడిగించవలెనని దానిమీద ప్రభుత్వము తటపటాయింపు లేకుండా విస్పష్టమైన ప్రకటన చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :—అధ్యక్షా, రామ్‌భూపాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను బలపరుస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో ఇటువంటి తీర్మానం, దాన్ని ప్రభుత్వము అమలు చేయవలసిన అవశ్యకత ఎంతయినా వుంది. 1987 వ సంవత్సరంలో ప్రభుత్వము వారు అప్పటికన్న కోఆపరేటివ్ లోన్సు మీద 30–6–1987 నాటికి అసలు చెల్లించిన పక్షములో వడ్డీ వెయివ్ చేస్తామని అన్నారు. కానీ, ఆ సంవత్సరం రాష్ట్రము యావత్తు కరువు–కాటకాలతో దుర్భిక్షంతో బాధపడుతూ వుంటే ఆ సమయంలో మీరు అసలు చెల్లిస్తే మేము వడ్డీ తీసివేస్తామని అంటే అది బెనిఫిషియరికి అసాధ్యమవుతుందితప్ప సాధ్యము కాదు. ఆస్తిగల వారు అప్పుడు చెల్లించారే గాని పేద వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయారు. వారికి శక్తి లేక పే చేయలేకపోయారు గాని అది వారి నిర్లక్ష్యము వల్ల మాత్రము కాదు వారికి శక్తి లేక, ఆ అవకాశాన్ని ఉపయోగించుకోలేకపోయారు. సన్న చిన్నకారు రైతాంగము అప్పటి వారికున్న దుర్భర పరిస్థితులవల్ల, దాన్ని పొడిగించవలెనని శాసన సభలోనూ అనేక సార్లు సభ్యులు అభ్యర్థన చేస్తూనేవున్నారు. అయితే ప్రభుత్వము పొడిగించడానికి ఇష్టపడడం లేదు. దీన్ని కండిషనల్‌గా కూడా, నలిగిపోయిన, బక్కచిక్కిన రైతులకు సహాయం చేయాలంటే–వడ్డీ వరకు తీసివేస్తున్నాము, అసలు మాత్రం మర్యాదగా చెల్లించండి లేకపోతే కాయర్సివ్ స్టెప్స్ తీసుకుంటామంటే–అసలు

రైతుల రుణాలు తిరిగి చెల్లించవలసిన
గడువును పొడిగించవలసినదిగా
ప్రభుత్వానికి సభ సిఫారసు.

ఇది, వసూళ్లను సులువు చేయడం కోసము ఈ కండిషన్ పెట్టారు. వడ్డి రెమిషన్ ఇస్తున్నామని వ్రాడ ... జి.ఓ.లో: అది లేదు. ఇది న్యాయము కాదు. చిన్న వారికే ప్రయోజనకరంగా వుండవచ్చు 1987 జూన్‌లో కోఆపరేటివ్స్‌కు ఎలెక్షన్స్ పెట్టారు. ఎలెక్షన్స్‌లో ఓట్లు సంపాదించడం కోసం అప్పుడు అది అవకాశంగా పెట్టారు. వాస్తవంగా రైతులను రుణ భారం నుండి విముక్తి కల్గించడానికి ప్రభుత్వము సహాయపడినట్లు కనిపించడం లేదు. ఈ నాడు రాష్ట్రములో వున్న పరిస్థితి చూస్తే 11 జిల్లాలలో వరదలవల్ల విపరీతంగా దెబ్బతిన్న వారికి సహాయం అందించకపోతున్నది ముఖ్యంగా రైతాంగానికి అపరిమిత దారుణ నష్టము జరిగినది. కొట్టుకు పోయినాయి ... కోట్ల రూపాయల విలువైన వంటలు దెబ్బతిన్నాయి. ఈ విధంగా ప్రభుత్వ లెక్కలే వున్నాయి. ఇంత నష్టాన్ని పూడ్చ డానికి ప్రభుత్వము ఏమీ చేయలేదు. ఏమి చేసినా కంటి తుడుపుగానే, నామ మాత్రంగా చేశారు. అటువంటి పరిస్థితులలో, అప్పటి కోఆపరేటివ్ లోన్సు లోగడ కట్టలేక నిలబడి పోయినవి—దరిమిలా కోఆపరేటివ్ లోన్సు మీద వడ్డి నిలబడి వున్నాగాని ఆ మేరకు అయినా వడ్డీని వెయివ్ చేస్తే—పోనీ కండిషనల్‌గా వడ్డీని తీసివేస్తున్నాము అసలు చెల్లించాలి అని అయినా చేస్తే బాగుంటుంది. అది చేయకున్నా ప్రభుత్వము యొక్క ప్రయోజనాన్ని, నెరవేర్చుకోడానికి, అసలును రాబట్టుకోడానికి అసలు ఆ ఉద్దేశము వున్నాకూడా, కనీసం వడ్డీని చెల్లించే గడువును రాయితీని 1990 మార్చి వరకు ఎక్స్‌టెండ్ చేస్తే, గతంలో నలిగిపోయిన రైతులకు ఆ అవకాశాన్ని ఉపయోగించుకోడానికి వీలుంటుంది. లేకపోతే నలిగి పోయిన రైతాంగాన్ని పట్టించుకోకుండా, అశ్రద్ధ చేసి, వాళ్లను అణగద్రొక్కి నట్లవుతుందని మనవి చేస్తున్నాను. మంత్రి గారు ప్రతిదానికి నాబార్డు లేదా సెంటర్ అడ్డు వస్తున్నదని చెబుతున్నారు కుక్కను ఎక్కడ కొట్టినా నెత్తిమీద కొట్టినా, నడుం మీద కొట్టినా కాలితోనే కుంటుతుంది. అదేవిధంగా ప్రభుత్వము ఏమి చేయలేకపోయినా, వారికి ఏమి ఇబ్బంది వచ్చినా; ఎక్కడ వైఫల్యం వచ్చినా, ప్రతిదానికి కేంద్రం, కేంద్రం అని ఒక పాట అలవాటయింది. కన్సెషన్ ఇస్తే..

(ఇంటరప్షన్)

శ్రీ పి. చంద్రశేఖర్ :— ధర్మారావు గారు 'కుక్కను ఎక్కడ కొట్టినా కాలుతో మాత్రమే కుంటుతుందని' అన్నారు. కుక్కను అంటే కేంద్రాన్ని కుక్కతో పోల్చుతున్నారా? అని అడుగుతున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు :— మంత్రిగారికి తెలిసినట్లు లేదు. మీకు వచ్చిన ఇబ్బందివల్ల, చేతగాని తనంవల్ల కేంద్రం, 'కేంద్రం' అని అనడం అలవాటైంది. కన్‌సెషన్స్ ఇస్తే కేంద్రం సంతోషిస్తుంది. నాబార్డు సంతోషిస్తుంది. అటువంటి అడ్డంటే మేము కూడా ప్రయత్నం చేసి, అడ్డును తొలగిస్తాం. మేము ఫయిటవుట్ చేస్తాము, క్లియరెన్స్ ఇప్పిస్తాము. కమర్షియల్ బ్యాంకులు ఇస్తున్నాయా అని అంటున్నారు. వాటి పేరే కమర్షియల్ బ్యాంక్స్.

అవి రైతుల కోసము పెట్టినవి కావు. వ్యాపారం కోసం, లాభము కోసం పెట్టిన బ్యాంకులు. అవి ఇస్తే సంతోషమే. కన్‌సెషన్ కోసం మేము కూడా ఆందోళన చేస్తాము. కో ఆపరేటివ్ బ్యాంక్స్ అయితే ఇవి కేవలం రైతుల కోసమే రైతులే అందులో సభ్యులుగా వుంటారు....

(ఇంటరప్షను)

శ్రీ పి. వెంకటపతి :— కమర్షియల్ బ్యాంక్స్, వాటి గురించి ఇందిరా గాంధీ గారి దగ్గర నుండి అందరూ ప్రజల కోసం నేషనలైజ్ చేయబడినవని అన్నారు. మొత్తం పరపతి ప్రజల కోసం, పేద వాడి గుడిసె లోకి పోతుందని, నేషనలైజ్ చేశాము అని ఇప్పుడు కమర్షియల్ బ్యాంక్స్ లాభం కోసం, వ్యాపారం కోసం అని అంటారేమిటి?

శ్రీ ఎ. ధర్మారావు :— ప్రజల కోసం చేసింది నిజమే. నేషనలైజ్ చేశారు ఈ రెండింటికి డిస్టింక్షను సీనియర్ సభ్యులు వెంకటపతి గారికి తెలియ లేదని విచారంగా వుంది. బ్యాంకులను రైతుల కోసము, ఏర్పాటు చేశారు. రైతులు అందులో సభ్యులుగా వున్నారు. ఇట్లాంటి ఆపదలలో రైతులను బ్యాంకులు ఆదుకోకుండా కమర్షియల్ బ్యాంక్సు చేయలేదని అంటే, మన బాధ్యతను మనమే నెరవేర్చుకుందాం. కానీ ఎవరినో ఎత్తిపొడిచి చూపించడం మంచిది కాదు. రైతుల విషయంలో ఆందోళన చేయడంలో నాకేమీ ఆక్షేపణ లేదు. ఏదయితే రైతుల కోసం, వారి ప్రయోజనాల కోసం స్పెషల్‌గా ఏర్పాటు చేయబడిందో, ఇటువంటి సమయాలలో బ్యాంకులు రైతులకు కన్‌సెషను చూపెట్టకపోతే కమర్షియల్ బ్యాంకులను మనము అడిగి ఏమి లాభం. పూరికే వాదన తప్ప. అందువల్ల రామభూపాల్ చౌదరి గారు ప్రవేశ పెట్టిన రేజల్యూషనును ప్రభుత్వము ఆమోదించి, అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఆర్. శ్రీనివాస్ రెడ్డి (రామాయంపేట) :—అధ్యక్షా, రామభూపాల్ చౌదరి గారు ప్రవేశ పెట్టిన అనధికార తీర్మానాన్ని మా పార్టీ తరపున హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నాను రైతాంగము ప్రకృతి వైపరీత్యాలకు గురై రోజూ వాళ్ళకు బ్యాంకులు ఇచ్చే అవకతవకలను ప్రత్యక్షంగా గురై, బాధపడు తున్న విషయం మన సభ్యులందరకు తెలుసు. దానిని చర్విత చరణంగా చెప్పడం కంటే, రైతులకు మేలు చేయాలనే అభిప్రాయమున్న ఏ ప్రభుత్వమైనా, ఏ పాలకులైనా, ఈ అష్టకష్టాలతో బ్రతుకు ఈడ్చుతున్న రైతాంగాన్ని ఆదుకోవలసిన ఆవశ్యకత, అవసరం ఎంతయినా వుందనే మనవి చేస్తున్నాను.
12-50 మ. దేశంలో 75 పర్సెంటు పైచిల్లర రైతాంగం ఉంది. దేశం యొక్క ప్రధాన ఆదాయం వ్యవసాయం. వీటన్నిటిని విస్మరించి ఈ రైతాంగాన్ని వ్యవసాయాన్ని చిన్న చూపు చూడడం వల్లనే ఈనాడు రైతాంగం బ్రతుకుకు మించిన ఋణ భారముతో బాధ పడుతున్నారు అనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి.

రైతుల రుణాలు తిరిగి చెల్లించవలసిన
గడువును పొడగించవలసినదిగా
ప్రభుత్వానికి సభ సిఫారసు.

వాటిని గుర్తించకుండా రైతాంగం పట్ల ఉత్త మాటలతోనే సరిపుచ్చుకోవడం ప్రభుత్వాలు అలవాటు చేసుకున్నాయి. రామభూపాల చౌదరిగారు పెట్టినదే కాకుండా ఈ మధ్యనే మా పార్టీ అసలు కూడ మాఫీ చేయాలి అనే భావాన్ని మేము వ్యక్తం చేశాము. రైతులకు సులభమైన వాయిదాల పద్ధతిలో అప్పులు అందజేయాలని విజ్ఞప్తి చేశాము. 1987 జూన్ 30కి అప్పులు మాఫీ అని తెలుగు దేశం ప్రభుత్వం అప్పుడు ప్రకటించడం సంతోషమే. అయినా ఆ నాడు ఒకవైపు వరదలు ఒకవైపు కరువు పరిస్థితులు ఉండడం వల్ల గాని కొంతమందే వినియోగించుకోవడం జరిగింది. కరువు ఉన్న ప్రాంతంలో అమ్మి అయినా కడతామంటే అక్కడ కొనే నాథుడు లేడు. చాలా మందికి ఈ అవకాశం చేయి జారిపోయింది. కాబట్టి దానిని పొడిగించవలసిన అవసరం ఎంతైనా ఉంది. దీని పైన ఏకగ్రీవంగా తీర్మానం చేయాలని కోరుతున్నాను. అయితే దీని నేపథ్యంలో నాబార్డు ఒక ఆంక్ష విధించడం జరిగింది. రైతులకు ఇచ్చిన అప్పు, మిత్తి, రైతుల ద్వారానే తీసుకుంటాము తప్ప నడుమ ఎవరు ఇచ్చినా తీసుకోము అని చెప్పడం జరిగింది. రైతులకు సహాయం చేయడం ద్వారా నాన్ కాంగ్రెస్ గవర్నమెంటులు ప్రజలలో చొచ్చుకు పోతున్నారు అనే అసూయతో అట్లా చెప్పడం జరిగిందనుకుంటాను. ఈ రైతాంగం యొక్క పరిస్థితి అర్థము చేసుకున్న ప్రభుత్వాలు కాంగ్రెసు గవర్నమెంటే ఉన్న మహారాష్ట్రలో శరత్ పవార్ కూడ మాఫీ చేయడం జరిగింది. శ్రీ వి. పి. సింగుగారు కూడ దీనిని మాఫీ చేస్తామని చెప్పడం జరిగింది. కేవలం కేంద్రం పెట్టిన కుంటిసాకుతో దానికి ఎదురు చూడకుండా మిత్తే కాకుండా అసలు కూడ మాఫీ చేయవలసిన అవసరం తెలుగు దేశం ప్రభుత్వం మీద ఉందని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రైతాంగాన్ని ఆదుకోవలసిన అగత్యం తెలుగుదేశం ప్రభుత్వం మీద ఉంది. కేవలం నాబార్డు అనే కుంటి సాకుతో దీనిని వాయిదా వేయకుండా వెంటనే పరిశీలనలోనికి తీసుకోవలసిన అవసరం ఉంది. ఈనాడు రుణాల వసూలు విషయంలో తేటా స్పష్టంగా కనబడుతూ ఉంది. ఏ ఒక్క పారిశ్రామిక వేత్తను అయినా ఈ రాష్ట్రంలో గాని మన దేశంలో ఎక్కడైనా గాని జైలుకి పంపిన సందర్భాలు ఉన్నాయా? కాని ఈ సన్నకారు బక్క చిక్కిన రైతులను అప్పులు వసూలు క్రింద జైలుకి పంపిన పరిస్థితి మన రాష్ట్రంలో చిత్తూరు జిల్లాలో జరిగింది. అది దేశానికే సిగ్గుచేటు. దేశంలో ఉన్న 80 శాతం రైతాంగానికి తలవంపులు ఈ విషయాన్ని అందరు తీవ్రంగా గర్హించవలసిన అవసరం ఉంది. ఒకవేళ రైతాంగం కనుక మేలుకుంటే ఈ ప్రభుత్వాలు అన్నీ కట్టగట్టుకుని హిందూ మహాసముద్రములోనో అరేబియా మహా సముద్రములోనో పడవలసి ఉంటుందని మీకు హెచ్చరిస్తున్నాను. ఈనాడు అత్యధిక శాతం అయిన ఈ రైతాంగాన్ని విస్మరించకుండా తక్షణమే ఈ వ్యవసాయదారులకు ఉన్న భరించరాని భారమైన ఈ రుణభారాన్ని వారు ఉరి వేసుకోడానికి కారణమయ్యేటటువంటి అప్పు వసూలులో కనీసం ఈనాడు రామభూపాల చౌదరి గారు ప్రతిపాదించిన అనధికార తీర్మానం ఏకగ్రీవంగా

అంగీకరించి ఈ శాసన సభ హుందాతనాన్ని పెంచి రైతులకు వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. యాదగిరిరెడ్డి (ఆలేరు/...న్నపేట) :- అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ రామభూపాల చౌదరిగారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు అతివృష్టి మరొకవైపు అనావృష్టితో సతమతమవుతూ రైతులు రుణాలు చెల్లించలేక బాధ పడుతున్న సందర్భాలలో ప్రభుత్వ అధికారులు నిర్బంధం చేసిన సంఘటనలు మన దృష్టికి శాసన సభలో వచ్చాయిక. కరీంనగరు జిల్లాలో అధికారుల యొక్క నిర్బంధాన్ని తట్టుకోలేక తన పశువు పోయిందని ఒక రైతు ఆత్మ హత్య చేసుకొన్న విషయంలో మన శాసన సభలో చర్చ జరిగింది. అధికారులు రుణాల వసూలు సందర్భంలో విచక్షణా రహితంగా ఎలా చేస్తున్నారంటే ఒక సామెత ఉంది. మా దగ్గర ఎద్దు చచ్చి రైతు ఏడుస్తూంటే మాంసం చెడిపోతోందని ఇంకొకడు ఏడ్చాడట. అట్లాగ రైతు పంటలు పోయి ఏడుస్తూ ఉంటే అధికారులు రైతుల మీద నిర్బంధ వసూళ్లు చేస్తున్నారు. 1987 లో జూన్ లోపల కట్టిన వారికి అపరాధ వడ్డీ మాఫీ అని ప్రకటించినప్పుడు దానిని రైతులు ఉపయోగించుకోలేక పోయినారని దానిని గడువు పొడిగించమని ఎన్నో సార్లు ఈ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా అది అరణ్యరోదనమే అయింది తప్ప పొడిగించబడలేదు. అనావృష్టి అతి వృష్టిలతో పంటలు లేక రైతుల బాధ పడుతున్న తరుణంలో నాబార్డు వారు అట్లా ప్రవర్తించడం సరిగా లేదు అది రైతాంగానికి చాల విచారం కలిగిస్తున్నది కేంద్రప్రభుత్వాని ఈ నాబార్డు విషయంలో సరిఅయిన అవగాహన లేకుండా సవతితల్లి వైఖరితో స్మశాన వైరాగ్యముతో ఉంది. రైతు రుణ విముక్తి చట్టాన్ని ప్రవేశ పెట్టి చేయాలని అంటే రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు వినిపించుకోవటం లేదు. కాబట్టి ఈనాడు రైతుల మీద ఈ పంటలు సకాలంలో పండక పండిన పంటకి గిట్టుబాటు ధర రాక రైతాంగం అంతా మన రాష్ట్రంలో రుణ గ్రస్తులు అయి ఉన్నారు.

1-10 మ. మనం రైతులను అన్నంపెట్టే దాత అంటున్నాము కాబట్టి వారు చేసిన రుణాల పేరుకొని పోయి ఉన్నాయి కాబట్టి వారు లేవలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి వారికి యిచ్చిన రుణాలపై అపరాధవడ్డీని మాఫీ చేయడం, 10,000 రూపాయల లోపు తీసుకున్న రుణాలకు అసలు మాఫీచేయడం చేయాలి. లేని పక్షంలో రైతుల పరువు ప్రతిష్టలు వీధినపడే పరిస్థితి వస్తుంది. రైతులను విముక్తి చేయ డానికి గాను యిపుడు రామ్‌భూపాల్ చౌదరి గారు ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని యిక్కడ అందరూ బలపరచాలని కోరుతున్నాను. ఆ తీర్మానం ప్రకారంగ 1990 మార్చినాటికి గాని, ఆ తరువాత రెండవ పంట వచ్చే కాలం నాటికిగా యీ రుణాలు చెల్లించే విధంగా వాటి కాలాన్ని పొడిగించాలని కోరుతున్నాను. ఆ విధంగా సన్నకారు చిన్నకారు రైతులకు 10,000 రూపాయల రుణగ్రస్తుల

రైతుల ఋణాలు తిరిగి చెల్లించవలసిన
గడువును పొడిగించవలసినదిగా
ప్రభుత్వానికి సభ సిఫారసు.

అసలు మాఫీ ఆపైన ఋణాలు తీసుకున్న రైతులకు వడ్డీ మాఫీ చేయాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య (చిలకలూరిపేట) :— అధ్యక్షా, మనముందు ఉన్న రామభూపాల్ చౌదరిగారు అనధికార తీర్మానాన్ని నేను బలపరుస్తూ దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను. ఎందుకంటే యిది కొత్తది కాదు. లోగడ రైతులకు యిచ్చిన రాయితీలనే యిపుడు పొడిగించాలని కోరుతున్నాము. ఇంతకుముందు 1974 సంవత్సరంలో వెంగళరావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడే యిటువంటిది జరిగింది. రైతులు కట్టవలసిన ఋణాలు కేవలం బుక్ బాలెన్స్ ఉంచుకోవడం మంచిది కాదు. అపుడు రైతులనుంచి అసలు రావడం లేదని వడ్డీని మాఫీ చేయడం జరిగింది. దానివల్ల అసలు వసూలు అయింది. 1985 సంవత్సరంనుంచి వర్షాలు లేక బాధపడుతున్నపుడు, ఎక్కువ వర్షాలు పడినపుడు తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు రాయితీలు యిచ్చారు. సంతోషమే. ఆ రాయితీలను 1990 వరకూ పొడిగించాలని మాత్రమే యిపుడు కోరడం జరుగుతున్నది. మన రాష్ట్రం వ్యవసాయంమీద ఆధారపడి ఉంది. వర్షాధారం వల్ల వ్యవసాయం జరిగే పరిస్థితులలో వర్షాలు పడకపోతే రైతులకు పంటలు చేతికి వస్తాయన్న నమ్మకం లేదు. రైతులకు సహాయం చేస్తున్నామని ప్రభుత్వం ఊరికే చెప్పడం కాని కరువుకాటకాలు వచ్చినపుడు మామూలుగా వారికి వచ్చే నష్టంలో 1000 వ వంతు కూడా నష్టం భర్తీ చేయలేకపోతున్నది. ఇపుడు వరదలవల్ల రైతుల పంటలు పోయి వారు ఋణాలు చెల్లించలేకపోతున్నారు. కాబట్టి రైతులమీద దయతో 1990 మార్చి నాటికి గాని లేక జూన్ 30 కో అపరేటివ్ సంవత్సరానికి గాని యీ ఋణాలు వసూలు పొడిగిస్తే రైతులు అసలు కట్టి సహాయపడతారు. దానివల్ల రాష్ట్ర ప్రభుత్వానికి కూడా డబ్బు సమకూరుతుంది. సన్నకారు రైతులకు, లోగడ యిచ్చిన రాయితీలను పొడిగించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యు. కృష్ణారావు (నగరం) :— అధ్యక్షా, యీనాడు రామభూపాల్ చౌదరిగారు తెచ్చిన తీర్మానాన్ని నేను ఆమోదిస్తూ దేశానికి వెన్నెముకవంటి రైతుకు సహాయం అందించాలని కోరుతున్నాను. చిన్నకారు రైతాంగం అంతా కూడా 75 శాతం వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. గత 1983 సంవత్సరంనుంచి మూడు సంవత్సరాల డ్రౌట్ గాని 1986 సంవత్సరం నుంచి వచ్చిన వరదల వల్ల గాని రైతాంగం అంతా చాలా దుస్థితి పాలు అయిన పరిస్థితులు ఉన్నాయి. లోగడ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి దేశంలోని 14 బ్యాంకులను జాతీయం చేస్తూ పేద ప్రజలకు అందరికీ ఋణాలు యిచ్చే అవకాశం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పడం జరిగింది. కాని సంవత్సరం క్రితము గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ప్రత్తి రైతులు ఋణాలు చెల్లించలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. దాని విషయంలో యీ సభలో చర్చించడము

కూడా జరిగింది. కాంగ్రెసు పార్టీ సభ్యులు కూడా అసలుమీద వడ్డీలు మాఫీ చేయాలని చెప్పడం జరిగింది. ఆరోజున ప్రకాశం జిల్లాకు రోజా వంటి అర్థిక శాస్త్రవేత్తలు వచ్చి అక్కడ పరిస్థితి చూసారు కాని రైతులకు కావలసిన సహాయం అందలేదు. 1986 నుంచి యీ రాష్ట్రంలో 13 జిల్లాలలో వచ్చిన వరదలవల్ల ప్రకృతి వైపరీత్యాలవల్ల రైతాంగం దుస్థితిలో ఉన్నారు. 1986సంవత్సరంలో యీ తెలుగుదేశం ప్రభుత్వం అనేక రకాలస్మాల్ ఫార్మర్సుకు, మార్జినల్ ఫార్మర్సుకు డావితలు, క్రిమి సంహారకమందులు మొదలైనవి సబ్సిడీ యిచ్చి సప్లయిచేయడం జరిగింది. వారు తీసుకున్న రుణాలపై జూలై 21, ఆగస్టు 19వ తేదీలలో యీ రాష్ట్రంలో వరదలు బాగా వచ్చేయి. కాబట్టి 1990 మార్చినాటికి కట్టే రుణాలు మీద వడ్డీ మాఫీ చేస్తూ అసలు కట్టడానికి గాను కాలపరిమితిని పొడిగించాలని కోరుతున్నాను. అప్పుడే రైతులకు కొంత వెసులు పాటు కలిగించినవారిము అవుతాము. మరల యీ రైతులకు యిచ్చిన రుణాలు మొత్తం బ్యాంకులవారు యిచ్చిన రుణాలలో 40 శాతం మాత్రమే
1-10 మ. ఉన్నాయి. 60 శాతం, ఇవాళ పారిశ్రామిక వేత్తలకు అప్పులు ఇవ్వడం జరుగుతున్నది. కేవలం రైతాంగానికి ఇచ్చినటువంటి అప్పుల్లో కూడా గడువును పెంచాలని రైతాంగానికి ఉపశమనం కలుగచేయాలని శ్రీ రాంభూపాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సమర్థిస్తున్నానని మనవి చేస్తున్నాను. అధ్యక్షుల వారికి నమస్కృతులు తెలుపుకుంటున్నాను.

శ్రీ కె. ఆదెన్న:— అధ్యక్షా, ఈయొక్క అనధికార రిజల్యూషన్‌ను శ్రీ రాంభూపాల్ చౌదరిగారు ఏది అయితే ప్రవేశపెట్టారో అది గతంలో కూడా చర్చించడం జరిగింది. ఈ ప్రభుత్వం సాకార వ్యవస్థలో సమగ్రమైన ఎన్నో మార్పులను చేయడం జరిగింది. పత్తి రైతులకుగాని, ఇతర తా కరువులో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నటువంటి రైతాంగాన్ని ఆదుకోవడానికి దాదాపు రు 129 కోట్లు వడ్డీ మాఫీచేయడంగాని, వడ్డీ రాయితీలు కల్పించడం గాని జరిగింది. ఈ ప్రభుత్వానికి రైతులపట్ల చిత్తశుద్ధి ఉండడంవల్ల రు. 129 కోట్ల రూపాయలు రాయితీలు ప్రకటించడం జరిగింది. ముఖ్యంగా, మనదేశంలో ఎక్కడ కూడా లేని విధంగా మన రాష్ట్రంలో 5.5 శాతం సహకార రుణాలలో రాయితీకూడా ఇవ్వడం జరిగింది. ఇది చాల హర్షించదగ్గ విషయం. అయితే, పెద్దలు, శ్రీ బాలకృష్ణారావుగారు చెప్పినట్లు ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పత్తి రైతుల ఆత్మహత్య చేసుకోవడం, రిజర్వు బ్యాంకు నుంచి వచ్చిన ప్రతినిధులు అన్నీ సమగ్రంగా చూచి, తెలుసుకుని ఏమాత్రం కూడా సహాయం చేయలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఉన్నంతమేరకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా రైతులను ఆదుకోవడానికి రాయితీలను ప్రకటించింది. దీన్ని మనమందరం కూడా అభినందించాలి. వారు-ప్రవేశపెట్టిన విధంగా ఇంకా రైతులకు మేలు జరగాలి. ఈ అనధికార తీర్మానాన్ని మేము బలపరుస్తూ మా అభిప్రాయాలు-ప్రభుత్వం చేసినటువంటి విషయాలను చెప్పుకునే బాధ్యత ఉన్నది. రైతులకు కాస్తో కూస్తో చేసింది అంటే

యీ రాష్ట్ర ప్రభుత్వం చేసిందని చెప్పడానికి ఆధారాలు ఉన్నాయి. అయితే, ఈ ప్రభుత్వ లోన్ ఎమౌంటును ఎవరు అయితే టైమ్‌లో దతారో వారికి ఎక్స్‌టెండు చేయడానికి తీర్మానం పవేశపెట్టారు. పెద్దలు శ్రీ బాలకృష్ణ రావుగారు చెప్పినటు ఒక రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా, కేంద్రప్రభుత్వంకూడా సహాకరిస్తేనే ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళడానికి వీలుంటుంది. వారు ప్రవేశపెట్టిన అనధికార తీర్మానాన్ని బలపరుస్తూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

డా. ఎన్. చంద్రమౌళి (చీరాల):- ఈ రోజున శ్రీ రాంభూపాల్ చౌదరిగారు ప్రవేశపెట్టిన తీర్మానాము మంచిదని చెప్పక తప్పదు. అయితే, అది ఎవరో ఒకరు ప్రవేశపెట్టింది కాదు. తెలుగుదేశం ప్రభుత్వం ఆ విధానాన్ని సృష్టించి, రైతులకు సహాయం చేసేటటువంటి పద్ధతికి పూనుకున్నది. పొడిగించామని చెప్పడం జరిగింది అందరు సమర్థించాలని కోరుతున్నాను, రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నారు. ఈతిబాధలకు; అతివృష్టి, అనావృష్టికిలోనై పంటలు నష్టపోవడం జరుగుతున్నది. వారికి బ్యాంకులు, కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల నుంచి ఎక్కడినుంచి అయినాసరే అప్పులు తీసుకోకుండా పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేయడం సాధ్యం కాదు, ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా సరే రైతులకు అప్పులు ఇవ్వడం జరగాలి. దాన్ని ఉపయోగించుకుని కొత్తగా పంటలు పండించాలి. అయితే ఈ రోజు రైతులు అతివృష్టి, అనావృష్టి ద్వారా కాకుండా మానవుడు చేసినటువంటి విషయాలకు కూడా నష్టపోతున్నాడని గ్రహించాలి. ఎరువులు, విత్తనాలు, నాసిరకం పురుగు మందులు సప్లయి చేస్తున్నారు. రైతు నీటిని పట్టుకుని పంట పండించినా దానికి ఏదైనా ఖర్చులకు పోయినా—కుటుంబపోషణకు మిగులనటువంటి విధంగా ఉంది. అంత లాసును కూడా భరించుకుంటూ, తన కాళ్ళమీద తాను నిలబడి వృత్తి చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ, దేశానికి భిక్ష పెడుతున్నాడంటే, అతనికి ప్రభుత్వం ఏదైనా సహాయం చేయాల్సిన అవసరం ఉన్నది. దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి మన ప్రాంతంలో యీ విధంగా కరవుకాటకాలకు వారు అనేక రకాలుగా నష్టపోతున్నప్పుడు తెలుగుదేశం ప్రభుత్వము వచ్చి వారు సకాలంలో అప్పులు కడితే వడ్డీ మాఫీ చేస్తామనడం ముదావహం. అయితే, శ్రీ రాంభూపాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని మనం సమర్థించవలసిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. రైతులకు మనం ఋణవిముక్తి కొరకు ప్రవేశపెట్టిన చట్టాన్ని కూడా మీ దృష్టికి తెస్తున్నాను. మామూలు ప్రైవేటు సంస్థల నుంచి, వ్యక్తుల దగ్గర నుంచి తీసుకున్న అప్పులు కాకుండా యీ కోఆపరేటివ్ బ్యాంకుల నుంచి తీసుకుంటే, వడ్డీతో సహా అంతా కూడా మాఫీ చేస్తే బాగుంటుందని నేను సూచన చేస్తున్నాను ప్రకాశం జిలాలో రైతులు ఎంతో నష్టానికి గురై ఆత్మహత్యలు చేస్తున్నారు. ఋణాలు తీర్చలేని పరిస్థితులున్నాయి. 3,4 సం నుంచి ఎదుర్కొన్నప్పటికి కూడా రైతులు

ఆశతో ఒక సంవత్సరం వేచియున్నా, యీ ... వస్తుంది అని అన్ని విధాలుగా కష్టపడి పెట్టుబడి పెట్టినా నష్టపోయి ... ఆత్మహత్యలు చేసుకున్నప్పుడు సెంట్రల్ గవర్నమెంట్ ... కాని కమర్షియల్ బ్యాంకుల నుండి ... అప్పులకు ... ఇంచడు. అయితే తెలుగుదేశం అనే విధాలుగా, రైతులు ... ఎరువులు, పురుగుల మందులు, అవన్నీ సబ్సిడీ రేటుకు ... ఈ వడ్డీలు కూడా మాఫ్ చేయడానికి ప్రయత్నించాలి ... రాఘవరావు చౌదరిగారు ప్రవేశ పెట్టిన దాన్ని సమర్థిస్తూ ... సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ :— అధ్యక్షా, తమరు ... వరదల వల్ల కరవు వల్ల రైతులు ఇబ్బంది పడ్తున్నారు. రైతులు పంట వేసుకోవడానికి సహకార బ్యాంకుల నుంచి అప్పులు తీసుకున్న సంగతి మీకు తెలుసు. జాతీయ బ్యాంకుల్లో కూడా అప్పులు తీసుకోవడం కూడా తెలుసు. గత అసెంబ్లీలో నేను ఈ విషయం గురించి మాట్లాడాను ... నాడు నేను ప్రభుత్వానికి సూచించాను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడ ముందుకు వచ్చేసి రైతులను ఆదుకోవలసిన అవసరం ఉన్నది. వారు రిపే చేయవలసిన అసలు లోనుకు గడువు పొడిగించవలసిన అవసరాన్ని అనాడు ... మాట ... ఈనాడు కూడా గట్టిగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ శాసన సభ ద్వారా కోరుతున్నాను. అవసరం అయితే వారిని మాఫీ చేయండి? వారమ్మును ప్రక్కకు పెట్టి రైతాంగాన్ని ఆదుకోండి? ముఖ్యంగా నా జిల్లా, ప్రకాశం జిలాలో పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కాంట్రాక్ట్, రూల్సు అండ్ రెగ్యులేషన్స్‌ను ప్రక్కకు పెట్టి ముందుకు వచ్చి ఆదుకోండి? వడ్డీలను మాఫీ చేయడంతో పాటు, వారు కట్టవలసిన అసలు డేట్‌ను పొడిగించండని కోరుతున్నాను.

1–20 ని. మరలా ఒకసారి తమ ద్వారా చెబుతామనే వుద్దేశంతో ఈ అవకాశాన్ని
మధ్యాహ్నం ఉపయోగించుకున్నాను. ఆ మేరకు నేను మాగుంట రాంభూపాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన ఈ రిజల్యూషన్‌ను సంపూర్ణంగా సమర్థిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి : — అధ్యక్షా, నేను ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తున్నాను. మన రాష్ట్రంలో రైతులను గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. రైతుల పరిస్థితి ఏమిటి అనేది మనందరికీ తెలుసు. రైతు ఏ విధంగా వ్యవసాయం కొనసాగిస్తున్నాడు. వ్యవసాయ వృత్తి ఎంతవరకు లాభదాయకంగా వుంది, ఈ విషయాలు మనకు తెలుసు. ఈనాడు రైతు, తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నాడు. బకాయిల మీద బకాయిలు పెరిగి దినదినానికి ఋణభారం పెరుగుతున్నది. దానికి కారణం ఏమిటి? ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. రైతు పండించే పంటలకు ఆ పంటలకు పైన వచ్చే ఆదాయం ... మనకు తెలుసు

రైతుల రుణాలు తిరిగి చెల్లించవలసిన
గడువును పొడిగించవలసినదిగా
ప్రభుత్వానికి సభ సిఫారసు.

ప్రతి సంవత్సరం కరువు కాటకాలు, లేకపోతే వరదలు కారణంగా ఎంతో మంది రైతు పరిస్థితంగా క్రుంగిపోతున్నారు. తీసుకున్న అప్పుచెల్లించలేకపోవడమే కాకుండా బకాయితో పాటు వడ్డీ భారం కూడా పెరిగిపోతోంది. కొంతమంది రైతులు 10 సంవత్సరాల క్రితం తీసుకున్న అప్పులు ఏవయితే వున్నాయో వాటిని భూమిని అమ్ముకున్నా చెల్లించే పరిస్థితిలో లేరు. ఉన్న ఆస్తినంతా అమ్మినా ఆ రైతులు రుణ భారం నుండి బయటపడగలరా అనేది ఆలోచిస్తే, ఆ అవకాశం కూడా లేని రైతులు ఎంతో మంది ఆంధ్ర రాష్ట్రంలో ఈనాడు వున్నారని మనవి చేస్తున్నాను. కేవలం రిజాల్యూషన్‌లో అడిగింది ఏమిటంటే వడ్డీ మాత్రం మాఫీ చేయాలని, ప్రభుత్వం ఇంతకుముందు పెట్టిన గడువు, గడువు లోపల అసలు చెల్లిస్తే వడ్డీ మాఫీ చేయడానికి గాను ప్రభుత్వం గడువు పెట్టింది. గడువు ఇంక కొంచెం పెంచవలసిందిగా రిజాల్యూషన్‌లో కోరడం జరిగింది. దీన్ని బలపరచక తప్పదు. ఇంతకు ముందే అడిగాను. ఎవరైనా రూ. 10 వేల లోపల అప్పు తీసుకున్న రైతు వుంటే, అప్పు మాఫీ చేస్తే బాగుంటుంది. రూ. 10 వేలు రైతు కట్టే పరిస్థితిలో లేడు అనే విషయం ఈ సభలో మనవి చేయడం జరిగింది. అనేక రాష్ట్రాలను ఈ సందర్భంలో ఉదాహరణగా తీసుకోవచ్చు. ముఖ్యమంత్రులు ముందుకు వచ్చి రైతుకు సహాయం చేసే వుద్దేశంతో ఇటువంటి కార్యక్రమాలను చేపట్టి, ఎన్నో ఇటువంటి చర్యలను తీసుకొని సహాయం చేసిన విషయం మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేయవలసిందిగా అడుగుతున్నాము. ఇదివరకు ఈ అవకాశం కల్పించారు. ఎవరి దగ్గర చెల్లించ గల స్థోమత వుందో, ఎవరి దగ్గర కొద్దో గొప్పో డబ్బు వుందో వారు మాత్రమే అసలు చెల్లించి వడ్డీ రాయితీ పొంద గలిగారు. స్మాల్ అండ్ మార్జినల్ ఫార్మర్స్ ఎవరయితే వున్నారో, డబ్బు లేని వారు, వారు ఈ రాయితీని అవకాశంగా తీసుకొని ఈనాటికి డబ్బు చెల్లించలేని పరిస్థితిలో వున్నారు. ప్రభుత్వం కనీసం ఈ రాయితీని పొడిగించి, ఎవరయితే రుణ భారంతో దినదినం బాధపడుతున్నారో, బరువు మోయలేకపోతున్నారో, వారికి కనీసం ఈ అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. మొదట కల్పించిన అవకాశంవల్ల డబ్బు వున్న వారికే లాభం కలిగింది. డబ్బు లేక కట్టలేని వారు అప్పుల భారం మోస్తూనే వున్నారు. రైతాంగానికి ఈ రాష్ట్రంలో సమస్యలు ఏవయితే వున్నాయో, వాటిని గురించి ఆలోచించినప్పుడు, ఎంత వరకు సమస్యలను పరిష్కారం చేయగలమనే విషయంలో, ఆ ప్రయత్నంలో అయినా మనందరం కలిసికట్టుగా కలిసి పనిచేస్తే బాగుంటుంది. దానికి మన సభ్యులందరూ పూనుకొని ఈ తీర్మానమును పాస్ చేయించి, రైతులకు సహాయం చేయడానికిగాను ముందుకు రావలసిందిగా కోరుతున్నాను.

చైర్మన్ :— ఈ సదుపాయం ఉపయోగించుకోవడం కోసం సన్నకారు రైతులు తిండిగింజలను కూడా అమ్ముకొని కట్టేశారు.

రైతుల రుణాలు తిరిగి చెల్లించవలసిన
గడువును పొడిగించవలసినదిగా
ప్రభుత్వానికి సభ సిఫారసు.

శ్రీ కె. రామచంద్రరాజు (ఉండి) :— అధ్యక్షా, రాంభూపాల్ చౌదరి గారు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని నేను పూర్తిగా బలపరుస్తున్నాను. ముఖ్యంగా 1986లో వరద వచ్చినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం అప్పుల వసూళ్ళను మరో మూడు సంవత్సరాలు వాయిదా వేసింది. 1988లో మరలా వరదలు వచ్చినప్పుడు వసూళ్ళను మరో మూడు సంవత్సరాలు పాటు వాయిదా వేయడం జరిగింది. తిరిగి 1989లో వరదలు వచ్చాయి. మీకూ తెలుసు. డెల్టా ప్రాంతం రైతులు వరదల వల్ల మెట్ట ప్రాంత రైతులు దుర్భిక్షం వల్ల దెబ్బతింటున్నారు. ఏదయినా యిబ్బంది వచ్చినప్పుడు పరిశ్రమలకు అనేక రాయితీలను కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం జరుగుతోంది. కానీ రైతుల విషయంలో పూర్తిగా పంట నష్టపోయి ఎన్నో కష్టనష్టాలకు గురికావడం, ప్రతిసారి నాటువేయడం, నాట్లు మునిగిపోయే పరిస్థితుల్లో, ఏదో మూడు సంవత్సరాల పాటు వాయిదా వేసే పరిస్థితి కాకుండా, పూర్తిగా 1988 నుండి రైతులు కట్టవలసిన వడ్డీని పూర్తిగా మాఫీ చేయవలసిందిగా కోరుతున్నాను. చిన్నకారు, సన్నకారు రైతులు కొంతమంది డబ్బు కట్టారు. అప్పు కట్టవలసిన రైతు పరిస్థితి ఎట్లా వుందంటే, డబ్బు కట్టకపోతే అధికారి ఏమయినా అంటాడేమోననే పరిస్థితిలో వస్తువులను తాకట్టు పెట్టయినా సరే, లేదా పొలం అమ్మి అయినా సరే కట్టడం జరుగుతోంది. మన దేశంలోని రైతాంగం పరిస్థితి ఏమంటే, రెండుమూడు సార్లు వరసగా దుర్భిక్షం వరదలు వస్తే తట్టుకోలేని పరిస్థితి వుంది. మన దేశంలో, సాధారణంగా రెండు, మూడు సార్లు వరదలో, దుర్భిక్షమో వస్తే అనేక రకాలైన రాయితీలను యివ్వవచ్చుననే ప్రతిపాదన వుంది. 1987, 1988, 1989 సంవత్సరాల్లో అనేక ప్రాంతముల లోని రైతులు పంట నష్టపోవడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండో విధానం ద్వారా రైతులకు ఐదున్నర శాతం సబ్సిడీ యివ్వడం జరిగింది. రైతులు తమ వస్తువులను తాకట్టు పెట్టి కూడా డబ్బు కట్టడం జరిగింది. ఐదున్నర శాతం రాయితీ యిచ్చినప్పుడు కేంద్ర ప్రభుత్వం, నాబార్డు, ఆ విధంగా యివ్వడానికి వీలులేదు. ఎగ్జమ్షన్ యివ్వడానికి వీలు లేదని అంటున్నారు. దేశంలో నూటికి 50 శాతం పైగా వ్యవసాయం మీద ఆధారపడి వున్నారు కనుక, దేశం అభివృద్ధి చెందాలంటే రైతు బాగుండాలి ఇటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలి. 1986 లో పెద్ద రైతు, చిన్న రైతు అనకుండా అందరికీ సబ్సిడీ యిచ్చారు. కేంద్ర ప్రభుత్వం సన్నకారు, చిన్నకారు రైతులకు సబ్సిడీ యివ్వగా, రాష్ట్ర ప్రభుత్వం రూ. 20 కోట్ల రూపాయలను ఖర్చుచేసి మిగతా రైతులకు సబ్సిడీ యివ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం కూడా, సన్నకారు చిన్నకారు రైతులు అనకుండా, వరుసగా మూడు సంవత్సరాలుగా వరదలు వచ్చాయి కనుక రైతాంగాన్ని ఆదుకోవడానికి పూనుకోవలసిందిగా కోరుతున్నాను. మనకు అన్నం పెట్టే రైతును ఆదుకొని, వారికి సబ్సిడీ కల్పించాలి. తరువాత

1-30 గం. మధ్యాహ్నం

పూర్తిగా సౌకర్యములు కలుగచేయాలి. ఈ వేళ రైతు నష్టపోతున్నాడు అంటే ఎందుకు నష్టపోతున్నాడు. ఎందుకు వరదల వంటి పరిస్థితి వస్తోంది? అందుచేత,

రైతులను ఆదుకోవాలి. దానిని అనేక కార్యక్రమాలు ఉన్నాయి. వాటిని అన్నిటిని పరిశీలించి కేంద్ర ప్రభుత్వం కూడా ఆదుకోవలసిన పరిస్థితి ఉన్నది. మా సోదరులు రాంభూపాల్ చౌదరిగారు రైతుల విషయములో ప్రవేశపెట్టిన ఈ తీర్మానాన్ని పూర్తిగా బలపరుస్తూ మీకు నా ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎమ్. ఓంకార్ :— ఈ రిజల్యూషన్‌కి అప్పుడు నేను, బోడేపూడి వెంకటేశ్వరరావుగారు, ఇద్దరం కలిసి సవరణ పెట్టాము. అంటే సవరించిన రూపములో అప్పుడు గౌరవసభ్యులు రాంభూపాల్ చౌదరిగారు కూడా దానిని అంగీకరించారు. అయితే మా దాక సవరణ ఉన్నటువంటి విషయం నేను కాపీ తీసుకువెళ్ళి ఇచ్చేదాకా మంత్రిగారికి కూడా తెలియదు. మన గౌరవసభ్యులు మిగిలినటువంటి వారు కూడా పరిశీలనలో పెట్టుకోవడం లేదు. మీరు అనుమతి ఇస్తే అది చదివి వినిపిస్తాను. ఇక్కడ ఉన్న తీర్మానము స్థానములో ఉండవలసింది ఏమిటంటే, మేము పెట్టినది.

"This House recommends to the Government to extend the date of concession of waiving 5.5% interest to those who pay principal amount on or before 30th June, 1990 and in the upland areas the loans should be re-scheduled besides completely waiving the entire interest accured till date and fresh loans be provided.

"Further, it recommends that the interest waiving concession given in the year 1987 should be applied to all those loanees who could not utilise it within that stipulated time.

"It is also recommended that the small and marginal farmers should be freed from the debt burden by way of annulling the debts of those who are to pay up to Rs. 3,000/-. All these concessions should be made applicable to all the loans given by the Co-operative Societies, Cooperative Central Banks and Scheduled Banks."

ఇదన్న మాట.

శ్రీ మహమ్మద్ జాని :— దానికి బదులుగా జూన్, 1990 అని చేయండి సరిపోతుంది.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, ఇప్పుడు గౌరవనీయులైనటువంటి రాంభూపాల్ చౌదరిగారు, ముఖ్యంగా విద్యాసాగరరావుగారు, ఓంకార్‌గారు అమెండెడ్ రిజల్యూషన్ ఏదైతే రైతుల విషయములో పెట్టారో అది సమంజసంగానే ఉందని మా పార్టీ భావిస్తున్నది. మౌలికంగా నేను చెప్పేది ఏమిటంటే ఈ దేశములో ఉన్నటువంటి రైతాంగము గత 30, 40 సంవత్సరాల నుంచి ఉన్నటువంటి అప్పులను ఒకసారి మాఫీ చేయాలని మా పార్టీ రెండు మూడు సంవత్సరముల

నుండి ఉద్యమం తీసుకురావడం జరిగింది. టోటల్‌గా లెక్క వేస్తే, భారతదేశం మొత్తంలో అప్పులు రు. 22 వేల కోట్లు ఉన్నాయి. అందులో రు. 11 వేల కోట్లు ప్రైవేటు అప్పులు. ప్రైవేటు అప్పుల గురించి 1975-76లో ఇందిరా గాంధీగారు ఉన్నప్పుడు ఇన్‌డెటెడ్ ఆక్టు తెచ్చి రద్దు చేశారు. మనం మన స్టేట్‌లో రద్దు చేశాము. కాని గవర్నమెంట్ అప్పులు ఇంకొక రు. 11 వేల కోట్లు ఉన్నాయి. అంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చినటువంటి అప్పులు రు. 11 వేల కోట్లు ఉన్నాయి. మరి మేము మాఫీ చేయాలని ఆల్ ఇండియా స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను ఉద్యమం తీసుకువచ్చాము. లక్షలాది సంతకాలు తీసుకొని గవర్నర్ ద్వారా ప్రధానమంత్రిగారికి పంపాము. ముఖ్యమంత్రిగారికి కూడా ఇచ్చాము. ఎట్‌లీస్ట్ ఈ రాష్ట్రములో ఉన్నటువంటి అప్పులను కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా మీరు మాఫీ చేయాలన్నాము. మరి ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కొంతయినా మాఫీ చేశారు. హర్యానాలో రు. 200 కోట్లు మాఫీ చేశారు. మీరు కూడా అంతవరకైనా మాఫీ చేయండి. కనీసం రు. 10 వేల లోపు ఉన్న అప్పులను మాఫీ చేయండి. ఒక వైపు అది కాకుండా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల కలక్షన్స్ విషయములో పెద్ద రైతులను వదలిపెట్టి చిన్న చిన్న రైతుల మీద పోలీసుల ద్వారా ఏ విధంగా అణచివేత కార్యక్రమాలు చేస్తున్నారో మన రాష్ట్రములో మనం ఉదాహరణలు చూశాము. గత అసెంబ్లీలో కూడా చర్చకు వచ్చింది కరీంనగర్ జిల్లాలో చిన్న రైతు సత్యనారాయణరెడ్డిగారు ఐదారు వేలు ఇవ్వవలసి ఉంటే పోలీసులు ఆయన వెంటపడి ఆయనను ఏవిధంగా అవమానపరిచారో మనకు తెలుసు. ఏ విధంగా ఈ ప్రభుత్వం చేసిందో మనకు తెలుసు. ఈ స్మాల్ ఫార్మర్స్ మీద జరుగుతున్నటువంటి చర్యలను, దమననీతి చర్యలను తగ్గించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. మీరు పెద్ద వారిని వదలిపెట్టి చిన్నవారి వెంటపడి వసూలు చేసే పద్ధతి మాత్రం తగ్గించాలని మనవి చేస్తున్నాను. వ్యాపారస్థులు కాని, ఇండస్ట్రియలిస్టులు కాని బ్యాంకుల నుంచి ఈ దేశములో రు. 40 వేల కోట్లు తీసుకొని తిరిగి చెల్లించలేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని రద్దు చేశాయి. వారికి ప్రొటక్షన్ ఉన్నది. వారు తమ విషయములో కోర్టులలో దావాలు వేసుకొని ప్రొటక్షన్ తీసుకుంటున్నారు. ప్రైవేటు వ్యాపారస్థులకు ఆ హక్కు దావా వేసుకొనే హక్కు ఉంది. రైతులకు కనీసం సమయం తీసుకోడానికి కూడా పర్మిషన్ లేకుండా వారి బిందెలు లేకపోతే దర్వాజాలు పీకడం, వారిని అవమానపరచడం జరుగుతోంది. వారికి ప్రొటక్షన్ కల్పిస్తూ ఈ ప్రభుత్వం బిల్లు తీసుకురావలసిన అవసరం ఉందని చెపుతూ ఈ తీర్మానాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు (సైకలూరు) :— గత నాలుగు సంవత్సరాల నుంచి పంటలు విపరీతంగా దెబ్బతింటూ ఉండడం వల్ల రైతులు నష్టపోతున్నారు. వ్యవసాయమే కాకుండా అన్ని రంగాలలో నష్టపోవడం జరిగింది. గతములో ఇచ్చిన ఆపర్‌ట్యూనిటీ కూడా, అపరాధ వడ్డీ కాని, వడ్డీ కాని మాఫీ చేయడానికి

అవకాశం ఇచ్చినప్పటికీ కూడా కట్టుకోలేని దుస్థితి ఉంది. ఆ దుస్థితిని మంత్రి వర్గంలు అర్థం చేసుకోవాలని నేను కోరుతున్నాను. అందులో రు. 129 కోట్లు బర్డెన్ ఈ రాష్ట్ర ప్రభుత్వం భరించింది. ఈ వేళ కేవలం ఆ డేట్ నాటికి కట్టనందువల్ల ఎక్స్‌టెండ్ చేస్తే రు. 37 కోట్లు మాత్రమే ఈ రాష్ట్రానికి బరువు. అంటే రు. 129 కోట్ల బర్డెన్ గవర్నమెంట్ భరించింది. మిగతావి రు. 37 కోట్లు. రైతులకు ఆపర్‌ట్యూనిటీ ఇచ్చినప్పటికి వాడుకోలేని దుస్థితిలో ఉన్నారు కాబట్టి అటువంటి వారి కోసం తప్పనిసరిగా ముందుకు వచ్చి ఉదారంగా ఈ రు. 37 కోట్లు బర్డెన్ భరించి సహాకరించాలని కోరుతున్నాను.

చైర్మన్ :— ఈ సభను మధ్యాహ్నం 3-00 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

(సభ మధ్యాహ్నము 1-30 గం లకు వాయిదాపడినది)

సభ తిరిగి మధ్యాహ్నం గం. 3-00 లకు సమావేశమయినది.

(శ్రీ కె. ఎర్రంనాయుడు అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

## అనధికార తీర్మానము:

"పొడిగించిన తేదీనగానీ, అలోగాగానీ, రుణపు అసలు మొత్తాన్ని చెల్లించే వారిని, జమ అయిన వడ్డీ చెల్లింపు నుండి మినహాయించడం జరుగుతుందని సబంధిస్తూ, రైతులు రుణాలను తిరిగి చెల్లించవలసిన గడువును పొడిగించ వలసినదిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది."

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, నాన్ అఫిషియల్ రిజల్యూషన్ మీద రిప్లయి ఇప్పించండి. చాలా ఇంపార్టెంట్. ఉదయం చెప్పారు.

చైర్మన్ :— అది లేదు. ఇప్పుడు డిస్కషన్ అన్ రికార్డు ఆఫ్ రైట్స్.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి :— మధ్యాహ్నం అరగంట సమయం ఎక్కువ ఇచ్చారు. కానీ అరగంట ముందే సభ వాయిదా వేశారు.

చైర్మన్ :— సంబంధిత మంత్రి గారు లేరు.

శ్రీ డి. కె. సమరసింహా రెడ్డి :— వచ్చిన తరువాతయినా రిప్లయి ఇప్పించండి.

శ్రీ పి. వెంకటపతి :— ఉండాలి కదా? ఎందుకు లేరు?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— మంత్రిగారితో రిప్లయి ఇప్పించాలి. మంత్రిగారు వచ్చారు చెప్పించండి.

చైర్మన్ :—రికార్డు ఆఫ్ రైట్స్ మీద మాట్లాడండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—శాసన సభా సమావేశాలయిన తరువాత ఏమీ చెయ్యలేము. మా అభిప్రాయాలు చెప్పడమే కానీ గవర్నమెంటు అభిప్రాయం చెప్పరా? గవర్నమెంటు వ్యతిరేకంగా ఉందని చెప్పమనండి పోనీ. రిప్లయి లేకపోతే ఎట్లా? కావాలని మెంబర్స్ టైం వేస్టు చేసారా? లేకపోతే ఏమిటి. రెండు నిముషాలు చెప్పమనండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—బిజినెస్‌ను స్పీకర్ గారు ఎనౌన్స్ చేసిన తరువాత దాని గురించి....

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి :—నార్మల్ సర్కంస్టాన్సెస్‌లో అయితే పట్టు పట్టము. బాకీల విషయంలో పడుతున్న ఇబ్బందుల గురించి, వేసలకు న్యాయం జరగాలని అనే దానిలో అధికార పక్షం వారు కూడా మద్దతు తెలిపారు, వారికి ధన్యవాదాలు తెలుపుతున్నాను. దీని మీద మంత్రిగారు సమాధానమిస్తే బాగుంటుందని కోరుతున్నాను.

చైర్మన్ :—బిల్స్ తీసుకుందాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—బిల్స్ కంప్లీట్ చేయాలని చెప్పి ఇవన్నీ ప్రక్కన పెడదామా?

8-10 గం. మధ్యాహ్నం శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— అధ్యక్షా, ఈ హౌస్‌లో సాంప్రదాయం ఏమిటంటే నానఫిషియల్ రిజల్యూషన్ మీద డిస్కస్ చేసిన తరువాత గవర్నమెంటు సైడ్ నుంచీ కూడా వాళ్ళ స్టాండింగ్ ఏమిటి, పాలసీ ఏమిటి అన్నది డిక్లేర్ చేయడం జరుగుతుంది. ఒక్క 5 నిముషాలలో చెప్పగలరు. ఇంతకు పూర్వం కోఆపరేటివ్ బ్యాంక్సుకు సంబంధించి కొన్ని సమస్యలు ఇంటరెస్టు వేవ్ చేయడం లాంటి సమస్యలు వచ్చాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లియర్ ఇన్‌స్ట్రక్షన్సు స్టేట్ గవర్నమెంటుకు ఇచ్చారు. రైట్ ఆఫ్ చేయలేము కానీ డిఫర్డు పేమెంట్సునీ, ఇంటరెస్టు వేవ్ చేయగలుగుతామనీ ఉంది. ఒక్క 5 నిముషాలలో మినిస్టరు గారు స్టేట్ గవర్నమెంటు పాలసీ ఏమిటి అన్నది చెబితే అంతటితో ఇది ముగిసిపోతుంది. కావలిస్తే ఇంకా ఎక్కువ సేపు కూర్చుని ప్రిస్క్రైబ్ చేసిన బిల్స్ అన్నీ పాస్ చేసుకొందాము.

శ్రీ కె.వి. నారాయణ రావు (సిర్‌పూర్) :—ఇది మూడవదో, నాల్గవదో శుక్రవారం. నానఫిషియల్ రిజల్యూషన్ మీద చర్చ మొదలయి దానికి ఇవ్వాళే సమాధానం చెప్పమని పట్టు పట్టడం ఏమిటి? బిల్స్ తీసుకుందాము.

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :—గౌరవనీయ ఛీఫ్ విప్ గారికి విజ్ఞప్తి చేసేదేమంటే—ఒక ఇస్యూ డెవలప్ అయింది. ఇది నాన్-పార్టీ బేసిస్ మీద మంచి

డిస్కషన్ జరిగింది. గవర్నమెంటు తీసుకునే లైన్ ఆఫ్ యాక్షన్ గురించి చెప్పడంలో తప్పేమీ లేదు. కావాలంటే అరగంట ఎక్కువ కూర్చుంటాము. మంత్రిగారు సమాధానం చెబితే బాగుంటుంది. మా వ్యూస్‌లో, ఎక్స్‌ప్రెషన్స్‌తో ఏకీభవిస్తారా? లేదా? అన్నది తెలిసిపోతుంది.

శ్రీ కె.వి. నారాయణ రావు :- ఇప్పుడే చెప్పండి అంటే ఎలా? టైమ్ తీసుకుందాము.

శ్రీ బి. వెంకటేశ్వర రావు :— ఉదయం స్పీకర్ గారు ఆఫ్టర్ లంచ్ అని చెప్పారు. నానఫిషియల్ డే కాబట్టి ఈ తీర్మానం మీద ఈ రోజు చర్చిస్తాము తప్పకుండా—అవసరం అయితే 2.00 గంటల దాకనయినా పొడిగిస్తాము అన్నారు. గవర్నమెంటు వైఖరి ఏమిటో చెప్పవ్వండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— వాళ్ళ సభ్యులూ చెప్పారు. మేమూ చెప్పాము. ఇది రైతులకు సంబంధించిన విషయం. గవర్నమెంటు సీరియస్‌గా లేకపోతే ఎట్లా? మన హౌస్ ఎందుకు కూర్చుంటున్నట్లు? మీరు పొద్దున రిప్లయి ఎందుకు ఇప్పించలేదు? ప్రొద్దున రిప్లయి ఇస్తామంటే మేము వద్దనలేదే.

చైర్మన్ :— మనకు ఇది లాస్టు ఫ్రైడే. డిస్కషన్ అయిపోయేది కాదు. ఇప్పుడు రాకపోయినా నెక్స్ట్ మీటింగ్స్‌లో మరొక ఫ్రైడే వచ్చినప్పుడు చూద్దాము

శ్రీ ఎన్. ఇందిరసేనా రెడ్డి:— మళ్ళీ సెషన్ ఉండబోదు.

చైర్మన్:— ఉండదని మీరు ఎట్లా చెబుతారు?

శ్రీ పి. రామచంద్రా రెడ్డి:— కాంట్రవర్సీకి తేవద్దు. ఇది కన్‌క్లూజన్‌కి దారి తీస్తుంది. మంచి ఆట్మాస్ఫియర్‌లో డిస్కషన్ జరిగింది. వాల్యుబుల్ సజెషన్స్ ఇచ్చారు. దానిలో కొన్నిటికయినా ప్రభుత్వం పాటిస్తుందనుకొంటున్నాము. ఏ లైన్‌లో పోదామని చెప్పడంలో తప్పులేదు. ఇంత డిస్కషన్ కంటే సమాధానం చెబితే అయిపోతుంది.

శ్రీ ఏ. ధర్మారావు:— కోఆపరేటివ్ మినిస్టరు కాకపోయినా, మినిస్టర్ ఫర్ ఫైనాన్స్, రెవిన్యూ మినిస్టరు గారూ ఉన్నారు. ఇది 4 శుక్రవారాల నుంచీ వచ్చిందీ అంటే దాని యొక్క ఇంపార్టెన్సు ఎక్కువ అయింది. వెంటనే డిసైడ్ చేయవలసిన అర్జెన్సీ ఎక్కువ అయింది. డిస్క్వాలిఫై కాదు. మరొక శుక్రవారం అనేది ఉండబోదు. ఫ్లడ్స్ వచ్చాయి. ఒక ప్రత్యేకత ఉంది. ఫ్లడ్స్ వచ్చి 18 జిల్లాలు దెబ్బ తిన్నాయి కాబట్టి స్పెషల్ ఇంపార్టెన్సు ఉన్న రిజల్యూషన్. కాబట్టి రిప్లయి ఇప్పిస్తే బాగుంటుంది.

శ్రీ డి. వీరయ్య చౌదరి:— కేవలం ఈవినింగు సెషన్ బిల్స్ కోసం పెట్టుకొన్నాము. బిజినెస్సు జరగడం లేదు కాబట్టి సాయంత్రాలు పెట్టుకొన్నాము. నానఫిషియల్ రిజల్యూషన్ మీద వివిధ పక్షాల సభ్యులు అంతా కూడా మాట్లాడారు. ప్రత్యేకంగా సభ్యులు చెప్పిన అంశాలు దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం తగు నిర్ణయాలు చేస్తుంది. దానికోసం ప్రత్యేకంగా ఈ బిజినెస్సును ప్రక్కకు పెట్టి ఇప్పుడే స్టేట్ మెంటు ఇవ్వండి, పాలసీ చెప్పమనండి అనడం సవ్యంకాదు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:-పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్ యాక్చుయల్‌గా అకార్డింగ్ టు బి.ఏ.సి. గైడ్‌లైన్సు ప్రకారం నానఫిషియల్ రిజల్యూషన్ 11.30 నుంచి 1.30 గంటలవరకూ జరగాలి. ఆ విధంగా మనం 11.30 గంటలకే టేకప్ చేసామా?

చైర్మన్:— ఇవ్వుడు మనం బిజినెస్ బి.ఏ.సి డెసిషన్ ప్రకారం తు.చ తప్పకుండా పాటిస్తున్నామా అంటే.... మనకు తెలిసిన విషయమే. జీరో అవర్ లేదు. ఇవ్వాళ డిస్కషన్ చేసుకొన్నాము. 11.30 నుంచి 1.30 వరకూ జరిగిందా అంటే--మనం అందరమూకూడా కోఆపరేట్ చేస్తే జరుగుతాయి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— అది దృష్టిలో పెట్టుకొనే స్పీకర్‌గారు ఇంకో అరగంట ఎక్స్‌టెండ్ చేస్తాము అన్నారు. కానీ 1.40 కి అడ్జర్న్ చేసారు.

చైర్మన్:— మీరు చెప్పారు. మంత్రిగారు సమాధానం చెబుతానంటే నేను కాదు అంటానా?

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:— ఇది మా పాలసీ కాదు. మేము చెప్పము. రైతులకు వ్యతిరేకం అని చెప్పమనండి చాలు. అర సెకనులో అయిపోతుంది.

చైర్మన్:— రెవిన్యూ మినిష్టరుగారూ మీరు రిప్లయి చెప్పండి

శ్రీ డి. వీరయ్య చౌదరి:— అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రికార్డ్సు ఆఫ్ రైట్స్ ల్యాండ్ అండ్ పట్టాదార్సు పాస్ బుక్స్ ఎమెండ్‌మెంట్ బిల్ 1989 కి సంబంధించి......

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:— మళ్ళీ వేరే సబ్జక్టులోకి వెళ్ళిపోతున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—అధ్యక్షా, రికార్డు ఆఫ్ రైట్స్ కాదు. మేము అడిగిన దానికి సంబంధించిన మంత్రిగారున్నారు. వారేమయినా చెప్పదలచుకొంటే చెప్పమనండి. లేదూ అంటే అదయినా రికార్డులోకి రానివ్వండి. మంత్రిగారు మూగా ఉన్నారు అన్నది రికార్డులోకి రానివ్వండి. ఇది మొత్తం మీద రైతులకు సంబంధించిన విషయం.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— ఇది సాల్వ్ చేసుకొందాము. మీరు ఎందుకు తొందరపడతారు ? లా మినిష్టరుగారు వచ్చారు. వారు చెప్పినా మాకు సంతోషమే.

చైర్మన్: — ఆనందరావుగారూ నానఫిషియల్ రిజల్యూషన్ మీద గవర్నమెంటు వైఖరి అడుగుతున్నారు. అయితే ఇప్పుడు బిల్సు తీసుకోవాలి కదా ?

శ్రీ సి. ఆనంద రావు:— నా ఫిషియల్ రిజల్యూషన్ పాస్ చేయవచ్చు. వాళ్లు అభిప్రాయాలు చెప్పవచ్చు. మేము వినవచ్చు. దృష్టిలో ఉంచుకొని తగు నిర్ణయానికి సమయం తీసుకోవచ్చు. కానీ ఇప్పుడే చెప్పమంటే ఎట్లా చెబుతారు ? ఏ రూలు ప్రకారం మేము ఇప్పుడే జవాబు చెప్పాలని ఉంది ? వాళ్లు చెప్పారు. మేము విన్నాము. చూస్తాము. అవసరమయినప్పుడు దృష్టిలో పెట్టుకొని అవసరమయిన చర్య తీసుకొంటాము. అంతేగానీ ఇక్కడ జవాబు చెప్పాలని లేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:— చ్చు, చ్చు — let him chew it properly—let him not eschew it.

Sri C. Ananda Rao:— We will do it in a proper time and in a proper manner.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:— అసెంబ్లీలో ప్రభుత్వం యొక్క అభిప్రాయం చెప్పనక్కరలేదా ?

శ్రీ సి. ఆనందరావు:— అవసరం లేదండి. మీరు రెయిజ్ చేసిన ప్రతి విషయం.........

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి: — సర్, అవసరం లేదండి అనడం — ఐ టేక్ ఏ సీరియస్ అబ్జెక్షన్. ప్రభుత్వం యొక్క పాలసీ చెప్పే అవసరం లేదూ అంటారేమిటి ?

శ్రీ సి. ఆనందరావు:— ఎన్నో విధాల లెక్కలు చూసి చెప్పవలసి ఉంటుంది. ప్రభుత్వ విధానాలు ఉంటాయి. ఆర్థిక విషయంలో ఎన్నో ఆలోచనలు చేయవలసి ఉంటుంది. ఆలోచన చేస్తున్నాము. అదే మా జవాబు. మేము రెయిజ్ చేసాము, ఇక్కడే జవాబు చెప్పండి అంటే ఆలోచన చేస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: — ఈ రకమయిన ప్రాబ్లమ్ ఉంది కాబట్టి చేయలేకపోతున్నాము అని చెప్పండి.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:— అధ్యక్షా, నానఫిషియల్ రిజల్యూషన్ బిల్లులో సబ్జెక్టు—రైతుల రుణాల గురించి, పోస్టుపోన్ చేయడం గురించి, విముక్తి చేయడం గురించి. మేము కూడా ఎమెండుమెంటు ఇచ్చాము. పూర్తిగా రైటాఫ్

చేయమని కూడా ఇచ్చాను. ఈ సబ్జెక్టు ప్రైవేటు నాన్‌అఫిషియల్ రిజల్యూషన్ క్రింద రావడం నేరం అయితే కాదు. ఎన్నో సందర్భాలలో ఒకేసారి టాపిక్ వచ్చినప్పుడు 1, 2 నిముషాలయినా మంత్రిగారితో సమాధానం ఇప్పించిన సంఘటనలున్నాయి. కేవలం నాన్‌అఫిషియల్‌గా వచ్చింది కాబట్టి ప్రొహిబిటెడ్ అనడం మంచిది కాదు కదా? ఒక్కసారి బలవంతపు వసూళ్ళు ఆపడమనో, లేకపోతే, రైతులకు రుణ సహాయం చేస్తామనో మంత్రిగారు ఒకమాట అంటే అయిపోతుంది.

శ్రీ జి. సూర్యారావు:— పోయిన అసెంబ్లీ సెషన్‌లో గౌరవ సభ్యులు
3-20 గం. ము. రాంభూపాల్ చౌదరిగారు ప్రతిపాదించిన నాన్‌అఫిషియల్ రెజల్యూషన్‌ను బలపరుస్తూ సుమారు 25 మంది గౌరవ సభ్యులు మాట్లాడడం జరిగింది. ఈ రోజు రాష్ట్రంలో వుండే రైతుల పట్ల వివిధ పార్టీల సభ్యులు వారి ఆందోళనను సూచనప్రాయంగా తెలియజేయడం జరిగింది. రైతు పట్ల ప్రభుత్వం ఏ రకమైన కార్యక్రమాలు చేపడితే బాగుంటుందనే విషయం కూడా మా దృష్టికి తీసుకురావడం జరిగింది. లోగడ 1986వ సంవత్సరంలో ఉధృతమైన వర్షాలు, వరదలు ఈ రాష్ట్రంలో సంభవించాయి. 1986వ సంవత్సరానికి ముందు సుమారు 10 సంవత్సరాలు 15 సంవత్సరాలనుంచి గానీ, అంతకు ముందు గానీ, అసలు కట్టకుండా అపరాధపు వడ్డీ పెరిగిపోయి చాలా ఇబ్బందులతో వున్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకొని ఆనాడు ప్రభుత్వం ఒక జి.ఓ.ను 1987వ సంవత్సరం నుంచి గనుక రైతులు కట్టవలసిన బకాయిలు చెల్లించినట్లయితే వారు కట్టవలసిన వడ్డీనంతటిని మాఫీ చేస్తామని 1-5-1987వ తారీఖున ప్రభుత్వ జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని ఆనాడు ఎంతో మంది రైతులు ముందుకు వచ్చి అనుకున్న సమయానికి మొత్తాన్ని చెల్లించడం జరిగింది. ఆనాడు కేవలం 82 కోట్ల, 95 లక్షల రూపాయల వడ్డీని మాఫీ చేయడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకొని రాబోయే కాలంలో రైతులు అనుకొన్న సమయానికి ఎవరు వాయిదాలు చెల్లిస్తూ వుంటారో వాళ్ళకు 5 1/2 శాతం రిబేటు ఇవ్వాలని ఆనాడు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అది ఈ నాటికి కూడా అమలులో వున్నది. సుమారు 1986వ సంవత్సరం నుంచి యివాళ వరకు చూసినట్లయితే సుమారు 38 కోట్ల రూపాయలు ఎస్.టి., ఎస్.టి. లోన్స్ కానీ, లేకపోతే మీడియం టర్మ్ లోన్స్ కానీ వాటిమీద రాయితీలు ఇస్తున్న విషయం గౌరవ సభ్యులందరికీ తెలుసు. కమర్షియల్ బ్యాంకులు వున్నాయి, గ్రామాల్లో వుండే రైతులకు దత్తత చేయబడిన గ్రామాలు కొన్ని వున్నాయి. గ్రామాలలో వుండే రైతులకు దత్తత చేయబడిన గ్రామాలు కొన్ని వున్నాయి. ఆ గ్రామాలలోని రైతులకు కమర్షియల్ బ్యాంక్ నుంచి తీసుకొన్న వడ్డీని కూడా ఆనాడు మాఫీ చేయడం జరిగింది. ఆ రకంగా సుమారు రు. 7 కోట్ల 68 లక్షల రూపాయలు ఆనాడు మనం చెల్లించడం జరిగింది. గౌరవ సభ్యులు చాలా మౌలికమైన విషయాలను ఈ వాళ సభ దృష్టికి తీసుకువచ్చారు.

ఏ కార్యక్రమాలు చేపడితే రైతులకు బాగుంటుందనే విషయం ముఖ్యమంత్రిగారితోను, క్యాబినెట్ సహచరులతోను ఆలోచించి ప్రభుత్వం చేపడుతుంది. గత 1986 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కూడా ఈ రాష్ట్రంలో వున్న రైతాంగం పట్ల ముఖ్యంగా ఈ ప్రభుత్వం ఏ రకమైన కార్యక్రమాలు చేపట్టింది, అటు విపత్తు సమయంలో కాని, లేకపోతే సరైన పంటలు పండక కరువు ప్రాంతాలలో వున్న పరిస్థితులు కానీ, అలాగే పండిన పంటకు సరైన ధర లేనప్పుడు ఆ పంటను ప్రభుత్వమే కొని ఆర్థిక సహాయం అందిస్తుందనే విషయాలు కూడా గౌరవ సభ్యులకు తెలుసు. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గత నాలుగు సంవత్సరాలనుంచీ రైతుల పట్ల చేస్తున్న చిక్కటి మంచి కార్యక్రమాలన్నిటినీ రాబోవు కాలంలో కూడా కొనసాగిస్తామని మనవిచేస్తూ, ఇచ్చిన రాయితీని ఇంకా ముందుకు పొడిగించాలనే విషయాన్ని నేను ముఖ్యమంత్రిగారితోటి, క్యాబినెట్ సహచరులతో కూడా సంప్రదించి తగిన నిర్ణయాలు తీసుకొంటామని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి : -వారు రిజల్యూషన్‌ను మూవ్ చేస్తాము అంటారో, పాస్ చేస్తామంటారో, విత్ డ్రా చేసుకోమంటారో ఏదో ఒకటి మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జి. సూర్యారావు:— తగిన రీతిలో రైతులకు సహాయపడడానికే పాటుపడుతున్నాము కనుక దీనిని రిజల్యూషన్ రూపంలో మూవ్ చేయవలసిన అవసరం లేదు. కష్టకాలాలలో రైతుల గురించి ఎప్పటికప్పుడు ఆలోచిస్తున్నాం. రైతులు ఇది కావాలంటేనే చేసిన సందర్భాలు ఎప్పుడూ లేవు. రైతులయొక్క పరిస్థితులను ఎప్పటికప్పుడు అర్థం చేసుకొని చేపట్టిన కార్యక్రమాలు ఈ రాష్ట్రంలో వున్నాయి గనుక గౌరవ సభ్యులు పెద్దలు అయిన రాంభూపాల్ చౌదరిగారు అనఫిషియల్ రిజల్యూషన్‌ను గురించి పట్టుపట్టవద్దని, దానికి సంబంధించిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రిగారితోటి, మా సహచరులతోటి తగిన నిర్ణయాలు తీసుకొంటామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—క్యాబినెట్‌తో పెట్టి డెసిషన్ తీసుకొనే లోపల ఎంవరకి రిలీఫ్ కొంచెము ఇస్తారా?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—దీనిలో పంతాలు పట్టింపులు వద్దు. మనం అందరం కూడా ఒక చక్కటి వాతావరణాన్ని ఇక్కడ ఏర్పాటు చేసుకొని అనఫిషియల్ రిజల్యూషన్‌కు మద్దతు తెలుపుతూ ట్రెజరీ బెంచెస్ నుంచి కూడా చాలా చక్కగా మంచి అభిప్రాయం వెలిబుచ్చడం జరిగింది. అలాంటప్పుడు దీనిని మనం పాస్ చేయడంలో తప్పు ఏమి వుంది ? యూనానిమస్‌గా పాస్ చేసుకొందాము. దాని మీద గవర్నమెంట్ ఏమి నిర్ణయం తీసుకొంటారో తీసుకోనియ్యండి. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు.

శ్రీ సి. ఆనందరావు :—ఇప్పుడు రూల్ ప్రకారంగా పాస్ చేస్తే ఇక్కడికి ఒరిగిపోతుందని వారు అనుకుంటున్నారు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ మంత్రిగారు ఎప్పుడూ నెగెటీవ్‌గానే చెబుతారు. పాజిటివ్ రిప్లయి ఎప్పుడూ ఇవ్వరు. సామరస్యంగా తీసుకు పోదామనే ఆలోచన లేదు.

శ్రీ సి. ఆనందరావు :—పాజిటివ్ అప్రోచ్ అంటే అందరు చెప్పినవన్నీ ఒప్పుకొని పాస్ చేస్తాము అంటే చాలా సంతోషపడుతారు కానీ, ఏదీ కానిది బాధ్యత వున్న వాళ్లు అని నిర్ణయం చేసి చూడవలసి వుంటుందని గదా, అందుకోరకు ముందుగా ఇవన్నీ ఆలోచించవలసి వుంటుంది. అది పాస్ చేసుకోవలసిన అవసరం లేదు. దాని మీద నిర్ణయం తీసుకోవాలి.

శ్రీ ఆర్. శ్రీనివాసరెడ్డి :—ఇప్పుడు మనం సెంట్రల్ గవర్నమెంట్‌కు ఎన్నో తీర్మానాలు వేసి పంపాము. దాని మీద నిర్ణయం తీసుకొనేది ఆ గవర్నమెంట్ ...

శ్రీ ఎ. ధర్మారావు :— రిజల్యూషన్‌ను పాస్ చేస్తే గవర్నమెంట్ సబ్జెక్ట్‌ను మర్చిపోకుండా గుర్తు పెట్టుకోడానికి పనికి వస్తుంది. గవర్నమెంట్‌కు ఆలోచిస్తామనే సదభిప్రాయం వుందని చెబుతున్నారు. కాబట్టి మనం పాస్ చేయడంలో మంచే జరుగుతుంది కాని చెడు జరగదు గదా ?

శ్రీ జి. సూర్యారావు :—నా మనస్సులో కూడా బాధ, ఆందోళన వున్నది. నేను ఒక రైతు కుటుంబం నుంచి రాకపోయినప్పటికి రైతు సంక్షేమం తెలిసిన చిన్న కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని, ఏ రకంగా సహాయం అందిస్తే బాగుంటుందో అన్న విషయాన్ని అర్థం చేసుకొనే వ్యక్తిని గనుక గౌరవ సభ్యులు పదే, పదే సమాధానం చెప్పాలన్నప్పుడు కూడా నాకు మనసులో వున్నప్పటికి తమరు అనుమతి ఇస్తూనే చెబుదామనే ఆలోచనలో నేను సభలో వుండడం జరిగింది. గౌరవ సభ్యులు ప్రవేశ పెట్టిన దానికి తదనుగుణంగా ముఖ్యమంత్రిగారితోటి, నా సహచరులతోటి ఆలోచించి చక్కటి నిర్ణయం తీసుకోడానికి తప్పకుండా ప్రభుత్వం కృషి చేస్తుందని గౌరవ సభ్యులకు మనవిచేస్తూ దీని మీద ఒత్తిడి చేయవద్దని ప్రార్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రామవరెడ్డి :—తీర్మానాన్ని వోటింగ్‌కు ప్రెస్ చేయవద్దని నేను కూడా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్. బిల్స్‌లో ఫస్ట్ బిల్లు వారిది లేదు. ఫస్ట్ బిల్లు ఎవరిది ?

ఛైర్మన్ :—లెఫ్టు ఓవర్ బిల్లు. ఫర్దర్ కంటిన్యూయేషన్ ఇది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నిన్న వదిలివేసిన బిల్లు అయితే తప్పకుండా తీసుకోవచ్చు.

## ప్రభుత్వ బిల్లు.

### 1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, ఆంధ్ర ప్రదేశ రికార్డు ఆఫ్ రైట్సు యిన్ ల్యాండు అండ్ పట్టాదారు పాసు బుక్స్ అమెండు మెంటు యాక్టు, 1989 గురించి మొన్న యీ సభలో చర్చించినప్పుడు వివిధ పక్షాల నాయకులు అనేక అంశాలను గురించి కమీషనరు ఆఫ్ సర్వే అండ్ సెటిల్ మెంటు వ్రాసిన లేఖ క్లారిఫికేషన్సు గురించి అనుమానాలు రేజ్ చేయడం జరిగింది. ఆ అనుమానాలను నివృత్తి చేయడానికి వివిధ పక్షాల నాయకులతో—రాఘవరెడ్డి, రాజేశ్వరరావు, విద్యాసాగరరావు, నర్సిరెడ్డి సమరసింహారెడ్డి, ప్రభాకరరావు, ధర్మారావు, బాలకృష్ణగార్లతో అధికార్లతో చర్చించిన మీదట ఆఫిషి ౹ లే గా ఈ రోజు తమ అనుమతితో అమెండుమెంటును ప్రవేశపెట్టడం జరిగింది. దీనిలో ధర్మారావుగారు ఒక అమెండు మెంటును ప్రపోజు చేశారు. అది కూడా ప్రింటు తప్పు పడింది. ఇనాం ల్యాండు అన్నారు. నిన్న వారు రేజ్ చేసింది ఎస్టేటు ల్యాండు. అయితే యివాళ ఎస్టేట్సు ఎబాలిష్ చేయడం జరిగింది. ఒక 11 ఇండివిడ్యువల్ కేసులు మాత్రము కోర్టులో వున్నవి. అంత ఫోర్స్ రాదు. ఎక్కడైనా అటువంటి వారికి పట్టాలు యివ్వకపోతే తప్పనిసరిగా కోర్టులో తేలిన తరువాత పట్టా ఇప్పిస్తాము. ఇన్ టో టో-యీ బిల్లును సమగ్రంగా చర్చించాం గాబట్టి ఆమోదించవలసిగా తమ ద్వారా సభ్యులను కోరుకుంటున్నాను. 8 30 గం. మ.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, రెవిన్యూ మినిస్టరు గారు మీటింగు కన్వీన్ చేసి అధికారులతో వివరముగా డిస్కస్ చేయడం జరిగింది. అది కరక్టు. నేను చిన్న సవరణ పెట్టింది ఏమంటే ఆంధ్ర ప్రాంతములో జమీందారి ఎస్టేట్సు వున్న ప్రాంతముతో—1949లో ఎస్టేట్సు ఎబాలిష్ అయినప్పటికీ—ఆ ఎస్టేట్సు తాలూకు డిస్ప్యూట్స్ తేలకుండా వున్నవి కొద్దో గొప్పో వున్నవి. కొంత మంది అక్యుపెన్సీ రైట్సు వున్న రైతులు ఎస్టేటు ఏరియాలో వున్నప్పటికీ, వారికి, పట్టాకు అప్లయి చేసి పట్టా పొందాలనే విషయం తెలియక యిప్పటికి కూడ పిటిషను పెట్టుకోకుండా అక్యుపెంట్సుగా వున్నారు. బ్యాంకు లోన్స్, పట్టాదారు పాసు పుస్తకము అవసరాన్ని గుర్తించి యిప్పుడు వారు పట్టా కొరకు ప్రయత్నం చేస్తూ వుంటే సెటిల్ మెంటు ఆఫీసులు అలోమస్ట్ వైండప్ అయి వున్నవి—ఏలూరులో వుండేది ఇదివరకు వైండప్ చేశారు—యిప్పుడు విశాఖలో వుంది, దానికి జ్యూరిస్ డిక్షను లేదు గుంటూరు ఏరియాకు సంబంధించి—అందుకని పట్టాలు అర్హత కలిగినవారు, పట్టా అప్లైన్ చేయవలసిన వారు వున్నారు. వారు అక్యుపెన్సీ డిఫెనెషను క్రింద వస్తారు జమీందారి ఏరియాలో ఇనాము ఏరియాలో ఏ రకంగా అయితే పట్టాకు అర్హత కలిగి వుండి టెక్నికల్ గా పట్టా పొందలేదో, కన్సర్నడ్ డిపార్టుమెంటు డిక్లరేషను వచ్చేవరకు వారు అక్యుపెంట్సుగా వుంటారో అలాగే జమీందారి ఏరియాలో ఎస్టేట్సులో లోగడ వున్న వారికి కూడ పట్టా వచ్చే :వరకు అక్యుపెంట్ స్టేటస్ వుంటుంది, పట్టా వచ్చిన తరువాత రెగ్యులర్

పట్టాదార్లు అవుతారనే వుద్దేశముతో యీ అమెండు మెంటు పెట్టడం జరిగింది. చాలావరకు అయిపోయినవి. 11 మిగిలి వున్నవి. వాటి గురించి అమెండు మెంటు పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా, మేమంతా చర్చించిన తరువాత మంత్రిగారు ఒకటి రెండు విషయాలు ఒప్పుకున్నారు. అందుకు సంతోషం. కాని కొంత తేడాతో పెట్టినట్లు కన్పిస్తున్నది యీ అమెండుమెంటు చూస్తే—ఇంకా ఒకటి రెండు విషయాలు మిగిలి వున్నవి ప్రధానంగా స్టాంపు డ్యూటీ తీసివేయండి. ఎందుకంటే రికార్డ్సు అప్ టు డేట్ చేయడానికి అన్నప్పుడు, రైతులు ఆ డబ్బు చెల్లించుకోలేని పరిస్థితిలో వున్నారు. గాబట్టి స్టాంపు డ్యూటీని తీసి వేస్తే బాగుంటుందని ప్రభుత్వాన్ని కోరాము. అది వారు అంగీకరించ లేదు. మిగిలినవి ఒకటి రెండు అంగీకరించినవి గాలేదు. ఇందులో Provided that an occupant of an Inam Land is also eligible to apply for the issue of pass book as an Occupant అని చెప్పారు. అంటే అతను అప్లయి చేసుకోడానికి హక్కు వుంది తప్ప విరు ఇవ్వడానికి హక్కు వుందా లేదా అనేది స్పష్టంగా లేదు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—దానిలో యిస్యూ ఆఫ్ పాసు బుక్స్ అని కూడ ఉంది. అంటే క్లెయిమ్ ఫారమ్‌లో వారు ఆక్యుపెంట్‌గా చూపించాలి. చూపించిన తరువాత పాసు పుస్తకము యిస్తాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇస్యూ ఆఫ్ పాసు బుక్స్ అంటే అతను అప్లయి చేసుకోవచ్చు అని వుంది. ఇవ్వవయ్యా, పాసు బుక్ అని అడుగ వచ్చు అని వుంది. ఇవ్వ వచ్చు అనే అర్థం వస్తుంది.

శ్రీ యం. ఓంకార్ :—నిన్నటి చర్చలో నేను కూడ వున్నాను. వారు కొంత వివరించినప్పటికి, అక్కడ జరిగినటువంటి మొత్తం విషయాలను వివరించి వుంటే యీ అనుమానాలకు తావు వుండేది కాదు. పాయింటు ఏమంటే—ఇనాము భూములు రెండు రకాలుగా వున్నవి. తెలంగాణ ఏరియాలో ఒక రకంగా వున్నవి, ఆంధ్ర ఏరియాలో ఒక రకంగా వున్నవి. ఇంతవరకు ప్రభుత్వం ఏమి చెప్పింది—వారందరికి కూడ మేము తొందరగా పట్టాలు యిచ్చే విషయములో ప్రాసెస్ పూర్తి చేయడానికి తొమ్మిది నెలల టైము యిచ్చాము, అందులో 8 నెలలు గడిచిపోయినవి, ఒక నెల వుంది, యీ నెలలో అవి అన్ని పూర్తి అవుతాయనే విధంగా చెప్పింది. అట్లా అన్నప్పుడు, మేము ఏమి అన్నామంటే, ఇది అయ్యే పని కాదు, యిప్పటికి దశాబ్దాలు గడిచిపోయినవి, దానికి బదులు కొద్ది టైములో యినాము భూముల సమస్యలు పరిష్కారం చేసి పట్టాలు ఇచ్చే కార్యక్రమము పూర్తి చేయండి అని—మూడు నెలల్లో చేయిస్తామని వారు అన్నారు,

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల
రికార్డు మరియు పట్టాదారుల పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

కనీసం ఆరు నెలల్లో చేయించండి అని మేము అన్నాము. దానికి అవసరమైనటువంటి అదనపు సిబ్బందిని, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను పెట్టి చేయిస్తామని చెప్పారు. ఆ మాటలు అనడం వల్ల, అగ్రిమెంట్ అనే దానికి తాత్కాలిక సమస్య వుంటుంది, అది వుండకపోయినప్పటికీ అప్పు తీసుకోడానికి వస్తుంది, రానున్న ఆరు నెలల్లో వారు పట్టాదారులు అవుతారనే అవగాహనతో దానికి అంగీకరించడం జరిగింది—పట్టాదారు కావడం అంటే అర్హత వుంటేనే—ఆ మాట మీద ప్రభుత్వం నిలబడుతుందా లేదా? అది ముఖ్యమైనటువంటి విషయము. మిగతావి అనుకున్న ప్రకారము చేశారు అమెండుమెంట్సు, లాండ్ సీలింగ్ భూముల విషయంలో వచ్చేప్పటికి 1977 చట్టం వుంది. ఆ చట్టానికి పూర్వము జరిగిన అమ్మకాల గురించి కూడ చట్టంలో నిర్దేశించిన సూత్రాలు అమలుజరుపబడుతాయి. ఆ చట్టం చేసిన తరువాత ఒకరు అమ్మడానికి గాని, కొనడానికిగాని వీలులేదనే విషయం స్పష్టముగా వుంది. ఆ చట్టము కూడ అమలు జరుపుతామని చెప్పారు. ఆ విషయం కూడా వివరించి వుంటే సందేహానికి తావు వుండేది కాదు. అందుకని యిచ్చిన హామీ నిలబెట్టుకుంటారా లేదా అనేది దయచేసి చెప్పండి. కొంత కంబర్సమ్ ప్రొసీజరును తగ్గించటానికి మండలాధ్యక్షులకు కొన్ని ప్రత్యేక అధికారాలు యిందులో యివ్వబడినాయి, కొన్ని విషయాలలో నిలబెట్టుకున్నారు. అందుకని మిగతా విషయాల గురించి చెప్పాలని మనవి చేస్తున్నాను

శ్రీ యన్. యతిరాజారావు (చెన్నూరు) :— అధ్యక్షా, నాకు ఈ సందర్భములో ఒక క్లారిఫికేషను కావాలి, ఇంత చేసిన తరువాత కూడ రైతులు పాసు బుక్సు తీసుకుపోతే బ్యాంకుల నుండి లోన్సు దొరుకుతాయా? నాకు యిప్పటికీ అనుమానం ఏమంటే లోన్సు దొరుకుతాయని, ఈ పాసుబుక్సును రిజర్వు బ్యాంకు వారు, నాబార్డ్ వారు రూపొందించిన గైడు లైన్సు ప్రకారము, గవర్నమెంటు ఆఫ్ యిండియా వారు చెప్పిన దానిని బట్టి చేశాము. అయినప్పటికీ, యీ పాసు బుక్సును తీసుకొని వెళ్ళినప్పుడు వాళ్ళ టైటిల్ డీడ్ కావాలని బ్యాంకు అధికారులు యిప్పటికీ కోరుతున్నారనేది నాకున్న సమాచారం. దానిని సభ దృష్టికి తెస్తున్నాను. దానిని దయచేసి క్లారిఫై చేయాలి. ఒక రిజిస్ట్రేషను ఫీజు వసూలు చేయడములో ముఖ్యంగా రెండు మూడు ముఖ్యమైన సమస్యలు వున్నవి. వారసత్వం నుండి వచ్చేటువంటి భూములకు గాని, అన్నదమ్ములు పంచుకున్న భూములకుగాని రిజిస్ట్రేషను ఫీజు కావాలని విలేజ్ అసిస్టెంట్సు అడగడం జరుగుతున్నది. దానిని క్లారిఫై చేయాలి.

శ్రీ సి హెచ్. విఠల్ రెడ్డి :— దానికి లేదు,

శ్రీ యన్. యతిరాజారావు :— లేదనే సంగతి నాకు తెలుసు, కాని క్లారిఫికేషను కావాలి, గ్రామస్థాయి నుండి, మండల స్థాయి వరకు అమలు జరపడం లేదు. అందుకని మీరు పంపించే క్లారిఫికేషన్సు కాన్ఫిడెన్షియల్

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కు:
రికార్డు మరియు పట్టాదారు పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

కాకపోతే— వాటి అన్నింటిని — లెజిస్లేటర్సుకు. మండలాధ్యక్షులకు పంపిస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. ఈ మధ్యన మీరు ఫైనల్ నోటిఫికేషను ఆఫ్ రూల్సును పంపించారు కాని దాని తరువాత మీరు యిచ్చిన ఎగ్జిక్యూటివ్ యినస్ట్రక్షన్సును, అఫిషియల్ యినస్ట్రక్షన్సును పంపలేదు. అవి ఆఫీసర్సు యూజ్ కొరకు అయినా కూడ, కాన్ఫిడెన్షియల్ కాకపోతే, పంపించడానికి యిబ్బంది వుండకూడదు. ముఖ్యంగా రిజర్వ్ బ్యాంకు వారు ఈ మధ్యన పాసు బుక్స్ గురించి ఒక అభ్యంతరం లేవదీసినట్లు నాకు సరైన సమాచారంవుంది. ఎందుకంటే ఇన్ని కోట్లు ఖర్చు పెట్టి ఆదర్శప్రాయమైన చట్టం చేసిన తరువాత ముఖ్యంగా యీ శాసనసభలో సక్రమంగా ఆమోదింపబడిన చట్టం యిది ఒక్కటే. ఎలాంటి సవరణలు లేకుండా, చిన్న చిన్నవి యిప్పుడు ప్రతిపాదించడం, ఆమోదించడం జరిగినవి తప్ప— దానిని అమలు చేయడంలో యిబ్బందులు వస్తాయి. ఈ రెండు అంశాలను పరిశీలించి తెలియజేస్తే బాగుంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఈ అమెండుమెంటు పేజి 2లో ఏదైతే ఉందో దానిలో మూడు మాటలు తీసివేస్తే సరిపోతుంది. శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పింది నిజమే. టు తీసివేయండి, పర్సనల్లీ తీసి వేయండి, ఇష్యూ ఆఫ్ తీసివేయండి. Provided that an occupant of inam land is also eligible for a pass book as an occupant అంటే సరిపోతుంది. ఈలోగా మీరు కన్సల్టు చేయండి. తెలంగాణా ప్రాంతములోని ఇనాం ఎబాలిషన్ యాక్టు గురించి ఇప్పుడే శ్రీ ఓంకార్ గారు కొంత చెప్పారు. దానిలో రెండు విషయాలు గమనించవలసి ఉంది. తెలంగాణా ఇనాం ఎబాలిషన్ యాక్టు క్రింద ఈనాడు ఏ పరిస్థితి వుందో నేను చెబుతాను. ఇనామ్ ఎబాలిషన్ యాక్టు మొదట పాస్ చేసిన యాక్టు మార్చి మేము 1967లో ఇంకొక యాక్టు చేసాము. చాలా ప్రోగ్రెసివ్, రాడికల్ చట్టము చేసాము. 1954 చట్టం రిపీల్ చేసి 1967లో ఒక చట్టం చేసాము. దానిలో డైరక్టుగా కలివేటరును, రెంటరును ఓనరుచేసాము. కంపెన్సేషను ఇవ్వవద్దు అన్నాము. కంపెన్సేషను క్లాజు లేదు కనుక హైకోర్టు కొట్టివేసింది. కాన్స్టిట్యూషను అమెండుమెంటు కాకముందు, షెడ్యూలులో చేర్చక ముందు అది జరిగింది. అప్పుడు పాత చట్టం బాగుందని 1954 చట్టం క్రింద రూల్సుచేసి ఇనామ్సు అన్ని గవర్నమెంటు లాండుగా ట్రీట్ చేసి దానిమీద టెనెంటు కాని ఖాబిజా ఖదీమ్ అనే అక్యుపెంటు కాని లేకపోతే ఓనరే, ఇనాందారే ఖబ్జాలో ఉంటే ఆయనను అక్యుపెంటుగా-వీరందరిని పెండింగుగా ప్రోగ్రాం పెట్టి అప్లికేషన్సు ఇమ్మని అన్నాము. అప్లికేషన్సు ఇచ్చినవారికి కంపెన్సేషన్ ఫిక్సుచేసి డబ్బు వాయిదాలలో కట్టాలని అన్నారు. ఆ డబ్బు కట్టిన తరువాత ఆ ఓనర్ షిప్ సర్టిఫికేట్, పట్టాదారు సర్టిఫికెట్స్ ఇచ్చాము. వారు ఓనర్సు అయి వారు. ఇంతవరకు ఆ విధంగా ఇవ్వవలెనివారు ఉన్నారు. 1, 2 సంవత్సరాలు తరువాత, ఆ స్పెషల్ స్టాఫ్ పోయిన తరువాత ఎక్కడికక్కడ అక్కడే వదిలి

వేసారు. ఈలోగా క్లైము అయిపోయిందని తీసుకోవడం మానివేశారు. రీసెంటుగా హైకోర్టుతో ఒక సింగిల్ బెంచ్ జడ్జిమెంటు వచ్చింది. ఇప్పుడు కూడా అటువంటి పిటీషన్సు ఎంటర్‌టెయిన్ చేయవచ్చునని వచ్చింది ఇది ఒక భాగం. ఇటువంటి ఇనామ్సు లాండ్సు ఎక్కడెక్కడైతే ఎక్వయిరు అవుతున్నాయో వాటికి మీ లాండు ఎక్విజిషను ఆఫీసరు కంపెన్సేషను ఇవ్వడం లేదు, కోర్టులకు పంపుతున్నారు, కోర్టులు ఏమి అంటున్నాయి? ఈ అమౌంటు ఫిక్సెడ్ డిపాజిట్‌లో పెడతాము, మీరు ఇంటరెస్టుకే ఎలిజిబుల్ కాని ఈ కంపెన్సేషన్ అమౌంటుకు ఎలిజిబుల్ కాదు, ఇది గవర్నమెంటు లాండు అంటున్నారు. యూజ్ అండ్ ఎన్‌జాయిమెంటుకే మీరు హక్కుదారులు అని అంటున్నారు. ఈ విధంగా ఎన్నో వేల కేసులు కోర్టులలో పడిపోయాయి మీరు వీటన్నింటినీ కుదించి ఈ చట్టంలో తీసుకొని రావలసి ఉంది. తీసుకొని రాలేదు. ఈ పార్టు పీరియడులో మీరు అర్థం చేసుకొని అమెండుమెంటు తీసుకొని రమ్మని నేను అనడం లేదు కాని మీ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఇంత పెద్ద లా ఐనా ఉండిపోతున్నది. లాండు రిఫారమ్సు సెక్షనులో కాని లాండు రికార్డు సెక్షనులో కాని మీరు ఇనామ్సు విషయం డైరక్టుగా ఎవరినో ఒకరిని ఓనరుగా డిక్లేర్ చేయకుండా ఇవన్నీ చేసి అందులో ఇనాము అని యాడ్ చేయడంవల్ల పెద్దగా లాభం లేదు. ఉదాహరణకు—ఆక్యుపెంటు అని ఎవరి పేరు వ్రాస్తారు? ఇనాం ఎబాలిషన్ యాక్టు క్రింద నలుగురు ఆక్యుపెంట్సు ఉన్నారు. ఇనాందారు స్వంతంగా చేసుకుంటే ఆయన ఆక్యుపెంటు. ఖాబిజా ఖదీమ్ అంటే 1968 కంటె ముందు 10 సంవత్సరాలు కంటిన్యువస్‌గా ఉన్నవాడు. రక్షిత కౌలుదారీ చట్టం ప్రొవిజన్సు పూర్తి చేసి ఇనాం భూమిపైన ఉన్నవాడు ప్రొటెక్టెడ్ టెనెంటు, మిగిలినవారంతా ఆర్డినరీ టెనంట్సు అన్నారు. ఇన్ని కేటగిరీలుగా ఉన్నాయి. మీరు ఇక్కడ ఊరికే ఆక్యుపెంటు అని వ్రాసుకోవడంవల్ల పర్పస్ సెర్వ్ కాదు. కనుక కాంప్రహెన్సివ్‌గా అతిత్వరలో దీనిని తీసుకొని రండి, అది చాలా మంచిది. ఇన్ని ఇనాములు ఇప్పుడు గవర్నమెంటువి. ఎవరైతే రాజా, మహారాజులని ఉండేవారో వారిని తప్ప అన్ని ఇనాములు గవర్నమెంటువని లాండు ఎక్విజిషను మాటర్సు అన్నీ కోర్టులకు పంపుతున్నారు, అవిపోయి కోర్టులో ఉంటున్నాయి. స్పెషల్ స్టాఫ్ ఉన్న ఒక్క సంవత్సరంలో 20 ఇన్‌స్టాల్‌మెంట్సులో ఎవరైతే డబ్బు కట్టారో వారికి ఇచ్చారు కాని మిగిలినవారికి ఇవ్వలేదు. చాకలి, మంగలి మొదలైనవారికి ఇచ్చినవాటికి కూడా వారు ఈనాడు ఓనర్సు కాదు, ఆక్యుపెంట్సు. అన్నింటికీ ఓనరు గవర్నమెంటే. శ్రీ ఎశిరాజారావుగారు ఏదైతే చెప్పారో దానికి మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇదివరకు రికార్డ్సు ఆఫ్ రైట్సులో పాస్‌బుక్ అనే పదం రాలేదు. ఇది స్టాట్యూటరీ భాగం కాదు కనుక బ్యాంకువారు ఒప్పుకోలేదు. ఇప్పుడు ఇది రికార్డు ఆఫ్ రైట్సు క్రింద ఇన్‌కార్పొరేట్ అవుతున్నది కనుక బ్యాంకువారు ఒప్పుకుంటారు, ఉదాహరణకు

ఖాస్రా పహాణీ తెమ్మని అంటారు. పహాణీ తెమ్మని అంటారు. ఎందుకు తెమ్మని అంటారు? రికార్డు ఆఫ్ రైట్సుయొక్క భాగం అని తెమ్మంటారు. ఇప్పుడు పాస్ బుక్కు రికార్డు ఆఫ్ రైట్సుయొక్క భాగం అవుతున్నది కనుక బ్యాంకు వారు ఒప్పుకోవడంలో ఏ వంటి అభ్యంతరం ఉండదని మనవిచేస్తున్నాను. ఇప్పుడు ఇది మంచి పని చేసారు కాని— ఈ విధంగా పీస్‌మీల్‌గా తీసుకొని రావడానికి బదులు లాండుకు సంబంధించి ఒక కాంప్రిహెన్సివ్ చట్టం తీసుకొని రావలసి ఉంది. ఇంతకుముందు శ్రీ మహేంద్రనాథ్‌గారు రెవిన్యూ మినిష్టరుగా ఉన్నప్పుడు ఇనాం ఎబాలిషన్ యాక్టులో ఒక అమెండుమెంటు వచ్చినప్పుడు ఇది మేము ప్రతిపాదించాము, త్వరలో తీసుకొని వస్తామని అన్నారు. తీసుకొని రాలేదు. ఇప్పుడు రెవిన్యూ మినిష్టరుగారు తెలంగాణా జిల్లాలు పర్యటించినప్పుడు లాండు ఎక్విజిషన్ ఆఫీసర్సును పిలవండి. ఎన్నో కోట్ల రూపాయలు మిత్తి క్రింద పోతున్నది అది డిసైడ్ చేయలేదు. కేసులన్నీ కోర్టులకు పంపిం మని అంటున్నారు. గవర్నమెంటు ప్లీడరును కంటెస్టు చేయవద్దని అంటున్నారు. అవి ఏమి చేయాలో తోచక కోర్టులలో అలాగే పడి ఉంటున్నాయి. కొన్ని కోర్టులలో డిపాజిట్సుగా పెట్టి ఇంట్రెస్టుకే మీరు ఎలిజిబుల్ అంటున్నారు. కొందరు డబ్బు ఇస్తున్నారు. ఈ కన్‌ఫ్యూజను ఉంది. మీరు లా మినిష్టరుగారిని అడగండి, తెలంగాణాకు సంబంధించిన మీ కొలీగ్సును అడగండి, వారు చెబుతారు. ఈ సమస్యను పరిష్కరిస్తే మీ లాండు రికార్డు కరెక్టు అవుతుంది లేకపోతే కాదు.

శ్రీ ఎన్. యతిరాజారావు :— అధ్యక్షా, నేను మంత్రిగారిని క్లారిఫికేషను కోరితే శ్రీ రామచంద్రా రెడ్డిగారు ఇచ్చారు. అది సరైనది కాదని అనుకుంటాను ఎందుకంటే రిజర్వు బ్యాంకువారు ఈ మధ్య ఆ అభ్యంతరాలు లేవదీసారు. శ్రీ రామచంద్రా రెడ్డిగారు రిజర్వు బ్యాంకు, గవర్నమెంటు ఆఫ్ ఇండియాతో మాట్లాడినట్లైతే ఆ విషయం నాకు తెలియదు కాని నాకు ఉన్నటువంటి సమాచారాన్ని బట్టి నేను చెప్పాను

శ్రీ పి. రామచంద్రా రెడ్డి :— రికార్డు ఆఫ్ రైట్సుయొక్క భాగం అయితే ఆ రిజర్వు బ్యాంకు ప్రమేయం ఏమీ ఉండదు.

Sri N. Yethiraja Rao :—They have taken objection to that. పట్టేదారు పాస్ బుక్ అని మాత్రమే అనటం లేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— అధ్యక్షా, శ్రీ యతిరాజారావుగారు వెలిబుచ్చిన అభిప్రాయం, శ్రీ రామచంద్రారెడ్డిగారు వెలిబుచ్చిన అభిప్రాయం రెండూ కరక్టే. అందులో ఎటువంటి తప్పు లేదు. కాని ఇప్పటి పరిస్థితి ఏమిటంటే The enquiry that is contemplated under the Inams Abolition Act is different and the enquiry that is contemplated under this Act is different నిన్న మంత్రిగారి దగ్గర అగ్రికల్చర్‌కు సంబంధించినవారు కూర్చొని

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల
రికార్డు మరియు పట్టాదారు పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

మాట్లాడినప్పుడు ఇది వచ్చింది. మేము ఒక సలహా ఇచ్చాము. 'Notwithstanding any other provision of the Act, the enquiry that is done under this Act is an enquiry under the Act and Direct patta may be issued." ఆ సలహా ఇచ్చాను. అందులో కొంత ప్రాబ్లం ఉంది. అది కాలరబుల్ ఎక్సర్సైజ్ ఆఫ్ లెజిస్లేషను అవుతుంది, మళ్ళీ ప్రెసిడెంటు ఆఫ్ ఇండియా అసెంటుకు పంపాలసి వస్తుంది. అని అన్నారు. దానివల్ల మూడు నెలలు లోపల ఇచ్చే కేసు ఈ నెల లోపల అయిపోతుందని అన్నారు. We agree to that extent. మీరు ఇచ్చిన సలహా ఏదైతే ఉందో అది క్లాజు 5 లో ఎమెండు మెంటు ఆఫ్ 6-ఎ కు- అది మనకు ఉపయోగపడుతుంది. 'To apply' and 'issue of' అనే వరకు డిలీట్ చేస్తే బాగుంటుంది. నిన్న మంత్రిగారి దగ్గర జరిగిన డిస్కషనులో అది ఒప్పుకోవడం జరిగింది. ఓనరు డెఫినిషను విషయంలో మేము చెప్పాను. ఈ వేళ మళ్ళీ వారి దృష్టికి తీసుకొని వచ్చాము. Probably that is lost sight of the concerned officials ఓనరు అనే డెఫినిషనులో ఏమి వ్రాసారో అదే మళ్ళీ రిప్రొడ్యూస్ చేసారు. దీనిలో ఏమి మార్పు వచ్చిందో నాకు తెలియడం లేదు. Owner means a person who has a permanent and heritable right of possession on the land which can be alienated and includes the holder of a patta issued to him as a landless poor person. అని అన్నారు. ఇప్పుడు Owner means a person who has permanent and heritable right of possession on the land which can be alienated is one limb. Includes the holder of patta issued to him as landless poor person is the second limb. ఇది వరకు ఒక క్లారిఫికేషను ఇచ్చారు. దాని ప్రకారం to that extent we are agreeable. మొదట విషయం లోపల నేను ఏమి చెబుతున్నానంటే There are so many people who have been in possession of lands from times immemorial without having any heritable rights of possession which can be alienated. అనే క్లాజు క్రింద ఫిటెన్ కాకుండా ఉన్నారు. వారికి కూడా పట్టా ఇవ్వడానికి మేము నిన్న సలహా ఇచ్చాము. మొన్న డిస్కషను జరిగినప్పుడు ఓనరు డెఫినిషను ఏదైతే ఉందో అదే ఇప్పుడు కూడా ఉంది. దాని విషయంలో మంత్రిగారు క్లారిఫికేషను ఇస్తే బాగుంటుంది.

శ్రీ డి. చిన్నమల్లయ్య:— అధ్యక్షా, ఆర్. ఓ. ఆర్. గురించి చట్టం చేసుకోవడం అందరు ఏకగ్రీవంగా అంగీకరించిందే. కొన్ని పాయింట్స్ క్లియర్ చేయమని మాత్రం కోరుతున్నాను. ఈ చట్టం చేయడానికి ప్రధాన కారణం చాలామంది పేదలు, హరిజనులు, గిరిజనులు, చిన్నకారు, సన్నకారు రైతులు వది, ఇరవై ఏళ్ళుగా భూములు కొనుక్కొని, పట్టా చేయించుకోడానికి మ్యుటేషన్ కాకుండా ఉండడం అన్ని గ్రామాలలో జరిగింది. కబ్జాలో ఉన్న

1989 సం. ఆంధ్రప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు. (ఆమోదించబడినది).

వారికి, 1978లో పాస్ బుక్స్ తీసుకున్న వారికి ఇప్పుడు రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఆర్.ఓ.ఆర్. ఇవ్వాలని ఉద్దేశం. వారు ఎప్పుడు కొన్నారో ఆ నాటి వేల్యుయేషన్ ప్రకారం చేయాలంటే అంత భారం వారి నెత్తిన పడినట్లు అవుతుంది. వారికి ఇదివరకు పాస్ బుక్ వచ్చింది; సాదా కాగితం మీద వ్రాసుకొని కొనుక్కొన్న వారికి, పాస్ బుక్ ఉన్నా, దాని పట్టాదారు వచ్చి సాక్ష్యం ఇవ్వాలి అంటున్నారు. ఆ పట్టాదారులు కొంత మంది చనిపోయి ఉంటారు. ఇప్పుడు వారి కొడుకులు ఇది మాదే అంటారు. అందువల్ల ఇప్పుడు గ్రామాలలో రైతాంగం విపరీతమైన డబ్బు చెల్లించుకొని దురవస్థల పాలై బాధపడుతున్నారు. మళ్లీ ఆ పట్టాదారులకు డబ్బు ఇచ్చి బయాన్ ఇవ్వమని అడగవలసిన పరిస్థితి వచ్చింది. దానిని అరికట్టవలసిన అగత్యం ఉన్నది. దాని గురించి ఆలోచించాలని కోరుతున్నాను. ఇప్పుడు పేద వారికి అన్యాయం జరుగుతున్నది; డబ్బులు కట్ట లేని పరిస్థితిలో ఉన్నారు. వారికి ఫారం కూడా కొనుక్కోవలసిన పరిస్థితి ఉంది-ఫ్రీగా ఇవ్వడం జరగడం లేదు. ఈ విధంగా మరో రకమైన దోపిడీ పేద వారి మీద జరుగుతున్నది. మనం చేస్తున్నది మంచి పనే కానీ ఈ వైఫల్యాలను తొలగించాలి. వారసత్వం విషయంలో కూడా రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ కట్టాలంటే ఎలా? పేద వారికి ఉపయోగపడేట్లు చేస్తే బాగుంటుంది. చిన్న కారు, సన్నకారు వారికి ఈ స్టాంప్ డ్యూటీ లేకుండా, సాదా కాగితం మీద ఉంటే, పట్టాదారు బయాన్ ఇచ్చినా ఇవ్వకపోయినా కూడా ఆర్.ఓ.ఆర్. చేస్తే బాగుంటుంది.

శ్రీ వి. శ్రీరాములు:— అధ్యక్షా, ఈ ఆర్.ఓ. ఆర్. వ్యవస్థ భారత దేశంలో ఈ ప్రొగ్రెసివ్ స్టెప్ తీసుకున్నది మన రాష్ట్రమే ప్రప్రథమంగా. అయితే ఇందులో ఉన్న లోసుగులు తొలగించాలి. పట్టాదారు పాస్ బుక్స్ తయారు చేయడంలో ఇప్పటివరకు 30 శాతం కంటే ఎక్కువ కాలేదు. గ్రామాలలో ఉన్న పేద ప్రజలకు ఫారమ్స్ అందడం లేదు. ఆ పేద ప్రజల నుంచి వి. డి. ఓ. లు. రెవిన్యూ ఆఫీసర్లు డబ్బు లంచం ఇవ్వమని అనేక మందిని ఇబ్బంది పెడుతున్నారు. . .

శ్రీ మహమ్మద్ రజబలీ(సుజాతానగర్):—అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్—నెహ్రూ ఎమ్. ఎల్. ఏ. గారు కస్టడీలో ఉన్నారు—ఇక్కడికి ఎలా వచ్చారు?

చైర్మన్:—పర్మిషన్‌తోనే వచ్చారు.

శ్రీ వి. శ్రీరాములు:— ఇప్పుడు గ్రామాలలో ఉన్న వి. డి. ఓ. లు రైతులకు సరిగ్గా ఫారాలు ఇవ్వకుండా అనేక ఇబ్బందులు పెడుతున్నారు. 30 శాతం కూడా పాస్ బుక్స్ తయారు కాలేదు-వరంగలు జిల్లాలో ఇంతవరకు 30 శాతం

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల
రికార్డు మరియు పట్టాదారుల పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

మాత్రమే అయింది. జూన్ వరకు ఆఖరు అన్నారు — తరువాత డిసెంబర్ వరకు పెంచామని అన్నారు. డిసెంబర్ వరకు పెంచినా పూర్తి చేస్తారని నమ్మకం లేదు. Provided that after three months from the date of publication of notice under sub-section (2) or (3) in Andhra Pradesh official Gazette no loan shall be granted by any credit agency unless the Pattadar Pass Book is produced. ఇది పాస్ అయిన తరువాత మూడు నెలలలో ఈ పట్టాదారు పాస్ బుక్స్ తీసుకోవాలి. లేకపోతే లోన్సు ఇవ్వరు. రెండో ఏడాది అయినా ఇది పూర్తి అయ్యేటట్లు లేదు. హెడ్డటరీ భూమి ఎవరైనా కొంటే సాదా కాగితం మీద వ్రాసుకొన్నారు . .

చైర్మన్:— ఎమెండ్‌మెంట్ గురించి పిన్‌పాయింట్‌గా చెప్పండి, ఇతర విషయాలు చెప్పవద్దు.

శ్రీ వి. శ్రీరాములు:—15, 20 సంవత్సరాల క్రింద కొన్న వారికి పట్టాలు కాకుండా తెల్ల కాగితం మీద ఉన్న వారికి ఫీజు వసూలు చేయకూడదు. కనీసం పది ఎకరాల లోపు ఉన్న చిన్న కారు, సన్నకారు వారికి ఎకరానికి పది రూపాయలు వసూలు చేసే విధంగా చట్టంలో పెట్టుకుంటే బాగుంటుంది—లేకపోతే వారికి ఏమీ ఉపయోగం లేకుండా ఉంది. టపర్ దగ్గరకు వెళ్లి పాత కాగితాలు తీసుకురమ్మని రెవిన్యూ అధికారులు డబ్బు గుంజడానికి ప్రయత్నం చేస్తున్నారు. తండ్రి కొడుక్కి ఇవ్వడానికి కూడా రిజిస్ట్రేషను ఫీజు వసూలు చేసే విధానాన్ని రద్దు చేయండి. ఈ బిల్లు సమర్థిస్తున్నాము గానీ కాంప్రెహెన్సివ్‌గా ఉండే విధంగా మంత్రిగారు ఆలోచించి అన్ని పక్షాల వారితో చర్చించి దీనిని అమలు చేస్తే బాగుంటుంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— మంత్రిగారు చెప్పే ముందు ఒక విషయం చెప్పాలి—పేద వారికి భూములు అక్యుపేషన్‌లో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలి—రెగ్యులర్ పట్టా తరువాత ఇవ్వండి అన్నాము. ఆ పద్ధతి నిన్న కూడా చెప్పాము. మంత్రిగారు ఇప్పుడైనా ఆలోచించి ఎమెండ్‌మెంట్ తెస్తే బాగుంటుంది.

శ్రీ ఎమ్. ఓంకార్:—ఇది ఒక సీరియస్ విషయం—ప్రభుత్వ ఎసైన్‌మెంట్ ల్యాండ్స్ ఉన్నాయి. 1977లో ఒక చట్టం చేయడం జరిగింది. అంతకు పూర్వం ఈ రకంగా ఉన్న ఎసైన్‌మెంట్ భూములు అమ్మకాలు కరిగితే, కొన్న వాడు పేదవాడు అయివుంటే అటువంటి వాటిని వ్యాలిడేట్ చేయడం జరిగింది.

వాటిని కొనడానికి, అమ్మడానికి వీలులేదని డెడ్ లైన్ పెట్టడం జరిగింది. ఇప్పుడు పేదవానికి యివ్వబడిన భూమి వారు అమ్మడానికి, కొనడానికి ఆ స్వేచ్ఛ కల్పించకపోతే మనము పేద వారిని రక్షిస్తామని చేసిన చట్టాలకు విలువ లేకుండా పోతోంది. ఈ విషయంలో భిన్నాభిప్రాయం ఉన్న మాట కూడ నిజమే. ఇప్పుడు చెప్పిన ప్రకారం యీ నాడు ఎసైన్డ్ ల్యాండ్ అమ్మడానికి అధికారం 4-00 పా

ఉండాలి, కొనడానికి వీలు ఉన్నది అన్న అభిప్రాయం వారికి ఉంది. అది వద్దు అని అభిప్రాయం మాకు ఉంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :- అధ్యక్షా, యిప్పుడు ఒక సమస్య ఉంది. ఓంకార్ గారు చెప్పింది అమ్మడానికి వీలు లేదని, కాని అవి జరిగిపోయినాయి. అసలు సమస్య యేమిటంటే మనము 20 సెట్లు ల్యాండ్ లెస్ పూర్ కు యిచ్చినాము, ఆ యిచ్చిన పట్టాను వారు అమ్ముకొనడానికి లేకపోతే ఎట్లా? వారు జబ్బు పడితే ఆధారం లేదు దానికి రూ. 1000 లకు అమ్మి ప్రాణం రక్షించుకోకుండా ఉండమంటారా? ప్రాణం కంటే ఆ భూమి ఎక్కువా? కొన్న వాడు కూడా ల్యాండ్ లెస్ పూర్ అయితే దానిని ఆమోదించండి. అట్లా కాకుండా కొన్న వాడు ల్యాండ్ లెస్ పూరు కాకుండా పెద్ద వాడు అయితే దానిని ఆక్షేపించండి. వాని భూమి తనఖా పెట్టుకొనే హక్కు ఉండాలి, లేకపోతే ల్యాండ్ లెస్ పూరుకు అప్పు యెక్కడ నుంచి వస్తుంది? వాడు జబ్బు పడితే అప్పు దొరకక వైద్యం చేయించుకోలేని పరిస్థితులు మనము యెన్నో చూసినాము, కొన్నవాడు ల్యాండ్ లెస్ పూరు అయినప్పుడు 1977 యాక్టులో కూడా ఉన్నది యేమిటంటే ఆ తారీకు వరకు కొన్న వాడు ల్యాండ్ లెస్ పూరు అయితే వానికి యివ్వవచ్చును అనేది ఉంది. దానికి మేము అడిగింది యేమిటంటే అనాడే కొన్నారు. కాకపోతే ఆ భూమి పహాణిలో కొన్ని వ్రాసి ఉన్నాయి. కొన్ని వ్రాయబడలేదు. మీరు తొలగించమంటున్నారు: కనుక వ్రాయటం లేదు. అధికారులు మాట్లాడకుండా ఉంటున్నారు, ఈ నాడు వానికి యే హక్కు దొరకకుండా పోయే పరిస్థితి ఉంది. కనుక వాడు కూడా ల్యాండ్ లెస్ పూరు అయితే దానికి అంగీకరించండి అని కోరినాము. సర్వీసు యీనాం మా దగ్గర చాలి, కుమ్మరి, కమ్మరి, వడ్ల వారి పనివాళ్లకు యిచ్చేవి సైజాం లో ఉంది. తరతరాల నుంచి వెట్టి చాకిరి చేయించుకున్నారు, ఫలితానికి యివ్వలేదు దానికి శిస్తు కూడా రూ. 4 లు ఉంది. కాని వారు చేసిన చాకిరి చూస్తే చెప్పడానికి వీలులేనంత చాకిరి చేయించుకున్నారు. ఆ విధంగా చేయించుకొని యిచ్చిన భూమి నాది అని గవర్నమెంటు కనుక అంటే, యీ ఎసైన్డ్ ల్యాండ్ వారు 10 పర్సెంటు, 20 పర్సెంటు అవుతారు. మన సెటిల్ మెంటు కమీషనరు గారు చెప్పింది యేమిటంటే 90 పర్సెంటు లాండ్ కు పట్టాలు అయిపోతున్నాయి, ఇటువంటి తాకట్టుని 10 పర్సెంటు అని వారు చెబుతున్నారు. మనము డి.ఆర్. డి.ఎ. ద్వారా బ్యాంకుల ద్వారా అప్పులు యిచ్చేది, సాధారణంగా పేదలకు యివ్వబోతున్నామని ప్రతి రోజూ పేదలు గురించి మాట్లాడుతున్నాము. కాని పేదలకు ఆ అప్పు దొరికే పరిస్థితి లేకుండా చేసే పద్ధతి యిక్కడ ఉంది. యీనాం అన్నది నిన్న, మొన్నటి దాకా నిరాకరించి, యిప్పుడు పాస్ బుక్ లేదని మనము దానిని నిరాకరించే పరిస్థితివస్తున్నది. అట్లాగే ఎసైన్డు ల్యాండ్ అవతలివారికి అమ్మినాము కనుక వీరికి పట్టా కాలేదు కనుక వారికి నిరాకరిస్తున్నాము. ఎవరి

1959 సం॥ ఆంధ్ర ప్రదేశ్ భూమి హక్కుల
రికార్డు మరియు పట్టాదారుల పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

అప్పు యిస్తారంటే మరల పెద్ద వానికే అనే పరిస్థితి వస్తుంది. చిన్నవానికి యీ రూల్సు అడ్డం వస్తున్నవని చెబుతున్నారు. ఈ రూల్సు [illegible] ఇచ్చినా [illegible] ఈనాం ఎబాలిషన్ యాక్టు [illegible] పట్టా [illegible] అవి యింతవరకూ జాప్యం జరుగుతూ వచ్చింది. ఈ జాప్యం [illegible] పెట్టడానికి చట్టం చేసే ఉద్దేశం [illegible] నుంచి యీ నాటి వరకు [illegible] నే ఉంది. అందువల్ల వానిని [illegible] మార్గం [illegible] అవసరం అయితే దానిని సవరించాలని చెప్పినాను. [illegible] విషయం తీవ్రంగా ఆలోచించాలి. ప్రభుత్వం [illegible] ప్రయోజనం కలిగే విధంగా దీనిని [illegible] మనవిచేస్తున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఈ అభిప్రాయంతో నిన్న యిక్కడ ఉన్నవారిలో చాలామంది ఏకీభవించారు. ఒక విషయం మనవి చేస్తాను.

శ్రీ ఎం. ఓంకార్ :— రాఘవరెడ్డిగారి అభిప్రాయంతో అందరం అంగీకరించినామనా?

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— మిమ్ములను చెప్పడం లేదు.

శ్రీ ఎం. ఓంకారు :— నేను అంగీకరించలేదు, రాజేశ్వరరావుగారు అంగీకరించలేదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— లేదు. రాజేశ్వరరావుగారు అంగీకరించినారు. కొందరు తప్ప మిగిలిన వారందరూ ఒప్పుకున్నారు. నా మనవి యేమిటంటే రాఘవరెడ్డిగారు వ్యక్తపరచిన ఆవేదన, అభిప్రాయంతో పరిపూర్ణంగా యిప్పుడు కూడా [illegible] యేకీభవిస్తున్నాము. ఇంకొక విషయం యేమిటంటే నెలకు రూ. 500, 700 పెన్షన్ తీసుకున్నటువంటి స్వాతంత్ర్య [illegible] ఇచ్చిన పొలాలు వారు ఎలియనేట్ చేసుకుంటారట. [illegible] చేసుకున్న [illegible] తర్వాత [illegible] కూడా యిప్పు చేస్తారట. [illegible] లేదు. కనుక [illegible] దీనిని సానుభూతితో [illegible] పట్టా [illegible] విషయంలో [illegible] పోకూడదని, [illegible] నికి పట్టా యిచ్చి తీరవలసిందేనని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ విషయం మన [illegible] లో గౌరవ సభ్యులతో 3 గంటలు చర్చించడం జరిగింది. ఈనాడు మనము యేదైనా ఆఫీషియల్ అమెండ్‌మెంటు తీసుకుని వచ్చినామో దీనిలో చర్చలలో వచ్చిన [illegible] దృష్టిలో పెట్టుకుని దీనిని తీసుకుని రావడం జరిగింది. భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికీ యీ అమెండ్‌మెంట్స్ యేవైతే తీసుకుని వచ్చినామో వాటి అన్నిటికి సభ్యులు అంగీక

రించడం జరిగింది. దానిలో ఎస్టేటు అనే మాట ధర్మారావుగారు చేర్చమన్నారు. అవి ఎస్టేటు అబాలిషన్ యాక్టు క్రింద యిదివరకు రద్దు అయిపోయినాయి. కోర్టులో 11 కేసులు మాత్రం ఉన్నాయి కనుక అవసరం లేదని పెట్టలేదు. ఇప్పుడు కూడా మనవి చేసేదేమిటంటే యీ అమెండుమెంటు కూడా యీ పట్టాదారు పుస్తకాలు యిచ్చే దానికి సమస్యల పరిష్కారానికి తీసుకుని రావటానికి వచ్చింది. భవిష్యత్తులో యింకా యేమైనా క్రొత్త విషయాలు వస్తే తప్పనిసరిగా మిగతా అమెండుమెంటు తీసుకుని వచ్చేదానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రతి ఆక్యుపెంటుకు పట్టాదారు పాస్ పుస్తకం యివ్వడం అంటే సాధ్యం కాదు. ఎన్క్రోచ్ చేసినటువంటి వాటిని యెవరయినా అమ్ముకుంటే వారికి పాస్ పుస్తకాలు యివ్వడం సాధ్యం కాదు. దానికి వేరే చట్టాలు కూడా ఉన్నాయి. ఈనాడు దానికి సంబంధించిన యింకొక అమెండుమెంటు కూడా అధికారాలకు సంబంధించింది ఉంది. కాబట్టి వేరే విషయాలలోకి పోయే దానికన్నా మనందరం అంగీకరించిన యీ అమెండుమెంటు ఆమోదించాలని కోరుతున్నాను. లోనింగు విషయం చెప్పినారు. ఈనాడు పట్టాదారుకు పాస్ పుస్తకాలు తయారుచేసే దానిలో రైతుకు శ్రమ తగ్గించాలని, స్వల్పకాలంలో ఖర్చు లేకుండా రెవెన్యూ రికార్డులు లభించాలనే ఉద్దేశ్యంతో రిజర్వు బ్యాంకు అధికారులతో యీ చట్టం తయారు చేసేటప్పుడు చర్చించినాము, అట్లాగే అనధికారులతో కూడా చర్చించినాము. ఈ విషయంలో మనము ఆశించిన లక్ష్యాలను వారు పూర్తి చేస్తారని ఆశించడం జరుగుతోంది. ఏది అయితే అఫిషియల్ అమెండుమెంట్సు తీసుకుని వచ్చినామో వాటినన్నిటిని ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— యీనాం భూముల విషయంలో హామీ యేమి అయింది?

శ్రీ డి. వీరయ్యచౌదరి :— ఈ ప్రొవిజన్ పెట్టిన విషయం యీనాం భూములకు సంబంధించే. వారికి యిప్పుడు పట్టా యివ్వడం అనేది టైము పడుతుంది. ఎందుచేతనంటే యిప్పుడున్నటువంటి సమాచారాన్ని సేకరించి పట్టా యిచ్చేటప్పటికి టైము పడుతుంది. ఈలోపు వారికి ఆక్యుపెంటుగా యీ అవకాశం కల్పించాలనే ఉద్దేశ్యంతో యీ ప్రొవిజన్ కల్పించడం జరిగింది. 6 మాసాల కాలంలో యీనాం భూములకు సంబంధించిన వారి కేసులు అన్నీ పరిష్కారం చేసి వారికి పట్టాలు యివ్వడానికి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

4-10 సా.

శ్రీ యన్. యతిరాజారావు :— అధ్యక్షా, లోనింగు విషయంలో రిజర్వు బ్యాంకు అధికారులతో మాట్లాడాము. ఏమి యిబ్బందులు ఉండవని చెబుతున్నారు.

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

యిప్పటికీ నేను చెబుతున్నాను. యిదివరకు కూడా చెప్పినాను. దాని ఏమీ ఫలితం ఉండదు. ముఖ్యమంత్రిగారు బిలు పెట్టడంలో ఉద్దేశ్యము ఏమిటంటే రైతులు భూమిని తాకట్టు పెట్టుకొనే అవసరం లేకుండా చేయాలని వారి ఉద్దేశ్యము. ఏ ఇంజస్ట్రీ చలిస్టు కాని మరెవరు కాని లేకుండ డైరెక్టుగా డబ్బు యిస్తున్నారు. అల్లాగే ఈ రైతు పాసు బుక్కు తీసుకుని వెళితే అతనికున్న భూమి విలువను బట్టి అతనికి లోను యివ్వాలని ప్రభుత్వం ఉద్దేశించి ఈ బిల్లును తీసుకుని వచ్చింది. ఈరోజుకు కూడా ముఖ్యమంత్రిగారు అదే ఉద్దేశ్యములో ఉన్నారని అనుకుంటున్నాను. లోనింగు వారికి సక్రమముగా సరియైన పద్ధతిలో వారికి యిబ్బంది లేకుండా అందాలి, తాకట్టు పద్ధతిని ముఖ్యమంత్రిగారు ఎన్నో బహిరంగ సభలో వివరించడం జరిగింది. కాని మీరు చేసిన చట్టము చూసినప్పుడు ఆ ఉద్దేశ్యము మాత్రము యిక్కడ కనిపించడం లేదు. యింకా అనేక ఎమెండు మెంటున్సు రావలసి ఉంటుందని నేను అనుకుంటున్నాను. రెవిన్యూ మినిష్టరుగారు చెబుతున్నట్లుగా ఈ బిల్లు ఉద్దేశ్యము ఏముందో, ఆ ఉద్దేశము నెరవేరుతుందా. సఫలం కాబోతుందా అని మరొకసారి అడుగుతున్నాను. పహాణీ, పైసల పట్టీ, అస్యూమెంట్ రైట్స్ ఏమైతే ఉన్నాయో అవి బ్యాంకులకు పనికివస్తాయా? యిప్పుడు పాసు బుక్కు తాకట్టు పెట్టుకుంటేగాని డబ్బుయివ్వడు ఉండవలసిన పద్ధతి ఏమిటంటే ల్యాండు విలువయింత, దాని ప్రకారంగా యింత అప్పు యివ్వవచ్చు అని బ్యాంకుయిచ్చే పద్ధతి ఉండాలి. నేను కోఆపరేటివ్ మినిస్టరుగా ఉన్నప్పుడు బ్యాంకు అధికారులతో ఈ విషయంలో చర్చ జరిగిన తరువాత చిన్నచిన్న రైతులకు, సన్నకారు రైతులకు యిబ్బందులు కలుగుతున్నాయని ఈ బిల్లు రూపొందించబడిందని, కాబట్టి ఆ విధంగా యిబ్బంది లేకుండా యివ్వాలని అంటే ఆ రోజున రిజర్వు బ్యాంకు అధికారులు ఆమోదం తెలిపారు, కాని యిప్పటికి వారు ఆమోదం తెలిపినట్లు లేదు. యిప్పటికి బ్యాంకులు అభ్యంతరం తెలుపుతున్నారు. ప్రభుత్వము పూర్తిగా చేయగలుగుతుంటారా? యింకా ఎమెండుమెంట్సు రావలసి ఉంటుంది. అది నెన్సురూపములో తెస్తారా ఎట్లాగు తెస్తారో ప్రభుత్వము ఆలోచించాలి. బ్యాంకు అధికారులు యిస్తే తప్ప యిన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వారికి పాస్ బుక్సు యివ్వడం అనేది అర్థము లేని పని అని మరొకసారి మనవి చేస్తున్నాను.

డా. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, రాష్ట్రపతి కన్సెంట్ వచ్చేవాయే ముందు రిజర్వు బ్యాంకు అధికారులతో చర్చించడం జరిగింది. రాష్ట్రపతి ఆమోద ముద్ర పొంది వచ్చిన తరువాత శాసనసభ్యులు కొంతమంది చట్టము చేసిన తరువాత యింకా వారు చెప్పిన తరువాత మరల బ్యాంకు అధికారులను పిలిచి చట్టములో సులభతరముగా రైతులకు యిబ్బందులు లేకుండా పాసు బుక్కు ద్వారా రుణ సదుపాయం కల్పించడానికి సవరణ కల్పించవలసిన దానికి సూచనలు

గురించి అడగడం జరిగింది. సూచనలు వారు చేస్తే చట్టములో మార్పులు కావలసి ఉంటే వారికి ఋణ సహాయం సులభతరంగా తీసుకునే పద్ధతిలో గురించి ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :—పట్టాలు చేయడం, వారికి పాసు బుక్కులు యివ్వడం, వారికి బ్యాంకులు లోను ద్వారా యిప్పించాలనే మౌలికమైన ఉద్దేశ్యంతో ఈ పాసు బుక్కులు యిచ్చే ఉద్దేశ్యం. కొంతమంది డౌట్స్ ఎక్స్‌ప్రెస్ చేశారు. గ్రామాలలో యిదివరకు కొంతమంది కాగితాలు మీద వ్రాసుకుని వారిది రెండు యకరాలు అనుకుని హద్దు నిర్ణయించుకుని భూమిని దున్నుకుంటున్నాడు. యింకొకడు రెండు ఎకరాలు భూమి కొని హద్దు నిర్ణయించుకుని భూమి సాగు చేసుకుంటున్నాడు. కాని కొలతలు వేస్తే ఒకరికి రెండున్నర యకరాలు, మరొకరికి ఒకటిన్నర ఎకరాలు వస్తున్నది. కాబట్టి పూర్తి సర్వే సెటిల్‌మెంట్ చేసి పూర్తిగా కాంప్రిహెన్సివ్‌గా తీసుకుని రాకుండా ఉంటే యిబ్బందులు ఉంటాయి కాబట్టి సర్వే విషయంలో పూర్తి చేసి ఒక సమగ్రమైన చట్టము తీసుకుని వస్తే బాగుంటుంది. మరల మరల సవరణలు లేకుండా సర్వే సెటిల్‌మెంట్ చేస్తే సర్వే సర్వత్రా బాగుంటుందని, వారు కోర్టు చుట్టు తిరిగే బాధలు లేకుండా, యిబ్బందులు లేకుండా ఉండడానికి అవకాశం ఉంటుంది కాబట్టి దాని గురించి ఆలోచన చేస్తారా ?

శ్రీ యన్. రాఘవరెడ్డి :—ఎస్టిమేట్స్ కమిటీ రెండు ఏండ్లు కూర్చుని పాసు బుక్కు సూచించారు. పాసు బుక్కు యివ్వడం ఉద్దేశ్యం అప్పు కొరకు కాదు. పట్టా బుక్కు అది. హక్కుల బుక్కు చేయమంటే దానిని అప్పుల బుక్కుగా మార్చుతున్నారు. పోయినసారి చేసినది ఎందుకు పనికి రాకుండా పోయింది. ఆర్. ఒ. ఆర్. ఏ మూలనో పడిపోయింది.

చైర్మను :— ఫ్యూచరులో ఏమైనా ఎమెండుమెంట్సు కావలసివుంటే తీసుకోవచ్చు.

శ్రీ యన్. రాఘవరెడ్డి "కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా ఉంది. వాడు అన్ని రకాల హక్కులు కలిగి ఆ బుక్కు చంకలో పెట్టుకుని వెళ్లేటట్టు ఉండాలి, వారికి దగ్గర 20 రూపాయలో, 30 రూపాయలో వసూలు చేసిన యిబ్బందిలేదు. వారి శాశ్వతంగా హక్కుల బుక్కుగా ఉండాలి. వారి భూమి ఎవరు లాక్కోలేరని అభిప్రాయం వారికి కలగాలి. శాసనసభ అంచనాల కమిటీ చెప్పి నటువంటి విషయం. అంటే శాసన సభ చెప్పిన్నమాట. శాసనసభ అంచనాల కమిటీ రెవిన్యూ అధికారులతో చర్చించింది. కమిటీ నాలుగైదు జిల్లాలు పర్యటించి చూసి వచ్చింది, యిది ఎట్లాగు ఉందంటే అయ్యావారిని చేయ భోయి కోతిని చేసినట్లుగా ఉంది.

1989 సం. ఆం్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది).

శ్రీ డి. వీరయ్య చౌదరి :—యింతకు ముందు చట్టము చేయడం జరిగింది. కొన్ని మార్పులు చేర్పులు తీసుకుని వచ్చాము. శ్రీ రాములు గారు నోటిఫికేషను చేసిన తరువాత మూడు నెలలకు పాసుపుస్తకం పొందాలని చెప్పారు. పాసు బుక్కు తయారు చేసిన తరువాత నోటిఫికేషను యిచ్చిన తరువాత గాని — రుణము ఎవరు కల్పించకూడదు అని ఉంది. భూమితగాదాలు ఎక్కడైనా ఉంటే సర్వే చేసి సెటిల్ చేస్తామని తను ద్వారా మనవి చేస్తున్నాను.

Chairman :—The question is :

"That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Chairman :—I shall now put the clauses to vote.

Sr. N. Raghava Reddy :—Sir, I beg to move :

"Add the following at the end of clause 2 (6-A) :—

" and the purchaser of service inams not withstanding anything contained to the contrary in any of the Acts for the time being in force. "

Chairman :—Amendment moved.

శ్రీ డి కె. సమరసింహారెడ్డి :—రాఘవరెడ్డి గారు చెప్పినట్లుగా—అయ్యవారిని చేయబోయి కోతిని చేయకుండా ఏ అంజనేయునినో చేస్తే దేవుడని అలంకారము చేయవచ్చు. దయచేసి యిప్పటికైనా ఈ ఎమెండుమెంటు ఒప్పుకోండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఏ విధమైన ఎమెండుమెంటు అంగీకారం కాదు.

Chairman :—The question is:

"Add the following at the end of clause 2 (6-A):—

'and the purchaser of service inams notwithstanding anything contained to the contrary in any of the Acts for the time being in force."

(Pause)

The amendment was negatived.

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

Chairman :—There is an official amendment for clause 2.

SRI D. Veeriah Chowdary :—Sir, I beg to move : For clause 2, substitute the following:—

| | |
|---|---|
| "Amendment of Section 2, Act, 26 of 1971. | 2. In the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books Act, 1971 (hereinafter referred to as the Principal Act), in section, 2.— |

(i) clause (6-a) shall be re-numbered as clause 6 (b) and before the clause as so re-numbered, the following clause shall be inserted, namely:—

(6-a) "owner" means a person who has permanent and heritable rights of possession on the land which can be alienated and includes the holder of a patta issued to him as a landless poor person;"

(ii) in clause (7), the words "or as occupant or khattdar', shall be omitted."

Chairman : Amendment moved.

The question is :

"For clause 2, substitute the following :—

| | |
|---|---|
| Amendment of Section 2, Act, 26 of 1971. | 2. In the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books Act, 1971 (hereinafter referred to as the Principal Act), in section 2,— |

(i) clause (6-a) shall be re-numberred as clause (6-b) and before the clause as so re-numbered, the following clause shall be inserted, namely:—

(6-a) "owner" means a person who has permanent and heritable rights of possession on the land which can be alienated and Includes the holder of a patta issued to him as a landless poor person;"

(ii) in clause (7), the words "or as occupant or khatadar" shall be omitted."

(Pause)

The amendment was carried.

Chairman :—The question is :

"That clause 2, as amended do stand part the Bill."

(Pause)

The motion was adopted and clause 2, as amended, was added to the Bill.

## CLAUSE 3

Chairman:—There is an official amendment.

SRI D. Veeriah Chowdary :—Sir, I beg to move :

"In clause 3, in the new sub-section (6) for recording authority", substitute Mandal Revenue Officer.

Chairman :—Amendment moved.

The question is :

"In clause 3, in the new sub-section (6) for recording authority, substitute Mandal Revenue Officer.

(Pause)

The amendment was carried.

Chairman :—The question is :

That clause 3, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and clause 3, as amended, was added to the Bill.

## CLAUSE 4

Chairman :—There is one official amendment.

SRI D. Veeraiah Chowdary :—Sir, I beg to move :

For clause 4, substitute the following:—

| | |
|---|---|
| Amendment of Section 5 A. | 4. In section 5A of the principal Act, in sub-section (1) for the words where the name of any person is recorded as an occupant in the Record of Rights, the words where a person is an occupant, shall be substituted. |

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది).

Amendment of Section 6 A.

5. In section 6A of the principal Act, in sub-section (1),—

(a) the word occupant shall be omitted; (b) in the priviso for the words "Provided that, the words "Provided further that shall be substituted and before the proviso, the following proviso shall be inserted, namely,—

"Provided that an occupant of an inam land is also eligible to apply for the issue of a pass book as an occupant."

Chairman:—Amendment moved.

The question is :

"For clause 4, substitute the following ;—

"Amendment of Section 5A.

4. In section 5A of the Prinicipal Act, in sub-section (1) for the words "where the name of any person is recorded as an occupant in the Record of Rights", the words "where a person is an occupant", shall be substituted.

Amendment of Section 6A.

5. In section 6A of the principal Act, in sub-section (1),-

(a) the word "occupant " shall be omitted.

(b) in the proviso, for the words "Provided that "the words "Provided further that" shall be substituted and before the proviso, the following proviso shall be inserted, namely,—

"Provided that an occupant of on inam land is also eligible to apply for the issue of a pass book as an occupant."

(Pause)

The amendment was carried.

Chairman:—There is an amendment given notice of by Sri A. Dharma Rao.

Sri A. Dharma Rao:—Sir, I beg to move:

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల
రికార్డు మరియు పట్టాదారుల పాస్
పుస్తకముల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

"In proviso to sub-clause (b) of section 6A of the Principal Act add the following words after the words inam land, "and estate lands".

Chairman:—Amendment moved.

శ్రీ ఎ. ధర్మారావు — స్టేట్ లో పట్టాలు రావలసిన వారు చాలా మంది వున్నారు. అక్యుపెంట్ కు పట్టా ఇవ్వకపోతే ఎట్లా అన్యాయం? 4-20 సాయం

శ్రీ డి. వీరయ్య చౌదరి:—లీగల్ కాంప్లికేషన్స్ వుండి, కోర్టుల్లో వున్న వాటికి ఇవ్వలేము పట్టాలు. కాంప్లికేషన్స్ లేని వాటికి పట్టాలు ఇప్పిస్తామని అన్నాము.

Chairman:—The question is :

In proviso to sub-clase (b) of section 6A of the principal Act add the following words after the words 'inam land ; and estate lands.'..

(Pause)

The amendment was negatived.

Chairman:—The question is :

"That clause 4, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 4, as amended, was added to the Bill.

Clauses 5 and 6

Chairman:—There is an official amendment.

Sri D. Veeraiah Chowdary:—Sir, I beg to move :

"Re-number clauses 5 and 6 as clauses 6 and 7 respectively."

Chairman:—Motion moved.

The question is :

"Re-number clauses 5 and 6 as clauses 6 and 7 respectively."

(Pause)

The motion was adopted and clauses 6 and 7 were added to the Bill.

1989 సం. ఆంధ్ర ప్రదేశ భూమి హక్కుల రికార్డు మరియు పట్టాదారుల పాస్ పుస్తకముల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది).

Chairman :—There are no amendments to clause 1, enacting formula and long title.

The question is :—

" That clause 1, enacting formula and long title do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and clause 1, enacting formula and long title were added to the Bill.

Sri D. Veeraiah Chowdary :—Sir, I beg to move :

" That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1989 be passed. "

Chairman :—Motion moved.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:—స్టాంపు డ్యూటీని రద్దు చేయుమని కోరుతున్నాను.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—స్టాంపు డ్యూటీ దాదాపు నాలుగు సాగులు సోదర సభ్యులలో సుదీర్ఘంగా, కుణ్ణంగా ఈ విషయం మీద డిస్కస్ చేయడం జరిగింది. ఎప్పటి ప్పుడు పత్రికల ద్వారా, వ్రాతమూలకంగా వివరణలు కూడా ఇవ్వడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ సలహాలు కూడా ఇవ్వడం జరిగింది. వారసత్వం సంబంధించిన వాటికి రిజిష్ట్రేషన్ చేయువలసిన అవసరం లేదు. అమ్మకాలు, కొనుగోలు ఏవయితే వున్నాయో, వాటికి సంబంధించినవి మాత్రమే రిజిష్ట్రేషన్ ఆనాడు ఎప్పుడయితే అమ్మకొన్నారో, కొనుక్కొన్నారో, ఆనాటి వాల్యూని బట్టి రిజిష్ట్రేషన్ చేయవలసిన అవసరం వుంది.

శ్రీ పి. శ్రీరాములు :—రైతులకు చాల ఇబ్బందుబుగా వున్నాయి. ఈవాళ కొనుగోలు చేసే వారు ఎవరు ? మంత్రిగారు దయచేసి......

(ఇంటరప్షన్)

శ్రీ డి. వీరయ్య చౌదరి :—కాని పునరాలోచన లేదు. దయచేసి......

(ఇంటరప్షన్)

శ్రీ పి. శ్రీరాములు:—దయచేసి మంత్రి గారు అర్థం చేసుకోండి. గ్రామ సీమల్లో కొన్న వాళ్ళు 80—90 శాతం పేద వారే. ఆ కొన్న వాళ్లకు ఎప్పుడో 10 సంవత్సరాల క్రింద వున్న వాల్యూని గట్టి, స్టాంపుడ్యూటీ కట్టమని అంటే అది న్యాయం కాదు. వారసత్వం వున్న వాటికి లేదని అంటే, అది చాలా తక్కువ కనీసం ఎకరానికి రు. 5 లేక రు. 10లు అయినా సమ్ టోటల్ గా మీరు పెట్టండి రిజిష్ట్రేషన్ ఫీజు కాకుండా. పర్ ఎకరాకు రు. 5 లు వసూలు చేయండి. దీనివ ల

ప్రభుత్వానికి వచ్చేది ఎక్కువగా కూడా వుండదు. గ్రామాల్లో కన్ఫ్యూజన్ ఎక్కువగా వుంది. గ్రామాల్లో రైతులు వస్తున్నారు. 30 శాతం కూడా పట్టా బుక్స్ కాలేదని అంటే, మీకు అధికారులు ఏవిధంగా రిపోర్టు ఇచ్చారో తెలియదు కాని నమ్మటోటల్‌గా రు. 5 లు అందరికి వసూలు చేయండి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ విషయంలో చాలా వివరంగా చర్చించిన తరువాతనే నిర్ణయం చేయడం జరిగింది. వాస్తవంగా వాళ్లకు మార్కెట్ రేటు ప్రకారం రిజిస్ట్రేషన్ చేయవలసిన అవసరం వున్నా కూడా రైతాంగం పట్ల సానుభూతిని, రైతాంగం వ్యవస్థ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆ నాటి మార్కెటు వాల్యూ ప్రకారం రిజిస్ట్రేషన్ చేయడానికి చట్టములో అవకాశం కల్పించడం జరిగింది. అందువల్ల పునరాలోచన చేయవలసిన అవసరం లేదని మనవి చేస్తున్నాను.

Chairman :—The question is :

" That the Andhra Pradesh Record of Rights in Land and Pattadar Pass Books (Amendment) Bill, 1989 be passed. "

(Pause)

The motion was adopted and the Bill was passed.

## 1989 సం. ఆంధ్ర ప్రదేశ్ సాగు నీరు ప్రాజెక్టుల (ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు, (1989 సం. 35 వ నెం. ఎల్. ఎ. బిల్లు)

Minister for Revenue (Sri D. Veeraiah Choudary):—

Sir, I beg to move :—

" That the Andhra Pradesh Irrigation Projects (Special Tax) (Repeal) Bill, 1989 be taken into consideration. "

Chairman :—Motion moved.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఆంధ్ర ప్రదేశ్ సాగునీరు ప్రాజెక్టు (ప్రత్యేక, భూమి పన్ను) 1976—దాని క్రింద ఉన్నత న్యాయ స్థానం 1979లో ఇచ్చిన తీర్పు దృష్ట్యా, అప్పటి నుండి కూడా ఈ విషయంలో ఎప్పటికప్పుడు ప్రభుత్వము నిర్ణయాలు తీసుకొంటూ, పునరాలోచన చేస్తూ, వచ్చిన సందర్భంలో ఈనాడు సభ్యులంతా రైతుల పట్ల సానుభూతితో వున్నారు. అదే విధంగా ప్రభుత్వము కూడా రైతుల పట్ల సానుభూతితో రైతాంగ వ్యవస్థలో వున్నటువంటి వాస్తవాలను దృష్టిలో పెట్టుకొని ఈ చట్టాన్ని రద్దు చేయడానికి నిర్ణయించడం జరిగిందని తమద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

1989 సం ఆంధ్ర ప్రదేశ సాగునీరు ప్రాజెక్టు
(ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు.
(ఆమోదించబడినది).

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— ఈ చట్టాన్ని రద్దు చేస్తున్నామని అన్నారు, బాగానే వుంది. ఎక్కడిదో 1990 నాటిందో ఎక్కడిదో తెచ్చి పెడతామని అంటే అదెక్కడి పంచాయితండి? దానిలో ఏముంది? దీనిలో ఏముంది చెప్పమనండి. రద్దు చేయడంవల్ల ఎంత ఆదాయం పోతుందో చెప్పమనండి? వచ్చే దీనివల్ల ఎంత ఆదాయం వస్తుంది? చెప్పమనండి. పాత చట్టాన్ని ఎపుడో బ్రిటీషు వారు, నైజాం చేసింది ఎందుకు మరల దేవులాడుకొని తెస్తున్నారో అర్థం కావడం లేదు. అది చెప్పండి. రద్దు చేసిన తరువాత అది మరల ఎందుకు సార్?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—హైకోర్టులో సెక్షన్ 3 ప్రకారం పన్నులు వసూలు చేయడానికి ప్రభుత్వానికి అధికారము ముందనే విషయాన్ని కోర్టు కూడా ధృవీకరించింది. అయితే దీనిలో ముఖ్యంగా సెక్షన్ 4 క్రింద కలెక్టరుకు కమీషనర్‌కు వున్నటువంటి అధికారాన్ని తహశీల్‌దారుకు కూడా ఇవ్వాలని ప్రశ్నించడం జరిగింది......

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—నేను అడిగింది వేరే సమస్య. ఫయినాన్షియల్ మెమొరాండం తీసివేయడంవల్ల మీకు ఎంత పోతున్నది? ఈ చట్టం వల్ల ఎంత వస్తున్నది?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఈ చట్టము అమలులోకి వస్తే సాలీనా రూ. 40 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది ఈ చట్టానికి తిరిగి సవరణ తెచ్చి ఆమోదం చేస్తే, 400 కోట్లరూపాయల బకాయీలను రైతాంగం ప్రభుత్వానికి చెల్లించవలసి వుంటుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఇప్పుడు మీరు పెట్టే పాత చట్టం వల్ల -అదేమో పాత చట్టం రద్దు చేసి, ఇప్పుడు యింకొకటి తెస్తున్నారు అవునా? మరొక చట్టము ఎంత వస్తుందని నిన్ననే వ్రాశారు కదా? ఏ చట్టము వర్తిస్తుంది?

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఈ చట్టము కాదు. వేరే చట్టము వస్తుంది?

శ్రీ ఎ. ధర్మారావు :—ఇప్పుడు వున్నది తీసివేస్తే, ఇంతకు ముందు ఇలాంటిది వున్నదో లేక దానికి పారెలల్‌గా వుందో—యింకో దాన్ని అప్లయి చేయడానికి సెక్షన్ 8 ఆఫ్ జనరల్ క్లాజ్ యాక్ట్ క్రింద అప్లయి అవుతుందా? దానిద్వారా ఎంత పన్ను పడుతుంది? కాస్త వివరించండి.

చైర్మన్ :— ఇప్పుడిది రిపీల్ చేస్తే, ఇప్పుడున్న ఎగ్జిస్టింగ్ యాక్ట్ వల్ల రూ. 40 కోట్ల ఆదాయం ప్రభుత్వానికి వస్తుంది.

4—30 గం. సాయంత్రం శ్రీ ఎ. ధర్మారావు :—సెక్షన్ 8, జనరల్ క్లాజెస్ పట్టు ప్రివేల్ అవుతుందని చెప్పారు, అది ప్రివేల్ అవుతుంది అంటే ప్రీవియస్‌గా ఉన్న సిస్టమ్ అప్లయి అవుతుందని అర్థము. ప్రీవియస్‌గా ఉన్న సిస్టమ్ ఏమిటి?

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ సాగునీరు ప్రాజెక్టుల (ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు.
(ఆమోదింపబడినది).

శ్రీ ఎం. ఓంకార్ :— మీరు 1976 చట్టమును ఉపసంహరించుకున్నారా? ఏదో ఒక చట్టము ఉంటే ఒక చట్టము రద్దు అయింది అనుకుందాము. రెండు ఉంటే ఒకటి పోయింది, ఒకటి ఉంది అనుకుంటాము. ఉపసంహరించుకోవడం ద్వారా క్రింద ఒక మాట ఏమిటి అన్నారంటే-In order to get over th effects of the above judgment it was initially decided to amend Section 3 of the Act, suitably. However, on a reconsideration of the matter, it has been decided to completely do away with the levy of special land tax by repealing the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) Act, 1976. అంటే మీరు మొత్తంగా ఎడిషనల్ టాక్సు అంతా ఎత్తివేసినాము అని హామీ చెప్పారు. అయితే ఇప్పుడు అసలులో ఉన్న చట్టము ఏమిటి? దాని పేరు ఏమిటి చెప్పండి?

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— ఆ చట్టము ఏది?

శ్రీ ఎం. ఓంకార్ :— ఇప్పుడు అసలులో ఉండే చట్టము పేరు చెప్పండి.

శ్రీ ఎ. ధర్మారావు :— దీనిని రద్దు చేశారు సంతోషిస్తున్నాము. సెక్షన్ 8 జనరల్ ఏక్టు ప్రివేల్ అవుతుందన్నారు. దానిని కూడ తీసివేస్తే ఏమీ గొడవ లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— సెక్షన్ 8 జనరల్ క్లాజెస్ ఏక్టు ఏమిటి?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అధ్యక్షా, ఇది 1976 చట్టానికి సంబంధించినటువంటి అంశం. అందువల్ల దీనిక్రింద దానిని రద్దు చేసుకోవడం జరిగిందన్న విషయాన్ని స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆ విధంగా సెక్షన్ 8 జనరల్ ఏక్టు క్రింద, ఏ.పి. ఇర్రిగేషన్ ఏక్టు క్రింద ఈనాటి వరకు ఏమైనా చేసి ఉంటే ఆ కార్యక్రమం చట్టం వేరేదాని క్రింద ఉంది తప్ప దీని క్రింద మాత్రం కాదు. ఇది క్రొత్త టాక్సు క్రింద వస్తుంది.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :— ఆ 8 క్రింద మనకి వర్తించేది ఏమిటి ? వర్తించితే ఏమి తగులుతుంది? తగిలేది ఏమిటి? అది ఎంత వస్తుంది?

శ్రీ వి. శ్రీరాములు :— కొండ నాలికకు మందు వేస్తే ఉన్న నాలిక ఊడిపోయినట్టు.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— రిపీల్ ఆఫ్ ఏక్టు క్రింద ఇంతవరకు ఏమైనా చర్య తీసుకుని ఉంటే దానిని మళ్ళీ పునశ్చరణ అవసరం లేదు. దానికి వాల్యూ ఉంటుంది. ఇదివరకు జరిగింది జరిగిపోయింది. దానిని మళ్లీ చేసే అవసరం ఉండకుండా ఉంటుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— నాకు రెండు విషయాలు అర్థము చేయించండి. మొట్టమొదట ఏమిటంటే జనరల్ క్లాజెస్ ఏక్టు సెక్షన్ 8 గాని, మరొక ప్రకారంగా

గాని అసలు ఇప్పుడు అమలులో ఏమి చట్టము ఉంది? దాని పేరు ఏమిటి ? రెండవది ఫైనాన్సియల్ మెమోరాండం ప్రతి బిల్లుకి ఉంటుంది. ఇప్పుడు మీరు ఈ చట్టాన్ని ఉపసంహరించడం ద్వారా మనకు ఫైనాన్షియల్‌గా లాభము వస్తుందా? నష్టము వస్తుందా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇప్పుడు దీని క్రింద ఎరియర్సు ఉన్నాయి. ఇంతవరకు వసూలు చేయలేదు కాబట్టి కొత్తగా ఫైనాన్షియల్‌గా లాస్ అయ్యేది లేదు.

శ్రీ ఎం. ఓంకార్ :— ఎరియర్సు ఎన్ని ఉన్నాయి ? దీని ద్వారా ఎంత పోతున్నదో చెప్పాలి కదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— 400 కోట్ల రూపాయలు ప్రభుత్వము వసూలు చేయకుండా ప్రభుత్వం నిలుపుదల చేసినట్టు అవుతుంది అని చెప్పాను.

శ్రీ ఎం. ఓంకార్ :— మినిష్టరు గారు చెప్పిన దాని ప్రకారంగా 400 కోట్ల రూపాయలు బకాయిలు మనం వదులుకుంటున్నామనా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— అవునండి.

శ్రీ ఎం. ఓంకార్ :— మరి ఫైనాన్షియల్ మెమోరాండంలో తెల్పాలి కదా. ఇప్పుడు అమలులో ఉన్న చట్టము అమలులో ఉన్నట్టా ? దాని పేరు ఏమిటి ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— పూర్వపు ఇరిగేషను చట్టము ఇప్పుడు రివైవు కాదు. రద్దు చేసిన తరువాత దాని ప్రకారం కొత్త టాక్సు వసూలు చేయలేము.

శ్రీ ఎం. ఓంకార్ :— దాని పేరు నంబరు లేదా?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— 1976 క్రింద వసూలు చేస్తున్నాము.

శ్రీ ఎం. ఓంకార్ :— దానిని రద్దు చేశామా? ఇంక ఏమీ లేదు వీటి తరవాత చట్టము మీద ?

చైర్మన్ :— ఆంధ్రప్రదేశ్ ఇర్రిగేషన్ ప్రాజెక్ట్సు స్పెషల్ లాండ్ రిపీల్ బిల్.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—ఇది బెటర్‌మెంటు టాక్సుకి సంబంధించింది.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇందులో ఎక్కడయినా బెటర్‌మెంటు అనే పేరు ఉంటే అది మా దృష్టికి పడకపోతే తప్పు మాది.

శ్రీ సి. ఆనందరావు :— ఒకసారి ఒక పక్షు ఉంటుంది. దానిలో ఒక లేటు ఉంటుంది. కాబట్టి పక్షు పోతే అది పోతుంది.

1989 సం. ఆంధ్ర ప్రదేశ సాగునీరు ప్రాజెక్టుల
(ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు.
(ఆమోదింపబడినది).

శ్రీ ఎం. ఓంకార్ :— ఈ స్పెషల్ లాండు పన్ను 1976 లో వర్తించ బడే ప్రాజెక్టులు ఏవి అని చెప్పారు ? ఆ నోటిఫికేషన్ హైకోర్టు కొట్టివేసింది కూడ. కారణం ఏమిటంటే మీరు నోటిఫికేషన్ ద్వారా ఫలానా ఫలానా ప్రాజెక్టులు అన్నంత మాత్రాన చెల్లదు అని అన్నారు. ఏ ప్రాజెక్టులను దృష్టిలో పెట్టుకుని నోటిఫై చేశారు. 400 కోట్ల రూపాయలు ఏ రకంగా బకాయిలు తేలినవి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— 30 లక్షల రూపాయలు మించిన విలువ అదే రకంగా 20 లక్షల విలువకు సంబంధించిన వాటిని నోటిఫికేషన్ ఇచ్చారు. వాటికి సంబంధించినటువంటి చట్టము.

శ్రీ ఎం. ఓంకార్ :— అంటే కాస్టు ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ టాంకు 30 లక్షలు, 20 లక్షల రూపాయలు మించబడ్డ చెరువులు అన్నిటికి ఇది వర్తిస్తుంద న్నారు ; ఈ స్పెషల్ లాండు టాక్సు. అది ఇప్పుడు రద్దు అయింది

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— ఇప్పుడు సాధారణ ఖండముల చట్టము 1891 సెక్షన్ 8 వర్తిస్తుంది అన్నారు. అది ఏమిటి అని అడిగితే అది చెప్పడం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— ఇంతకు ముందు స్పీకరు గారు ఒక రూలింగు ఇచ్చారు. బిల్లు సందర్భంలో డాక్యుమెంట్లు ఏవైనా ఉంటే అవి అన్నీ కూడ మాకు సర్క్యులేట్ చేయాలని. ఇప్పుడు అవి ఏవీ లేకుండా కళ్లు మూసుకుని బిల్లు పాస్ చేయండి అంటే ఎట్లా ?

శ్రీ డి. వీరయ్య చౌదరి :— దీనిలో ఫైనాన్షియల్ కమిట్‌మెంటు లేదు కదా. 4.40 గం. సాయంత్రం

శ్రీ వి. శ్రీరాములు :—ఇక్కడ సెక్షను 8 జనరల్ క్లాజెస్ యాక్టు విల్ అప్లయి అన్నారు. అదేమిటో మాకు తెలియాలి.

( యింటరప్షన్ )

శ్రీ వి. ధర్మారావు :—ఏదయినా ఒక చట్టమును రద్దు చేసినప్పుడు అంతకుపూర్వం ఉన్న చట్టం ఏమిటో మాకు తెలియాలి కదా ? సెక్షను 8 జనరల్ క్లాజెస్ యాక్టు అంతకు పూర్వం ఏమి రిపీల్ చేస్తున్నారో మాకు కావాలి.

శ్రీ డి. వీరయ్యచౌదరి :—అంతకుముందు ఏ చట్టము లేదు. కొత్తగా 1976 లో చట్టం చేయడం జరిగింది, అది మెడ్యూల్ షెడ్యూల్ వీరియోడ్‌ను దృష్టిలో పెట్టుకొని చేయడం జరిగింది. 25,30 లక్షలు క్యూసెక్కుల ఫ్లో కలిగిన రిజర్వాయర్సుకు సంబంధించిన వాటికి బెటరుమెంటు టాక్సు వేసేదానికి యిది వర్తిస్తుంది.

1989 ఎం ఆంధ్ర ప్రదేశ సాగునీరు ప్రాజెక్టుల
(ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు.
(ఆమోదింపబడినది).

Chairman :— Upon such repeal, the provisions of section 8 of the Andhra Pradesh General Clause, Act, 1981 shall apply...... అని అన్నారు కాబట్టి ఆ 'షల్ అప్లయి' అనేది ఏ యాక్టుకు అప్లయి అవుతుందో కావాలి. ఇదివరకు యాక్టు లేనిది యీ ప్రొవిజన్ ఎందుకని అంటున్నారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి .— 1891 లో ఆంధ్రప్రదేశ్ ఎక్కడ ఉంది. ఈ చట్టములో ఆంధ్రప్రదేశ్ జనరల్ క్లాజెస్ యాక్టు 1891 అని ఉంది. అది మాకు అర్థం కావడంలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఈ బిల్లును మేము పాస్ చేయాలనే ఉంది. కాని ఇంతకుపూర్వం ఉన్న 8 యాక్టు లో ఏమి ఉన్నదో మేము తెలుసుకోవాలి కదా ?

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి (నర్సాపూర్) :— ఈ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషను ప్రాజెక్ట్సు స్పెషల్ లాండు టాక్సు రిపీల్ యాక్టుకు సంబంధించి స్పెషలు లాండు టాక్సును హైకోర్టు కొట్టివేసినది? 1986 లో స్పెషలు టాక్సు యాక్టు చేశారు. దానిని హైకోర్టు కొట్టివేశారు. దాని స్థానంలో This Act may be called the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) (Repeal) Act, 1989 ఇది పునరుద్ధరింపబడుతోంది. అదేమిటో స్పష్టంగా మాకు చెప్పాలి.

శ్రీ డి. వీరయ్య చౌదరి :— ఇదివరకు ఉన్న మద్రాసు యాక్టును ఆంధ్రప్రదేశ్ యాక్టు క్రింద మార్పడం జరిగింది సెక్షను 8 క్రింద బెటరుమెంటు టాక్సు వేయడానికి యిది ఉద్దేశించబడింది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా; ఆంధ్రప్రదేశ్ ఫారమ్ అయిన తరువాత మనం జనరలు క్లాజెస్ యాక్టు కాని ఏ యాక్టు కాని ఆంధ్రప్రదేశ్ తెలంగాణా ఏరియా, ఆంధ్రప్రదేశ్ ఆంధ్రా ఏరియా టోటలుగా అయితే ఆంధ్రప్రదేశ్ యాక్టు అన్నాము. మద్రాసుకు బదులు ఆంధ్రప్రదేశ్ వచ్చింది ఆంధ్రప్రదేశ్ యాక్టు బట్టి తెలంగాణా ఏరియా అన్నారు, 1318 ఫసలీ, 1340 ఫసలీ క్రింద అవి కావచ్చును, దానిని యిక్కడ యిస్యూ చేసి డిస్కషన్ చేయవలసిన అవసరంలేదు. మద్రాసు యాక్టు అని ఉంటే ఆంధ్రప్రదేశ్ అని ఎమెండుమెంటు తెచ్చుకున్నాము. దీని అర్థము, ఏమిటంటే తెలంగాణాకు సంబంధించి అప్పటి మద్రాసు యాక్టు అని అర్థము కనుక దీనిమీద ఎక్కువ డిబేట్ అక్కరలేదు. ఇట్ యీజ్ డీమ్డ్ యీక్వల్ టు ఆంధ్రప్రదేశ్ యాక్టు.

శ్రీ సి. ఆనందరావు :— ఇది మొదటిసారి తెచ్చిన యాక్టు కాదు. దీనికి ముందే ఒక యాక్టు ఉంది.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :— ఈ యాక్టులోని రహస్యం ఏమిటో చెప్పండి. రహస్యం ఏమిటంటే 1976 లో యాక్టు చేశారు. ఈ స్పెషల్ జనరల్

1989 సం. ఆంధ్రప్రదేశ్ సాగునీరు ప్రాజెక్టు
(ప్రత్యేక భూమి పన్ను) (రద్దు) బిల్లు.
(ఆమోదించబడినది).

ల్యాండుటాక్సు విషయంలో హైకోర్టు కొట్టివేసినది. దాని స్థానంలో ఇప్పుడు మీరు పెట్టేదేమిటంటే-This Act may be called the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) (Repeal) Act, 1989. దాని స్థానంలో యిది పునరుద్ధరింపబడుతున్నదని స్పష్టంగా చెప్పబడుతున్నది.

శ్రీ డి. వీరయ్య చౌదరి :—1891 చట్టం వివరణ చెప్పడం జరిగింది. తరువాత 1976 సంవత్సరంలో గవర్నమెంటు మెద్యూలీ పీరియాడ్‌కు సంబంధించి 30 ఎకరాలు విలువచేసే ఏది అయితే ప్రాజెక్టు ఉన్నాయో వాటికి చట్టము చేశాము. హైకోర్టులో జడ్జిమెంటు వచ్చిన తరువాత ప్రభుత్వం దానిని చర్చించి దీనిని రద్దు చేయాలని చెప్పడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—కాబట్టి 8 లోనిది సెక్షన్ ఏమి ఉన్నదో దానిని సర్క్యులేట్ చేయమని మంత్రిగారికి చెప్పండి.

శ్రీ పి. ఆనందరావు :—1976 సంవత్సరంలో పన్ను వేసినదానిని రద్దు చేశారు. ఇప్పుడు టాక్సు వేయడంలేదని తెలుపుతున్నాను. Section 8-A General Clauses Act—"Where any Act to which this chapter applies, repeals any enactment by which the text of any previous enactment was amended by the express omission, insertion or substitution of any matter, then, unless a different intention appears, the repeal shall not affect the continuance of any such amendment made by the enactment so repealed and in operation at the time of such repeal." ఆ యాక్టు ఉన్నపుడు జరిగిన చర్యలను సేవ్ చేయడానికి సెక్షను 8 జనరల్ యాక్టు అప్లయి అవుతుంది అని చెప్పడం జరిగింది. అంతేగాని అంతకు ముందు యాక్టు రిపీల్ అయితే యిది రివైవ్ అవుతుంది అనేది కాదు. అంతకు ముందు ఉన్న దానిని దీనితో రిపీల్ చేస్తున్నాము.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, గౌరవసభ్యులను బాధపెడుతున్న విషయం ఏమిటంటే, తమరు ఆంధ్రప్రదేశ్ యిరిగేషన్ ప్రాజెక్టు స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ రిపీల్ యాక్ట్ ఆఫ్ 1989 అని ఒక బిల్లును యింట్రొడ్యూస్ చేశారు. ఇది ఏమి రిపీల్ చేస్తుంది? ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజెక్టు స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ యాక్ట్ ఆఫ్ 1976 ను రిపీల్ చేస్తూ ఈ బిల్లును పెట్టారు. ఆంధ్రప్రదేశ్ జనరల్ క్లాజెస్ యాక్టు ఆఫ్ 1891 షల్ అప్లయ్ టు సెక్షన్ 8 అని చెప్పాను. సభ్యులు తెలుసుకోగోరేది ఏమంటే . . . . 4-50 సా

చైర్మన్ :—మినిష్టర్‌గారు చదివి చెప్పారు ఆల్‌రెడీ.

శ్రీ పి. వెంకటపతి :—ఏదో ఒక చట్టం అక్కడ వచ్చింది. అందులో వున్న ప్రధానమైన అంశాలు, వివాదాలు, వీటి గురించి సభ్యులు మాట్లాడారు. కానీ సాంకేతిక కారణాలు, ఏ పదం ఎక్కడ వాడాలి, బ్రాకెట్‌లో ఎందుకు పెట్టారు,

మొదలైన విషయాల్లో పెద్దలు రామచంద్రా రెడ్డి గారు, మొదలైన వారు చెప్పింది విని, టెక్నికల్ సవరణలు ఏవయినా వుంటే చేసుకోవచ్చు. టెక్నికల్ సవరణ అనేది కాకుండా, అదేదో మొత్తం మునిగిపోతున్నది అన్నట్లు గొడవ చేయడం ఏమీ బాగా లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :— అపోజిషన్ చెప్పేద తా తప్పనుకుంటే ఎలా?

శ్రీ పి. వెంకటపతి :— మా శక్తి సామర్థ్యములను వేరేగా కేంద్రీకరించకుండా, వీటి మీద కేంద్రీకరిసే పనులు మనం అనుకున్నట్లుగా పూర్తి అవుతాయి.

శ్రీ డి. శ్రీపాదరావు :— అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ రిపీల్ బిల్ అని అన్నారు. దిస్ యాక్ట్ మే బీ కాల్డ్ ఆంధ్రప్రదేశ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ యాక్ట్ స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ రిపీల్ యాక్టు 1980 అని అన్నారు. పదం తీసి వేయకుండా స్పెషల్ ట్యాక్స్ అని ఎందుకు అన్నారు? జనరల్ యాక్టు లోని క్లాజ్—8 కి కూడా ఆంధ్రప్రదేశ్ వుండా? అనేది తరువాతి సంగతి. మీరు తీసివేసిన దాంట్లో ట్యాక్స్ వున్నట్లుగా టెక్నికల్ గా కూడా అర్థం అవుతుంది. మీరు ఎప్పుడయితే స్పెషల్ ల్యాండ్ ట్యాక్స్ అన్నారో దానికి మీరు ఎందుకు ప్రొవిజన్ పెట్టారు? అప్పుడు ల్యాండ్ ట్యాక్స్ వున్నట్టే అవుతుంది కదా. క్లాజ్-8 ఆఫ్ ది జనరల్ యాక్టు అన్నప్పుడు 'ఆంధ్రప్రదేశ్' మెన్షన్ చేయవలసిన విషయంలో స్పీకర్ గారికి కూడా డౌట్ వచ్చింది.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లును యింట్రడ్యూస్ చేసినట్లా? ఇప్పుడు డిస్కషనా?

చైర్మన్ :— మీరు డిస్కస్ చేశారు. మంత్రిగారు సమాధానం యిచ్చారు. ఇప్పుడు మీరు మాట్లాడిందంతా డిస్కషన్ కాదా. ఇంకా చాలా బిల్సు వున్నాయి. నేను కన్సిడరేషనులోకి తీసుకొని పాసు చేయడం జరుగుతుంది.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :— అధ్యక్షా, నా డౌట్ క్లారిఫై చేయండి బిల్లును యింట్రడ్యూస్ చేసిన తరువాత, ప్రతి పార్టీ నుండి ఒకరిని మాట్లాడమని అడుగుతారు కదా. ఆ విధంగా మాట్లాడతారా, చెప్పండి. బిల్లును కన్సిడరేషనులోకి తీసుకోకముందు కొన్ని టెక్నికల్ పాయింట్సును రెయిజ్ చేయడం జరిగింది. దాని అర్థం బిల్లు గురించి మాట్లాడినట్లు కాదు.

చైర్మన్ :— ఇది రిపీలింగ్ బిల్ మాత్రమే. ఇంత చిన్న బిల్లుకు డిస్కషన్ ఎందుకు?

The question is :

" That the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) (Repeal) Bill, 1989 be taken into consideration."

The Motion was adopted and the Bill was considered,

Clauses 2, 1, Enacting formula and Long Title

Chairman:—The question is :

" That Clauses 2, 1, enacting Formula and Long Title do stand part of the Bill."

(pause)

The Motion was adopted and Clauses 2, 1, Enacting Formula and Long title were added to the Bill

Sri D. Veeraiah Chowdary:- Sir, I beg to move :

" That the Andhra Pradesh Irrigation Projects (Special Land Tax) (Repeal) Bill, 1989 be passed."

Chairman:—Motion moved.

The question is :

"That the Andhra Pradesh Irrigatio Projects (Special Land (Tax) Repeal) Bill, 1989 be passed."

(Pause)

The Motion was adopted and the Bill was passed.

1989 సం ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీల (రెండవసవరణ) బిల్లు
(1989 సం. పు 27 నెం. ఎల్. ఎ. బిల్లు.)

Sri P. Chandrasekhar;— Sir, I beg to move :

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1989 be taken into consideration."

Chairman:—Motion moved.

శ్రీ పి. చంద్రశేఖర్ :— అధ్యక్షా, మనకు 1964 గ్రామ పంచాయతీల చట్టం ప్రకారంగా కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో టౌన్‌షిప్ కమిటీలను చేసుకోవడానికి ఆస్కారం వుండేది. ఈ పరిస్థితుల్లో టౌన్‌షిప్ కమిటీలను చేసుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన స్థలాలను కేటాయించడం జరిగింది. ఆ స్థలాలతో పాటు ఇప్పుడు ప్రాజెక్టు ఏరియాలను కూడా చేర్చాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. దాని ప్రకారమే చేయడం జరిగింది. ఇదివరకు టౌన్‌షిప్ కమిటీలు

మిగతా గ్రామపంచాయతీలకు మాదిరిగానే ఎలక్షను జరిగేది. కానీ ఎలక్షన జరుగకుండా టౌనుషిప్ కమిటీని ప్రభుత్వమే నామినేట్ చేయాలని, దానిలో ఒకరు చైర్మన్‌గా వుండాలని, మిగతా ఐదుమంది అక్కడ వుండే అఫిషియల్స్ మెంబర్స్‌గా వుండాలని మిగతా ఐదుమంది సభ్యులు నాన్ అఫిషియల్ మెంబర్స్‌గా వుండాలని కోరడం జరిగింది. అదే విధంగా ఈ కమిటీకి టరం స్పెసిఫిక్‌గా పెట్టకుండా ఈ కమిటీ ఎంతవరకు సమర్థవంతంగా పని చేస్తే అంతవరకు దాన్ని వుంచడానికి, దాన్ని ప్రభుత్వ ఆనధీనంలో వుంచుకోవడానికి నిర్దేశించి ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది క్రొత్తగా ఐదు ప్రదేశాలకు వర్తింపచేయాలని కూడా ప్రపోజల్స్ పెట్టాము. దీన్ని సభ్యులు ఆమోదిస్తే వర్తింపజేస్తాము.

శ్రీ ఎ. ధర్మారావు :— అధ్యక్షా, టౌనుషిప్ కమిటీలను కాన్‌స్టిట్యూట్ చేయడం మంచిదే. వ్యతిరేకించవలసిన పని లేదు. సమర్థించవలసిందే, కాని కమిటీస్ టైమ్ లిమిట్ లేకుండా యిన్‌డెఫినైట్‌గా కానిస్టిట్యూట్ చేయడం మంచిది కాదు. అచ్చంగా అఫిషియల్స్‌తో కాన్‌స్టిట్యూట్ చేసినట్లయితే టైమ్ లిమిట్ లేకపోయినా బాగానే వుండేది. నాన్ అఫిషియల్స్‌ను కొంతమందిని పెట్టినప్పుడు టైమ్ లిమిట్ తప్పనిసరిగా వుండవలసిన అవసరం వుంది. నాన్ అఫిషియల్స్‌ను ప్రభుత్వం నామినేట్ చేసేటప్పుడు పక్షపాతం చూపించే అవకాశం వుంది. ఈనాడు ప్రతి విషయంలో మేమేదో అంటున్నామని అంటున్నారు. ఈనాడు రాజకీయాలు జొప్పించకుండా రాజకీయ ప్రయోజనాలకోసం కాకుండా, ఆబ్జెక్టివ్‌గా ఆలోచించి చేసేది కనబడడం లేదు. కాబట్టి నామినేట్ చేసేటప్పుడు తమ పార్టీ క్యాండిడేట్స్ అని కాకుండా, టౌనుషిప్‌ను డెవలప్ చేసే సమర్థత, నిజాయితీ, కమిట్‌మెంట్ వున్న మనుషులను నామినేట్ చేస్తారని ఆశిస్తున్నాము. ఈ మేరకు మినిస్టర్ గారి నుండి ఎస్యూరెన్సు అడుగుతున్నాము. ఈ సందర్భంగా అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాస్ కాన్‌స్టిట్యూట్ అయ్యాక వున్న పరిస్థితిని వివరిస్తాను. వైజాగ్, హైదరాబాదు, విజయవాడ, గుంటూరు, తెనాలి, అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాస్‌గా కానిస్టిట్యూట్ అయ్యాక అయ్యాయి. ఒక్కొక్క అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాలో కొన్ని వందల గ్రామాలు యిన్‌క్లూడ్ అయి వున్నాయి. విజయవాడ అర్బన్ డెవలప్‌మెంట్ ఏరియాలో 200 గ్రామాలు, రెండు, మూడు కానిస్టిట్యుయన్సీలు యిన్‌క్లూడ్ అయి వున్నాయి. ఈ కాన్‌స్టిట్యుయెన్సీస్‌కు అర్బన్ డెవలప్‌మెంట్ వల్ల ఒక్క నయాపైస ఉపయోగం లేదు. ఒక్క రోడ్డు వేయడం గాని, ఒక్క డెవలప్‌మెంట్ పని జరుగదు. లేని పోని పనిగా ఒక వైట్ ఎలిఫెంట్ లాగా వచ్చి పడ్డాయి. అర్బన్ డెవలప్‌మెంట్స్ ఏరియాస్, గ్రామాల్లో ఇదివరకు టౌన్ ప్లానింగ్ యాక్టు అప్లయ్ చేసినప్పుడు,

5—00 గం. సాయంత్రం

అంతా ఇదే పరిస్థితి ఏర్పడింది. పంచాయతీ గనుక వుంటే బిల్డింగ్ కట్టుకోవడానికి నామినల్ ఫీజు యివ్వడం, అంతా నామినల్‌గా జరిగిపోయేది. అటువంటి పరిస్థితుల్లో గ్రామాల్లో ఒక రైతు ఇల్లు కట్టుకోవాలంటే అర్బన్ డెవలప్‌మెంట్‌కు వెళ్లి పర్మిషన్ తీసుకోవాలి. ఎంతో కాలం పడుతుంది,

అది అప్లయి చేసి రూల్సు, దానికి కట్టే ఫీజులు ఇవీ అంతా ఉన్నది. అందుచేత పంచాయతీకి ఉన్న హక్కును తీసేసి అర్బన్ డెవలప్‌మెంటుకు చేయాలనడం అన్యాయం. మునిసిపల్ పరిసరాలలో ఉపయోగించారు అది వేరే విషయం. గ్రామ పంచాయతీల హక్కు మాత్రం తీసివేయడం, గ్రామ పంచాయతీలకు నష్టపెట్టడం, ఇన్‌కన్‌సిస్టెంట్‌గా ఉండి, విపరీతమైన కష్టనష్టాలకు గురి చేస్తున్నారు. తిరిగి గ్రామాలకు అప్పగించాలని ఈ సందర్భంగా మినిష్టరుగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ బిల్లు తెస్తున్నందుకు సంతోషంగా ఉన్నది. ఎందుకంటే, శ్రీశైలం, నాగార్జునసాగర్, పోచంపాడు ప్రాజెక్టులు రాష్ట్రంలో ఎన్నో ఉన్నాయి. పంచాయతీ బోర్డు లేదు ఏమి లేదు. అటువంటి వాటికి లోకల్ బాడీ ఏర్పాటు చేయడం మంచిది. యీ బిల్లు చేసిన తరువాత ఏమవుతుందంటే—ఏదో నామినేటెడ్ బాడీ అన్నారు. ఎక్కువలో ఎక్కువ లోకసభ సభ్యుడిని, శాసన సభ్యుడిని — ఇద్దరిని పెట్టారు అని అనవచ్చు. నాగార్జునసాగర్ ప్రాంతంలో చీఫ్ ఇంజనీరు ఉంటారు బాగానే ఉన్నది. మీరు నామినేట్ చేసిన అధ్యక్షులే ఎందుకు ఉండాలి? అక్కడ ఓట్లు లేవా? ఓటర్స్ లిస్టు లేకనా? ఓటింగు ఎందుకు పెట్ట కూడదు? ఎన్నుకోబడిన మెంబర్లను, అక్కడున్న అధికారులను పెట్టండి. అది ఎక్కువ ప్రయోజన కరంగా ఉంటుంది. పంచాయతీల్లాగా 5 సంవత్సరముల టరమ్ పెట్టండి? ఇంకా బాగుంటుంది. ఆ విధంగా చేయండి? ఆ విధంగా లేకుండా అంతా నామినేషన్ పైన చేస్తున్నారు. ఈ నామినేషన్‌లో పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ వీరందరినీ పెడతారు. జిల్లాలో నాలుగు వస్తే ఎన్నిటికి అని ఎటెండు అవుతారు? వీరు ఎవరూ ఎటెండు కారు. చివరికి చీఫ్ ఇంజనీరు పరిపాలనకు వస్తుంది. దీని వల్ల ప్రయోజనం ఏమి ఉన్నది? నామినేటెడ్ సభ్యులలో ఒక లేడి అని చెప్పారు. హరిజనులు, గిరిజనులు ఎవరు ఉండకూడదా? ఉంటే మీకు ఏమి అయినా ఇబ్బందా? అది ఎందుకు పెట్టరు? యీ రిజర్వేషన్ ఏమి అయింది? వారు ప్రజలు కాదా? అందుకని ఎన్నిక పెట్టండి? ఎన్నికయ్యే పట్టణంలో ప్రజల్లో ఒక హరిజనుడు ఉంటే హరిజనుడిన్ని, గిరిజనుడు ఉంటే గిరిజనుడిని, గిరిజనుడు ఉండవచ్చు, ఉండకపోవచ్చు, ఆదేవిధంగా, బి సి ఇలాంటి వారికి ప్రాధాన్యత వచ్చేటట్లు ఎన్నిక జరిగేటట్లు, వారు బాధ్యత వహించేటట్లు ఉండాలి. కేవలం నామినేటెడ్ బాడీలు పెట్టే పద్ధతి వద్దు. మీరు ఏదో తాత్కాలికంగా నామినేట్ చేస్తే అభ్యంతరం లేదు. మొదటిసారి చేస్తున్నారు కనుక ఏడాదో, ఆరు నెలల్లో ఎన్నికలు పెట్టేవరకు పెట్టడం మంచిది. ఆ విధంగా ప్రయోజనం ఉంటుంది. ప్రజాస్వామ్య బద్ధంగా ఆలోచించుకోండి? ఎంత సేపూ నామినేట్, నామినేట్ అని ఆలోచన వద్దు. మీరు నామినేట్ చేయకున్నా వారి కింద నేఉన్నది. అటువంటప్పుడే మీరు మళ్ళీ చేస్తే ఏమీ ప్రయోజనం. ఎన్నికలు పెట్టి కమిటీ ఉంచండి?

మిగతా వాటి పద్ధతిలో, పంచాయతీ లేకున్నా, నోటిఫైడ్ మునిసిపాలిటీగానైనా వర్తించేట్లుగా ఏర్పాటుచేయండని మాత్రమే నేను కోరుతున్నాను. అది ఎక్కువగా ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పి సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. మల్లేష్ (ఆసిఫాబాద్) :—ఈ బిల్లు అసలు ఎందుకు పెట్టారో అర్థం కావడంలేదు. ఒకదిక్కు ప్రజాస్వామ్యం మీద నమ్మకం ఉందని చెప్పుతారు. నామినేషన్ పద్ధతిలో ఏదో రాజకీయ బలి పొందడానికి పెట్టినట్లు తప్ప దీనిలో ఇంకొకటి కనిపించడం లేదు. ఎందుకంటే, సొంత మనుష్యులను పెట్టుకునే ధోరణి కనిపిస్తున్నది. 'పనిలేని మంగలి పిల్లి తల కొరిగినట్లు' చేయడం జరిగింది. మునిసిపాలిటీల్లోగాని లేని స్థలాలలో ఇండస్ట్రియల్ ఏరియాస్‌లో నోటిఫైడ్ ఏరియాస్ కమిటీ అని ఉన్నాయి. దీనిలో మెనేజ్‌మెంటుకు సంబంధించినవారు, గవర్నమెంటుకు సంబంధించినవారు ఉండి, మరియు ఐదుగురు అనధికారులు కూడా ఉంటారు. ఇది లోపభూయిష్టకరంగా ఉన్నది. అసలు ఎందుకు పెట్టారో? అవసరంలేదు. మీరు పొద్దున లేచిన నుంచి సాయంత్రం నిద్రపోయేవరకు కూడా ప్రజాస్వామ్యం అనే మాటను చెప్పుతున్నారు, మీరూ, మీ నాయకుడుగాని ఎన్ని మాటలు చెప్పుతున్నా, యీ బిల్లు పెట్టేటటువంటి పద్ధతి మాత్రం చాలా లోపభూయిష్టంగా ఉన్నది. ఇది సరైంది కాదు. దీనిలో హరిజన, గిరిజనులకు, అదేరకంగా అక్కడ ఉండే ఇతర వర్గాల వారికి అవకాశం కల్పించాలి. అదేవిధంగా, నోటిఫైడ్ ఏరియా కమిటీల్లాగా మునిసిపాలిటీలాగా ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ఈ పద్ధతి బాగాలేదు.

శ్రీ డి. శ్రీపాదరావు :—ఈ ఫ్యాక్టనుబట్టి డౌట్స్ వస్తున్నాయి. గోదావరిఖని ఉన్నది, టౌన్‌షిప్ ఉన్నా కూడా అక్కడ ఏరియాలో మెంబర్లు ఉంటే తప్పా? ఆక్లాజు క్రింద తీసేసారు. దానికి దీనికి భేదము కనిపిస్తున్నది. మెంబర్ ఆఫ్ ది లోకసభ, 2,3 అసెంబ్లీ మెంబర్లు ఉంటారు; It is mentioned here that : "(i) The Member of the Lok Sabha in whose constituency the town-ship is located (ii) The Member of Legislative Assembly in whose constituency the township is located" నాదగ్గర ఎట్లా ఉన్నది అంటే, టౌన్‌షిప్ అంటే, గోదావరిఖని ఏ ఏరియాలో కలిపేటట్లు లేదు. నా గ్రామాలన్నీ మీ నోటిఫైడ్ ఏరియాలకు వచ్చాయి, అప్పుడు మెంబరు ఎవరు? కావాలి? కనుక, మీరు 10 గ్రామాలు నాతో కలిసినప్పుడు మిగతా ఇంకొక ఏరియా కలువనప్పుడు ఇద్దరు మెంబర్లను పెడితే బాగుంటుంది. అది కొద్దిగా క్లారిఫై చేయండి? ఏరియా ఎవరిది ఉన్నా, వారు మెంబరు ఉంటే బాగుంటుందని సూచిస్తున్నాను. ఎలక్షన్స్ కండక్టు చేస్తే బాగుంటుంది. నోటిఫైడ్ ఏరియా, మునిసిపాలిటీకి సంబంధించి పేరాలో ల్యాప్స్ లెవ్ మీద చేస్తున్నారు. కనుక అటువంటి ఎం.ఎల్.ఏ.లను మెంబర్లుగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. వెంకటపతి—అధ్యక్షా, మా పార్టీ అభిప్రాయాలు రాఘవరెడ్డిగారు చెప్పారు. ముఖ్యమైన ఒకటి రెండు విషయాలు మీ ద్వారా మనవిచేస్తా

ఏమిటంటే ఇటువంటి చట్టాలు, వాటికి సవరణలు చేసేటప్పుడు తమ ముందు ఈ చట్టానికి చేయవలసిన సవరణలు ఇంకా ఏమైనా ఉన్నాయా, తరువాత ప్రభుత్వానికి ఇంతకుముందు అనేక వర్గాలకు సంబంధించినటువంటి ప్రజలు ఇచ్చినటువంటి విజ్ఞాపనపత్రాలు, ఇతరత్రా ఏమైనా ఉన్నాయా అంటే ఉదాహరణకు కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఇది కౌన్సిల్ అన్నారు. కౌన్సిల్, కౌన్ కమిటీ ఏర్పాటు చేయడం, ఇందులో మంచిచెడ్డా అది ఒక భాగం. చాలా కాలంగా ఇప్పుడు మండలం మధ్య ఉన్న గ్రామాలు ఒక మండలానికి ఒక మండలానికి మధ్య ఏర్పాటు చేయవలసిన గ్రామాల గురించి మీ ముందు పెట్టినటువంటి ఫిర్యాదులు, విజ్ఞాపనలు, వారి ఇబ్బందుల గురించి మీరు కాగితం మీద సరిచేసినా వసులకు, ఆచరణలో వారు చే ఇబ్బందులకు మధ్య ఉన్న తేడాను మండలాలు వస్తే పరిపాలన దగ్గరకు రావడానికి బదులు మరింత దూరం తీసుకుపోవడానికి దారితీసిన పరిణామాల గురించి మీ ముందు అనేక విజ్ఞాపనలు ఉన్నప్పటికి వాటికి సంబంధించిన సవరణలు ఏమీ రాలేదు. మరొకటి— అదీ కాకుండా ఒక గ్రామం — కొన్ని విచిత్రమైన విషయాలు. ఒక గ్రామం, ఫిజికల్‌గా ఒక గ్రామం ఉంటుంది. ఏనాడో రెవెన్యూ పోరంబోకు ఆ ఊరి బజారులో ఉంటుంది. ఈ ఊరు, ఈ బజారు నుంచి ఉన్నటువంటి ఈ వీధి 4 కిలోమీటర్ల దూరములో ఉన్నటువంటి ఊరు శివారుగా ఉంటుంది. ఈ గ్రామం వెళ్ళి. ఈ శివారు గ్రామం ఆ పంచాయితీలో మెంబర్స్‌గా ఉంటారు. వారికి దారి 20 కిలోమీటర్లు తిరిగి వస్తే కాని ఆ పంచాయితీ గ్రామానికి పోవడానికి వీలుకాదు. ఇటువంటి వాటిని సరిచేయమని కోరినా, విజ్ఞాపన పత్రాలు ప్రభుత్వం ముందు, తెలుగుదేశం ముందు ఎన్నో సంవత్సరాలుగా ఉన్నాయి. కాని వాటిని గురించి ఏమీ పట్టించుకోకుండా శ్రీశైలం వెడల్పుగా ఉంది కనుక, ప్రాజక్టు ఉంది కనుక, నాగార్జునసాగర్ ఉంది కనుక అంటే దీని జోలికి పోవద్దని నేను అనడం లేదు. ఇటువంటివి ప్రభుత్వ దృష్టిని ఆకర్షించినప్పుడు మారుమూల గ్రామాలలో ఉన్న ప్రజలు పడుతున్న ఇబ్బందులను గురించి పట్టించుకోకుండా, వందలు వేలు విజ్ఞాపన పత్రాలు ఉన్నా ఇటువంటి సందర్భాలలో సవరణలు తీసుకురావాలనేటటువంటి దృక్పథం ప్రభుత్వం దృష్టిని ఎందుకు ఆకర్షించలేకపోతోంది. వారికి నోరు వాయి లేకనా! 20 కిలోమీటర్లు వెళ్ళి పంచాయితీ మీటింగుకి హాజరుకావాలి. హాజరు కాలేకపోతున్నాడు. వాడి బజారుకు రోడ్డు వేసే వారు లేరు, ఓట్ల నాడు వచ్చి లారీల మీద మెంబర్స్‌ని తీసుకువెడుతున్నారు. వాడికి పోలింగ్ కేంద్రం కూడా ఆ ఊరిలోనే పెడుతున్నారు ఇటువంటి ఇబ్బందులు ఉన్న వాటికి విధమైన ఈ అనేక సవరణలు తీసుకురమ్మని అనేక సందర్భాలలో మీ ముందు ఆ గ్రామాలవారు పెట్టుకొన్న విజ్ఞాపన పత్రాలు వందలు వేలు కూడా ఉన్నాయని నా అభిప్రాయం—ఈ రాష్ట్రంలో. వాటిని కూడా కలిపి ఇటువంటివి తయారుచేసేటప్పుడు సవరణలు ఎందుకు తీసుకురారు? దానిని గురించి ఆలోచించాలని మనవి చేస్తున్నాను. మరొక అంశం ఏమిటంటే, మరొక్కసారి నొక్కి చెప్పు తున్నాను. ఎటూ తిరిగి ఏడాదికి మూడుసార్లు ఎన్నికలు తెస్తున్నదనేటటువంటి

పేరు ఈ గవర్నమెంటుకి వచ్చింది కదా, ఇప్పుడు ఈ నాలుగైదు చోట్ల మరొకసారి ఎన్నికలు తెస్తే ఏమి కొంప మునుగుతుంది. ప్రజాస్వామ్యం చాలా ఎక్కువగా అమలుజరిపినట్లు అవుతుంది కదా ! అందువల్ల రెడిమేడ్‌గా ఉన్నటు వంట ఓట్లతో ఇప్పుడు ఎన్నికలు జరిపి ప్రజాస్వామ్యాన్ని ఇప్పటికైనా నిలబెట్టామన్న ఘనత మీరు పొందండని నా సలహా.

శ్రీ సి.హెచ్. విఠల్ రెడ్డి :—అధ్యక్షా, ఇప్పుడు ఈ ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయితీ చట్టం రెండవ సవరణ తెస్తున్నారు. ఇది ఎందుకంటే, దీని రహస్యం ఏమిటంటే కొన్ని పంచాయితీలు పట్టణాలలో కలుస్తున్నాయి, కొన్ని పంచాయితీ ఏరియాలు మున్సిపాలిటీలలో కలుస్తున్నాయి, కొన్ని పంచాయితీ ఏరియాలు టౌన్‌షిప్‌లో కలిశాయి. కాబట్టి వీటిని అన్నిటిని సమగ్రంగా ఒక చట్టం చేస్తే పంచాయితీలను డివైడ్ చేసి ఇప్పటికి కలిసిన మండలాలుగా వీటిని ధృవీకరించ డానికి ఈ బిల్లు తీసుకురావడం జరిగింది. కాని దీనితోపాటు మీరు ఆలోచించ వలసిన అవసరం ఉన్నది. మండలాలు చేశాము. మండలాలు చేసేటప్పుడు అసౌకర్యాలు ఉన్న గ్రామాలను కూడా ఒక మండలం దాటి ఇంకో మండలములో ప్రవేశించిన గ్రామాలు ఆ మండలానికి సమీపంలో ఉన్న గ్రామాలను ఈ మండల ములో వేశాము. కాబట్టి, ఆ గ్రామ ప్రజలు కాని, గ్రామపంచాయితీ సర్‌పంచ్ కాని, గ్రామప్రజలు కాని రావాలంటే ఒక మండలం దాటి ఇంకో మండలానికి వస్తున్నారు. ఇది అసౌకర్యం ఉన్న గ్రామాలు. ఒక పంచాయితీ చేసేటప్పుడు ఆ పంచాయితీ దగ్గర ఉన్న గ్రామాలను విడచిపెట్టి 20, 30 కిలోమీటర్ల దూరమున్న గ్రామాలను ఒక గ్రామ పంచాయితీలో చేర్చాము. ఇది అప్పుడు ఆ కాలములో చేర్చిన సందర్భాలు ఉన్నాయి. కాబట్టి, ఇప్పుడు వారు చెప్పినట్లు దీనిలో మనము అమెండ్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఉంది. ఏమి అమెండ్ మెంట్ అంటే-పారిశ్రామిక వాలని అనే పదముల తరువాత పారిశ్రామిక ప్రాంతము దానితోపాటు మండల ప్రాంతములు అని అక్కడ చొప్పించవలసినది. మండల ప్రాంతము అని చేర్చినట్లయితే మండలములో అసౌకర్యములు ఉన్న గ్రామాలు ఏ మండలానికి సమీపంలో ఉంటాయో ఆ మండల పంచాయితీలో వేసినట్లయితే ప్రజలు, తరువాత పరిపాలన సౌలభ్యత, ఆర్థిక సౌలభ్యత—ఈ సమస్యలు కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించడం జరుగుతుంది. కాబట్టి ఇది మండల ప్రాంతము కూడా చేరిస్తే బాగుంటుంది. రెండోది ఇక్కడ ఏమి ఉన్నది? అనధికార సభ్యుడిని వేస్తున్నారు. ఎమ్.పి. ని వేస్తున్నారు, ఎమ్.ఎల్.ఏని వేస్తున్నారు. ఒక ప్రాంతములో శాసన సభ్యుడిని ఆ ప్రాంతములో ఇంకో ప్రాంతాన్ని మీరు తీసుకుంటున్నారు. ఆ శాసన సభ్యుడిని కూడా చేర్చాలి. కాబట్టి ఆ శాసనసభ్యుడికి, పార్లమెంటు సభ్యుడిని చేర్చి అందులోంచి చైర్మన్‌ను ఏర్పాటు చేయండి. కాని అట్లా కాకుండా చైర్మన్‌ను నామినేట్ చేస్తారట. ప్రజలచే ఎన్నుకోబడిన వాడిని, ఎమ్.పిని, శాసన సభ్యుడిని చైర్మన్‌గా చేయరు. మీ ఇష్టం ఉన్న వారిని నామినేట్ చేసి ఆ నామినేట్ చేయబడ్డ వారి పర్యవేక్షణ క్రింద ఎమ్.పీలు, ఎమ్.ఎల్.ఏలు కూర్చోవాలి. ఇదీ మీరు చేసే పద్ధతి. కాబట్టి మీతో

1989 సం. ఆంధ్రప్రదేశ్ గ్రామ పంచాయతీ (సవరణ) బిల్లు.

మనవి చేస్తున్నాను. అక్కడ రెండు ప్రాంతాల వారి సభ్యులను, ఎస్. పిని చేస్కోవాలి. అప్పుడే మండల ప్రాంతాలు చేస్తారు. ఇప్పుడే ఒక నూతనమైన ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలనా సౌలభ్యం, రాకపోకల సౌలభ్యం, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మండలానికి వచ్చి, తమ యొక్క కార్యక్రమాలు నిర్వహించుకోనేందుకు అవకాశం కల్గించాలి. ఒక చిన్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. మెదక్ జిల్లాలో కొడిపల్లి మండలం ఉంది. అది ఒక పెద్ద గ్రామం, మండలం ఏర్పాటు చేశారు. ఆ మండలానికి అహమ్మద్‌నగర్ దగ్గర దగ్గరగా ఉన్నది. ఆ అహమ్మద్‌నగర్‌ను నర్సాపూర్ మండలములో చేర్చారు. అంటే కొడిపల్లి మండలం గ్రామాలు దాటి నర్సాపూర్ మండలానికి పోవాలి. కాబట్టి, ఇదేమి పద్ధతి ? అదే విధంగా ఉన్న గ్రామాలు, చిన్నచిన్న గ్రామాలు 20, 30 కిలోమీటర్స్ దూరం. ఆ గ్రామాలు కూడా ఇండంట్ చేస్తే ఎలాంటి అసౌకర్యం లేకుండా చేయాలి. ... అజ్మాపూర్ అనే గ్రామాలు తీసుకుపోయి నర్సాపూర్‌లో వేశారు. గ్రామ పంచాయితీ చట్టానికి అమెండ్‌మెంట్ తెస్తున్నారు. మండలంలో ఉండేవి గ్రామపంచాయితీలే. గ్రామపంచాయితీ అక్టు తెచ్చేటప్పుడు మండలాలలో గ్రామాలే ఉన్నాయి పంచాయితీలే ఉన్నాయి కదా ? ఇది ఏమి స్థితి ? ఇది రాష్ట్రంలో లేదా ? రాష్ట్రం నుండి దూరంగా ఉన్నాయా ? కాబట్టి, నేను కోరేది ఏమిటంటే— మంత్రిగారు ఇప్పుడు ఆలోచించి విశ్లేషించి, పరిజ్ఞానాన్ని ఉపయోగించి, విశేషమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించి మండల కేంద్రాలను కూడా ఇందులో చేర్చవలసిన అవసరం ఉంది. ఇప్పుడు మండల వ్యవస్థ సుస్థిరంగా పనిచేయగలుగుతుంది. అది ఆర్థికంగా పని చేయగలుగుతుంది. ప్రజాస్వామ్య పద్ధతిలో పనిచేయగలుగుతుంది. కాబట్టి, ఇప్పటికైనా మంత్రిగారు ఈ మండల వ్యవస్థను పెట్టినట్లయితే దీనికి బాగుంటుంది, ఇది భాగం—మంచిగా పంపిణీ విధానం జరుగుతుంది. దీనితోపాటు మీరు పట్టణాల కమిటీతోపాటు మండల కమిటీ కూడా పెడితే బాగుంటుంది. ఎమ్.ఎల్.ఎను అయినా, లేకుంటే ఎమ్. పీ. ని అయినా చైర్మన్‌గా చేస్తే బాగుంటుంది. మాకు ఏమీ లేదు అది పరిస్థితి. ఇది గమనిస్తారని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :—అధ్యక్షా, సభ్యులు రాఘవరెడ్డిగారు, శ్రీపాదరావుగారు, వికాస్ రెడ్డిగారు మాట్లాడారు. మంత్రిగారు యువకుడు, అన్నీ చక్కగా చదివి, సక్రమంగా చట్టాలు తెస్తారని ప్రజలు అనుకొంటున్నారు. కాని సగం, సగం చట్టం చేస్తున్నారు. సగం సగం చేసే పనులేమిటి? బేసిక్‌గా ఈ పంచాయితీరాజ్‌కి సంబంధించి, పంచాయతీరాజ్ విధానంలో మండలాలను ఏర్పాటు చేసినప్పుడు కొన్ని లొసుగులు జరిగాయి. సక్రమంగా లేవని. ఎన్నో పిటిషన్స్ రావడంతో ఎంక్వయిరీ చేసి రిపోర్టులు తెప్పించారు. అవన్నీ సెక్రెటేరియట్‌లో భద్రంగా ఉన్నాయి. మంత్రిగారి సంతకం కావడం లేదు. ముఖ్యమంత్రిగారి సంతకం కావడం లేదు. ఆ సంతకాలు కాకుండా ఈ బిల్లులు, కాగితాలు సభకు ఎందుకు రావలసి వచ్చింది? ఉదాహరణకు రెవెన్యూ 5-20 గం సాయంత్ర

విలేజెస్ ఉన్నాయి. వాటికి ఎక్కువ జనాభా ఉందని రెండు, మూడు గ్రామ పంచాయతీలుగా చేశారు. అట్లా చేసినా కూడా, రెవెన్యూ విలేజ్ ఒకటే కనుక ఇన్‌కం అంతా ఒకే గ్రామపంచాయతీకి పోతుంది. మూడు గ్రామ పంచాయతీలుగా డివైడ్ చేసినప్పటికీ అక్కడ గల సర్వే నెంబర్లు కేటాయించనందున, గ్రామ పంచాయతీలకి ఇన్‌కం లేదు. హాయత్‌నగర్—గండిచెరువు గ్రామంలో పెద్ద మొత్తంలో ఇన్‌కం వస్తుంది. ఇటువంటి గ్రామాలు చాలా వందలు రాష్ట్రంలో ఉన్నాయి. సరిచేయడానికి సిద్ధంగా లేరు. రాష్ట్రంలోని మండలాలలో గ్రామపంచాయతీల డివిజన్ ఎట్లా ఉందంటే, ఒకే ఊరిలో రోడ్డుకి అవతల ఒక గ్రామపంచాయతీ, ఇవతల ఒక గ్రామపంచాయతీ ఉంటుంది. రోడ్డు ఎవరు ఊడవాలి, ఎవరు మెయిన్‌టెయిన్ చేయాలి అంటే, నా నియోజక వర్గంలోనే ఉంది— రోడ్డును నిలువుగా సగం ఊడుస్తారు. లెఫ్టు సైడ్ నీట్‌గా ఉంటుంది. రైట్‌సైడ్ అగ్లీగా ఉంటుంది. ఎందుకు ఈ రకంగా ఉందంటే, ఆ గ్రామపంచాయతీ సగం, ఈ గ్రామపంచాయతీ సగం మెయిన్‌టెయిన్ చేయాలంటారు, ఖర్చు సగం పెట్టుకోవాలంటారు. అందులో ఒకరు సగం ఏమిటి, వారి పాపులేషన్ ఎక్కువ ఉంది. కనుక వారే ఎక్కువ డబ్బు ఖర్చు చేయాలి. అంటారు. ఈ పేచీలో పడి చెడిపోతున్నది. కాంప్రిహెన్సివ్ థింకింగ్ ఏమైనా ఉందా అని ప్రశ్నిస్తున్నాను. ఒక ఊరిలో ఒక వాడ, రెండు ఊళ్లకి మధ్య 4 లేదా 5 కిలోమీటర్లు ఉంటుంది. కానీ ఈ ఊరికి సంబంధించిన ఇళ్ళు ఆ ఊరిలో ఉంటాయి. ఆ ఊరి గ్రామకంఠంలో ఉంటాయి, వాళ్ళు ఒక బోరు కానీ స్ట్రీట్‌లైట్స్ కానీ వేయరు. ఏమంటే, మీరు ఆ ఊరి ఓటర్లు అంటారు. సరైన పద్ధతిలో డివైడ్‌చేసి, పరిపాలనా సౌలభ్యం కోసం సమస్యలు లేకుండా ఎందుకు ఆలోచన చెయ్యరు? సరిగ్గా డివైడ్ చేయడానికి ఖర్చు సమస్య ఉండదు. ఎందుకు చెయ్యరు? టౌన్‌షిప్స్ ఉండే చోట మాత్రం అక్కడ ఇన్‌కం ఉంటుంది కనుక అక్కడ మాత్రం పెత్తనం ఎట్లా చెలాయించాలని చూస్తారు. ఉన్న వారి మీద అజమాయిషి చేయడానికి, వారికి వత్తాసు పలికే వారికి, వారి జెండా పట్టుకొనే వారికి, వారి బ్యాక్‌గ్రౌండ్ మంచిదా, చెడ్డదా అనే ఆలోచన లేకుండా, క్రిమినల్స్‌ను కూడా చైర్మన్‌గా వేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఏ రకంగా అనుకోవాలి! మండలాలలో ఉండే గ్రామాల విషయం చెప్పాము. కొందరు ఈ మండలం నుంచి ఆ మండలం అన్నారు, నా దగ్గరయితే ఒకే గ్రామంలో మధ్యన గల నాలుగు గ్రామాలు దాటి అవతల కొందరు ఈ గ్రామం వారుంటారు. లింక్ అసలు ఉండదు. హాయత్‌నగర్ విలేజ్‌లో భువనగిరి గ్రామాలున్నాయి. చుట్టూ హాయత్‌నగర్ ఉంది. మధ్యన భువనగిరి గ్రామాలున్నాయి. ఈ సర్వే నెంబర్లు భువనగిరికి వెళ్ళాయి. హాయత్‌నగర్ సర్వే నెంబర్లు కుంట్లూరు విలేజ్‌లో ఉంటాయి. లింక్ లేదు. ఎర్రర్స్ ఉంటాయి. అవి అడ్డం పెట్టుకొని సిటీకి దగ్గర వారు మోసాలు చేస్తున్నారు. ప్రభుత్వానికి రావలసిన ఇన్‌కం—అమ్మకం విషయంలో లేదా కొనడం విషయంలో సక్రమ విధానం లేక ప్రభుత్వానికి నష్టం వస్తున్నది.

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ
పంచాయతీల (సవరణ) బిల్లు.

ఎల్.బి. నగర్ మునిసిపాలిటీలో విలేజీకి సంబంధించిన సర్వే నెంబర్లున్నాయి. విలేజీకి సంబంధించి కాలనీస్ డెవలప్ అయ్యాయి. అయినప్పటికీ ఎల్.బి. నగర్ మునిసిపాలిటీని గురించి ఏ మాత్రం ఆలోచించడం లేదు. ఈ రకమైన అవకతవకలు వందల ప్రదేశాలలో ఉన్నాయి. అధికార్ల కంట్రోల్ లేదు. ఏ ఏరియా ఎక్కడ రిప్రజెంట్ చేస్తున్నారో తెలియని స్థితి అధికార్లలో ఉంది. వాటిని సరిచేసుకోవాలి. అటువంటివి లేకుండా కేవలం అలమాయిషీ కోసం తెచ్చిన బిల్లు సరైనది కాదు. సక్రమమైనది కాదు. సంపూర్ణమైంది కాదు. లెజిస్లేటరు మెంబరు అన్నారు. లెజిస్లేటర్ అనకుండా లెజిస్లేచర్సు అంటే బాగుంటుంది. మెంబర్సు ఆఫ్ ది ఏరియా అని చెప్పేకి, అసెంబ్లీ మెంబర్సు ఆఫ్ దట్ విలేజి అనాలి. హైదరాబాదు సిటీ ఉంది. ఇక్కడ నలుగురు ఎం.పి.లు రిప్రజెంట్ చేస్తున్నారు. హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్‌లో నలుగురు మెంబర్సు రిప్రజెంట్ చేస్తున్నారు. అదే విధంగా ఒక విలేజి ఉన్నా, రంగారెడ్డి జిల్లాలో జిల్లా ప్రజా పరిషత్ మెంబర్సు అవుతారు. ఆ విధంగా అందరినీ చేర్చాలి. మెంబర్సుని చేర్చేటప్పుడు చైర్మన్‌గా ఉన్న వారిని మండలాలలో కూడా సభ్యులుగా ఆహ్వానించాలి. జనరల్ బాడీ మీటింగుకు పిలవాలి. జిల్లా పరిషత్ లెవెల్‌లో కమిటీ స్థాయిని బట్టి పిలవాలి. డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌లో కాంప్రెహెన్సివ్ థింకింగ్ లేకుండా పోతున్నది. కాబట్టి వీరందరినీ సభ్యులుగా చేర్చాలని మనవి చేస్తున్నాను. రాజకీయంగా కానీ, ఆర్థికంగా కానీ ఏ రకమైన ఇబ్బందులు లేవు కనుక ఆలోచించి, ఇంక్లూడ్ చేసి, ఇప్పుడే ప్రభుత్వం తరఫున సవరణ తెచ్చి కాంప్రెహెన్సివ్ బిల్లు తేవాలని మనవి చేస్తున్నాను. ఇటువంటి ప్రాంతాలలో ఇతరులు కంప్లయింట్ చెయ్యకుండా, ఇష్టం వచ్చిన వారిని నామినేట్ చేయకుండా, డెమాక్రటిక్ వేలో ఎలక్షన్స్ పెడితే బాగుంటుంది అని మనవి చేస్తున్నాను.

డాక్టర్ ఎస్. చంద్రమౌళి :—అధ్యక్షా, ఈ గ్రామ పంచాయితీ సెకండ్ ఎమెండ్‌మెంటు యాక్ట్ 1989 బిల్లును నేను పూర్తిగా సమర్థిస్తున్నాను. ఇది ముఖ్యంగా ప్రజాస్వామ్యయుతంగా చేసేటువంటి పనులలో ప్రధానమైనటువంటిదని చెప్పి భావిస్తున్నాను. లేబరు కాలనీస్, ప్రొటెక్టు ఏరియాలలో కాని టెంపుల్ ఏరియాలో కాని ఏ విధమయిన అభివృద్ధికి నోచుకోని చాలా ఇబ్బందికరంగా ఉన్న విషయం యదార్థం. అక్కడ ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏదీ కూడా లేదు, సరయిన దారులు లేవు. ఎలక్ట్రిసిటీ లేదు. మంచినీటి వసతి లేదు. ఇలాంటి పరిస్థితులలో అక్కడ ఉన్నటువంటి పౌరులు రెండవ తరగతి పౌరులుగా జీవించాలని కోరుకుంటున్నామా? వారికి సరయిన సౌకర్యాలు కలిగించి జనరల్ ఫ్లాల్ ఆఫ్ అడ్వాన్స్‌డు స్టేజ్‌లోకి తీసుకురావాలనే పద్ధతిలో ఆలోచించినప్పుడు ఈ బిల్లు ఎంతో ప్రజాహితమయినది. డెమాక్రటిక్ ఇన్ వేలో తీసుకువచ్చిన బిల్లని భావించక తప్పదు. ఇది ముందు చూపుతో ఎట్లా, ఏ విధంగా సరిచేస్తాము అన్న పద్ధతిలో—ఒక చైర్మన్‌ను నామినేట్ చేయడం, అఫిషియల్ మెంబర్సుని డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్ళను వేయడం అక్కడున్నటువంటి టెంపుల్‌కు సంబంధించిన ట్రస్ట్ బోర్డు చైర్మన్‌ను కానివ్వండి డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు 5-30 గం. సాయంత్రం

ఆఫీసరు జిల్లా పరిషత్తుకు సంబంధించి, డి.ఇ., ఎలక్ట్రిసిటీ బోర్డు ఇ.ఇ., పంచాయతీ రాజ్ కాని, టూరిజమ్ డిపార్టుమెంటుకు సంబంధించిన వాళ్ళు కానీ ఏర్పాటు చేయడం విశేషం. అలాగే అనఫీషియల్స్ ఎం.పి.స్ గానీ, ఎం.ఎల్.ఏ.స్‌ను గానీ అక్కడ వోటరుగా ఉన్న మహిళలను దీనిలో పొందుపరచడం అనఫీషియల్స్‌ను ఏర్పాటు చేసి వీరి ద్వారా పరిపాలన చేసుకోవాలని చెప్పడం అందరమూ హర్షించ దగిన విషయం. అక్కడున్న పౌరులకు కొత్తగా ఏర్పాటు చేయబోయే టౌన్‌షిప్‌లలో పన్నులు ఏ విధంగా పడుతున్నాయనేది మనం ఆలోచించాలి. ఇటీవల పంచాయతీలను మునిసిపాలిటీలుగా చేసినప్పుడు విపరీతమయిన పన్నులు పడ్డాయని అనేక రకాలయిన ఆలజడులూ, ధర్నాను, ఎజిగేషన్స్ జరగడం మనం చూస్తున్నాము. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ ప్రాంతంలో ఉన్న ప్రజలపైన హౌస్ టాక్స్ కాని మినిమమ్ పాజిబుల్‌గా వేయడం అవసరం. జనరల్ ఫండ్స్‌ను ఎక్కువగా డైవర్ట్ చేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చరు చేయడం చాలా అవసరం. పెద్దలు కొంతమంది రాజకీయ దృష్ట్యా చేస్తున్నారని విమర్శ చేయడం జరిగినది. ఏదయినా సరే ప్రారంభ దశలో ఉన్నప్పుడు దానిని తప్పని సరిగా నామినేటెడ్ పద్ధతిలో ఏర్పాటు చేయడం, తరువాత దానిని సరయిన పద్ధతిలో పెట్టి, ఆ తరువాత ఎలక్షన్స్ చేయడం అన్నది మనం చూస్తున్నాము. అందువల్ల ఎప్పటికీ ఇది నామినేటెడ్ పద్ధతిలోనే ఉంటుంది అనుకోవలసిన పని లేదు. తరువాత ఎలక్షన్స్ పెట్టి జనరల్ స్ట్రీమ్ ఆఫ్ లైఫ్‌లో కలవడం జరిగేటువంటి పరిణామ క్రియే కనుక పూర్తిగా సమర్థించవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎం. ఓంకార్:—అధ్యక్షా, ఈ బిల్లు 1964 గ్రామపంచాయత్ చట్టంలోని 5 సెక్షన్‌లో ప్రభుత్వానికి సంక్రమించిన అధికారాలను పునస్కరించుకొని చేస్తున్నటువంటిది. ఇది వివాదగ్రస్థమయినది ఏమీ కాదు, వాస్తవానికి హర్షించదగినదే. పైగా ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో మంత్రిగారు ఇంకా కొంచెం బాగా వివరించి ఉంటే బాగుండేది. ఇది నాగార్జున సాగరూ, సీలేరు వగైరా అన్నారు కానీ ఏ ఏ ప్రదేశాలకు అన్నది లేదు. 1964 లో పాసయిన చట్టం క్రింద ఎన్ని టౌన్‌షిప్ కమిటీలను ప్రకటించారన్న వివరణ లేదు. నాకు తెలిసిన సమాచారం ప్రకారం నాగార్జునసాగర్ డ్యామ్‌కు ఉత్తరం వైపు, దక్షిణం వైపు, బి.హెచ్.ఇ.ఎల్. పారిశ్రామిక ప్రాంతమూ, వెంకయ్యపాలెం పారిశ్రామిక ప్రాంతం, ప్రశాంతి నిలయం ఇది మతపరమయిన శాయిబాబా ప్రదేశం, ఈ ఆరింటిని ప్రకటించబోతున్నామన్న మాట ఇందులో రాసినట్లయితే మాకు ఇంకా బాగా స్పష్టం అయ్యేది. అయితే మనకు ఆర్థిక విధానం పెరుగుతున్న కొద్దీ పారిశ్రామిక కేంద్రాలు వృద్ధి చేస్తూ టౌన్‌షిప్‌లు పెరగడం అన్నది సహజం. అలాగే పెరుగుతున్న వాటిని కేవలం సాధారణ గ్రామ పంచాయతీ స్థాయిలో కాక వీటి అభివృద్ధికి కొన్ని ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయవలసిన అవసరం ఉంది. ఇక్కడ కావలసింది ఒక్కటే. మీరు ఏర్పాటు చేస్తున్న కమిటీలు ప్రస్తుతం నామినేటెడ్ కమిటీలుగా ఉంటున్నాయి. అది తప్పదు. కనీసం 6 నెలలయిన తరువాత ఎలక్షన్స్ జరిపి దీనికి కూడా

ప్రజాస్వామ్యయుతమైన స్వభావం కలిపించండి అని కోరుతూ బలపరుస్తున్నాను. సర్వేలో ఇంకా ఈ ఆరు కాకుండా ఏమయినా ఉన్నాయా ? ఉంటే ఆ చేసే పనేదో ఒకేసారి చేసేలా చూడండి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—అధ్యక్షా, ఈ సభలో ఉన్న గౌరవ సభ్యులలో ఈ టౌన్‌షిప్‌తో విక్టిమ్ అయిన శాసన సభ్యుడిని నేను ఒక్కడినే. సుమారు 20 సంవత్సరాల క్రింట భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ ఏర్పాటు అయింది. దానిని టౌన్‌షిప్‌గా అన్నపుడే ప్రకటించవలసి ఉండే. దాని జనాభా లక్ష వరకూ పోయింది. గ్రామపంచాయతీ రామచంద్రాపురంలో కలిపి ఇన్ని రోజులూ నడుచుకొంటూ వచ్చింది. ఈ మధ్యలో ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు కూడా ఆపేసింది—టౌన్‌షిప్‌ను వేరు చేయబోతున్నామని. ఉన్న చట్టంలో టౌన్‌షిప్‌ను చేయడానికి ఏమీ ఇబ్బంది లేదు. చాలా బాగుంటుంది. డెమక్రెటిక్‌గా ఉంది. కానీ ఇంతవరకూ జరపలేదు. ఆ ఉన్న గ్రామాన్ని రెండు భాగాలు చేస్తామనేసరికి అది లిటిగేషన్‌లో పడింది. 20 ఏళ్ళ నుంచీ గ్రామ పంచాయతీ క్రింద స్పెషల్ ఆఫీసర్ రామచంద్రాపురం క్రింద బి.హెచ్.ఇ.ఎల్. నడుస్తున్నది. టౌన్‌షిప్ వేరు చేయడంలో అభ్యంతరం లేదు. ఇప్పుడున్న చట్టంలో టౌన్‌షిప్ వేరు చేసి నామినేటెడ్ మెంబర్సును 1/3 కంటే ఎక్కువ ఉండవద్దు అన్నారు. తక్కిన వాళ్ళు అమాంగ్ దెమ్ ఎలక్టుకమన్నారు. చాలా డెమాక్రెటిక్‌గా ఉంది. టౌన్‌షిప్‌లో అంతా చదువుకొన్నవాళ్లే ఉంటారు. ఆర్టిసాన్స్, వర్కర్స్, ఎంప్లాయీస్ ఇటువంటి వాళ్ళే ఉన్నారు. వాళ్ళకు ఎలక్షన్స్ హక్కు ఇవ్వకుండా చదువు రాని గ్రామాలలో మీరు ఎక్కడయితే గ్రామ పంచాయతీ ఎలక్షన్స్ చేసారో — ఇటువంటి టౌన్‌షిప్‌లలో చేయకపోవడం ప్రమాదాలకు దారి తీస్తుందని, అది మంచి పద్ధతి కాదని, డెమొక్రెటిక్ పద్ధతి కాదనీ మనవిచేస్తున్నాను. ఉన్న చట్టంలో ఏమి ఇబ్బంది లేదు. ఉన్న చట్టం చదివిన తరువాత ఇది నామినేట్ చేసుకోవడానికి ఒక అవకాశం ఎక్కువ చేసుకొంటున్నారు. టోటల్ బాడీని నామినేట్ చేసుకొనే అవకాశం కలుగజేస్తున్నది. కానీ ఇది ప్రిన్సిపల్ ఆఫ్ డెమాక్రెసీకి వ్యతిరేకం. అదే ప్రక్కన ఉన్న దానితో విభజించి గ్రామపంచాయతీ ఎన్నికలు చేసి, మీరు టౌన్‌షిప్‌కు టోటల్ నామినేషన్ అనడం భావ్యం కాదు. మిత్రులు ఒంకార్‌గారు చెప్పినట్లు ట్రాన్సిటరీ పిరియడ్ పెట్టుకోండి అడహాక్‌గా. కానీ గ్రామపంచాయతీలో జరిగే విధంగా ఈ టౌన్‌షిప్‌కు కూడా అదే పద్ధతిలో ఎన్నికలు జరగాలి. అటువంటి క్లాజ్ పెట్టుకోండి. ఈ కమిటీ ట్రాన్సిటరీ పిరియడ్ కొరకు వేసుకోండి. అదే విధంగా స్త్రీలున్నారు. డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్ ఆఫీసర్, జిల్లా ప్రజా పరిషత్తుకు ఏమీ సంబంధం ? మండలాలలో సభ్యుడు ఒకడు. గ్రామపంచాయతీలో సభ్యుడు ఒకడు సిమిలర్ ఇన్‌స్టిట్యూషన్స్ ఇందులో ఎందుకు సభ్యులు కావాలి ? టౌన్‌షిప్‌లో స్కూల్స్ అన్నీ డి.ఇ.ఓ. క్రింద వస్తాయి. ఎలక్ట్రిసిటీ డి.ఇ. కి ఏమి సంబంధం ? ఇంజనీర్ పంచాయతీరాజ్ అవసరమే. వర్క్స్ జరుగుతాయి కాబట్టి పెట్టవలసిందే. ఎలక్షన్లు

పెట్టాలని ఇంచుమించు అందరి అభిప్రాయం ఉంది. ట్రాన్సిటరీ పిరియడ్ కొరకు నామినేటెడ్ బాడీ ఉన్నా, పర్మనెంటు ఎలక్టెడ్ బాడీ కావడం మంచిది. ఇవి నామినేటెడ్ గా ఉంటూ, ప్రక్కన ఉన్న గ్రామపంచాయతీలలో ఎన్నికలు పెట్టడం మంచిది కాదు

శ్రీ కె బాపిరాజు:—అధ్యక్షా, పంచాయతీరాజ్ సెకండ్ అమెండ్‌మెంట్ బిల్ సంతోషించవలసిన విషయమే. ఎందుకంటే ఏ నాధుడూ లేడని గ్రహించి ఈ రకమయిన నిర్ణయం తీసుకోవడం చాలా సతోషం. అయితే ఇక్కడ డెమాక్రటిక్ గురించి మాట్లాడుతూ — నామినేషన్ డెమాక్రసీ మాట్లాడే డాక్టరేట్స్ శాసన సభ్యులు మాట్లాడిన తరువాత బాధ కలిగి నేను లేచాను కానీ లేకపోతే లేచేవాడిని కాదు. నిజంగా ఈ బిల్లు గురించి అంతగా మాట్లాడేది ఏమీ లేదు. దె హావ్ రియలైజ్డు. ఈ టౌన్‌షిప్ ప్రాంతాలను ఎక్కువ ఐడెంటిఫై చేసి వాళ్ళకు నిజంగా ఒక రకమయిన ప్రభుత్వాన్ని అందుబాటులోకి తీసుకు వెళ్ళాలన్న నిర్ణయాన్ని అభినందించి ఊరుకొంటామంటే మీరు ఈ రకమయిన నామినేషన్ పద్ధతిని డెమాక్రసీ అంటే — ఒకసారి, రెండు సార్లు అంటే వదిలేసేవాడని, కానీ పదే పదే అంటూ అలా చెబితే కానీ వీలు కాదనీ, కొంతమందయినా ఆ ప్రక్కన చెబితే కానీ ఈ బిల్లుకు అందం

5-40 గం. సా. రాదనీ చెప్పుకొంటున్నారా ? నాకేమి అర్థం కావడం లేదు. మొదటి బిల్లుకే గత్యంతరం లేదు. ఉదహరించారు కాబట్టి నేను ఎక్కువ సమయం తీసుకోకుండా తొందరలోనే ముగిస్తాను. గతంలో పాసు చేసిన బిల్లుకు ఇప్పుడు ఉదాహరణకు రావిగుంట గ్రామం రోడ్డుకు కుడి ప్రక్క వున్న భాగాన్ని ఒక పంచాయితీగా, రోడ్డుకు ఎడమ ప్రక్క భాగాన్ని ఒక పంచాయతీగా చేశారు. పంచాయతీ రాజ్ మినిష్టర్ గారు ఇదంతా నోటు చేసుకొని ఏదయినా చేస్తారనే ఆశతో చెబుతున్నాను. రావిగుంట గ్రామానికి కుడి భాగాన వాడపల్లి రెవిన్యూ విలేజ్ వున్నది. ఎడమ భాగాన తుమ్మిడి రెవిన్యూ విలేజ్ వున్నది. ఒక రెవిన్యూ విలేజ్‌లో రెండు పంచాయతీలు విడదీయవచ్చు కానీ, రెండు రెవిన్యూ విలేజ్‌లు వున్న ఒక పంచాయతీ కాకూడదని ఒక ప్రపోజల్ వున్నదని చెప్పారు. పెద్దలు కమీషనర్ గారు స్వయంగా కలెక్టర్ తోటి ఇన్‌స్పెక్టు చేసినప్పటికి కూడా సహాయం చేయలేకపోయారు. అయితే మేము కోరినందుకు ఏమి చేశారంటే ఒక గ్రామాన్ని రెండు ముక్కలు చేసి రెండు పంచాయతీలుగా చేశారు. సంతోషపురం గ్రామం కుడి భాగములో కలిదిండి రెవిన్యూ వుంది. కాలువకు ఎడమ భాగాన కొండంగి గ్రామం రెవిన్యూ విలేజ్‌గా వున్నది. గౌరవనీయ ముఖ్యమంత్రిగారు ఆ ప్రాంతాలు వచ్చినప్పుడు ఎడమ ప్రక్కన వున్న సంతోషపురం కొండంగికంటే 4 కిలో మీటర్లు దూరం వున్నది. కుడి ప్రక్కన వున్న సంతోషపురం కలిదిండికి 7 కిలో మీటర్లు వున్నది. ఇది ఒక పంచాయతీగా సెపరేట్ చేయడం మంచిదేనా అని అడిగాము. అంతే. మంచిదే రాజుగారు, ఇచ్చివేసాము అన్నారు. ఆర్డరు కూడా వచ్చేసింది. అక్కడ రెండు రెవిన్యూలు కలిసి సపరేట్‌గా వున్న రెవిన్యూలలో కలిపి ఒక పంచాయతీగా ఏర్పడి పోయింది. మిగతాది కూడా ఇదే

పద్ధతిలో చేయలేకపోయారు. అది చేసిన దానికి మరొకసారి ధన్యవాదాలు. ఇది కూడా చేయమని కోరుతున్నాను.

శ్రీ వి. శ్రీరాములు :— అధ్యక్షా, మంత్రిగారు రాబోయే ఎన్నికల ముందు ఈ బిల్లు తెచ్చారు. బిల్లు ఉద్దేశ్యం బాగానే వున్నా కానీ ఎన్నికలు పెట్టకుండా నామినేట్ చేసే పద్ధతి డెమొక్రటిక్ సిస్టమ్‌లో మంచిది కాదని పదే, పదే అందరం చెప్పిన వాస్తవం. ఇప్పుడు మునిసిపాలిటీలో వున్న పట్టణాలకే వనరులు లేవు. అబిడ్స్, బషీర్ బాగ్ సెంటర్సులో మనం నడుచుకొంటూ పోతూ వున్నా కార్లలో పోతూ వున్నా, బస్సులలో పోతూ వున్నా జనం ఏ విధంగా తిట్టుకొంటున్నారో వింటున్నాము. హైదరాబాద్ కాపిటల్ సిటీలోనే ఇలాంటి దుస్థితి వుంటే మిగతా నగరాల సంగతి చెప్పవలసిన అవసరమే లేదు. ఇలాంటప్పుడు మరల క్రొత్తగా పట్టణాలు చేసి వాటికి వనరులు యివ్వకుండా ఈ విధంగా క్రియేట్ చేయడం ఇది ఇప్పుడు తీసుకోవలసిన సమయం కాదని భావిస్తున్నాము. ఎందుకంటే ఒక వైపు మనం పెద్ద గ్రామాలను డివైడ్ చేసి వాటి సంఖ్య పెంచి గ్రామ పంచాయతీలు సెపరేట్ కావాలని అనేక దరఖాస్తులు మంత్రిగారికి ఇచ్చాము. రెండవ వైపు మండలాల్లో వున్న కొన్ని విలేజెస్‌ను డిఫరెంట్ మండల్సులో కలపాలని దరఖాస్తులు ఇచ్చాము. కలెక్టర్సు అన్ని రిపోర్ట్సు తెచ్చి వారి దగ్గర పెట్టారు. ఈ విధంగా గ్రామ పంచాయతీలో వున్న వాటిని ఆ ఆదాయాను బట్టి వయబుల్‌గా వాటిని సెపరేట్ చేయకుండా మండలాలకు సంబంధించిన దగ్గర గ్రామాలను ఆ మండలాల్లో కలిపి ఆ నిర్ణయాలను సవరించకుండా కలెక్టరు రెకమెండ్ చేసిన వాటిని బిల్లులో తేకుండా ఈ వాళ క్రొత్తగా ఏ విధంగా దీనిని చేస్తున్నారు. ఈ బిల్లు వల్ల ఏ విధంగా వనరులు కల్పిస్తారో నాకు అర్థం గావడం లేదు. 'రెంటికి చెడ్డ రేవడి' అన్నట్లుగా అది చేయక, ఇది చేయక దానికి వనరులు ఇవ్వకుండా, దీనికి వనరులు ఇవ్వకుండా ఈ బిల్లు తీసుకు రావడంలో అర్థం లేదు. ఆరుగురిని నామినేట్ చేసి కేవలం పొలిటికలైజ్ చేసే ఉద్దేశ్యం గాకుండా ఎన్నికలు పెట్టే విషయంలో కూడా మూడు నెలలో, ఆరు నెలలో డిసైడ్ చేసి ఒప్పుకుంటే అది సబబుగా వుంటుంది. ఇది చేయువద్దనడం లేదు. ఇప్పుడు సరైన సమయం కాదు. ఒక వైపు మిగతా విషయాలన్నీ కూడా గత 3, 4 సంవత్సరాల నుంచీ పెండింగ్‌లో వుండగా, వీటిని తీసుకొని యివాళ్ళ వనరులు యివ్వకుండా క్రొత్త వాటిని చేయడంలో సబబు లేదన్ని, వారు మరల ఒకసారి ఆలోచించి వీటికి డెమొక్రటిక్‌గా ఎన్నికలు జరపడానికి ప్రభుత్వం ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఈ బిల్లు సంబంధం వున్న ప్రదేశాలలో అక్కడ వున్న వారికి సరైన సౌకర్యాలు అందడం లేదు, అభివృద్ధి సక్రమంగా జరగడం లేదని వారికందరికి సౌకర్యాలు అందాలి, అభివృద్ధి సక్రమంగా జరగాలనే ఉద్దేశ్యంతో బహుశః ఈ బిల్లు తెచ్చినట్లుగా కనబడుతున్నది. సంతోషమే. ప్రభుత్వానికి ఆ విధమైన ఆలోచన వుండాలి. దానికి ధన్యవాదాలు చెప్పకతప్పదు. అక్కడ

ఎలెక్టెడ్ పంచాయతీ కానీ, మునిసిపాలిటీ గానీ ఏది వీలు వుంటే అది చేయడంలో ఏమిటి అభ్యంతరం. వారి సౌకర్యాలు వారు చూసుకోకుండా ప్రభుత్వం ఆ విధంగా ఎలెక్టెడ్ బాడీని ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యం ఏమిటి? ఎందుకు ఈ నిర్ణయం తీసుకొన్నారు? దీని వలన లాభం ఏమిటి? రెండవది ఇందులో అధికారులకు గొప్పగా బాధ్యతలు అప్పజెప్పినట్లుగా కనబడుతున్నది. ఇది వరకే అధికారులకు బోలెడన్ని పనులు వున్నాయి. వారు నిర్వహించవలసిన బాధ్యతలు ఎన్నో వున్నాయి. వాటినన్నిటిని మరుగున పెట్టి మళ్లీ ఈ పనిని అదనంగా అప్పజెప్పినట్లయితే ఎన్నో పనులు కుంటుబడతాయి వారు ఎంతవరకు ఈ పని చేస్తారు? ఇది సాధ్యమేనా? ఇది మన పంచాయతీ రాజ్‌లో వున్న ఎగ్జిక్యూటివు ఇంజనీరు కానీ, సూపరింటెండింగ్ ఇంజనీర్ కానీ, అసిస్టెంట్ ఇంజనీర్ కానీ పనులు చేయక యిచ్చిన డబ్బులు మూలుగుతున్నాయి. ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నాము. ఇక్కడ మొత్తం బాధ్యతలు వారికి అప్పజెప్పాలంటాము. ఎలా సాధ్యం అవుతుంది? ఎలా ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది? ఏ విధంగా లాభం కలుగుతుంది? కేవలం ఎన్నికలు వద్దనడానికి కారణం ఏమిటి చెప్పండి.

ప్రకటన :

శ్రీ జి. ఆర్. విఠల్, నిజామాబాదు కలెక్టరు కార్యాలయపు రెవిన్యూ అసిస్టెంటు, అధీనము గురించి.

Chairman :—I am to announce that Sri G.R. Vittal Rao, Revenue Assistant, Nizamabad Collectorate, is brought and kept under custoday of the Chief Marsnal in the Assembly from 11-00 a.m. today and he will be detained till this evening.

Now, Sri Jani will speak.

1989 సం. ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీల (రెండవ సవరణ) బిల్లు.

శ్రీ మహమ్మద్ జానీ :—ఈ టౌన్‌షిప్ ఏర్పాటు నిమిత్తం తీసుకోబడ్డ ఈ బిల్లు ఆహ్వానించదగ్గ బిల్లు. అయితే దురదృష్టవశాత్తు దీనిలో లోపాలు అనేకం వున్నాయి, ఇప్పుడు సభ్యులు చెప్పినట్లుగా అధికార సభ్యులకు దీనిలో ఎక్కువగా అధికారాలు ఇవ్వడం జరిగింది. అనధికార సభ్యులను నామకానికి ఏర్పాటు చేయబడినట్లుగా పైపెచ్చు దీనిలో చెప్పుకొన్నారు. ఈ కమిటీ ప్రభుత్వం అనుగ్రహం వున్నంత వరకు వుంటుందని చెప్పుకొన్నారు. అంటే ప్రజాస్వామ్యానికి పూర్తిగా వ్యతిరేకమైన పదం దీనిలో వాడడం జరిగింది. పర్మనెంట్‌గా ప్రభుత్వానికి ఇష్టం వున్నంత కాలం ఈ కమిటీని ఏర్పాటు చేసుకోవచ్చు. అంటే ఎటువంటి పరిస్థితిలో ఎన్నికలు జరపము. ప్రజల చేత ఎన్నుకోబడిన బాడీకి మేము

అవకాశం ఇవ్వము దీనిలో చెప్పబడుతున్నది. దయచేసి దీనిని మార్చుకుంటే బాగుంటుంది. బిల్లు ఉద్దేశ్యమే మహోత్తరమైనది. అయితే దురదృష్టవశాత్తు దీనికి పెట్టి బిల్లు ప్రాముఖ్యతను తగ్గించడం జరిగింది దీనికి స్పష్టంగా మంత్రిగారు సమాధానం యివ్వవలసి వున్నది. ఇంకా కాలం ఒక ఆరు నెలలు పొడిగించి కమిటీని పెట్టుకోండి. ఆ తరువాత ఎన్నికలు పెట్టుకోడానికి అవకాశం ఇవ్వండి. వారు చెప్పే అనధికార సభ్యులలో ఎవ్వరయినా మహిళ వోటర్లు అయి వుండాలి. ఎప్పుడయితే ఓటర్లకు ప్రాముఖ్యత ఇస్తున్నామో వోటర్ల చేత ఎన్నుకోబడిన వాడిని తీసుకురండి. అక్కడ ప్రజాపాలనకు అవకాశం ఇవ్వండి. అప్పుడు ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ బిల్లు తెచ్చామో ఆ వుద్దేశ్యం అమలు పరచడానికి వీలుంటుందని మనవిచేస్తున్నాను. ఆ మేరకు కార్యక్రమాలు తీసుకోండి. లేకపోతే సొంత మనుషుల నియామకం కోసం ఈ బిల్లు తీసుకురాబడిందని చెప్పవలసి వస్తుంది. మంత్రిగారు దీనిని సీరియస్‌గా తీసుకొని ఆ ప్రభుత్వ అనుగ్రహం అనే పదానికి బదులుగా ఆరు నెలలో, సంవత్సరమో పెట్టుకొన్న తరువాత ఎన్నికలు పెట్టే విధానం తీసుకువస్తే చాలా బాగుంటుంది.

* పి. అప్పలనాయుడు (పరవాడ) :—ఆంధ్రప్రదేశ గ్రామ పంచాయతీ చట్టం రెండవ సవరణ బిల్లును నేను సమర్థిస్తున్నాను. దీని పరిమితుల గురించి ఇప్పుడు పెద్దలు చాలామంది చెప్పారు. విశాఖపట్టణం జిల్లాలో స్టీల్ ప్లాంట్ వచ్చినతరువాత చాలా గ్రామాలు రిహాబిలిటేషన్ కోసం నిర్మాణం చేయడం జరిగింది. అక్కడ టౌన్ షిప్‌లో స్టీల్ ప్లాంట్ ఉద్యోగస్తులు అందరికీ కూడా క్వార్టర్స్ కట్టడం జరిగింది. 5-50 గం. సాయంత్రం
అయితే అక్కడ వున్నటువంటి గ్రామాలన్నింటిని తీసివేసి టౌన్‌షిప్-పారిశ్రామిక వాడ రిహాబిలిటేషను కాలనీస్-కట్టిన తరువాత ఆ కాలనీల తాలూకు ఏరియాను టౌన్‌షిప్ ఏరియాను ఎవరు చూడకుండా దిక్కుమాలిన పరిస్థితిలో వున్న విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. నా నియోజకవర్గము అయిన పరవాడలోని వెనుమరుగ, పెదమరుగ, కొత్తూరు, దానవానిపాలెం మొదలైన గ్రామాలు అన్ని కూడ రిహాబిలిటేషన్ క్రింద పోయి వడ్లపూడి గ్రామ పంచాయతీ క్రింద తీసుకురాబడినవి ఆ గ్రామాలు అయితే అవే గ్రామాలు, ప్రజలు వారే. అయితే వడ్లపూడి రెవిన్యూ గ్రామానికి చెందిన సర్వే నెంబరులో యీ కాలనీలు నిర్మాణం చేయడం వల్ల, వడ్లపూడి పంచాయతీ క్రింద వచ్చినప్పటికీ—యీ రిహాబిలిటేషను కాలనీకి ఒక పంచాయతీ గాని మునిసిపాలిటీ గాని లేని పరిస్థితిలో—వారు ఏ సదుపాయాలు కల్పించలేని పరిస్థితి వుండడంవల్ల అక్కడి ప్రజలు అనేక యిబ్బందులకు గురి అవుతున్నారు. ఈ విషయం అనేకసార్లు ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఇదివరకున్నటువంటి వెనుమరుగ, పెదమరుగ గ్రామాలు ఏవైతే రిహాబిలిటేషను కాలనీ క్రింద ఏర్పడి వడ్లపూడి పంచాయతీ క్రింద వచ్చాయో, వాటి అన్నింటికి కూడ కార్యక్రమాలు జరపడానికి పరవాడ మండల ప్రజాపరిషత్తుకు కొన్ని గ్రామాలను పెందుర్తి మండల ప్రజాపరిషత్తుకు కొన్ని

గ్రామాలకు శాశ్వతంగా బదలాయించిన ఫండ్స్ ఖర్చుపెట్టడానికి ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఏక పంచాయతీగా గాని మునిసిపాలిటీగా గాని డిక్లేరు గాకుండా వుండిపోవడం వల్ల చాలా నిధులు మురిగిపోతున్నాయి. గాబట్టి యీ బిల్లు ప్రకారము కౌన్సిల్ ఏర్పాటు చేస్తే ఆదాయం వచ్చి పరిస్థితిని బాగుచేయడానికి వీలుంటుంది. పోతే కొంతమంది పెద్దలు నామినేషనును వ్యతిరేకిస్తూ చెప్పారు. నేను నామినేషను పద్ధతిని సమర్థించను కాని ఏర్పడిన కౌన్సిల్‌కు ఒక స్థిరీకరణ ఒక స్వరూపము వచ్చే వరకు నామినేషను పద్ధతినే అమలు చేయవలసిన అవసరముందని మనవిచేస్తూ, యీ బిలును సమర్థిస్తూ, వాటికి ఒక స్వరూపం వచ్చిన తరువాత సక్రమమైన పద్ధతిన ఎన్నికలు జరిపించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ :— అధ్యక్షా, పంచాయతీ రాజ్ రెండవ అమెండుమెంటు బిలు మీద 18మంది గౌరవ సభ్యులు మాట్లాడారు. వారి అమూల్యమైనటువంటి సూచనలు యిచ్చారు. ముఖ్యంగా ఒక విషయము మనవి చేయాలి. ఇప్పుడున్న ప్రొవిజనులో ఏ ఏ ప్రాంతాలకు కౌన్సిల్ వర్తింపజేయాలనేది వుంది. మేము కొత్తగా పెట్టిన ప్రపోజలు ప్రకారము దీనిలో ప్రాజెక్టు ఏరియాను చేర్చాము. ఇంతవరకు ఇండస్ట్రియల్ ఏరియా, హెల్త్ ఏరియా, రిలీజియస్ ఏరియా, 1965లో వచ్చిన చట్టం ప్రకారము వున్నవి. వాటిని మార్పు చేయడం లేదు. మేము కొత్తగా చేరుస్తున్నది ప్రాజెక్టు ఏరియా, ప్రాజెక్టు ఏరియాను ఎందుకు పెట్టామంటే, ప్రాజెక్టు ఏరియా చాలా ముఖ్యమైనటువంటి ప్రాంతము. జాగ్రత్తగా చూడవలసి వుంటుంది. అందుకని అక్కడి అధికారులతో ఒక కమిటీని వేసుకొని చేయాలని పెట్టడం జరిగింది. దీనికి ఒక గ్రామపంచాయతీ తీసుకుంటే అక్కడవున్న అధికారులతో సంబంధంవుండదు. ప్రాజెక్టు ముఖ్యోద్దేశాన్ని కాపాడడానికి ఆస్కారం వుండదనే వుద్దేశంతో ప్రాజెక్టు ఏరియాను చేరుస్తూ యీ అమెండుమెంటును తీసుకురావడం జరిగింది. మిగతా విషయాల్లోకి వస్తే యిది వరకు 65 చట్టం ప్రకారము ఎలక్షన్ వుండేది–1/3వ వంతు నామినేట్ చేసే అధికారము వుండేది. ఇప్పుడు ఎలక్షన్సు పెట్టి అక్కడ వుండే ఏరియా ప్రాముఖ్యతను తగ్గించి అవసరమైన గొడవలు గాకుండా, ప్రాజెక్టు ఏరియాలలోకి పార్టీస్ వచ్చి ఆ స్థలానికి వుండే యింపార్టెన్స్‌ను చెడగొట్టడానికి ఆస్కారం వుండకూడదని ఎలక్షన్స్ గాకుండా అక్కడ వుండే అధికార, అనధికారులను నామినేట్ చేయాలని పెట్టడం జరిగింది. దాని గురించి చాలా మంది సభ్యులు రూలింగ్ పార్టీ వారిని నామినేట్ చేసుకుంటారనే భయాన్ని వ్యక్తం చేశారు. దీనిలో 11 మంది సభ్యులు వుంటారు. ఒక సభ్యుడు చైర్మన్‌గా వుంటాడు. అతను అఫిషియల్ కావచ్చు నాన్ అఫిషియల్ కావచ్చు. ఖచ్చితంగా నాన్ అఫిషియలే వుండాలని ఎక్కడా చెప్పలేదు. ఆ ఆప్షన్ ప్రభుత్వం తీసుకుంటుంది. ఎవరు యీ ఏరియా అభివృద్ధికి పాటు పడగలుగుతారనేది ఆలోచించి ఒక రిటైర్డు ఆఫీసరును వేసుకోవచ్చు

లేకపోతే ఆ ప్రాంతములో వుండే ఒక సమాజసేవకుడిని వేసుకోవచ్చు. ఆ ఏరియాలో వుండే చీఫ్ యింజనీరును సభ్యుడుగా పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడేప్పుడు ఒక పదం వాడారు. ఇప్పుడున్నటువంటి ఏరియాస్‌లో ఎలక్షన్సు పెడితే పార్టీలు వస్తాయి, ప్రాబ్లమ్స్ వస్తాయి అనే పదము వాడారు. పార్టీలు వచ్చి ఎలక్షన్సులో పోటీ చేయడము వల్ల ప్రాబ్లమ్స్ వస్తాయంటే మిగతా ఏరియాస్‌లో కూడ ఎలక్షన్సు లేకుండా చేస్తారా? ఆ రకంగా మాట్లాడడం ఏమిటి? పరిపాలనా సౌలభ్యం గురించి అని చెప్పాలి గాని పార్టీస్ వస్తే ప్రాబ్లమ్స్‌వస్తాయి, కొట్లాటలు వస్తాయనే అభిప్రాయం మంత్రిగారికి వుంటే ఎట్లా?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఆ మాట ఎందుకు వాడాను అంటే దీనిలో రిలీజియస్ ఏరియాస్ అనుకున్నాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— గ్రామ పంచాయతీ ఎలక్షన్సు పార్టీ లెవలులో కంటక్టు చేస్తున్నారా?

శ్రీ పి. చంద్రశేఖర్ .— నేను చెప్పేది వినే ఓపిక లేకపోతే ఎట్లా ?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— విన్నాము గాబట్టే చెప్పాము. వినకపోతే ఆ పదం వాడారని ఎటూ చెబుతాము?

శ్రీ పి.చంద్రశేఖర్ :-ఎందుకు ఆ విషయం చెప్పానంటే, రిలీజియస్ సెంటర్సు గురించి దీనిలో వుంది. మనకు యిప్పుడున్న ఏరియాలో కమిటీ ఎక్కడ ఉందంటే— ప్రశాంత నిలయం అని చెప్పి సత్యసాయిబాబా వున్న ఏరియాలోవుంది, అక్కడ భగవంతుని ప్రార్థన,చింతన జరుగుతుంది. ఆఏరియా ప్రశాంతతను కాపాడుకోవాలి. అక్కడ కూడ ఎలక్షన్సు పెట్టి రెండు గ్రూపులు పెడితే ఏ వుద్దేశము కొరకైతే ఆ ఏరియా ఏర్పడిందో ఆ వుద్దేశము నెరవేరకుండా పోతుంది, కాబట్టి అక్కడ ఎలక్షన్సు జరపకూడదని యిదివరకే నిర్ణయం జరిగింది. ఇండస్ట్రియల్ ఏరియా మొదటి నుండి వుంది. లేబరు కాలనీ మొదటి నుండి వుంది. మేము ప్రాజక్టు ఏరియాను చేర్చాము. అక్క ప్రకారముగా ఆ రోజు పెట్టిన వుద్దేశము-ఎలక్షన్సు పెడితేయిబ్బంది అవుతుందనేది—మా వుద్దేశము. ఆ వుద్దేశముతో చెబుతున్నాను, వేరే వుద్దేశము లేదు. ఎలక్షన్సు అంటే గ్రూపులు వస్తాయని. దాని ప్రాముఖ్యత తగ్గిపోతుందని నామినేటెడ్ సభ్యులు అని పెట్టడం జరిగింది. దానికి యిప్పుడు ప్రాజక్టు ఏరియా యాడ్ చేయడం జరిగింది. దీనిలో ఆటోమేటిక్‌గా అయిదుగురు ప్రభుత్వ అధికారులు మెంబర్సు అవుతారు, ఆ ప్రాజక్టు ఏరియాకు సంబంధించిన చీఫ్ యింజనీరు, ఏ జిల్లాలో అది వుంటే ఆ జిల్లాలో వుండే జిల్లా డెవలప్‌మెంటు అధికారి, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటుకు సంబంధించిన డివిజనల్

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయతీల (సవరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

ఇంజనీరు, పంచాయతీ రాజ్ యింజనీరు, ఎందుకంటే యీ ప్రాజక్టు ప్రతియో గ్రామ పంచాయతీకి సంబంధం వుంటుంది, అందుకని అక్కడ పని చేసే అధికారులు మెంబర్సుగా వుంటారు, పోతే నాన్ అఫిషియల్ మెంబర్సు అన్నప్పుడు-యం. పి. వుంటారు. వారు ఏ పార్టీకి చెందినవారు అయినా కావచ్చు. రాజకీయాలతో సంబంధం లేదు. ఇవాళ తెలుగు దేశం కావచ్చు, రేపు కమ్యూనిష్టు పార్టీ కావచ్చు, కాంగ్రెస్ కావచ్చు, బి.జె.పి. కావచ్చు. ఆటోమేటిక్‌గా ఎవరైతే యం.పి. వుంటారో వారు అందులో వుంటారు. యం.ఎల్.ఎ. వుంటాడు. శ్రీ పాదరావుగారు ఒక విషయం చెప్పారు-ఒక ఏరియా రెండు నియోజకవర్గాలకు సంబంధించి వస్తే ఎట్లా అని-ఇప్పుడు మేము ప్రపోజ్ చేసిన ఆరు స్థలాల్లో రెండు నియోజకవర్గాలలో రావడానికి లేదు. ఒక వేళ ఆ ప్రాంతము యిద్దరు యం.ఎల్.ఎ.ల పరిధి క్రింద వస్తే, ఆటోమేటిక్‌గా వారు యిద్దరు అందులో మెంబర్సు అవుతారని క్లియర్‌గా వుంది. ఇంకా వివరంగా పెట్టాలంటే అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—దానికి అమెండుమెంటు మూవ్ చేస్తారా?

శ్రీ పి. చంద్రశేఖర్:—అమెండుమెంటు అవసరం లేదు. అర్థం చెబుతున్నాను. చేసుకోడానికి వీలుంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—మెంబరు అంటే ఒకరు అవుతుంది, మెంబర్సు అనండి.

చైర్మన్:—రెండు నియోజకవర్గాలలో వుండే యిద్దరు మెంబర్సు అందులో వస్తారని మంత్రిగారు చెప్పారుకదా.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:—దానిని అమలు చేసే వారికి అవగాహన వుండదు.

6-00 అ సాయంత్రం శ్రీ పి. రామచంద్రా రెడ్డి:—ఈ సందర్భంలో నేను ఒక విషయం మనవి చేస్తున్నాను. ఇద్దరి నియోజకవర్గాలలో ఒక టౌను ఎక్కడైనా రేర్‌గా ఉండవచ్చు. మున్సిపల్ యాక్టు క్రింద-ఒకరి నియోజక వర్గంలో రెండు మున్సిపాలిటీలు ఉంటే ఒకటి అప్టు చేయాలని ఉంది. ఒకటి అప్టు చేస్తాము ఒకటి అసెండు అవుతాము. అట్లాగే మండలాలు ఉన్నాయి. ఒక నియోజక వర్గంలో 4 మండలాలు వున్నాయి. ఒకటి అప్టు చేస్తాము, మిగిలిన మూడు అసెండు చేస్తాము. ఒకే నియోజక వర్గంలో రెండు టౌన్‌షిప్స్ ఉంటే శాసనసభ్యుడు ఏమి చేయాలనేది ఇందులో చెప్పలేదు. ఎనాలజీ ఆఫ్ మండల్, ఎనాలజీ ఆఫ్ మున్సిపాలిటీని మీరు ఆదర్శంగా తీసుకోండి. ఏదో ఒకటి అప్టు చేయాలి. ఏదో ఒకటి అసెండు చేయాలి.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి:—ఇందులో మెంబరును నామినేట్ చేస్తారు, క్యాండిడేట్సును నామినేట్ చేస్తారు. అందుకని అక్కడ ఆ సమస్య లేదు, ఓటింగు ప్రశ్న లేదు.

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయతీల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది).

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఆ ప్రాంతంలో నివశిస్తున్న మహిళలు కూడా అందులో ఉండాలని, మహిళలకు ప్రాముఖ్యత ఇవ్వాలని ఒక మహిళను కూడా దీనిలో పెట్టుకున్నాము. దానిలో ఎవరైనా మహిళ కావచ్చు, కాస్ట్ చెప్పకుండా వదిలిపెట్టాము. టరం విషయం చెప్పారు. ఒక స్పెసిఫిక్ టరం పెట్టి నామినేషను చేస్తే ఆయన తరువాత అవకతవకలకు పాల్పడితే ఆయనను తీసివేయడానికి ప్రభుత్వానికి ఆస్కారం లేకుండా పోతుంది. ఆయన ఎంతవరకు సమర్థవంతంగా పని చేస్తున్నాడు, ఎంతవరకు ఆ ఏరియా బాగుకోసం కృషి చేస్తున్నారు అనే విషయాలు చూసి ఒకవేళ ఆయన అవసరం లేకపోతే ఆయనను తీసివేయడానికి దీనిలో ప్రభుత్వం అధికారం పెట్టుకున్నది. అంతకుమించి ఏమీ లేదు. మండలాల విషయం సభ్యులు చెప్పారు. కొన్ని గ్రామాల విషయం నా దృష్టికి వచ్చింది. మండలాలు ఏర్పాటు చేయడమనేది రెవెన్యూ డిపార్టుమెంటు చేస్తుంది. తరువాత పంచాయతీ రాజ్ దానిని ఎడాప్టు చేసుకొంటుంది. దానికి ఒక కమిటీ ఉంది. ముఖ్యమంత్రిగారు కొన్ని కొత్త మండలాలు ఏర్పాటు చేయడం జరిగింది. కొన్ని ప్రోబ్లమ్సు ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. ముఖ్యమంత్రిగారు రెవిన్యూ మినిస్టరుగారు వాటిని పరిశీలిస్తున్నారు. ఆ పరిశీలన ప్రకారంగా ఏ గ్రామాలు ఏ మండలంలో ఉండాలనే నిర్ణయం చేయడం జరుగుతుంది. గ్రామ పంచాయతీల గురించి చాల మంది సభ్యులు చెప్పారు. ఒకే గ్రామం రోడ్డుకు చెరొక వైపు ఉండి చెరొక గ్రామ పంచాయితీలో ఉంటున్నాయని చెప్పారు. అలాగ కొన్ని గ్రామాలు ఉన్నాయి. అలాగ నా నియోజకవర్గంలో కొన్ని ఉన్నాయి. ఎలక్షన్సు జరిగిపోయాయి, ఇప్పుడు మార్పు చేయడానికి ఆస్కారం లేదు. రాబోయే ఎలక్షన్సు లోపల అటువంటి గ్రామ పంచాయతీల రిపోర్టు తెప్పించుకొని వాటిని పరిపాలనా సౌలభ్యం కోసం, అక్కడున్న ప్రజల సౌలభ్యం కోసం తిరిగి సరిగా చేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తూ ఈ బిల్లును ఆమోదించాలని గౌరవసభ్యులందరినీ కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :—అధ్యక్షా, మంత్రిగారు ఒక చిన్న ఎస్యూరెన్సు ఇస్తే ఆయన చిత్తశుద్ధి బైటపడుతుందని మనవిచేస్తున్నాను. మీరు నామినేట్ చేయాలని అంటున్నారు. ఏ పార్టీలో కూడా యాక్టివ్ మెంబర్ షిప్ లేనివారిని నామినేట్ చేయడానికి ఇందులో పొందుపరచగలుగుతారా?

శ్రీ పి. చంద్రశేఖర్ :—అధ్యక్షా, మన రాష్ట్రంలో ఒకటే టౌన్ షిప్ కమిటీ ఉంది. అది ప్రశాంతనిలయం. అంటే సత్యసాయిబాబాగారి ఏరియా. ఆ ఏరియాకు ఈ మధ్య మేము శ్రీ రామ్మోహనరావుగారనే ఒక రిటైర్డు మిలటరీ అధికారిని నామినేట్ చేయడం జరిగింది. ఆయనకు ఏ పొలిటికల్ పార్టీతోను సంబంధం లేదు. ఇదే మా చిత్తశుద్ధికి నిదర్శనమని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి :—మీరు ఆ ప్రొవిజను పెట్టవచ్చు కదా?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ప్రొవిజను లేకపోయినా మేము చేశాము. మా చిత్తశుద్ధిని నమ్మాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు :— రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలవారు తప్ప సమాజంలో సేవచేసే వారు లేరా? మీకు ఒక సోషల్ వర్కరు దొరకడా?

శ్రీ పి. చంద్రశేఖర్ :— వారు చెప్పిన క్లాజు పెడితే ఒక ఇబ్బంది వస్తుంది. ఈ వేళ ఒక వ్యక్తిని మంచివాడని నామినేట్ చేస్తే ఆయన తరువాత ఏదైనా ఒక పార్టీలో చేరిపోతే అటువంటి వారిని మేము లూజ్ చేసుకోవలసి వస్తుంది. కనుక భవిష్యత్తులో అటువంటివి రాకుండా ఉండాలని ఇది పెట్టుకొనడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇదేమిటో నాకు అర్థం కాలేదు. మంత్రిగారు ఒక పార్టీలో ఉండవచ్చు, స్పీకరుగారికి ఒక పార్టీ ఉండవచ్చు, అడిగేవారికి ఒక పార్టీ ఉండవచ్చు. టౌన్ కమిటీకి పార్టీలు వస్తాయని ఎలక్షన్సు వద్దా? ఇదెక్కడి సూత్రం? పొలిటికల్ పంచాయతీ జిల్లా పరిషత్ ఎలక్షన్సులో రాలేదు, మండలాల ఎలక్షన్సులో రాలేదు, సహకార సంఘాల ఎలక్షన్సులో రాలేదు. అటువంటిది టౌన్‌షిప్ కమిటీలో వస్తుందా? చెప్పడానికి ఏమైనా ఆలోచన ఉండాలి కదా? దానికి ఉండే ఆదాయం ఎంత, దాని బ్రతుకెంత? ఆ అధికారం కోసం తన్నులాటలో భయపడి నామినేషను పెట్టామని చెబితే మమ్ములను సంతృప్తిపడమంటారా? తాత్కాలికంగా నామినేట్ చేసినా—టెంపరరీ స్టేజి పెట్టి—ఒక సంవత్సరం పెట్టి తరువాత ఎన్నికలు పెట్టడం అవసరం. అందుచేత టెంపరరీ స్టేజి ఒకటి పెట్టండి, తరువాత ఎన్నికలు పెట్టండి. మనం ప్రజాస్వామ్యబద్ధంగా వచ్చాము. వారిని కూడా తప్పకుండా ప్రజాస్వామ్యబద్ధంగా తెచ్చే పద్ధతి పెట్టండి. ప్రజాస్వామ్యానికి అది బాట. ఇది నిరంకుశత్వానికి బాట అవుతుంది. నిరంకుశ బాట మీరు తొక్కవద్దు. ముగ్గురి నామినేషనులో స్త్రీని కూడా పెట్టారు, అది మంచిదే. హరిజనుడిని కూడా పెట్టండి. మిగిలినచోట రిజర్వేషను పెట్టి ఇక్కడ పెట్టలేదు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— హరిజనుడు కూడా దీనిలో ఉండవచ్చు. ఉండకూడదని ఎక్కడా పెట్టలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— స్పెసిఫిక్‌గా హరిజనుడని కూడా పెడితే బాగుంటుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— అది రిజర్వుడు కాన్‌స్టిట్యుయెన్సీ అయితే ఆటోమాటిక్‌గా రిజర్వుడు కాండిడేట్ వస్తారు, మహిళలకు రిజర్వుడ కాన్‌స్టిట్యుయెన్సీలు ఎమ్. ఎల్. లకు ఎమ్. పి. లకు లేవు కనుక మహిళకు దీనిలో ప్రొవిజను పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- ఒక వేళ అది కాకపోతే పెడతాము అని పెట్టండి బాగుంటుంది. వారి ప్రాతినిధ్యం ఉండాలి అని పెట్టండి బాగుంటుంది. మెంబర్స్‌ను నామినేట్ చేస్తున్నారు—నామినేట్ చేసే చైర్మన్ వీరు ఏకగ్రీవంగా చేసిన వాటిని అమలు జరిపేలా పెట్టండి ప్రజాస్వామ్య బద్ధంగా ఉంటుంది. ఈ సవరణ తేవాలి—ప్రజాస్వామ్య బద్ధంగా ఉంటుంది. 6-10 గం. సాయంత్రం

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఎన్నికలు పెట్టే ఆలోచన ఇప్పుడు లేదు—పెట్టము కూడా అని ఎక్కడ లేదు.

శ్రీ కె. సత్యనారాయణ :—ఇద్దరు హరిజనులు ఉంటే తప్పా? శాసన సభ్యుడు హరిజనుడు అయితే ఇంకొకరు ఉండకూడదా? నేరమా? రాఘవరెడ్డి గారు చెప్పినట్లు ఒక హరిజన సభ్యుడిని కూడా పెడితే బాగుంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—ఎన్నికలు పెట్టండి బాగుంటుంది.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఇప్పుడు అయిదు మంది నామినేటెడ్ అంటున్నారు. ఎమ్.పి., ఎమ్.ఎల్.ఏ., మహిళ ఉంటారు కనుక ఈ అయిదుగురిలో ఒకరు హరిజనులు కంపల్సరీగా పెట్టుకొందాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—ఒకరు స్త్రీ, ఒకరు హరిజనుడు ఉంటారా ?

చైర్మన్ :—అవునండి.

శ్రీ. పి. రామచంద్రారెడ్డి :—మీరు ఆ మాట ఇస్తే, అలా పెడితే, సంతోషిస్తాము. ఎన్నికల విషయం కూడా చేపితే బాగుంటుంది. మంచి చెప్పినా చెవికి ఎక్కించుకోకుంటే ఎలా? మీరు నామినేట్ చేసిన వారు ఏమి తప్పు చేసినా అది మీకు వస్తుంది. ఎన్నికైన వారు తప్పు చేస్తే, వారిని ప్రజలు ఎన్నుకొంటారు కనుక వారి మీద ఉంటుంది. తప్పు మీ మీదకు తీసుకోడానికి సిద్ధం కాకండి.

(శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి మాట్లాడటానికి తమ స్థానంలో లేచారు)

చైర్మన్ :—ప్రభుత్వం నామినేట్ చేస్తామని చెవుతున్నారు—ఇంకా ఏమి ఉంది?

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—మంత్రి ఎన్నికలు పెట్టినట్లయితే పార్టీలు వస్తాయి అని చెప్పారు. ఎక్కడ లేని పార్టీలు, ఎప్పుడు లేని పార్టీలు ఇందులోనే వస్తాయా? ఇది పారిశ్రామిక ప్రాంతం కాబట్టి అక్కడ ఎన్నికలు ఉంటే బాగుంటుంది. సున్నితమైన ప్రాంతమని చెప్పారు వారు. కాని ట్రేడ్ యూనియన్స్ ఉన్నప్పుడు వారు కొట్టుకోవడం లేదా? మనం వారిని బలపర్చడం లేదా? కంటోన్‌మెంట్ ఏరియాలో ఎన్నికలు జరుగుతున్నాయి—పోలింగ్ జరుగుతున్నది, మైకులు ఉంటున్నాయి, ప్రచారం జరుగుతున్నది. ఎక్కడ లేని ఇబ్బంది ఇక్కడే ఎందుకు వస్తుంది? ఆ ఆలోచన మీకు ఎందుకు వచ్చింది? కేవలం

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ పంచాయతీల (సవరణ) బిల్లు. (ఆమోదింపబడినది).

మీ ఆధిపత్యం నిలుపుకోడానికి ఇలా చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు అన్నీ ప్రజాస్వామికంగా చేస్తున్నాము అంటున్నారు. వీరేమో ఇలా చెపుతున్నారు. వీరు ముఖ్యమంత్రిగారికి వ్యతిరేకమా? వీరు ముఖ్యమంత్రి చెప్పినట్లు చేసే వారు అయితే, మంత్రి ఎన్నికలు పెడతాము అని చెప్పాలి. గ్రామ పంచాయతీలకు ఆదాయం లేక అవి బాగుపడకపోతే ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నారు? రెవిన్యూ మంత్రి మీద చెప్పడం కాదు. వారికి సమిష్టి బాధ్యత ఉంది. అవి ఎప్పుడు చేస్తారు చెప్పండి.

శ్రీ పి. చంద్రశేఖర్ :—గ్రామాలు ఒక దగ్గిర ఉన్నా గ్రామాలు వేరు వేరుగా ఉన్నవి మా దృష్టిలో ఉన్నాయి. ఎన్నికలు జరపాలి కనుక ఇప్పుడు వచ్చే ఎన్నికల లోపల సరిచేస్తామని చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఇప్పుడు ఎన్నికలు పెట్టకుంటే వచ్చే ఎన్నికలలో అమలు చేస్తామని చెప్పండి.

శ్రీ పి. చంద్రశేఖర్ :—టౌన్ షిప్స్‌కు ఎన్నికలు పెట్టే విషయం ఇప్పుడు ఆలోచన లేదు. నామినేషన్స్ పెడుతున్నాము ఇప్పుడు. కంటోన్‌మెంట్ విషయం వేరు. ఇప్పుడు పరిపాలనా సౌలభ్యం కొరకు చేస్తున్నాము. కమిటీకి ఒక ఆఫీసు ఉంటుంది–పరిపాలన అంతా వారి చేతిలో పెడుతున్నాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :—పారిశ్రామిక ప్రాంతంలో చదువుకొన్న వారే ఓటర్స్‌గా ఉంటారు. బి.హెచ్.ఇ.ఎల్. లో ఎన్నికలు పెట్టడంలో ఇబ్బంది ఏమీ లేదు. నామినేషన్స్ అయితే మీ మీద ఒత్తిడి వస్తుంది–మీ పార్టీ వారిని వేసుకొంటారు. రాజకీయాలు వస్తాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వారిని తీసుకుంటారు. ఒత్తిడులు వస్తాయి. ఎన్నికలు అయితే మంచి వారిని ఎన్నుకొంటారు, అది ప్రజలు చూసుకొంటారు. ఇన్ని ఎమెండ్‌మెంట్స్ ఒప్పుకొన్నారు. ఆరు నెలల కోసం ఈ బాడీ పెట్టుకోండి తరువాత ఎన్నికలు జరపండి.

శ్రీ పి. చంద్రశేఖర్ :—ఇప్పుడు ఆలోచన లేదు.

6-20 గం. సాయంత్రం

Chairman:—Now the question is :

"That the Andhra Pradesh Gram Panchayats (Second Amendment) Bill, 1989 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

Clause-2

Sri N. Ragahva Reddy:—Sir, I beg to move :

"That in the proposed sub-Section (3) of Section 5 of clause 2 for the words 'to be nominated by the Government' substitute 'for a erm of 5 years to be elected by the Town Committee."

Chairman:—Amendment moved.

Now the question is :

"That in the proposed sub-section (3) of Section 5 of clause 2 for the words 'to be nominated by the Government 'substitute 'for a term of 5 years to be elected by the Town Committee."

(Pause)

The amendment was negatived.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఇప్పుడు వారు చెప్పే కమిటీకి టరమ్ లేదా? టరమ్ లేకుండా యిది ఎక్కడి శాస్త్రం? మంత్రిగారికి టరమ్ ఉంది, జిల్లా పరిషత్తుకు టరమ్ ఉంది. అట్లాగే మండలానికి ఉంది. అందువల్ల యిక్కడ టరమ్ అన్నది పెట్టమన్నాము.

శ్రీ పి. చంద్రశేఖర్ :— టరమ్ అవసరం లేదు.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— టరమ్ పెట్టమన్నారు, అది 5 సంవత్సరములకు మించకుండా అని పెట్టమన్నాము. దీనిని ఒప్పుకోవడానికి అభ్యంతరం యేమిటి ?

శ్రీ పి. చంద్రశేఖర్ :— ప్రభుత్వంలో వారు సక్రమంగా పని చేస్తున్నంత వరకు లేకపోతే ప్రభుత్వానికి విశ్వాసం ఉన్నంతవరకు ఉంటారని దీనిలో చెప్పినాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఒకసారి దీని గడువు పోతే కనీసం భయపడి అయినా 5 సంవత్సరములు పని చేస్తాడు, వారి అభిమానం చూరగొనడానికి ఉంటుందని యీ గడువు పెట్టమన్నాము.

చైర్మన్ :— టరమ్ ఆఫ్ కమిటీ రూల్సులో పెట్టుకోండి.

శ్రీ ఎస్. రాఘవ రెడ్డి :— శాశ్వత కౌలు వ్రాసి యిచ్చే పద్ధతి వద్దు. ఆ పట్టణంలో శాశ్వతంగా కౌలు యిచ్చే పని చేయవద్దు. 5 సంవత్సరములు అన్న దానికి ఒప్పుకుంటే బాగుంటుంది.

చైర్మన్ :— మినిస్టరుగారూ...టరమ్ ఆఫ్ కమిటీ గురించి మీ ఉద్దేశ్యం యేమిటి ?

శ్రీ పి. చంద్రశేఖర్ :— టరమ్ ఆఫ్ కమిటీ అని స్పెసిఫిక్‌గా పెట్టుకో లేదు.

1989 సం, ఆంధ్ర ప్రదేశ్ గ్రామ
పంచాయతీల (సవరణ) బిల్లు.
(ఆమోదించబడినది).

శ్రీ కె. ప్రభాకరరావు :- దీనిలో ఎం. ఎల్. ఏస్. అని అన్నారు.

శ్రీ పి. చంద్రశేఖర్ :— ఎం. ఎల్. ఏస్. అని అన్నాము. పర్వాలేదు. ఎం. ఎల్. ఏస్. అంటే యిద్దరు ఎం. ఎల్. ఏలు ఉండే యేరియా జనరల్‌గా రాదు. ఒకవేళ వస్తే యిద్దరు ఎం. ఎల్. ఏలు ఉండానికి నాకు అభ్యంతరం లేదు.

Sri N. Raghava Reddy:—Sir, I beg to move :

"That in the proposed sub-section (3) of Section 5 under B in clause 2 for the existing items (iii) and (iv) substitute the following:

(iii) 18 members to be elected by the people in the manner prescribed out of whom 2 each will be reserved for women, B. C.' and S.Cs."

Chairman :— Amendment moved.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మూడు వంతులు ఆ అధికారులు ప్రాజక్టు ప్రాంతం అయితే సి. ఇ. కి దానికి సంబంధించిన అధికారులు, దేవుని ప్రాంతం అయితే దేవుని కార్యనిర్వాహక అధికారి దానికి సంబంధించిన అధికారులు, రెండు వంతులు ప్రజల చేత ఎన్నుకోబడ్డవారు అని చెప్పినారు.

(ఇంటరప్షన్స్)

ఇప్పుడు గ్రామ పంచాయితీ యొక్క కౌన్సిల్‌లో Nominated members should not exceed 1/3 కంటే అని ఉంది. 3/2 అందువల్ల ఇప్పుడు 2/3 అని పెట్టినాము. మంత్రిగారు దీనిని ఆలోచన చేసి ఒప్పుకుంటే మంచిది. ఎప్పటికయినా చివరి క్షణంలో అయినా చెబుతున్నాము. కాదు ఓంటిగ్ పెట్టి త్రోసివేస్తే త్రోసి వేయండి. నిరంకుశంగా మీరు రాజ్యం ఏలండి. ఉదయం వచ్చిన ప్రశ్నలో పొగాకు కంపెనీ అయిన రూ. 8 లక్షలు మేత మేసినారు. యిక్కడ ఆయన కూడా యిట్లాగే చేస్తారు. ఇది కూడా అటువంటి కేసే.

Chairman :—Now the question is:

"That in the proposed sub-section (3) of Section 5 under B in clause 2 for the existing items (iii) and (iv) substitute the following:

(iii) 18 members to be elected by the people in the manner prescribed out of whom 2 each will be reserved for women, B. C., and S.Cs."

Sri N. Ragahava Reddy pressed for division and the House divided thus :

| | | |
|---|---|---|
| Ayes | .. | 38 |
| Nocs | .. | 86 |
| Neutrals | .. | None |

(Pause)

The amendment was negatived.

SRI N. RAGHAVA REDDY :—Sir, I beg to move; 6—30 గం. సా.

"That for the proposed sub-section (3) of Section 5 in Clause 2 substitute the following. "The term of the Chairmn and elected members shall be five years from the date of election."

CHAIRMAN :– Amendment moved.

Now, the question is :

"That for the proposed sub-section (3A) of Section 5 in Clause 2 substitute the following: "The term of the Chairman and Elected members shall be five years from the date of election."

(Pause)

The amendment was negatived.

శ్రీ యన్. ఇంద్రసేనా రెడ్డి :—హరిజనుని ఇంక్లూడ్ చేయమని చెప్పాను. ఒప్పుకుంటున్నారా ?

CHAIRMAN—It is included.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి :— ఇంక్లూడ్ అయినటువంటిది యిక్కడ చదవాలి.

CHAIRMAN :—In Clause 2 substitute....

SRI P. RAMACHANDRA REDDY:—One member shall be the S.C.

SRI P. CHANDRASEKHAR :—Out of five, one will be the S.C. invariably.

SRI N. INDRASENA REDDY:—Out of five, one must be S.C. అని ఉండాలి.

CHAIRMAN :—In clause 2 under 'B' Non Official Members-

Item (iv)—the following proviso may be added. "Provided that one of the Members shall be a Member belonging to S.C. or S. T.

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ
పంచాయతీల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది.)

Sri P. Chandrasekhar:—One will be the S.C. out of the total five.

Sri P. Ramachandra Reddy:—Sir, I have one suggestion to make. The Hon'ble Minister cannot include under sub-clauses (i) and (ii) people in reservation. It depends on the constituency which he represents. Do not include them in Sub-clauses (iii) and (iv). Under sub-clause (iii) you have included one woman member. Woman also belongs to weaker section. Leave it there I suggest that under sub-clause (iv) from the two persons to be nominated one shall be either S.C. or S.T. based on the percentage of population.

శ్రీ పి. చంద్రశేఖర్:— ప్రాజెక్టు ఏరియాలో వీరి పాప్యులేషను ఎక్కడ నుంచి తెస్తారు? అక్కడ పాప్యులేషను తీసుకోవడానికి అస్కారం ఉండకపోవచ్చు. అది వీలు కాదు. తప్పనిసరిగా అయిదుమందిలో ఒకరు యస్. సి. ఉండడానికి వీలు ఉంటుంది.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— సెన్సెస్ బుక్‌లో—యస్ సీలు, యస్ టీ.లు పాప్యులేషను గురించి ఒక పేరా ఉంటుంది. పర్సంటేజ్ వివరాలు ఉంటాయి. క్లాజు 4 లో అవుట్ ఆఫ్ 2 లో ఒక యస్. సి. అని పెట్టండి . . . . .

Sri D. K. Samarasimha Reddy:—Sir, under sub-clause (iii) of 'B'- Non-Official Members 'one woman member, who is a registered voter in the township to be nominated by the Government' is included. ఎస్.సి. ఉమెన్ మెంబరును పెడుతున్నారు . . . . Under sub-clause (iv) out of the two, one S C. and one S.T. may be added. It will be appropriate.

శ్రీ యం. బి. చౌహాన్ (దేవరకొండ):— ఒక యస్. టీ ని. వేయండి.

Sri P. Chandrasekhar:—We will add either one S.C. or one S.T.

Chairman:—Government agreed.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— ఐటను 4 లో అవుట్ ఆఫ్ 2 లో ఒక యస్. సి. అని పెట్టండి. యం. యల్. ఏన్ను, యం పీ. లను ఎక్స్ అఫిషియో మెంబర్సును పెడుతున్నాము. కాకపోతే ఒక యస్. సి. నో. యస్ టి. నో పెట్టండి. జిల్లా పరిషత్తు మీటింగులకు యం పీలు, యం. యల్. ఏ లు రావడం లేదు సరిగా. అట్లాంటిది వీటికి ఎందుకు వస్తారు? ఒక యస్. సి. లేక ఒక యస్. టి. . . స్. సీ. అని పెట్టండి. Out of this, one shall be S.C. where there is a majority of Population.

శ్రీ పి. చంద్రశేఖర్ :— పాపులేషన్ అనే మాటను వాడుకొంటున్నా గూడా అక్కడ ఎవరు ఆసెంబుల్ అయితే వాళ్ళను రిజర్వేషన్ క్రింద పెట్టుకోవచ్చు. రిజర్వేషన్ నియోజకవర్గం వుంది, అనుకోండి. ఎం. ఎల్. ఎ. రిజర్వేషన్ వుంటుంది. ఎం. పి. రిజర్వేషన్ వుంటుంది. ఎస్. సి. లేక ఎస్. టి. కి స్కోపు వుంటుంది అని అన్నారు

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—అల్ రైట్.

(సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, తమరు మీ ఛేంబరులో నిచే వుంటారు. We have been discussing about this Legislative Bill No.27of 1989. దానిలో నాన్ అఫిషియల్ మెంబర్స్ ఎండ్ అఫిషియల్ మెంబర్స్ ఎవరయితే వున్నారో వాళ్లు వచ్చేస్తారు. నాన్ అఫిషియల్ మెంబర్స్ నామినేట్ చేసేదానిలో నాలుగు కాటాగరీస్ వున్నాయి. ఆ నాల్గింటిలో మెంబర్ ఆఫ్ లోకసభ, ఎం. ఎల్. ఎ ఒక వుమెన్ మెంబరు, two persons who are registered voters.. సభ్యుల అభిప్రాయం ఏముందని అంటే ఎస్. సి. ఎస్ టి. లకు సంబంధించి వాళ్ళను అక్కడ పెట్టాలని- otherwise, it will be ultra vires of the Constitution and it will be controy to the provision of the Gram Penchayats Act. అని చెప్పడం జరిగింది. మేము తమద్వారా రిక్వెస్టు చేసేది ఏమిటంటే, మెంబర్ ఆఫ్ లోకసభ, ఎం. ఎల్. ఎ గ్రామ పంచాయితీ మీటింగులకు వెళ్లి వాళ్ళు అటెండ్ అయ్యే సమస్యే లేదు, అందువల్ల వాళ్ళ ఇద్దరిని ఎక్స్ అఫిషియో మెంబర్సుగా పెట్టి, నెంబరు వన్ నెంబర్ టూ లో ఒక బి. సి. ఒక. ఎస్. టి. ని కంపల్సరిగా పెట్టండి లాస్టు కాలంలో నెం 2 లో ఎస్. టి. ని తీసుకొని రండి. ఒకరు జనరల వస్తారు. ఆల్ బిల్. బి రెప్రెజెంట్ అని నేను మనవి చేస్తున్నాను. ఈ ఫస్టు, సెకండ్‌ను ఎక్స్ అఫిషియోగా పెట్టండని అన్నాను. ఎందుకంటే, గ్రామ పంచాయితీ మీటింగులకు ఎం. ఎల్. ఎ. గాని, ఎం. పి. లు గాని ఎవరూ వెళ్ళరు దానిలో మరొకసారి నామినేట్ చేస్తే సంఖ్య పెరిగిపోతుంది కనుక, బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలని చేశాము. అది ఇపుడు ఎలాగూ ఎస్. సి. లేక ఎస్. టి. రావలెనని పెట్టుకొన్నాము. దానిలో ఎలాగైనా ఆటోమాటిక్‌గా వస్తారు.

Mr. Speaker:—In clause (2) under 'B' Non Official Members item (iv) 'provided that one of the Members to be nominated under this Clause shall be a member belonging to S.C.or S.T. may be added.

Sri P. Chandrasekhar:— Sir, I beg to move:

"That add the following proviso after Clause (2) B. (iv) "Provided that one of the members to be nominated under this Clause shall be a member belonging to either S. C. or S. T.''

Mr. Speaker:—Amendment moved.

Now, the question is :

"that add the following proviso after Clause (2) B. (iv):— "Provided that one of the member to be nominated under this Clause shall be a member belonging to either S. C. or S. T."

(Pause)

The amendment was carried.

Now, the question is :

"That Clause 2, as amended, do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 2, as amended, was added to the Bill.

Clause 3

Mr. Speaker :—There are no amendments to Clause 3. Now,the question is :

" That clause 3 do stand part of the Bill. "

(Pause)

The motion was adopted and Clause 3 was added to the Bill.

Clause 1

**Sri P. Chandrasekhar** :—Sir, I beg to move :

" That in Clause 1 for " (Second Amendment) Act 1989" substitute " (Amendment) Act, 1989. "

Mr. Speaker :—Amendment moved.

Now, the question is:

" That in Clause 1 for "(Second Amendment) Act 1989' substitute "(Amendment) Act, 1989. "

(Pause)

The amendment was carried.

1989 సం. మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు.
(పరిశీలనలో వున్నది).

Now, the question is :—

"That Clause 1, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 1, as amended, was added to the Bill.

Enacting Formula and Long Title

Mr. Speaker :—There are no amendments to Enacting Formula and Long Title.

Now, the question is :

"That Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula and Long Title were added to the Bill.

Sri P. Chandrasekhar :—Sir, I beg to move:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1989 be passed".

Mr. Speaker:—Motion moved.

Now, the question is:

"That the Andhra Pradesh Gram Panchayats (Amendment) Bill, 1989 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

Mr. Speaker:—Mr. Samarasimha Reddy, since yesterday you have been running with luck. Everything of yours is being accepted.

Sri P. Ramachandra Reddy:—Sir, the Hon'ble Chief Minister is showing more legal stamina than the Law Minister.

## 1989 సం. మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు

శ్రీ కె. నాగేశ్వరరావు:— 1989 సం॥ మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లును పరిశీలనకు ప్రతిపాదిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:—మోషన్ మూవ్డ్.

ఇరిగేషన్‌కు సంబంధించి ఆర్బిట్రేషన్ ఎక్స్‌ప్లెయిన్ చేయండి.

1989 సం. మధ్యవర్తిత్వం (ఆంధ్రప్రదేశ సవరణ) బిల్లు.
(పరిశీలనలో వున్నది).

శ్రీ కె. నాగేశ్వరరావు:—అధ్యక్షా, 1940లో చట్టము తీసుకొని వచ్చారు. ప్రభుత్వపరంగా చేపట్టే కాంట్రాక్ట్సుని కంట్రాక్టర్లద్వారా టెండర్లను పిలిచి ఇవ్వడం జరుగుతుంది. కంట్రాక్టర్లు ఇచ్చే టెండర్లలో డిపార్టుమెంట్సుకు, కంట్రాక్టర్లకు మధ్యలో అగ్రిమెంటు చేయడం జరుగుతుంది. ఆ అగ్రిమెంటు ఆంధ్రప్రదేశ్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ ప్రకారం జరుగుతుంది. స్పెసిఫికేషన్ 73 ప్రకారం అగ్రిమెంటునందు మధ్యవర్తిత్వపు క్లాజును పొందుపరచడం జరిగింది. కానీ కాంట్రాక్టర్లు పనులు చేసే సమయంలో, వాళ్ళకు, డిపార్టుమెంట్సుకు మధ్య కొన్ని తగాదాలు విభేదాలు వచ్చినప్పుడు, మధ్యవర్తులను కోరుకొని, వారిద్వారా సెటిల్ మెంట్ జరిగేది. ఈ మధ్యన మధ్యవర్తులు తీర్పు చెప్పేటప్పుడు దానికి కారణాలు చెప్పకుండా తీర్పులు చెబుతున్నారు. దీనివల్ల, ప్రభుత్వానికి చాల ఇబ్బందులు వస్తున్నాయి. మధ్యవర్తులకు చట్టములో వారిచ్చే ఎవార్డుకు కారణాలు ఇవ్వాలనే నిబంధన లేనందువల్ల, పార్టీలకు ఈ విషయంలో చాలా ఇబ్బందులు వస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని, 1940 చట్టాన్ని సవరించాలని చట్టంలో సెక్షన్స 14, 17లలో కొన్ని సవరణలు తీసుకొని రావడం జరిగింది. ఈ సవరణలు మొట్టమొదటిసారిగా, ఆంధ్ర రాష్ట్రములో పెట్టడం జరిగింది. దీనికి యూనియన్ ప్రభుత్వము కూడ అంగీకారము తెలిపింది. దీనివల్ల కొంత న్యాయం జరగాలనే ఉద్దేశముతో ఈ సవరణలు తీసుకొని వచ్చాము. ఈ బిల్లును సభ్యులందరూ ఆమోదించవలెనని కోరుతున్నాను.

Mr. Speaker:— This is very desirable. ఇంతవరకు కారణాలు లేకుండా ఎవార్డు ఇవ్వడం కోట్లాది రూపాయలు అర్జించడం జరిగింది.

Now, he is explaining to the Members. ఇది చాలా లేట్ గా వచ్చింది. He has to show the reasons.

Sri A. Dharma Rao:— We are not including it, Sir.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి: అబ్జెక్ట్సు ఎండ్ రీజన్స్‌తో మాకు ఎలాంటి అభ్యంతరంలేదు. రెండు అమెండ్‌మెంట్సు మాత్రమే వున్నాయి. సెక్షన్స్ 14, 17లకు సవరణలు ప్రపోజ్ చేశారు. సెక్షన్ 14 సవరణ లోపల ఏమి వుందంటే You must give the reasons for the Award. అని అన్నారు. దీన్ని ఎవరూ కాదని అనడానికి వీలులేదు. ఈ రోజు సంఘములో ఏదయినా డెవలెప్ కావడానికి ఏదయితే స్కోపు ఇస్తున్నదో స్కోపును దెబ్బతీయడానికి ఏ ఎవార్డు ఇచ్చినా కూడా About arbitrator it must be a recent award and it must be supported by reasoning and it must stand to the test of the logic. అనే పద్ధతిలో మనము ఈ బిల్లును సభ ముందు పెడుతున్నాము. సెక్షన్ 17 విషయంలో కూడా

అభ్యంతరం లేదు, కానీ కొన్ని డిఫెక్ట్స్ ఇక్కడున్నాయి. ఇదివరకు ఎవార్డు సబ్‌మిట్ అయి కొన్ని సంవత్సరాలుగా కోర్టుల్లో పెండింగులో వున్న కేసులు చాలా వున్నాయి. ఎవార్డు యిచ్చిన ఎవరెవరయితే అర్బిట్రేటర్స్ వున్నారో, వాళ్లలో కొందరు... they are no longer in existence now. అటువంటి చోట మరల ఎవార్డును తిప్పి పంపండి, వాళ్ళకు రీజన్స్ ఇస్తూ వ్రాయమని అన్నప్పుడు, ఏ పద్ధతిలో అవుతుంది అది? ఈ ఎనామలీని ఎదుర్కోవడానికి తగిన ప్రొవిజన్స్‌ను దీనిలో చూపలేదు. దాన్ని ఆలోచించి. ఏవిధంగా గెటోవర్ అవుతారో దీనిలోపల కాస్త చెప్పవలసిందిగా కోరుతున్నాను. టైం పీరియడ్ 30 రోజులు అని పెడుతూ; కావాలంటే ఇంకా 5 రోజులు పెడదాం అని అన్నారు. అగ్రీడ్. 15 రోజులు కాకపోతే యింకో 30 రోజులు ఎక్స్‌టెండ్ చేయండి. కానీ నేను ఏదయితే కోట్ చేశానో అటువంటి సిచ్యుయేషన్ వచ్చినప్పుడు ఏవిధంగా టాకిల్ చేస్తారు? ఎక్స్‌ప్లెయిన్ చేయమని కోరుతున్నాను. ఈ బిల్లు విషయంలో మాకు ఎలాటి అభ్యంతరం లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ బిల్లు ఏకగ్రీవంగా బలపరుస్తున్నాము వారు ఒక విషయం క్లారిఫై చేస్తే. 6-50 గం. సా॥

మిస్టర్ స్పీకర్ : మీరు సలహాలు ఇవ్వండి. దానిని ఇన్‌కార్పొరేట్ చేస్తున్నాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి :— అధ్యక్షా, ఈ బిలు ఎన్నడో రావలిసి ఉండె. ఈ బిల్లు ఇప్పటికి కూడ కాంప్రహెన్సివ్‌గా లేదు. ఏమీ కూడ జరగవు. అంటే ఒక కాంట్రాక్టరుతో ఒక ఎగ్రిమెంటు చేస్తారు గవర్నమెంటు స్కవేషను గాని బిల్డింగు కన్‌స్ట్రక్షను గాని. దాంట్లో సెక్షన్ 31 క్లాజు ఉంటుంది, ఆర్బిట్రేషన్ పక్టు. "In case of dispute, it will be referred to an arbitrator. Arbitrators' findings will be binding on both." అని ఉంటుంది. ఆ కంట్రాక్టరు తప్పకుండా ఒక డిస్‌ప్యూట్ క్రియేట్ చేస్తాడు. రేటు కాదనో లేక సాయిలులో కాడ ఉండలో ఉన్నదానికంటే ఎదిపోట్టు సాయిల్ ఉన్నదనో, స్టోకు ఉన్నది అనో డిస్ప్యూట్ రెయిజు చేస్తాడు ఆర్బిట్రేటరు రిఫరు చేయవచ్చు. లేక కోర్టుకు పోయి పిటిషన్ ఇచ్చి దాని ఆర్బిట్రేటరుకి రిఫరు చేసారు. వారిని ఆర్బిట్రేటరుగా వేస్తారు? కన్‌స్ట్రక్షను అయితే ఒక చీఫ్ ఇంజనీరునో లేక బిజినెస్‌కి సంబంధించింది అయితే చాంబర్ ఆఫ్ కామర్సునో సంబంధించిన వారిని వేస్తారు. దొంగచేతికి తాళాలు ఇచ్చినట్టు అవుతుంది. అడిగితే పదికోట్లు ఇస్తారు. ఆర్బిట్రేషను పోయినవాళ్లు బంగళాలు కట్టుకున్నారు. మిగతా వారికి భోజనానికి సరిపోదు. అది ఒక లా ఆఫ్ జంగిల్ అయిపోయినది. దీనిమీద రీజనింగు అవసరం. ఎవరూ గాని డిపార్టుమెంటులో అంతవరకు పని చేసినవాడు ఉండ కూడదు అని ఉంది. ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరుకూడ ఉండకూడదు అని ఎమెండు మెంటు చేస్తే బాగుంటుంది. వాళ్లు చాల ప్రమాదంగా ఉన్నారు. దయచేసి

అఫిషియల్ ఎమెండుమెంటు పెడితే బాగుంటుంది కాంట్రాక్టు ఏ డిపార్టుమెంటుకి సంబంధించిందో ఆ డిపార్టుమెంటుకి సంబంధించిన వాళ్లు ఆర్బిట్రేటరుగా ఉండకూడదు అని పెట్టాలి. డెత్ ఆఫ్ ఆర్బిట్రేటర్ అయితే ఏమి చేయాలి. రిజైనింగు చూపకపోతే రిఫర్ బ్యాక్ అన్నారు. అది మంచిదే. ఇన్ కేస్ ఆఫ్ డెత్ ఆఫ్ ఆర్బిట్రేటర్ అని వారు ఇంకా చేసినారు. అది మంచి బిల్లు. దీనిని మేమంతా బలపరుస్తున్నాము.

ఎన్. ఇంద్రసేనారెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లును మేము పూర్తిగా సపోర్టు చేస్తున్నాము. ఇప్పుడు ఈ ఆర్బిట్రేషను పీటి విషయంలో అసలు ప్రోబ్లెమ్ మన దగ్గరే ఉంది. ఈ లెకునా క్రియేట్ చేసేది మన వాళ్ళే. అసలు ఆర్డరు తయారు చేసేప్పుడే ఈ లెకునా క్రియేట్ చేసేటటువంటి వారిమీద మనం ఏమి ఏక్షన్ తీసుకుంటున్నాము. దానిమీద కూడ సైమల్టేనియస్‌గా మీరు చెప్పాలి. వర్క్సు ఎవార్డు ఇచ్చేప్పుడే మనం కొన్ని కంప్లయిన్సులు ఏవి చేయాలో అవి చేయనందువల్ల అంటే మీరు వారికి డ్రాయింగ్సు అవి సకాలంలో ఇవ్వనందువల్ల వాడు లేబరును తీసుకువచ్చి కూర్చోవడం పని కాకపోవడంవల్ల వాటికి డబ్బులు తీసుకుంటున్నారు. అటువంటివారిమీద ఏమి ఏక్షను తీసుకుంటున్నారు? అట్లాగే నిజంగా పని చేసిన వాళ్లకు డబ్బులు ఇవ్వకపోవడంవల్ల వాళ్ళు చాల ఇబ్బందులకు గురి అవుతున్నారు. కొంతమంది డబ్బులు ఉన్నవారు కోర్టులకు వెళ్లి డైరక్షన్సు తీసుకువస్తే వాళ్లకు వడ్డీతో సహా ఇస్తున్నారు. చెక్కులు తొందరగా ఇవ్వరు. వారికి సరి అయిన విధానంలో వర్క్ పుట్ అయ్యేటట్లు చేయరు. తరువాత ఆర్బిట్రేషను కేసులు కూడ చాల కాలం పెండింగు ఉంటున్నాయి. వెంటనే డిస్‌పోజు చేసేటటు ఉండాలి. అదే రకంగా ఇప్పుడు ఎడ్వోకేట్లు, ప్లీడర్సుకు మనం పేనల్సు తయారు చేస్తాము. ఆ రకంగానే గవర్నమెంటులో కూడ మన తరఫున ఆర్గ్యు చేయడానికి ఇంజనీర్లు అటువంటి వారిని ఎవరినైనా అప్పాయింటు చేయడానికి ఏర్పాటు చేసేటటువంటిది ఏదైనా ఒక క్లాజు దీంట్లో పెడితే బాగుంటుందని నా సలహా.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ప్రధానంగా వస్తున్నది ఏమిటంటే టెండరు లెస్‌గా పెడతాడు. లెస్ టెండరు ఉందని మనం ఇస్తాము. తరువాత డిస్‌ప్యూట్ రైజ్ చేసి ఆర్బిట్రేషనుకు పోయి ఎక్కువ డబ్బులు గుంజడం జరుగుతుంది. కాబట్టి లెస్ టెండరు పెట్టిన వాడిని జాగ్రత్తగా చూస్తే ఈ సమస్య రాదు. టెండరు కమిటీ పెట్టి మళ్ళీ ఏవిధమైన పాల్పడుటకి స్కోపు లేకుండా చేస్తే మంచిది. దీంట్లో ఎక్కువ అనుభవం కలిగిన ఇంజనీర్ల సలహాలు తీసుకోవాలి. తీసుకుని ఖర్చు చేయాలి ఎందుకంటే ఒక ప్రోజెక్టు కట్టాలి అంటే సేఫ్టీ ఫ్యాక్టరు అనేది ఒకటి ఉంది. అంటే ఒకటికి ఆరింతలు, ఎనిమిదింతలు చేసి కట్టాలని ఉంది. అట్లా ఉంటుంది కాబట్టి అది పడిపోకుండా నడుస్తుంటుంది. ఈ సేఫ్టీఫ్యాక్టరు పెట్టి ఎక్కువగా చేయడంవల్లను, లెస్ టెండరు పెట్టడం వల్లను సగానికి సగం నష్టం అంటే

చెరినగం కాస్టు ఎక్కువ అవుతున్నది. వీటన్నిటిని ఖర్చు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. దీంట్లో కొంత వరకు అట్లా ఖర్చు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దానికి హర్షిస్తున్నాము. కాని మిగతావి కూడ చేర్చడానికి ప్రయత్నించండి. ఈ చివరి ఐటములో మీరు ఇంకా ఎమెండుమెంట్సు తెస్తారని మేము అనుకోవడంలేదు. అందుచేత ఆ రెండు సలహాలు అంచే ఎట్లా ఖర్చు చేయాలో ప్రభుత్వం ఆలోచించాలని మనవి చేస్తున్నాను. 7-00 గం రా.

మిస్టర్ స్పీకర్ :—ఇందులో రెండు విభాగాలు ఉన్నాయి. ఒకటి ఆర్బిట్రేశన్ యాక్టుకు సంబంధించినది. రెండవది పి.డబ్ల్యు.డి. మాన్యువల్‌కు సంబంధించినది కాబట్టి దీని చరిత్ర చాలా ఉంది.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :—ఈ పి.డబ్ల్యు.డి. మాన్యువల్ ఉందంటే అది 10 సంవత్సరాల పాతది. దానిని రీ షెడ్యూల్ చేయాలి. సెంట్రల్ పి.డబ్ల్యు.డి. వారు ఏ రకంగా స్టాండర్డ్ స్పెసిఫికేషన్స్ ప్రతి రెండు సంవత్సరాలకు రివైజ్ చేసి, ప్రింట్ చేసి పంపిస్తున్నారో ఆదే రకంగా మనం కూడా ప్రింట్ చేసి డిస్ట్రిబూట్ చేయాలి. అట్లాగు చేయని పక్షంలో ప్రతి సంవత్సరం 10 పర్సంటు కాని, 15 పెర్సంటుకాని ఇంక్రీజ్ యివ్వాలని ఉంది. ఇదివరకు సిటీలో వాటర్ టాంక్సు కట్టడానికి టెండర్సు పిలిచినా గత 10 సంవత్సరాలనుంచి టేకప్ చేయనివారు ఉన్నారు. రేట్లు 100 పెర్సంటు ఇంక్రీజ్ అయినా రానివారు ఉన్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి :—పెద్దపెద్ద ప్రోజెక్టులలో ప్రభుత్వాన్ని మోసము చేసి డబ్బు సంపాదించుకుంటున్న కాంట్రాక్టర్సు ఉన్నారు. సక్రమమయిన రేట్లుతో డిటైల్స్‌తో మెజర్‌మెంట్సు, ఎస్టిమేట్లు తయారుచేయకపోవడంవల్ల ఇంజనీర్లు, ఆఫీసర్లు కూడా లో టెండర్సు వేసిన వారికి యివ్వడంవల్ల పలుకుబడి, రికమెండేషన్స్ ఉన్నవారికి టెండర్సు యివ్వడంవల్ల ఇంతా జరుగుతున్నది. మధ్యవర్తిత్వము అనే పేరుతో ప్రభుత్వాన్ని మోసము చేసినవారు అవుతున్నారు. ఉదహారణకు సాలార్‌జంగ్ మ్యూజియం ఎదురుగా ఉన్న బ్రిడ్జిని కట్టడానికి మూడుసార్లు రివైజ్ చేసారు. మొదటిసారి 30 లక్షల రూపాయలు, రెండవసారి 60 లక్షల రూపాయలు, మూడవసారి కోటి రూపాయలకు రివైజ్ చేసినా యింతవరకూ పని పూర్తి కాలేదు. మంచి ఆఫీసర్లు ఉన్నారు. మంచి కాంట్రాక్టర్సు ఉన్నారు. మంచివారికి కాంట్రాక్టర్సుకు బిల్సు పాస్ కావడంలేదు. కాబట్టి యీ పనులకు సంబంధించిన రేట్లు ఎప్పటికప్పుడు రీ షెడ్యూలు చేస్తే గాని యీ కాంట్రాక్టర్సు పనిచేయగలుగుతారు. లేకపోతే పనిచేయలేరు. మా వద్ద ఒక ఓవర్‌హెడ్ టాంకు ఉంది. అది రెండు లక్షల పని. దానికి వాటర్‌వర్క్సు డిపార్టుమెంటు రివైజ్‌డ్ ఎస్టిమేటు తయారు చేయడంలేదు. ఏవో కారణాలతో కాంట్రాక్టరును డిబార్ చేయడం జరిగింది.

వీటికి డిజైన్స్, షెడ్యూల్ ఆఫ్ రేట్స్ ఎప్పటికప్పుడు తయారుచేసి టైము పీరియడ్ ఎక్కువ పెట్టినప్పుడు మాత్రమే పనులు జరుగుతాయి.

శ్రీ ఎ. ఓంకార్ :— మేము ఇదివరకే పబ్లిక్ ఎక్కౌంట్సు కమిటీలోనూ, ఎస్టిమేట్సు కమిటీలోనూ ఉన్నప్పుడు ఆరోజు ఆ కమిటీకి హాజరైన అధికారులు యిచ్చిన సమాధానం ఏమిటంటే ఎప్పుడైనా ఆర్బిట్రేటర్స్‌గా అదే డిపార్టుమెంటుకు సంబంధించినవారిని వేయకూడదన్నారు. అదే ప్రకారం మేము కావలసిన రికమండేషన్స్ చేస్తే ఆ రికమెండేషన్స్ అట్లాగే ఉన్నాయి. వాటిని చూసిన నాథుడు లేడు. కాబట్టి నేను దీనికి ఒక సవరణ ప్రతిపాదిస్తున్నాను. క్లాజు 3 క్రింద ఇంకొక ప్రొవిజో పెట్టండి, లేక క్లాజ్ 4 అని పెట్టండి. అదేమంటే "It is also provided that hereafer no officer, either retired or inservice, shall be appointed as Arbitrator from the same department to which the dispute arises for arbitration." ఆ రకంగా మొత్తం మీద ఏమైనా చేస్తే మంచిది. లేకపోతే ఇపుడు ఉన్న క్లాజు 3కు అదనపు ప్రొవిజన్ పెట్టవచ్చును.

మిస్టర్ స్పీకర్ :— ఆ విధంగా సవరణ చేయాలంటే we do not know how the Government is going to react to it.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇది టెక్నికల్ మాటర్స్ కాబట్టి ఇందులో అనుభవం ఉన్నవారు చెప్పాలి. తరువాత అయినా మంత్రిగారు ఆలోచించి చేయమనండి. తరువాత ఆబ్జెక్ట్సు అండ్ రీజన్సులో యు.కె. అన్నారు. యు.కె.కు ఆంధ్రప్రదేశ్‌కు సంబంధం ఏమిటి?

శ్రీ వి. ధర్మారావు :— ఇపుడు యీ యిరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన పనులే కాకుండా పి.డబ్ల్యు.డి కి సంబంధించిన మొత్తం కాంట్రాక్టు విషయం కూడా యిందులో పెట్టాలి. ఇపుడు దీనిని ఇరిగేషన్ మినిస్టరుగారు మూవ్ చేసారు కాబట్టి ఇరిగేషన్‌కు సంబంధించిన ఆర్బిట్రేషన్ అనుకుంటున్నాము. కాని యీ ఆర్బిట్రేషన్ యాక్టు అనేది అన్ని డిపార్టుమెంటులకు వర్తిస్తుంది కాబట్టి దీనిని లా మినిష్టరుగారు మూవ్ చేస్తే బాగుండేది.

శ్రీ కె. నాగేశ్వరరావు :— అధ్యక్షా, యిపుడు సమరసింహారెడ్డిగారు మాట్లాడుతూ ఎవరైనా ఆర్బిట్రేటర్ చచ్చిపోతే ఏమి చేస్తారన్నారు. సెక్షను 8 ప్రకారం కోర్టువారే ఆ ఖాళీ పూరించవచ్చును. అది యాక్టులోనే ఉంది. తరువాత రామచంద్రారెడ్డిగారు మాట్లాడుతూ కొంతమంది ఆఫీసర్లకే యీ పవర్సు యిస్తే బాగుంటుంది కదా అన్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సంబంధించి జి.ఒ. నెం. 480, ఇరిగేషన్, తేదీ 24–10–1983 సంవత్సరంలోనే ఏమి చెప్పామంటె 10,000 రూపాయలవరకూ వేస్తే ఎస్.ఇ.ని. చేస్తారు.

10,000 రూపాయలనుంచి 50,000 రూపాయల వరకు వేరే చీఫ్ ఇంజనీరును వేయడం జరుగుతుంది, కాని 50,000 పైన ఉన్న ఆర్బిట్రేషన్‌కు సివిల్ కోర్టులో వేస్తారు.

మిస్టర్ స్పీకర్ :—ఇపుడు మంత్రిగారు చెప్పేది వేరే విషయం. కాని ఎక్కడ అయితే ఎవార్డు పాస్ ఆయినదో అది మరల కోర్టుకు రిఫర్ కావడానికి ఆ ఆర్బిట్రేటర్ బ్రతికి ఉండాలి. ఆయన లేకుండా ఉంటె ఎట్లాగ ఆ సిట్యుయేషన్‌ను డీల్ చేయాలి.

శ్రీ సి. ఆనందరావు :—అటువంటి పరిస్థితులు ఏర్పడవచ్చును. మేము ఎమెండుమెంటు ప్రొపోజ్ చేసినది ఏమంటే కోర్టులో కేసు ఉంటె కంక్లూజన్ ఇస్తి పై చేసే మెటీరియల్ కోర్టులో ఉంటుంది. ఆ ఎవార్డు అప్‌హెల్డ్ చేయవచ్చును. అక్కడ సంపనక్కరలేదు, కంక్లూడ్ చేసిన మెటీరియల్ లేకపోతే ఆ ఎవార్డును సెట్ ఎసైడ్ చేసి పరిష్కరించవచ్చును. ఆర్బిట్రేటర్ చనిపోతే మెటీరియల్ ఆ ఫైలులో ఉంటె కోర్టు ఒప్పుకోవచ్చు, సమర్థించే మెటీరియల్ ఫైలులో లేకపోతే మరల ఆర్బిట్రేటర్‌ను నేమకాని చేసుకోవచ్చును.

Sri D. K. Samara Simha Reddy:—It should be more specific. "In case of death of an arbitrator to whom it has to be referred back, in such cases, if reasons are there, it need not be referred. back. But if reasons are not there fresh arbitrator must be appointed."

(Interruption)

Sri C. Ananda Rao:—If there is sufficient material, there could be proper conclusion. 10 సా.గ.

(Interruption)

దీనికి ఏమిటండి? Suppose, if there is no sufficient material, in that case, can they go back? It is a question of better alternative.If you suggest any thing, we can consider.

Mr. Speaker:—Instead of considering this Bill, now, we can take it tomorrow. Let it be calmly considered. It is a very important matter. Tomorrow, we will take up this.

శ్రీ ఎం. ఓంకార్ :—దానితోపాటు ఆర్బిట్రేటర్స్‌ను, అదే డిపార్టుమెంటుకు సంబంధించిన వారిని నియమించారా? ఇదివరకు, ఎస్టిమేట్స్ కమిటి, పిఎసి కమిటి తీర్మానాలు ఉన్నాయి. అది దృష్టిలో పెట్టుకుని........ you give instructions. You bring necessary amendments, if any, officially.

1989 సం. ఆంధ్ర ప్రదేశ్ గ్రామ
పంచాయతీల (సవరణ) బిల్లు.
(ఆమోదింపబడినది).

Mr. Speaker:– You please draft necessary amendments, if any, and bring them tomorrow. Tomorrow, we will take up this Bill.

Sri C. Ananda Rao:—Yes, Sir.

Mr. Speaker:—The House, now stands adjourned till 8-30 a.m. tomorrow.

(The House, then adjourned at 7-12 p.m. till 8-30 a. m. on Saturday the 16th September, 1989.)